తిరుమళిశైప్పిరాన్ వైభవం

మఘాయాం మకరే మాపి చక్రాంశం భార్గవోద్భవమ్ ।
మహీసారపురాధీశం భక్తిసార మహం భజే ॥

(మకరమాసం మఘానక్షత్రంలో సుదర్శనుని అంశతో భార్గవమహర్షికి కుమారుడుగా అవతరించినవారు, మహీసారపురానికి- అంటే- తిరుమళిశై అనే అగ్రహారానికి అధిపతులు అయిన భక్తిసారమునిని నేను భజిస్తున్నాను.)

శక్తిపంచధరవిగ్రహాత్మనే శుక్తికారజతచిత్తహారిణే ।
ముక్తిదాయకమురారిపాదయోః భక్తిసారమునయే నమో నమః ॥

(అయిదు శక్తులనబడే అప్రాకృతాలైన పంచభూతాలతో చేయబడ్డ పరమపురుషుని తమ తిరుమేనిలో కలవారు, ముత్యపుచిప్పలోని రజతంవలె చూచేవారి మనస్సును ఆకర్షించేవారు, ముక్తినిచ్చే మురారి పాదారవిందద్వయిలోని భక్తికి సారభూతమైనవారు అయిన భక్తిసారమునులకు పునః పునః నమస్కారం)

సిద్ధార్ధిన్యుష్ణరశ్మౌ మకర మధిగతే ద్వాపరే జ్ఞానధారా-
క్షోదే సంవత్సరౌఘే గతవతి చ దినే సప్తవింశే మఘాఖ్యే ।
నక్షత్రే భానువారే మునివరతనయో భక్తిసారో మునీంద్రః
శ్రీమాన్ ప్రాపావతారం జగదుపకృతయే పర్వణోఽన్యేద్యు రత్ర ॥

(గడచిన ద్వాపరయుగంలో **"జ్ఞానధారాక్షోద"** అనే పదంలోని అక్షరాలతో కపటయాది అక్షరాలద్వారా సంఖ్యానిర్దేశంచేసే క్రమంలో ఏర్పడిన 862900 సంవత్సరాలు గడచిన తరువాత (జ్ఞకారంలోని ఞకారం సున్నను, నకారం- సున్నను, శకారం 9 అనే అంకెను, రకారం 2 అనే అంకెను, క్షకారంలోని షకారం 6 అనే అంకెను, దకారం అనే 8 అంకెను నిర్దేశిస్తాయి. **"అంకానాం వామతో గతిః"** అనే న్యాయాన్ని బట్టి ఈ అంకెలను వరుసను వ్యత్యస్తం చేసి వ్రాసినపుడు-862900 అనే సంఖ్య ఏర్పడుతుంది) సిద్ధార్థి అనే పేరు గల సంవత్సరంలో సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన తరువాత - అంటే - తైమాసంలో- ఇరవై ఏడు దినాలు గడచిన తర్వాత, మఘ అనే పేరు గల నక్షత్రంలో ఆదివారంనాడు పూర్ణిమాతిథికి మరునాడు ఈ తిరుమళిశై అనే క్షేత్రంలో భార్గవమహర్షికి కుమారుడై, జ్ఞానవైరాగ్యసంపన్నుడై, భక్తి మూర్తీభవించినట్లున్న భక్తిసారులనే పేరు గల మునీంద్రుడు లోకోపకారార్థం అవతరించాడు)

పైన పేర్కొన్న తనియన్ శ్లోకాలవల్ల, వైభవశ్లోకంవల్ల, ద్వాపరయుగంలో 862000 సంవత్సరాలు గడచిన తరువాత సిద్ధార్థి అనే పేరు గల సంవత్సరంలో తైమాసంలో 28వ తిథిలో కృష్ణపక్షప్రథమలో మాఘనక్షత్రంలో కూడిన ఆదివారం నాడు భార్గవమహర్షికి కుమారుడై తిరుమళిశైప్పిరాన్ అవతరించారు. వీరు వైభవం గురుపరంపరాప్రభావాది గ్రంథాలలో విస్తృతంగా తెలుపబడింది. తదనుసారంగా వీరి చరిత్ర సంగ్రహంగా విన్నపింపబడుతున్నది.

పూర్వం ఒకానొక సమయంలో అత్రి, వశిష్ఠుడు, భృగువు, భార్గవుడు, పులస్త్యుడు, అంగిరసుడు మొదలైన పలువురు బ్రహ్మర్షులు సత్యలోకానికి చేరి, బ్రహ్మకు నమస్కరించి, "భూలోకంలో తపస్సు చేయడానికి గొప్పదైన చోటు ఏది ?" అని ప్రశ్నించారు. వెంటనే బ్రహ్మ దేవశిల్పి అయిన విశ్వకర్మను రప్పించి, ఒక త్రాసుపళ్ళెంలో తిరుమళిశై దివ్యక్షేత్రాన్ని, ఇంకొక పళ్ళెంలో భూమిలోని మిగిలిన ప్రదేశాలను పెట్టి తూచమని చెప్పగా అతడు ఆ విధంగానే చేశాడు. అపుడు తిరుమళిశై క్షేత్రం ఉండే పళ్ళెం బరువు ఎక్కువగా ఉన్నందున కిందకు వాలింది. ఇంకొక పళ్ళెం పైకి తేలిపోయింది. అపుడు తిరుమళిశైక్షేత్రమే అన్నిటికంటే గొప్పది అని తెలిసికొని, మహర్షులు చతుర్ముఖుని అనుమతిని తీసికొని తపస్సు చేయడం కోసం తిరుమళిశైక్షేత్రాన్ని చేరారు. ఈ విషయం. **"ఉలకుమ్ మళిశైయుమ్"** అనే తిరుచ్చందవిరుత్త పాశుర తనియన్‌లో తెలుపబడింది. తిరుమళిశైక్షేత్రంలో తపస్సు చేసికొన్న మహర్షులలో భార్గవుడనే మహర్షి దీర్ఘసత్రమనే గొప్ప యాగాన్ని చేసి శ్రీమన్నారాయణుని ఆరాధించి, తరువాత ఆ స్వామిని ఉద్దేశించి చిరకాలం గొప్ప తపస్సు చేయగా, దానిని చూచిన ఇంద్రుడు తన పదవికి భంగం కల్గుతుందేమోనని భయపడ్డాడు. రంభ, మేనక, ఊర్వశి, తిలోత్తమ మొదలైన అప్సరసస్త్రీలను భార్గవమహర్షి తపస్సును భంగం చేయడంకోసం పంపించాడు. వారు పలు రీతులలో ప్రయత్నించినా భగవానుని శ్రీచరణాలలో లగ్నమైన ఆ మహర్షి మనస్సు కొంచెం కూడా చలించలేదు. తమ ప్రయత్నాలన్నీ విఫలం కాగా అప్సరస్త్రీలు సిగ్గుతో వెనుకకు తిరిగివచ్చారు. అయితే, వారిలో చాలా నిపుణురాలైన కనకాంగి అనే సుందరాంగి కామాన్ని ప్రేరేపించే మలయమారుతం, చంద్రుడు మొదలైన వానిని సహాయంగా చేసికొని ఆ ముని ముందు ఆటపాటలను ప్రదర్శించగా, భగవత్సంకల్పానుసారంగా ఆ భార్గముని ఆమెపట్ల ఆకర్షితు లయ్యాడు. యోగాభ్యాసాన్ని విడచిపెట్టి, భోగాన్ని కోరి, చాలాకాలం సంతోషంగా కాలం గడిపారు. కాలక్రమంలో గర్భం ధరించిన కనకాంగి భగవానుని దివ్యాయుధ

మైన శ్రీసుదర్శనుని అంశతో పూర్వం తెల్పిన రీతిలో మఘానక్షత్రంలో మాంసపిండ రూపంగా ఈ ఆళ్వార్లు జన్మించారు. కనకాంగి ఆ పిండాన్ని చూచి రోసి దగ్గరలో ఉండే పేము పొదలో విసరివేసి, తన లోకానికి వెళ్ళిపోయింది. భార్గవమునికూడా తపస్సు భగ్న మైనందుకు బాధపడి తిరిగి తపస్సును చేసికోవడంకోసం వెళ్ళిపోయారు. పేము పొదలోకి విసరివేయబడ్డ మాంసపిండం క్రమంగా ఒక మగబిడ్డగా పరిణమించి, ఆకలి దాహాలకు రోదనం చేయడం ఆరంభించింది. ఆ ప్రదేశానికి దగ్గరగా ఉండే కోవెలలో వేంచేసి ఉన్న జగన్నాథ స్వామి, దివ్యదేవేరులతో పాటుగా అక్కడకు వేంచేసి ఆ బిడ్డను చల్లగా కటాక్షించి, ఆకలి దప్పులను తీర్చి అతృప్తామృతమైన తన దివ్యమంగళవిగ్రహరూపాన్ని దర్శింపజేసి, అంతర్ధాన మయ్యాడు. భగవద్విశ్లేషాన్ని సహించలేని ఆ బిడ్డ మళ్ళీ ముందుకంటే ఇంకా ఎక్కువగా ఏడవడం ఆరంభించింది. అపుడు పేమును కోయడంకోసం ఆప్రాంతానికి వచ్చిన తిరువాళన్ అనే పేరు గల మేదరివాడు ఆ శిశువును చూచి చాలా ఆనందంతో తన ఇంటికి తీసికొని పోయాడు. సంతానం లేని తన భార్య **"పఙ్కయచెల్వి"**కి ఇచ్చాడు. ఆమెకు ఆ బిడ్డను చూడగానే కల్గిన వాత్సల్యంచేత ఆమె స్తన్యంనుండి పాలు స్రవించాయి. కాని, ఆ శిశువు ఆమె దగ్గర పాలు తాగలేదు. ఆకలిదప్పుల వల్ల ఏ బాధలేని అతడు లౌకికప్రవృత్తులతోను, లౌకిక పదార్థాలతో సంబంధంలేనివాడై, భగవద్గుణాలే ధారకంగా కల్గి వృద్ధి చెందాడు. ఆ మహనీయుని దివ్యరూపాన్ని చూచిన అందఱు "ఇది ప్రాకృత రూపం కాదు. అప్రాకృతంసుమా!" అని భావించారు.

"ఉణ్ణుమ్ శోఱు పరుకు నీర్ తిణ్ణుమ్ వెఱ్ఱిలైయుమ్ ఎల్లామ్ కణ్ణన్ ఎమ్బెరుమాన్" అనే నమ్మాళ్వార్లవలె పెరుగుతూ వచ్చిన భార్గవముని కుమారుని గూర్చి విన్న మేదరికులానికి చెందిన ముదుసలివాడొకడు తన భార్యతో కలసి అతనిని చూడడంకోసం వచ్చి, బాగా కాచినపాలను తెచ్చి ఆరగించవలసినదని అతనిని ప్రార్థించాడు. ఆ మహనీయుడు వారి భక్తిని చూచి ఆనందపడి ఆ పాలను తాగాడు. అప్పటినుండి ఆ దంపతులు ప్రతిదినం అతనికి పాలను కాచి తెచ్చి సమర్పిస్తూ ఉండేవారు. పిల్లలు లేని వారి కొఱతను తీర్చాలని తలచిన భార్గవమహర్షికుమారుడు ఒకనాడు వారు సమర్పించిన పాలలో కొంత భాగాన్ని మిగిల్చి వారికి ఇచ్చాడు. దానిని తాగిన వారికి ముసలితనం పోయి తిరిగి యౌవనం వచ్చింది. ఆపాల మహిమవల్ల ఆ దంపతులకు అచిరకాలంలోనే ఒక కుమారుడు కలిగాడు. అతని **"కణిక్కణ్ణన్"** అనే పేరును పెట్టి గారాబంగా పెంచి, పెద్దయిన

తరువాత ఆ దంపతులు అతనిని భార్గవమహర్షికుమారునివద్దకు తీసికొనివచ్చారు. భార్గవపుత్రుని అనుగ్రహంవల్ల చక్కని జ్ఞానాన్ని పొందిన కణిక్కణ్ణన్ ఆ మహనీయునకు శిష్యుడై, భాగవత నిష్ఠను కలవాడయ్యాడు.

భార్గవమహర్షి పుత్రుడు ఏడేండ్లవరకు తనను పెంచిన మేదరివాని ఇంటిలో ఉండి, తరువాత అష్టాంగయోగంతో జగత్కారణభూతుడైన దైవం ఎవరో తెలిసికోవాలని కోరి పలుచోట్లకు పోయి వేదబాహ్యసిద్ధాంతాలను, వేదాలను ప్రమాణంగా అంగీకరించినా వాటికి అపార్థాలను చెప్పే కుదృష్టి మతాలను పరిశీలించి, ఆ యా సిద్ధాంతాలలోని తత్త్వాలను విచారించి గమనించి, వాటిలోని లోటుపాట్లను చూచి, వాటినుండి మరలి చివరకు శైవమతంలోకి చేరి కాలం గడుపుతూ వచ్చారు.

అపుడు ముదలాళ్వార్లు ముగ్గురిలో ఒకరైన పేయాళ్వార్లు ఈ భార్గవ కుమారునిగూర్చి విని అక్కడకు వచ్చారు, వారిని తీర్చి దిద్ది శ్రీవైష్ణవమతానుయాయిగా చేయడంకోసం, ఆయన ఉండే చోటుకు దగ్గరలో ఒక ఆశ్రమాన్ని నిర్మించుకొని, అందులో కొన్ని చెట్లను తలకిందుగా నాటి, ఓటికుండకు తెగిన దారాన్ని కట్టి, బావిలోనుండి నీరు తోడి ఆ చెట్లకు పోయడం ఆరంభించారు. పరిహసించదగిన ఆ పనిని చూచిన భార్గవపుత్రుడు బిగ్గరగా నవ్వి "ఈ పనిచేయడానికి మీకేమైనా పిచ్చిపట్టిందా!" అని అన్నారు. అపుడు పేయాళ్వార్లు "నేను చేసే పని పిచ్చి పని అయితే, మీరు చేసే పని ఇంకా పెద్ద పిచ్చి పని సుమా!" అని అన్నారు. భార్గవ కుమారుడు-"ఇదేమి"అని ప్రశ్నించగా, "లోకాన్ని అంతటిని సృష్టించి రక్షించి లయంచేసే ఆదిదేవుడు శ్రీమన్నారాయణుడని నాల్గు వేదాలు, మనుస్మృతి మొదలైన స్మృతులు. శ్రీరామాయణ మహాభారతాది ఇతిహాసాలు, లోకం అంతా పురాణరత్నంగా కీర్తించే విష్ణుపురాణం మొదలైన పురాణాలు వేలాది వాక్యాలద్వారా కీర్తిస్తూ ఉండగా, ఆ ప్రమాణాలలోనే ఉత్పత్తి- వినాశాలను కల్గినవాడని చెప్పబడే శివుని ఆశ్రయించి మోక్షాన్ని పొందాలని ప్రయత్నించడం పిచ్చివాని పనికదా! తెగిన దారాన్ని చిల్లుపడిన కుండకు కట్టి, నీరు తోడి పోసిన, ఈ తలక్రిందుగా నాటిన చెట్టు చిగురించినపుడు సుమా! మీరు శివునివల్ల మోక్షాన్ని పొందగలరు" అని పేయాళ్వార్లు అన్నారు. ఆ తరువాత వారిరువురికి మధ్య వాగ్వాదం జరిగింది. పేయాళ్వార్లు పరస్పరహాస్యాలైన వేదవాక్యాలను, ఇతర ప్రమాణాలను, న్యాయాలను చూపి భార్గవకుమారులను జయించి, వశం చేసికొన్నారు. వారికి పంచసంస్కారాలను అనుగ్రహించి, మంత్రమంత్రార్థాలను

ఉపదేశించారు. అప్పటినుండి వైష్ణవులైన తిరుమళిశై ప్పిరాన్ (భార్గవపుత్రులు) **"శాక్కియమ్ కణ్డ్రోమ్ శమణమ్ కణ్డ్రోమ్ శఙ్కరనార్ ఆక్కియ ఆగమనూల్ ఆరాయ్న్దోమ్, పాక్కియత్తాల్ శెఙ్గట్కరియానై చ్చేర్న్దోమ్‌యామ్ తీదిలమే ఎఙ్గట్కరియదొన్టిలై"** (శాక్య (బౌద్ధ) మతాన్ని అభ్యసించాము, జైనమతాన్ని అభ్యసించాము. శివుడు ప్రవచించిన శైవాగమాన్ని పరిశీలించాము. భాగ్యవశంచేత పుండరీకాక్షుడైన నీలవర్ణుని - శ్రీమన్నారాయణుని ఆశ్రయించాము. మనం ఏ దోషం లేనివారం అయినాము. మనకు సాధ్యం కానిది లేదు) అని అనుసంధిస్తూ తిరుమళిశైక్షేత్రాన్ని చేరి యోగంలోనే నిలచి, శ్రీమన్నారాయణుని ఉపాసించ సాగారు.

అపుడు, ఒకనాడు వృషభవాహనుడైన శివుడు పార్వతితో కలసి ఆకాశ మార్గంలో పయనిస్తూ ఉండగా, పార్వతి వీరి తేజస్సును చూచి ఆశ్చర్యపడి "వీరెవరు?" అని ప్రశ్నించింది. శివుడు "ఈ మహానుభావుడు పూర్వం మనకు భక్తుడై ఇపుడు మనలను విడిచి శ్రీమన్నారాయణునకు భక్తుడయ్యాడు." అని అనగానే, ఆమె "ఇటువంటి మహనీయునకు మనంకూడా దర్శనమిచ్చి ఏదైనా ఒక వరాన్ని ఇచ్చి వెడదాం" అని అన్నది. శివుడు సరే అని పల్కి ఆమెతో కలసి తిరుమళిశైప్పిరాన్ ముందు ప్రత్యక్షమయ్యాడు. తిరుమళిశైప్పిరాన్ శివుని, పార్వతిని చూచినా, చూడనట్లే ఉపేక్షించి, చినిగిన బొంతను కుట్టుకుంటు ఊరకనే ఉన్నారు. అపుడు శివుడు -"నిన్ను అనుగ్రహించడంకోసం వచ్చిన మమ్ములను ఈవిధంగా అనాదరించడం తగునా?" అని అనగా, "మీవల్ల నాకు కావలసినది ఏమీ లేదు. అందువల్ల నేను ఉదాసీనుడనయ్యాను" అని తిరుమళిశైప్పిరాన్ బదులు ఇచ్చారు. శివుడపుడు "నా రాక వ్యర్థం కారాదు. నీవు దేనినయినా వరాన్ని నావల్ల పొందు" అని నిర్బంధించగా, అపుడు భార్గవ పుత్రులు- "మోక్షలోకమైన పరమపదాన్ని ఇవ్వగల్గితే ఇవ్వండి" అని అన్నారు. దానికి మహేశ్వరుడు "అది నావల్ల వీలు కాదు. మోక్షాన్ని ఇవ్వగల్గినవాడు ముకుందుడొకడే. దానినితప్ప వేఱొక వరాన్ని దేనిని అయినా కోరుకో" అని అన్నాడు. తిరుమళిశై ఆళ్వార్లు మందహాసం చేసి, "ఆ ముక్తిని పొందడానికి తగిన సాధనాలను అనుష్ఠించడానికి అవసరమైన దీర్ఘాయుస్సును అయినా నాకు ఇవ్వండి" అని వరాన్ని అడిగారు. దానిని విన్న ఈశ్వరుడు "ఆయుస్సు కర్మానుగుణంగా ఇంతకుముందే నిశ్చయింపబడి ఉంటుంది. దానిని పెంచడం నా తరం కాదు. ఇక వేఱే ఏదయినా వరాన్ని అడుగు" అని మళ్ళీ అన్నాడు. తిరుమళిశైప్పిరాన్ పరిహాసంగా నవ్వుతూ "నేను కుట్టే ఈ

సూదివెంట దారం వచ్చేటట్లుగా వరాన్ని ఇవ్వాలి'' అని అన్నారు. ఆ మాటలను విని చాలా కోపించిన శివుడు "గర్విష్ఠివి అయిన నిన్ను ఇపుడే మన్మథునివలె భస్మీపటలం చేస్తాను చూడు'' అని అంటూ తన నిటలంలోని నేత్రాన్ని తెఱవగా, దానినుండి ప్రళయకాలంలోని అగ్నిజ్వాలవలె అగ్ని వెలువడింది. దానిని చూచిన తిరుమళిశైప్పిరాన్ "ఇంద్రునివలె ఒంటినిండా కన్నులను చూపించినా నేను ఏ మాత్రం భయపడను'' అని పల్కి తమ కుడిపాదంలో ఉండే నేత్రాన్ని తెఱిచారు. దానినుండి గొప్ప అగ్నిజ్వాల ప్రళయాగ్నికి మించినదై పైకి ఎగసి, శివునినేత్రంనుండి వెలువడిన అగ్నిని రూపుమాపి, శివుని దరిచేరింది. ఆ అగ్నిని శమింపజేయడం కోసం శివుడు తన జటలలోని పలు మేఘాలను వర్షించమని ఆదేశించగా, ఆ విధంగానే మేఘాలు గొప్పగా వర్షించాయి. దానివల్ల మహాజలప్రవాహం ఏర్పడినా తిరుమళిశైప్పిరాన్ ఏమాత్రం జంకలేదు. శ్రీమన్నారాయణునే ధ్యానిస్తూ నిర్భయంగా నిలిచారు. దానిని గమనించిన శివుడు ఆళ్వార్లకు "భక్తిసారు'' లనే బిరుదును ఇచ్చి, వారిని చాలా ప్రశంసించి కైలాసాన్ని చేరాడు. ఈ వృత్తాంతాన్ని తిరుమళిశైప్పిరాన్ - **"పితిరు మన మిలేన్ పిఞ్ఞకన్ తన్నోడు ఎదిర్వన్ అవన్ ఎనక్కు నేరాన్" (**నాన్మకన్ తిరు- **84)** అని, **"మన్ఱుత్తొళువార్ ఒరువరైయుమ్ యానైమై కన్ఱైచ్చడైయాన్ కరిక్కొణ్డాయ్" (**నాన్మకన్ తిరు **-26)** అని తమ పాశురాలలో ప్రస్తావించారు.

అనంతరం ఆళ్వార్లు పూర్వంవలెనే యోగాభ్యాసాన్ని చేస్తూ ఉండగా, శుక్తిహారుడనే సిద్ధపురుషుడొకడు తన అణిమాదృష్టసిద్ధిమహిమతో ఒక పులిని నియంత్రించి, దానిని వాహనంగా చేసికొని ఆకాశంలో విహరించేవాడు. అతడు ఒకసారి ఆకాశమార్గంలో పయనిస్తూ భక్తిసారుల శిరస్సుపై వెళ్ళేటపుడు, వారి యోగప్రభావంవల్ల ఆ వాహనం నిలిచి పోయింది. దానికి గల కారణాన్ని విచారించి చూచిన ఆ సిద్ధుడు కింద ఒక యోగి వేంచేసి ఉండడాన్ని గమనించి ఆశ్చర్యపడి, ఆ సిద్ధుని శక్తిని పరీక్షించాలని భావించి కిందకు దిగి, "మునీంద్రా! మీరు ధరించిన చినిగిన వస్త్రాన్ని తీసివేసి, పీతాంబరాన్ని ధరించండి'' అని అంటూ వారి కట్టెదుటనే తనచే సృష్టింపబడిన ఒక పీతాంబరాన్ని ఆళ్వార్లవద్ద పెట్టాడు. దానిని తిరస్కరించిన ఆళ్వార్లు తమ సంకల్పమాత్రం చేతనే మాణిక్యమయమైన ఒక కవచాన్ని సృష్టించి, అతనికి ఇచ్చారు. సూర్యునివలె ప్రకాశించే ఆ కవచాన్ని చూచి సిగ్గుపడిన శుక్తిహారుడు తన కంఠంలో ఉండే ఒక మాలికను తీసి "దీనిని జపమాలగా ధరించండి'' అని ఇవ్వగా తిరుమళిశైప్పిరాన్ తమ కంఠంలో ఉన్న తులసీపూసల

మాలను, తామరపూసల మాలను తీసి చూపించారు. అవి చాలా గొప్పవైన నవరత్నమాలలుగా చూచిన ఆ సిద్ధుడు చాలా సిగ్గుపడ్డాడు. "సిద్ధులను అందరినీ జయించిన నన్ను మీరు జయించినందువల్ల మీకంటే గొప్ప సిద్ధపురుషుడు ఈలోకంలో లేరు'' అని పల్కి స్తుతించి ఆళ్వార్లకు ప్రదక్షిణనమస్కారాలను చేసి, వేఱు దారిలో ప్రయాణం చేశాడు.

తిరుమళిశైయాళ్వార్లు యోగ సమాధిలో ఉండగా, "కొంకణసిద్ధుడ''నే ఒక రసవాది ఆళ్వార్ల మహిమను విని వారివద్దకు వచ్చి, కోటి వీశెల ఇనుమును బంగారంగా చేయగల రసగుళికను వారికి ఇవ్వబోయాడు. ఆళ్వార్లు దానిని తిరస్కరించి, తమ బంగారంవంటి తిరుమేనిలోని ధూళిని తీసి ముద్దచేసి, "ఈ గుళిక పలుకోట్ల గులకరాళ్ళను బంగారంగా చేయగల్గినది. దీనిని తీసికొని పో'' అని ఇచ్చారు. ఆ సిద్ధుడు దానిని పరీక్షించి చూచి, దాని శక్తికి ఆశ్చర్యపడ్డాడు. ఆళ్వార్లకు నమస్కరించి వెళ్ళిపోయాడు. ఈ వృత్తాంతాలద్వారాభగవానుని కృపవల్ల ఆళ్వార్లకు అన్ని సిద్ధులు చేకూరాయి అని, కాని, వాటిని ఆళ్వార్లు ఒక విషయంగా లెక్కించలేదని తెలుస్తున్నది.

ఈ విధంగా పలువురివల్ల తమ యోగానికి భంగం కల్గడాన్ని చూచి ఆళ్వార్లు తిరుమళిశైను విడచి పోయి, ఒక పర్వతగుహలో ఉంటూ యోగాభ్యాసాన్ని చేస్తూ ఉండగా, దివ్యదేశయాత్రను చేస్తూ వచ్చిన ముదలాళ్వార్లు ముగ్గురూ వీరున్న చోటికి వచ్చి, గుహలోపల వేంచేసి ఉన్న తిరుమళిశైప్పిరాన్ తిరుమేనికాంతి గొప్పగా బయటకు ప్రకాశించడాన్ని చూచి ఆశ్చర్యపడి, గుహలోపలకు పోయి, వారిని కుశలప్రశ్నలను అడిగారు. తిరుమళిశైప్పిరాన్ వెంటనే పైకిలేచి వారికి నమస్కరించారు. వారు నల్గురు **"తేనుమ్ పాలుమ్ కన్నలుమ్ అముతమ్"** అనే రీతిలోని భగవద్గుణాలను గూర్చి అక్కడే కొంతకాలం ఒకరితో ఇంకొకరు పల్కడం, వినడం, స్తుతించడం, గానం చేయడం మొదలైన రీతులలో అనుభవించి ఆనందించారు. ఆ తరువాత వారు నల్గురు పేయాళ్వార్ల అవతారస్థలం అయిన మయిలాపురికి వెళ్ళి, ఆ ఆళ్వార్లు అవతరించిన సరస్సుతీరంలో కొన్ని ఏండ్లపాటు యోగాభ్యాసాన్ని చేశారు. ఆ తరువాత ముదలాళ్వార్లు ముగ్గురు దివ్యదేశయాత్రను కొనసాగించారు.

ఆ తరువాత తిరుమళిశైప్పిరాన్ తిరుమళిశైను చేరి, తిరుమణ్‌కాప్పును అలంకరించుకోవడానికి అవసరమైన తిరుమణ్‌కోసం అన్వేషించగా అక్కడ

లభించలేదు. అపుడు ఆళ్వార్లు మనస్సులో చాలా బాధపడగా, శ్రీవేంకటేశ్వరుడు కలలో సాక్షాత్కరించి "కాంచీనగరంలోని తిరువెఃకా క్షేత్రంలో సరస్సు తీరంలో తిరుమణ్ ఉన్నది" అని పల్కగా, ఆళ్వార్ల చింత తీరింది. ఆళ్వార్లు తిరువెఃకా క్షేత్రానికిపోయి చూడగా తిరుమళ్లిశైలో వాసం చేసిన తరువాత, ఆళ్వార్లు కాంచీపురానికి చేరి, అక్కడ తిరువెఃకా క్షేత్రంలో శేషయశయనంపై పరుండి ఉండే స్వామిని కొలిచి, పలు ఏండ్లు అక్కడే ఉండి పోయారు. అపుడు కణిక్కణ్ణన్ వారివద్దకు వచ్చి, పలు సేవలను చేస్తూ, ఉంఛవృత్తితో ఉదరపోషణను చేసికొంటూ జీవితాన్ని సాగించాడు.

ఆ కాలంలో తల నెఱిసి, శరీరం కృశించి, వయస్సు మీఱిన ముదుసలి స్త్రీ ఒకతె తిరుమళ్లిశైప్పిరాన్ సన్నిధి వచ్చి, ప్రతిదినం ఊడ్చి అలికి ముగ్గువేసి, ఇంకా పలు కైంకర్యాలను చేయసాగింది. ఒకనాడు ఆళ్వార్లు కళ్ళు తెఱిచే కాలంలో వారిని చేరి శరణు పొంది వరాన్ని ప్రార్థించి, దేవకాంతవలె యౌవనం తఱిగిపోని సుందరమైన రూపాన్ని పొందింది. ఆ నగరానికి ప్రభువైన పల్లవరాయుడు ఆమె అందాన్ని చూచి ప్రేమించి, విలువైన వస్త్రాభరణాదలును కానుకగా ఇచ్చి ఆమెను వివాహం చేసికొని పట్టమహిషిని చేశాడు. ఆమెతో సంతోషంగా కాలం గడిపాడు. కొంతకాలానికి ఆ ప్రభువు వయస్సు మీఱి, అందం తఱిగి పోయింది. కాని, తన భార్యరూపంలో, వయస్సులో మాత్రం ఏమీ మార్పు కనబడలేదు. దానిని గమనించిన రాజు ఆశ్చర్యపడి దానికి గల కారణాన్ని గూర్చి ఆమెను ప్రశ్నించాడు. ఆళ్వార్ల కృపయే దానికి కారణమని ఆమెవల్ల తెలిసికొని, ఆవిధంగా తానుకూడా ఆళ్వార్ల కరుణను పొందడానికి తగిన ఉపాయాన్ని ప్రశ్నించాడు. దానికి ఆ కాంత "ప్రతిదినం మన నగరానికి ఉంఛవృత్తికోసం వచ్చే కణిక్కణ్ణన్ అనే మహానుభావులు ఆళ్వార్ల అంతరంగశిష్యులు. వారిని పురుషకారంగా చేసికొని ఆళ్వార్లను ప్రార్థిస్తే మీరు కోరుకొన్నది లభిస్తుంది" అని అన్నది. ఆరీతిలోనే మఱునాడు ప్రభువు కణిక్కణ్ణన్ వచ్చినపుడు వారికి ఉపచారాన్ని చేసి, "మీ ఆచార్యులను నేను సేవించడానికి వీలుగా వారిని మీరు ఇక్కడకు పిలుచుకొని రండి" అని ప్రార్థించగా, "మా ఆచార్యులు ఎవరి ఇంటికి రారు" అని కణిక్కణ్ణన్ అన్నాడు. రాజు "పోనీ, నన్నయినా అక్కడకు తీసికొనిపోయి, వారి అనుగ్రహానికి పాత్రుణ్ణి చేసి, వారి కరుణచే నన్ను మాఱని యౌవనాన్ని కలవానినిగా చేయండి" అని ప్రార్థించాడు. కణిక్కణ్ణన్ దానికి కూడా అంగీకరించలేదు. "మీవలె ఇహలోకసుఖాలనే అపేక్షించేవారిని ఆళ్వార్లు కన్నెత్తికూడా చూడరు" అని అన్నాడు.

అపుడు ప్రభువు చాలా బాధపడగా మంత్రులు అతనిని ఓదార్చి, "దివ్యమైన పాండిత్యాన్ని కల ఈ కణిక్కణ్ణన్ తన నోటితో మిమ్ములను కీర్తిస్తే పలు అద్భుతాలు సంభవిస్తాయి. ఇతనిచే మీరు కీర్తింపబడితే, మీరు ఆశించినది పొందవచ్చు" అని అన్నారు. పల్లవరాజు మఱునాడు కణిక్కణ్ణన్ వచ్చినపుడు "నాకు తఱుగని యౌవనం వచ్చేటట్లు మీరు కవిత్వాన్ని చెప్పాలి" అని అడిగాడు. కాని, కణిక్కణ్ణన్ "నేను నారాయణునితప్ప వేఱెవ్వరినీ **"నా క్కొణ్డు మానిడమ్ పాడేన్"** అని స్థిరంగా పలికాడు. రాజు మరీమరీ కణిక్కణ్ణన్‌ను నిర్బంధించగా, కణిక్కణ్ణన్ **"ఆడవర్కళ్ ఎజ్జనకల్ వారారుళ్ కరన్దు పాడక ముళ్ళురకముమ్ పామ్బాయైయుమ్ నీడియ మాల్ నిన్రా నిరున్దాన్ కిడన్దాన్ ఇతువన్రో మా**ర్**గార్ మొళ్లిఱ్కిచ్చిమాణ్బు"** అని కాంచీపురాన్ని కీర్తించాడు. రాజు చాలా కోపించి, "నన్ను పాడమని అంటే నీవు కాంచీ నగరాన్ని పాడుతున్నావే! నా రాజ్యంలో నీవు ఉండవద్దు వెళ్ళి పో" అని ఆజ్ఞాపించాడు. వెంటనే కణిక్కణ్ణన్ తిరుమళ్లిశైప్పిరాన్ వద్దకు వచ్చి, జరిగిన వృత్తాంతాన్నిగూర్చి విన్నపించి, "దానునకు అనుజ్ఞ ఇవ్వండి" అనగా, ఆళ్వార్లు "నేనుకూడా భగవానుని వేంచేపు చేసికొని నీతో పాటువస్తాను" అని పల్కి తిరువెఃకా కోవెల లోపలకు పోయి భక్తభోగ్యుడైన భగవానుని శ్రీచరణాలకు నమస్కరించి? **"కణిక్కణ్ణన్ పోకిన్ఱాన్ కామరుపూమ్ కచ్చి మణివణ్ణా! నీ కిడక్కవేణ్డా, తుణిపుడైయ శెన్నా పులవనుమ్ పోకిన్ఱాన్ నీయు ముణ్డన్ పైన్నాగ ప్పాయ్ శురుట్టిక్కొళ్"** అని వేడగానే, ఆ భగవానుడు ఆళ్వార్ల ప్రార్థనానుసారం శేషశయనాన్ని చుట్టుకొని ఆళ్వార్లతోపాటు బయలుదేరాడు. ఈవిధంగా ఆ ముగ్గురు ఆ ఊరినుండి బయలుదేరిన ఆనాటి రాత్రి ఒకచోట బసచేశారు. భగవానుడు, ఆళ్వార్లు, వారి భక్తుడు అయిన కణిక్కణ్ణన్ వదలి వెళ్ళిపోవడంవల్ల ఆఊరిలో ఉండే మిగిలిన ఆలయాలలోని అర్చామూర్తులుకూడా వారిని అనుసరించారు. శ్రీరాముడు విడచిన అయోధ్యవలె కాంచీనగరం పాడుపడింది. పలు భయోత్పాతాలు సంభవించాయి. దీనినిచూచి భయపడిన ప్రభువు, మంత్రులు కణిక్కణ్ణన్, ఆళ్వార్లు ఉన్నచోటుకు అన్వేషించి వచ్చి కణిక్కణ్ణన్ పాదాలపై పడి, కాంచికి తిరిగి రమ్మని ప్రార్థించారు. కణిక్కణ్ణన్ ఆళ్వార్లను ప్రార్థించగా, ఆళ్వార్లు భక్తభోగ్యుడైన ఆదిశేషశయనుని- **"కణిక్కణ్ణన్ పోక్కొళ్లిన్ఱాన్ కామరుపూమ్ కచ్చి మణివణ్ణా! నీ కిడక్కవేణ్డుమ్, తుణిపుడైయ శెన్నా పులవనుమ్ పోక్కొళ్లిన్ఱాన్ నీయు ముణన్ పైన్నాక ప్పాయ్ ప్పడుత్తుక్కొళ్"** అని ప్రార్థించగా, భగవానుడు అంగీకరించి ఆళ్వార్లతో, కణిక్కణ్ణన్‌తో కలిసి తిరువెకా క్షేత్రాన్ని తిరిగి చేరాడు. ఆళ్వార్ల మాటప్రకారం నడచుకొన్న తన సౌలభ్యాన్ని అందఱు అన్ని కాలాలలోని

వారు తెలిసికొనేటట్లుగా పూర్వంవలె కుడిచేతిని కిందకు పెట్టుకొని పరుండకుండా, ఎడమ చేతిని తల కిందకు పెట్టుకొని తలవైపు కాళ్ళవైపుగా మార్చుకొని శయనించాడు. ఈ రీతిలో ఆళ్వార్లు చెప్పిన రీతిలో నడచుకొన్నందువల్ల ఆ స్వామికి **"శొన్న వణ్ణమ్ శెయ్‌ద పెరుమాన్"** అనే పేరు తమిళంలోను, **"యథోక్తకారి"** అని సంస్కృతంలోను ఆనాటినుండి వ్యవహరింపబడుతున్నది. ఆముగ్గురు ఒకనాటి రాత్రి బసచేసిన ఊరికి **"ఓరిరవిరుక్కై"** అనే పేరు కల్గింది. ఆముగ్గురు తిరిగి వచ్చిన తరువాత కాంచీనగరం పూర్వంవలె ప్రకాశించింది. పల్లవరాజు భాగవతవైభవాన్ని గ్రహించి ఆళ్వార్లకు, కణిక్కణ్ణన్‌కు దాసుడై జీవించాడు.

ఆ తరువాత ఆళ్వార్లు తిరుక్కుడన్నైకు బయలుదేరి ప్రయాణం చేసే దారిలో **"పెరుమ్బులియూర్"** అనే గ్రామంలో ఒక బ్రాహ్మణుని ఇంటివీధి తిన్నెపై కొంచెం సేపు సేదదీరారు. ఆ ఊరిలో వేదాన్ని అనుసంధానం చేస్తున్న బ్రాహ్మణులు ఆమహాయోగీశ్వరుని మహిమను తెలియలేక, బాహ్యవేషాన్ని చూచి, అధమజాతికి చెందినవారని భ్రమించి, వారి చెవిలో వేదఘోష పడరాదని వేదాన్ని పారాయణం చేయడం నిలిపివేశారు. వారి అభిప్రాయాన్ని గమనించి ఆళ్వార్లు ఆ చోటును వదలివెళ్ళిపోవడానికి సమకట్టారు. తిరిగి వేదాన్ని పారాయణ చేయడానికి ఆరంభించిన బ్రాహ్మణులు వారు చేసిన భాగవతాపచారఫలంగా తాము వేద పారాయణంలో నిలిపిన సందర్భం ఏదో గుర్తులేక, పూర్తిగా మఱచి తడబడ్డారు. దానిని గమనించిన ఆళ్వార్లు తాము తమ నోటితో వేదాన్ని ఉచ్చరించకూడదు కనుక, బ్రాహ్మణులు నిలిపిన సందర్భాన్ని వారికి గుర్తు చేయడంకోసం దగ్గరలో ఉండే నల్ల ధాన్యపుగింజను తీసికొని దానిని తమ గోటితో విడదీసి చూపిస్తూ, ఆ పనిద్వారా బ్రాహ్మణులు నిలిపిన వేదవాక్యాన్ని గుర్తుచేశారు. వారికికూడా తాము నిలిపిన **"కృష్ణానాం వ్రీహీణాం నఖనిర్భిన్నమ్"** (యజు-1-8-9) అనే వేదవాక్యం స్మరణకు వచ్చింది. భగవద్భక్తులకు నీచజాతి అనే దోషం ఉండదనే వాస్తవాన్ని వారు గ్రహించి, ఆళ్వార్లకు నమస్కరించి, పలు ఉపచారాలను చేశారు.

అపుడు ఆ ఊరి దేవాలయంలో వేంచేసి ఉండే భగవానుడు, ఆళ్వార్లు ఏయే వీధిలో ఉపాదానం (భిక్ష) కోసం సంచరిస్తారో ఆయా వీథుల వైపు తిరిగాడు. ఆ ఆశ్చర్యాన్ని అర్చకులవల్ల తెలిసికొన్న ఆఊరిలోని ప్రజలు అందరు ఆ ఊరిలో యాగం చేస్తున్న పెరుమ్బులియూర్ అడికళ్ అనే పండితునివద్దకు పోయి ఆళ్వార్ల మహిమనుగూర్చి ఆయనకు తెలిపారు. దానిని విన్న ఆ పండితుడు గొప్ప ఆనందంతో ఆళ్వార్లను ఆహ్వానించి పిలుచుకొని వచ్చి, వారికి అగ్రపూజను

చేశాడు. ధర్మపుత్రుని యాగంలో శ్రీకృష్ణభగవానునకు అగ్రపూజ చేసినపుడు శిశుపాలుడు నిందించినట్లుగా, ఆయాగంలో అధ్వర్యుమొదలైన స్థానంలో ఉండే వైదిక బ్రాహ్మణులు ఆళ్వార్లు (పెరిగిన) జాతిని చూచి పలు విధాలుగా వారిని నిందించడం ఆరంభించారు. దానిని విని పెరుమ్బులియూర్ అడికళ్ చాలా బాధపడడం గమనించిన ఆళ్వార్లు, "వీరికోసం అయినా నేను నా ప్రభావాన్ని చూపక తప్పదు" అని నిశ్చయించుకొని తనకు అంతర్యామి అయిన అనంత శయనుని ఉద్దేశించి, **"అక్కరజక్కళ్ అక్కరజక్కళెన్ఱు మావదెన్ఱోలో ఇక్కుఱుమ్బై నీక్కి ఎన్నై యీశనుక్కవ్వైయేల్, శక్కరమ్ కొళ్ కైయనే ! శడజ్గర్ వాయడజ్గిడ ఉట్కిడన్ద వణ్ణమే పుఱమ్బుశిన్ద కాట్టిడే"** అని విన్నపించగా, భగవానుడు ఆదిశేషశయనంతో పాలకడలితో పాటు ఆళ్వార్ల హృదయంలో లక్ష్మీదేవి, తాను వేంచేసి ఉండే సన్నివేశాన్ని అక్కడ ఉన్న అందరికీ సాక్షాత్కరింపచేశాడు. అపుడు ఆళ్వార్లను నిందిస్తున్న పండితులు అందరు భగవానుడు ఆళ్వార్ల హృదయంలో వేంచేసి ఉండడాన్ని కళ్ళార దర్శించి, వారి శ్రీచరణాలలో పడి క్షమను అర్థించి, ఆళ్వార్లకు బ్రహ్మరథం పట్టి గౌరవించారు. అపుడు ఆళ్వార్లు వారికి అనేక ఉపదేశాలను చేసి వారిని ఉజ్జీవింపచేసి, తరువాత తిరుక్కుడన్నై క్షేత్రాన్ని చేరారు.

అక్కడకు చేరగానే, ఆళ్వార్లు అంతవరకు తాము అనుగ్రహించిన వందలాది ప్రబంధాలను కావేరీనదీప్రవాహంలో విసిరివేశారు. మిగిలిన ప్రబంధాలన్నీ ప్రవాహంలో కొట్టుకొనిపోగా నాన్ముకన్ తిరువన్దాది, తిరుచ్చందవిరుత్తమ్ -అనే రెండు దివ్యప్రబంధాలుమాత్రం ప్రవాహానికి ఎదురు నిలిచి, ఆళ్వార్ల పాదాలవద్దకు చేరాయి. లోకోద్ధరణకోసం ఆళ్వార్లు ఆ రెండు దివ్యప్రబంధాలే చాలు అని నిశ్చయించుకొని, పరమసాత్త్వికులైన ముముక్షువులకు వాటిని ఉపదేశించి లోకాన్ని తరింపజేశారు. తిరుక్కుడన్నైలో ఆదిశేషునిపై వేంచేసి ఉండే అర్చామూర్తి **"ఆరావముదన్"** యొక్క అంతు లేని అందాన్ని దర్శించి, ఆ అనుభవం లోపల ఇముడనందువల్ల **"కావిరిక్కరై క్కుడన్నైయుళ్ కిడన్దవాఱెళున్దిరున్దు పేశు"** (తిరుచ్చంద-61) అని విన్నపం చేయగా, భగవానుడు భక్తపరతంత్రుడు కనుక, అర్చావతార నియమాన్నికూడా అతిక్రమించి పల్కడానికి ఉద్యుక్తుడయ్యాడు. ఆళ్వార్లు భగవానుని ఆ సౌలభ్యగుణానికి జితులై, **"వాళ్ఘ కేశనే !"** అని మంగళాశాసనాన్ని చేశారు. భగవానుడు పైకి లేవబోయే సన్నివేశంలోనే నిలిచిపోయాడు. ఆళ్వార్లు ఆస్వామి తిరుమేనిని మనస్సులో ధ్యానిస్తూ పలు సంవత్సరాల పాటు యోగంలోనే ఉండి ఆదివ్యదేశంలోనే పరమపదాన్ని చేరుకున్నారు. ఆరావముదన్ (తిరుక్కుడన్నైలోని అర్చామూర్తి), అర్చారూపిగా తిరుక్కుడన్నైలో

అర్చారూపంలో వేంచేసి ఉండే ఆళ్వార్లమూర్తికి ఆరగింపు చేసిన ప్రసాదాన్నే తనకు ప్రతిదినం నివేదన చేయాలి- అని, నియమించడంద్వారా తన భక్తపారతంత్ర్యాన్ని చాటాడు - అని, అందువల్లనే తిరుమళిశై ఆళ్వార్లకు తిరుమళిశైప్పిరాన్ అని, ఆరావముదన్‌కు ఆరావముదాళ్వార్ అని పేర్లు వ్యవహరింపబడుతున్నాయని పెద్దలు అంటారు.

ఇక, వీరి రెండు దివ్యప్రబంధాలలోని సారార్థాలు సంగ్రహంగా విన్నపింప బడుతున్నాయి. ఆళ్వార్ల దివ్యప్రబంధాలు భగవత్ప్రభావాన్ని నిర్ధారించి, బాహ్యకుదృష్టుల సిద్ధాంతాలను నిరసించడంలోనే ప్రధానమైన దృష్టిని కల్గినవి. అందువల్లనే ఈ ఆళ్వార్లకు **"ఉయిర్ ఇడాదవర్"** అని తిరునామాన్ని ఆచార్యహృదయకారులు నాయనార్ పెట్టారు. **"వైయమ్ తకళియా"** అని, **"అన్బే తకళియా"** అని అంటూ పొయ్‌కై ఆళ్వార్లు. పూదత్తాళ్వార్లు దీపాన్ని వెలిగించగా, పేయాళ్వార్లు **"తిరుక్కణ్డేన్ పొన్ మేని కణ్డేన్"** అని ప్రారంభించి తాము భగవానుని దర్శించి అనుభవించిన రీతిని తెలియజేశారు. కనుక ముదలాళ్వార్లు ముగ్గురు అనుగ్రహించిన మూడు తిరువన్దాదులు భగవదనుభవప్రధానాలు. తిరుమళిశైప్పిరాన్ ఆ అనుభవమనే పైరులోని కలుపును తమ రెండు దివ్యప్రబంధాలద్వారా తొలగించారు. భగవదనుభవంలోని కలుపు ఏమంటే- ఇతర దేవతలపట్ల పరత్వబుద్ధిని కల్గి ఉండడమే. ఈ కలుపు ఉంటే భగవదనుభవమనే పైరు వృద్ధి కాదు. కనుక, **"నాన్ముగనై నారాయణన్ పడైత్తాన్"** అనే మొదటి పాశురంనుండి **"ఇని యుణిన్దేన్ ఈశఱ్కుమ్ నాన్ముగఱ్కుమ్ దెయ్వమ్"** అనే చివరి పాశురంవరకు మొదటి ప్రబంధమైన నాన్ముగన్ తిరువన్దాదిలోను, **"అన్ఱు నాన్ ముదఱ్పయన్ద ఆదిదేవ నల్లైయే"** (తిరుచ్చంద-5), **"ఒన్ఱిరణ్డు కణ్ణినానుమ్ ఉన్నై యేత్తవల్లనే"** (తిరుచ్చంద-7), అని ప్రారంభించి, **"కాణిలుమ్"** (తిరుచ్చంద-69), **"కున్దమోడు"** (తిరుచ్చంద-70), **"పణ్డులావు"** (71), **"పోదిల్ మఞ్జై"** (72), **"కేడిల్ శీర్"** (108), **"శలమ్ కలన్ద"** (113) అనే పర్యంతం చరమప్రబంధమైన తిరుచ్చందవిరుత్తంలో సందేహం, భ్రమ లేని రీతిలో శ్రీమన్నారాయణ పరత్వాన్ని నిర్ధారించిన ఈ ఆళ్వార్లు శ్రీవైష్ణవలోకానికి మహోపకారాన్ని చేశారు. **"తెరి త్తెళ్ళాది వాశిత్తుమ్ కేట్టుమ్ వణఙ్గి వళిపట్టుమ్ పూశిత్తుమ్ పోక్కినేన్ పోదు"** (నాన్ముగన్‌తిరు-63) అని తాము కాలక్షేపం చేసే రీతిని అనుసంధించే ఈ ఆళ్వార్ల శ్రీసూక్తులు మన కాలక్షేపానికి దారి చూపుతున్నాయి - అని గ్రహించాలి.

❀❀❀

వాళి తిరునామం

అన్బుడన్ అన్దాది తొణ్ణూఱ్ఱుఒరైత్తాన్ వాళియే
అళగారుమ్ తిరుమళిశై యమర్న్ద శెల్వన్ వాళియే
ఇన్బమికు తైయిల్ మకత్తిన్ ఇఱ్ఱు వన్దాన్ వాళియే
ఎళిచ్చివిరుత్తమ్ నూఱ్ఱిరుపతు ఈన్దాన్ వాళియే
మున్బుకత్తిల్ వన్దుతిత్త మునివనార్ వాళియే
ముళు పెరుకిల్ పొన్ని యెతిర్ మితన్ద శొల్లోన్ వాళియే
నన్బువియిల్ నాలాయిరత్తెళునూఱ్ఱాన్ వాళియే
నఙ్గళ్ పత్తిశారర్ ఇరు నఱ్పదఙ్గళ్ వాళియే

(పేమతో 96 పాశురాలను కల నాన్ముకన్ తిరువన్దాది ప్రబంధాన్ని అనుగ్రహించిన (చెప్పిన) వారికి మంగళం, అందం అతిశయించి ఉండే తిరుమళిశైలో వేంచేసి ఉండే భక్తిసంపన్నులకు మంగళం. బహుసుఖప్రదమైన తైమాసం మఘానక్షత్రంలో ఈలోకంలో అవతరించినవారికి మంగళం. ప్రకాశించే తిరుచ్చందవిరుత్త ప్రబంధాన్ని 120 పాశురాలతో అనుగ్రహించినవారికి మంగళం. పూర్వం ద్వాపరయుగంలో ఈ లోకానికి వచ్చి అవతరించిన మునీంద్రులకు మంగళం. పూర్ణమైన కావేరీనదీ ప్రవాహంలో ఈది ఎదురు వచ్చిన శ్రీసూక్తులను కలవారికి మంగళం. ఈ భూమిలో **4,700** సంవత్సరాలు జీవించినవారికి మంగళం. మన భక్తిసారుల చక్కని శ్రీచరణద్వయానికి మంగళం.)

తిరుచ్చందవిరుత్తం - నామవైశిష్ట్యం :

ఈ ప్రబంధానికి తిరుచ్చందవిరుత్త మనే పేరు ఎందువల్ల ఏర్పడింది ?- అనే విషయాన్నిగూర్చి **మహావిద్వాన్ కాంచీ ప్ర.భ. అణ్ణంగరాచార్యస్వామివారు** తమ దివ్యార్థదీపికా వ్యాఖ్యలో ఈ విధంగా సెలవిచ్చారు.

సంస్కృతభాషలో స్రగ్ధర, శార్దూలవిక్రీడితం, వసంత తిలకం మొదలైన పేర్లను కల ప్రసిద్ధాలైన వృత్తాలు కొన్ని ఉన్నాయి. ఆ విధంగా ద్రావిడభాషలో ఆశిరియ విరుత్తం, కలివిరుత్తం- మొదలైన పేర్లను కల్గిన వృత్తాలు ఉన్నాయి. ఈ ప్రబంధం చందవిరుత్తమనే పేరును కల్గిన వృత్తవిశేషంతో కూర్పబడిందనే కారణంగా, ఈ ప్రబంధవైశిష్ట్యాన్ని తెలిపే, మంగళార్థకమైన **"తిరు"** అనే పదాన్ని ముందు చేర్చి తిరుచ్చందవిరుత్తమనే పేరుతో ఈ కృతి వ్యవహరింపబడుతున్నది. ఈరీతిలోనే ఛందోనామానుగుణంగా నమ్మాళ్వార్లు అనుగ్రహించిన నాల్గు ప్రబంధాలలో

రెండవ ప్రబంధం **"తిరువాశిరియ"**మనే పేరుతో వ్యవహరింపబడడాన్ని గమనించవచ్చు. అయితే, ద్రావిడభాషలో ఆశిరియవిరుత్తం వలె చందవిరుత్తమనే పేరుతో ప్రత్యేకమైన వృత్తం ఏమీ లేదు. ఆ ఆశిరియవృత్త విశేషమే ఇది. కర్ణశ్రావ్యతను ఎక్కువగా కల్గిన ఛందస్సుతో కూర్పబడింది కనుక చందవిరుత్తమని వ్యవహరింప బడుతున్నదని చెప్పాలి. మిగిలిన ప్రబంధాలకంటే ఈ ప్రబంధంలో గల కర్ణశ్రావ్యతాతిశయం దీనిని గోష్ఠిలో అనుసంధించేటపుడు సర్వానుభవగోచరం కదా! గురువు, లఘువు, గురువు, లఘువు- అనే క్రమంలోని ఈవృత్తం పఠించినపుడు ఏర్పడే మధురమైన నినాదం శ్రోతల హృదయాలను, ఉజ్జీవిత లూగిస్తుంది. సంస్కృతంలో పంచచామరంవంటి వృత్తాలలో ఇటువంటి వైలక్షణ్యాన్ని గమనించవచ్చు.

తత్పార్థాన్ని సుస్పష్టంగా, నిర్ద్వంద్వంగా ప్రతిపాదించడంలో ఇతర దివ్యప్రబంధాలకంటే ఈ ప్రబంధం ప్రాథమ్యాన్ని, ప్రాధాన్యాన్ని కల్గినది. నమ్మాళ్వార్ల, కులశేఖరాళ్వార్ల, తిరుమఙ్గైయాళ్వార్ల దివ్యప్రబంధాలలోవలె భగవద్విశ్లేష- సంశ్లేషానుభవాత్మకాలైన వాగ్విన్యాసాలు ఇందులో కన్పించవు. అతిగహనాలైన వేదాంతతత్వాల ఆవిష్కరణమే ఇందులో ప్రధానంగా చేయబడుతుంది. దేవతాంతరాల అవరత్వప్రతిపాదనలో, శ్రీమన్నారాయణపరత్వ ప్రతిపాదనలో ఈ దివ్యసూరికి గల శ్రద్ధాతిశయం సువిదితం. అదే ఈప్రబంధంలో గోచరిస్తుంది. అంతేకాక, శ్రీమన్నారాయణుని సర్వాంతర్యామిత్వానుసంధానంలో ఈ ఆళ్వార్లకు గల ఆదరం ఈ ప్రబంధంలో ఎక్కువగా స్ఫుటంగా కన్పిస్తుంది. భగవానుని దివ్యాత్మ స్వరూపాన్నిగూర్చి, జ్ఞానశక్తి ముఖాద్యనంతకల్యాణగుణాలను గూర్చి, ఆ గుణపరీవాహరూపాలైన అవతారాలను, అవతారచేష్టితాలనుగూర్చి, భగవానుని దివ్యమంగళరూప- దివ్యాభరణ- దివ్యాయుధాలనుగూర్చి, దివ్యమహిషీ వర్గాన్నిగూర్చి తమకు కల్గిన అనుభవాన్ని తిరుమళిశై ఆళ్వార్లు వ్యక్తం చేసే రీతిలో ఈ ప్రబంధం ప్రాదుర్భవించింది. ఇది అంతా సహృదయ హృదయానుభవవేద్యమేకదా!

ఆళ్వార్ల ఐకకంఠ్యం :

నాలాయిరదివ్యప్రబంధంలోని **24** ప్రబంధాలను అనుగ్రహించిన పన్నెండుమంది దివ్యసూరుల ఐకకంఠ్యాన్ని నిరూపించే పలు సూక్తులు ఉన్నాయి. ఈ విషయంలో తిరుచ్చందవిరుత్తప్రబంధాన్ని ఆధారంగా చేసికొని కొన్ని ఉదాహరణలుమాత్రం సంగ్రహంగా ప్రస్తావింపబడుతున్నాయి.

1. పెరియాళ్వార్లు- తిరుమళిశై ఆళ్వార్లు

భగవానుని తిరుమేని స్పర్శవల్ల కల్గిన ఆనందంచేత ఆదిశేషుని పడగలు వికసిస్తాయి- అని అంటూ పెరియాళ్వార్లు తిరుప్పల్లాణ్డు ప్రబంధంలో **"పడుత్త పైన్నాకణై ప్పళ్ళికొణ్డానుక్కు"** (9) అని పలికారు. తిరుమళిశై ఆళ్వార్లు ఇదే భావాన్ని **"పణత్తలై శెఙ్గణాకణై"** అనే (15) ప్రయోగంలో వ్యక్తం చేశారు. **"పడుక్కప్పట్టు స్వసంశ్లేషత్తాలే వికసితమాకానిన్ఱళ్ళ ఫణత్తై యుడైయనాయ్"** అనే తిరుప్పల్లాణ్డు వ్యాఖ్యానశ్రీసూక్తి, **"ఉన్నుడైయ స్పర్శత్తాలే వికసితమాన ఫణత్తిన్మేలే"** అనే తిరుచ్చందవిరుత్తవ్యాఖ్యాన శ్రీసూక్తి స్మరణీయాలు. ఈవిధంగా వీరిరువురి సూక్తుల మధ్య గల పలు అర్థసంవాదాలు సహృదయభావ్యాలు.

2. ఆణ్డాళ్- తిరుమళిశైప్పిరాన్

తిరుమళిశైప్పిరాన్ తిరుచ్చందవిరుత్తంలోని 28వ పాశురంలో **"పావనీర్- కిడన్దు... కడన్ద"** అని అంటూ భగవానుని సముద్రశయన- మథనాలను ఒకే పాశురంలో ప్రస్తావించగా, వానిని గోదాదేవి తిరుప్పావై ప్రబంధంలో ఆద్యంతాలలో ప్రస్తుతించారు.

3. నమ్మాళ్వార్లు- తిరుమళిశైప్పిరాన్

తిరుమళిశై ఆళ్వార్లు తిరుచ్చందవిరుత్తంలో 8వ పాశురంలోగల **"అణ్ణామాయ వప్పుఱత్తు ఆదియాన వానవర్క్కుమ్"** అనే సూక్తిని పెరియవాచ్చాన్‌పిళ్ళై- **"లీలావిభూతిక్కు అప్పుఱత్తిల్ అణ్ణశబ్దవాచ్యమాన పరమపదత్తిల్ వర్త్తిక్కిఱ జగత్కారణభూతరాన నిత్యసూరికళుక్కుమ్"** అని అంటూ పరమాత్మ సంకల్పాధీనమైన నిత్యసూరుల జగత్కారణత్వం ఈ సూక్తి సూచిస్తున్నదని అన్నారు. నమ్మాళ్వార్లు తిరువాయ్‌మొళిలో. **"ఏళ్ఉలకిన్ ముదలాయ వానోర్"** అని పల్కిన సూక్తిని నమ్బిళ్ళై **"ఏళ్ఉలకుక్కుమ్ ముదలా యిరుక్కిఱ వానోర్ - ఎన్ఱ నిత్యసూరికళుక్కు విశేషణమాకవుమామ్. అప్రభూషణాధ్యాయత్తిలే శ్రీకౌస్తుభత్తాలే జీవసమష్టియై ధరిక్కుమ్ ఎన్ఱుమ్, శ్రీవత్సత్తాలే ప్రకృతిప్రాకృతజఙ్గళై ధరిక్కుమ్ ఎన్ఱుమ్ శొల్లానిన్ఱతిఱే"** అని వివరించారు. పెరియవాచ్చాన్‌పిళ్ళైకూడా ఇరుపత్తు నాలాయిరప్పడిలో -**"నిత్యసూరికళుక్కుమ్ కారణత్వ ముణ్డో? ఎన్నిల్, అప్రభూషణాధ్యాయత్తిన్బడియే శ్రీకౌస్తుభత్తాలే జీవసమష్టియై ధరిక్కుమెన్ఱుమ్"**. ఇత్యాదిగా వ్యాఖ్యానించారు. దీనిని బట్టి ఈ రెండు సూక్తుల అర్థసామ్యం సుస్పష్టం. ఇంతేకాక **"నడన్ద కాల్‌కళ్ నొన్దవో ?"** ఇత్యాది తిరుచ్చందవిరుత్తసూక్తికి **(61)**, **"అడియారల్లల్ తవిర్త్త వశైవో"** (తిరువాయ్‌మొళి-8-3-5) అనే నమ్మాళ్వార్ల

సూక్తికి మధ్య గల సామ్యంకూడా ఇంకొక ఉదాహరణ. ఇటువంటి వీరిరువురి ఐకకంఠ్యాన్ని నిరూపించే సూక్తులు వీరి ప్రబంధాలలో చాలా ఉన్నాయి.

4. తొణ్డరడిప్పొడి ఆళ్వార్- తిరుమళిశైప్పిరాన్

తొణ్డరడిప్పొడి చేసిన- **"అమరవోర్ అళ్గమాఱుమ్ వేద మోర్ నాన్గుమ్"** అనే (తిరుమాలై-45) ప్రయోగానికి, తిరుమళిశైప్పిరాన్ చేసిన **"అళ్గ మాఱుమ్ వేదనాన్గుమ్"** (తిరుచ్చంద-15) అనే ప్రయోగానికి మధ్య ఉండే అర్థసామ్యం గమనించతగినది.

5. తిరుప్పాణ్ ఆళ్వార్లు- తిరుమళిశైప్పిరాన్

తిరుప్పాణ్ ఆళ్వార్లు అమలనాదిపిరాన్ ప్రబంధంలో **"మన్ని పాయ్ వడవేఙ్గడమామలై నిన్రాన్ అరఙ్గత్తరవినణైయాన్"** అని అంటూ శ్రీవేంకటేశ్వరుడే ఉత్తరవాకిటినుండి వచ్చి ప్రవేశించి శ్రీరంగంలో శయనించాడని అన్నారు. తిరుమళిశైప్పిరాన్ తిరుచ్చందవిరుత్తంలో గల 60వ పాశురంలో **"వేఙ్గడత్తుళ్ నిన్ఱు.... శెఙ్గోల్ తడమ్ కుడన్దైయుళ్ కిడన్ద మాలుమ్"** అని అంటూ ఇదేరీతిలో పల్కడం గమనించవచ్చు. అక్కడ వేంకటేశ్వరుడు శ్రీరంగంలో శయనించాడని తిరుప్పాణ్ అనగా, ఇక్కడ తిరుక్కుడన్దైలోకి వచ్చి శయనించాడని చెప్పబడింది.

6. తిరుమంగై ఆళ్వార్లు- తిరుమళిశైప్పిరాన్ :

భగవదవతారాలలోని దివ్యలీలలను పురాణేతిహాసాలు సంస్కృతభాషలో విస్తృతంగా వర్ణించాయి. వీటిలో చోటు చేసికోని అపూర్వమైన కొన్ని లీలలను తమ దివ్యజ్ఞానంతో దర్శించిన దివ్యసూరులు దివ్యప్రబంధాలలో ప్రస్తావించారు. అటువంటివాటిలో శ్రీరాముడు చిన్న వయస్సులో తన వింటికి బంతిని సంధించి మంథర (గూని)పై ప్రయోగించి ఆమె గూనితనాన్ని పోగొట్టాడని నమ్మాళ్వార్లు తిరువాయ్మొళిలో **"కూనేయ్ శిదైయ వుణ్డవిల్ నిఱుత్తిల్ తెఱిత్తాయ్"** (1-5-5) అని తిరుమంగై ఆళ్వార్లు పెరియతిరుమొళిలో **"ఒరుకాల్ నిన్ఱ ఉణ్ణై కొణ్డు"** (10-6-2) అని వర్ణించారు. ఈ లీలను తిరుమళిశైప్పిరాన్ తిరుచ్చందవిరుత్తంలో **"కూనకమ్ పుకత్తెఱిత్త"** (30) అని, **"కొణ్ణై కొణ్డ... కూని కూన్.... అరఙ్గ వోట్టి'** (49) అని రెండుమార్లు ప్రస్తావించడం విశేషం. **"కూనికూన్"** అనే ప్రయోగంలోని స్వాపదేశార్థాన్ని పెరియవాచ్చాన్‌పిళ్ళై **"కీళ్ శొన్న వడిపుక్కుమ్ ఒప్పనైక్కుమ్ శేరాతే అవళుక్కు నిరూపకమాయ్ ప్పోన్ర కూనై. ఇత్తాల్ - స్వరూప విరోధియు మాయ్, దేహాహమ్, మనుష్యాహమ్ - ఎన్ఱ నిరూపకముమాయ్, స్వరూప**

త్తుక్కు అవద్యముమాయిరున్దుళ్ళ అహంకారత్తై నినైక్కిఱార్" అని వివరించడం కూడా విశేషం.

తిరుమళిశైప్పిరాన్- మధురకవులు

మధురకవి ఆళ్వార్లు కణ్ణినుణ్శిఱుత్తాంబు ప్రబంధంలో - **"మిక్క వేదియర్"** (9) అనే ప్రయోగాన్ని చేశారు. ఈ ప్రయోగంలోని **"మిక్క"** అనే విశేషాన్ని వేదవిదులకు విశేషణంగా అన్వయించి ముందు ఒక అర్థాన్ని చెప్పి, తరువాత వేదానికి విశేషణంగా చేసి- **"శుడర్ మికు శురుది- ఎన్గిఱపడియే ప్రత్యక్షాది ప్రమాణఙ్గళిల్ అధికమాన వేదప్రమాణమ్"** అని వివరించారు. తిరుమళిశైప్పిరాన్ తిరుచ్చందవిరుత్తంలోని **"నిలాయ శీర్ వేదవాణర్"** (9) అనే ప్రయోగాన్నికూడా పెరియవాచ్చాన్‌పిళ్ళై **"నిలాయ శీర్ వేదమ్- ఎన్ఱ వేదవిశేషణ మాయ్, నిత్యత్వాపౌరుషేయత్వ నిర్దోషత్వఙ్గళాలే కారణదోషబాధక ప్రత్యయాది దోషరహిత కల్యాణగుణఙ్గళై చ్చొల్లి నిర్ణాకవుమామ్"** అని వ్యాఖ్యానించారు. దీనినిబట్టి ఈరెండు సూక్తులలోని అర్థసామ్యం స్ఫుటమవు తున్నది.

8. పేయాళ్వార్లు- తిరుమళిశైయాళ్వార్లు :

భగవానుడు ఆయా యుగాలలోని జనుల గుణానురూపంగా తన తిరుమేని వర్ణాన్ని వేర్వేరుగా మార్చుకొంటాడు. కృతాదియుగాలలోని చేతనులు తమ సాత్త్వికగుణానుగుణంగా శ్వేతాదివర్ణాలని కోరుకొంటారు. కనుక ఆవర్ణంలో భగవానుడు మాటి వారిని సంతోషింపజేస్తాడు. త్రేతాయుగంలో ఎఱ్ఱని రంగును, ద్వాపరయుగంలో నాచురంగువంటి వర్ణాన్ని, కలియుగంలో నీలమేఘవర్ణాన్ని స్వీకరిస్తాడు. ఈ అంశాన్ని తిరుమళిశైప్పిరాన్ -**"పాలిన్ నీర్మై"** (44) అనే పాశురంలో, **"నిగళ్న్దాయ్ పాల్ పొన్"** (24) అని నాన్మకన్ తిరువన్దాదిలో ప్రస్తావించగా, తిరుమఱ్ఱి మన్నన్ **'తిరువడివిల్ కరు నెడుమాల్ శేయన్"** (3) అని తిరునెడున్దాణ్డకమ్‌లో, పేయాళ్వార్లు **"నిఱమ్ వెళితు శెయ్తు"** (56) అని మూన్ఱామ్ తిరువన్దాదిలో ప్రస్తావించడాన్ని గమనించవచ్చు.

ప్రకృతగ్రంథ ముద్రణనుగూర్చి

ఇటువంటి గంభీరమైన తత్త్వార్థాలలో విశేషార్థాలతో నిండుకొని ఉండే ఈ దివ్యప్రబంధాన్ని అర్థతాత్పర్యాలతో ప్రచురించి, సామాన్యపాఠకులకు అందజేయా లనే ఉద్దేశ్యంతో ఈ గ్రంథం ముద్రింపబడుతున్నది. ఇదే పద్ధతిలో గత ఏడు **"దివ్యసూరిసూక్తి వైభవము"** అనే పేరుతో పొయ్‌కై ఆళ్వార్ల ముదల్ తిరువన్దాది,

పూదత్తాళ్వార్‌ల ఇరణ్డామ్ తిరువన్దాది, పేయాళ్వార్‌ల మూన్ఱామ్ తిరువన్దాది అర్థతాత్పర్యాలతో ముద్రింపబడ్డాయి. వరుసలో నాల్గవవారైన తిరుమళిశైప్పిరాన్ కృతిలో ఒకటి అయిన తిరుచ్చందవిరుత్తం ఇపుడు ముద్రింపబడుతున్నది. అపుడు ఆ గ్రంథాన్ని ముద్రించడానికి కావలసిన ఆర్థికసాహ్యాన్ని భక్తితో శ్రద్ధతో అందించిన హైదరాబాద్‌వాసులు, ఆస్తికాగ్రేసరులు **శ్రీమాన్. పి. గోపాలకృష్ణమూర్తిగారే** మళ్ళీ ఇపుడు ప్రకృతగ్రంథముద్రణంలోకూడా ఆర్థిక భారాన్ని వహించడం వారి సౌజన్యాన్ని, ఆళ్వార్ల సూక్తులపట్ల వారికి గల భక్తిప్రపత్తులను, సంప్రదాయప్రచారం లోని వారి అచంచల శ్రద్ధను తెలుపుతున్నవి. వారికి హార్దికంగా నా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను. తాము ఈ ఏడు అక్టోబరు 29, 30, 31వ తేదీలలో విశాఖలో భగవద్రామానుజుల దివ్యస్మృతిగా జరిపే ఉభయవేదాంత పండిత సభల గుర్తుగా ఈ గ్రంథాన్ని ప్రచురించాలని ఆశపడిన **శ్రీగోపాలకృష్ణమూర్తిగారు ధన్యులు.** వారి ఈ సంప్రదాయసేవ అప్రతిహతంగా నిరంతరం కొనసాగాలని, దానికి అవసరమైన శక్తియుక్తులను, ఆయురారోగ్యాలను అనుగ్రహించమని, శ్రీనివాసప్రభువును ప్రార్థిస్తున్నాను. పాశురాలకు ప్రతిపదార్థ, తాత్పర్యాలతో పాటు, పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానానుసారంగా ప్రతి పాశురానికి అవతారిక ఇవ్వబడింది. అవతారికలో ఆ పాశురప్రమేయం సూచింపబడుతుంది కదా ! నేను చేసిన ఈ ప్రయత్నాన్ని ఆమోదించి, ఆశీర్వదించి, సదా మార్గదర్శనాన్ని చేసిన పితృపాదులు, **న్యాయవేదాంత విద్వాన్ ఈయుణ్ణి రంగాచార్యస్వామివారి** సన్నిధిలో సవినయంగా ప్రణమిల్లుతున్నాను. ముద్రణలో చోటు చేసికొన్న స్ఖాలిత్యాలను క్షమతో సహించవలసినదిగా విజ్ఞులైన దోషజ్ఞులను వేడుతున్నాను. చాలా తక్కువ కాలవ్యవధిలో గ్రంథాన్ని చక్కగా డి.టి.పి చేసి సహకరించిన **శ్రీమతి జయలక్ష్మిగారికి, శ్రీచంద్రశేఖర్‌గారికి,** అందంగా అచ్చువేసిన శ్రీహర్షవర్ధన్‌గారికి కృతజ్ఞతలు. శ్రీయఃపతి కరుణవల్ల నాలాయిరంలోని మిగిలిన ప్రబంధాలకు కూడా ఈ రీతిలోనే టీకాతాత్పర్యాలు ముద్రింపబడగలవని విశ్వసిస్తున్నాను. ఈ గ్రంథాన్ని ఆదరించి, సద్వినియోగం చేసికోవలసినదిగా సహృదయపాఠకులను ఆహ్వానిస్తూ,

స్వస్తి.

తిరుమళిశైప్పిరాన్ అనుగ్రహించిన

తిరుచ్చన్దవిరుత్తము

తరుచ్చన్దప్పొళిల్ తళువు తారణియిన్ తుయర్ తీర,
త్తిరుచ్చన్దవిరుత్తమ్ శెయ్ తిరుమళిశై ప్పిరన్ వరుమూర్,
కరుచ్చన్దమ్ కారగిలుమ్ కమళ్ కోజ్గు మణ నాఱుమ్,
తిరుచ్చన్దత్తుడన్ మరువు తిరుమళిశై వళమ్బదియే.

ఉలగు మళిశైయు ముళ్ళుణర్న్దు, తమ్మిల్
పులవర్ పుగళ్ళోలాల్ తూక్క, ఉలగుతన్నై
వైత్తెడుత్త పక్కత్తుమ్, మానీర్ మళిశైయే
వైత్తెడుత్త పక్కమ్ వలిదు.

యమునాకల్యాణిరాగం - రూపకతాళం

పూనిలాయ ఐన్దుమాయ్ పుసఱ్కణిన్ట నాన్గుమాయ్,
త్తీనిలాయ మూన్ఱు మాయ్ చ్చిఱన్దకాల్ ఇరణ్డుమాయ్,
మీనిలాయ దొన్ఱు మాగి వేఱు వేఱు తన్మైయాయ్,
నీ నిలాయ వణ్ణ నిన్నై యార్ నినైక్కవల్లరే? 1

ఆఱు మాఱు మాఱుమాయ్ ఓరైన్దు మైన్దు మైన్దుమాయ్,
ఏఱు శిరిరణ్డు మూన్ఱు మేళు మాఱు మెట్టుమాయ్,
వేఱు వేఱు ఞాన మాగి మెయ్యినోడు పొయ్యుమాయ్,
ఊఱొడోశైయాయనైన్దు మాయవాయ మాయనే ! 2

ఐన్దు మైన్దు మైన్దు మాగి యల్లవన్ఱ్ఱుళాయుమాయ్,
ఐన్దు మూన్ఱు మొన్ఱు మాగి నిన్ట వాదిదేవనే !,
ఐన్దు మైన్దు మైన్దు మాగి యన్దరత్తనైన్దు నిన్ఱు,
ఐన్దుమైన్దు మాయ నిన్నై యావర్ కాణవల్లరే ! 3

మూన్ఱు ముప్పదాఱినోడు ఒరైన్దు మైన్దు మైన్దు మాయ్,
మూన్ఱు మూర్తి యాగి మూన్ఱు మూన్ఱు మూన్ఱుమాయ్,

త్రోస్టుశోది మూస్టుమాయ్ త్తుళక్కమిల్ విళక్కమాయ్,
ఏన్టె నాని యుళ్పుగున్నదెన్కొలో ! నెమ్మిశనే ! 4

నిన్టియఙ్గ మొన్టలా వురుక్కళ్తోఱు మావియాయ్,
ఒన్టియుళ్ కలన్దు నిన్ట నిన్నతన్మై యిన్నదెన్టు,
ఎన్టుమ్ యార్క్కు మెణ్ణిఉన్ద వాదియాయ్ నిన్నున్దివాయ్,
అన్టు నాన్మగఱ్ఱాయున్ద ఆదిదేవ! నల్లెయే. 5

నాగ మేన్దు మేరువెఱ్ఱె నాగ మేన్దు మణ్ణినై,
నాక మేన్దు మాకమాక మాక మేన్దు వార్పునల్,
మాక మేన్దు మఙ్గుల్ తీయోర్ వాయు వైన్దవైన్దు కాత్తు,
ఏకమేన్ది నిన్ట నీర్మై నిన్గణే యియన్టదే 6

ఒన్టిరణ్డు మూర్త్తియాయ్ ఉఱక్కమో డుణర్చ్చియాయ్,
ఒన్టిరణ్డు కాలమాగి వేలైశాల మాయినాయ్,
ఒన్టిరణ్డు తీయు మాగి ఆయనాయ మాయనే !,
ఒన్టిరణ్డు కణ్ణినాను మున్నై యేత్తవల్లనే. 7

ఆదియాన వానవర్క్కు మణ్డ మాయ వప్పుఉత్తు,
ఆదియాన వానవర్క్కు మాదియాన వాది నీ,
ఆదియాన వానవాణర్ అన్దకాల నీ యురైత్తి,
ఆదియాన కాలనిన్నై యావర్ కాణవల్లరే? 8

తాదులావు కొన్టైమాలై తున్ను శెఞ్జడై చ్చివన్,
నీదియాల్ వణఙ్గు పాద నిన్మలా నిలాయ శీర్,
వేదవాణర్ కీదవేళ్ళి నీదియాన కేళ్వియార్,
నీదియాల్ వణఙ్గుగిన్ట నీర్మై నిన్గణ్ నిన్టదే. 9

తన్నుళే తిరైత్తెళుమ్ తరఙ్గ వెణ్డడఙ్గడల్,
తన్నుళే తిరైత్తెళున్దు అడఙ్గుగిన్ట తన్మైపోల్,
నిన్నుళే పిఱన్దిఉన్దు నిఱ్పవుమ్ తిరిపవుమ్,
నిన్నుళే యడఙ్గుగిన్ట నీర్మై నిన్గణిన్టదే. 10

అపరూపరాగం - రూపకతాళం

శొల్లినాల్ తొడర్చి నీ శొలప్పడుమ్ పొరుళుమ్ నీ,
శొల్లినా ఱ్ఱొలప్పడాదు తోన్టుగిన్ట శోది నీ,
శొల్లినా ఱ్ఱడైక్కనీ పడైక్క వన్దు తోన్టినార్,
శొల్లినా ఱ్ఱురుఙ్గ నిన్ కుణఙ్గళ్ శొల్లవల్లరే! 11

ఉలగుతన్నై నీ పడైత్తి యుళ్ళొడుక్కి వైత్తి, మీణ్డు
ఉలగుతన్నుళే పిఱత్తి యోరిడత్తై యుల్లెయాల్ !,
ఉలగునిన్నొడొన్టి నిఱ్క వేఱునిర్ర్తి యాదలాల్,
ఉలగు నిన్నై యుళ్ళశూళ్ల్ యావరుళ్ళవల్లరే. 12

ఇన్నై యెన్ట శొల్లలావతిల్లై యాదుమ్, ఇట్టిడై
ప్పిన్నై కేళ్వ నెన్బర్ ఉన్ పిణక్కుణర్న్ద పెర్ర్తియోర్,
పిన్నైయాయ కోలమోడు పేరు మూరు మాదియుమ్,
నిన్నై యార్ నినైక్కవల్లర్ నీర్మైయాల్ నినైక్కిలే. 13

తూయ్మై యోగ మాయినాయ్ ! తుళ్ళాయఙ్గల్ మాలైయాయ్ !,
ఆమై యాగి యాళ్కడర్ర్తాయిన్ట వాది దేవ !, నిన్
నామదేయ మిన్న దెన్న వల్ల మల్ల వాగిలుమ్,
శామవేదకీ దనాయ శక్కరపాణి యల్లెయే. 14

అఙ్గ మాఱు వేద నాన్గు మాగి నిన్టవర్ర్తాళే,
తఙ్గుగిన్ట తన్మైయాయ్ ! తడఙ్గడ ఱ్ఱణత్తలై,
చ్చెఙ్గణాకణై క్కిడన్ద శెల్వ మల్కు శీరినాయ్ !,
శఙ్గవణ్ణ మున్న మేని శార్ఙ్గపాణి యల్లెయే ! 15

తలైక్కణత్తుగట్కుళుమ్బు శాది శోది తోర్ర్తమాయ్,
నిలైక్కణఙ్గళ్ కాణ వన్దు నిర్ర్తియేలుమ్ నీడిరుమ్,
కలైక్కణఙ్గళ్ శొఱ్ఱారుళ్ కరుత్తినాల్ నినొక్కాణా,
మలైక్కణఙ్గళ్ పోలుణర్త్తుమ్ మాట్చి నిన్టన్ మాట్చియే. 16

ఏకమూర్తి మూన్టు మూర్తి నాలు మూర్తి నన్మై శేర్,
పోకమూర్తి పుణ్ణియత్తిన్ మూర్తి యెణ్ణిల్ మూర్తియాయ్,

నాకమూర్తి శయనమాయ్ నలజ్గడ ఱ్కిడన్దు, మేల్
ఆకమూర్తి యాయ వణ్ణ మెన్గొల్ ఆదిదేవనే! 17

విడత్త వాయోరాయిర మిరాయిరజ్గణ్ వెన్దళల్,
విడుత్తు వీళ్విలాద పోగ మిక్కశోది తొక్కశీర్,
తొడుత్తు మేల్ వితానమాయ పొవ నీరరావణై,
పడుత్త పాయిల్ పళ్ళికొళ్వ దెన్ గొల్ వేలై వణ్ణనే ! 18

పుళ్ళదాగి వేదనాన్గు మోదినాయ్ అదన్టియుమ్,
పుళ్ళిన్ వాయ్ పిళన్దు పుట్కొడి ప్పిడిత్త పిన్నరుమ్,
పుళ్ళై యూర్ది యాదలాలదెన్ గొల్ మిన్ గొళ్ నేమియాయ్,
పుళ్ళిన్ మెయ్ప్పగై క్కడల్ కిడత్తల్ కాదలిత్తదే. 19

కూశ మొన్టు మిట్టి మాశుణమ్ పడుత్తు, వేలైనీర్
పేశ నిన్ట తేవర్ వన్దు పాడ మున్ కిడన్దదుమ్,
పాశ నిన్ట నీరిల్ వాళు మామైయాన కేశవా!,
ఏశ వన్టు నీ కిడన్ద వాఱు కూఱు తేఱవే. 20

అఠాణారాగం - ఆదితాళం

అరజ్గనే! తరజ్గనీర్ కలజ్గ వన్టు కున్టు శూళ్,
మరజ్గళ్ తేయ మానిలమ్ కులుజ్గ మాశుణమ్ శులాయ్
నెరుజ్గ, నీ కడైన్దపోదు నిన్ట శూరర్ ఎన్ శెయ్దార్?,
కురజై యాళుగన్ద వెనై! కూఱు తేఱ వేఱిదే. 21

పణ్డు మిన్టు మేలుమాయ్ ఓర్ పాలనాగి, శాలమేళుమ్
ఉణ్డు మణ్డి యాలిలై త్తుయిన్ట వాదిదేవనే !,
వణ్డు కిణ్డు తణ్డుళాయలజ్గలాయ్ !, కలన్ద శీర్
పుణ్డరీకపావై శేరు మార్ప ! పూమినాదనే ! 22

వానిఱత్తోర్ శీయమాయ్ వళైన్ద వాళెయిన్ఱవన్,
ఊన్ నిఱత్తుకిర్తల మళుత్తినా యులాయ శీర్,
నానిఱత్త వేదనావర్ నల్ల యోగినాల్ వణజ్గు,
పానిఱ క్కడల్ కిడన్ద పఱ్పనాబ నల్లయే. 23

కజై నీర్ పయన్దపాద పజ్గయత్తెమ్మణ్ణలే !,
అజై యాళి శఙ్గ తణ్డు విల్లుమ్ వాళు మేన్దినాయ్ !,
శిజ్గ మాయ దేవదేవ ! తేనులావు మెన్మలర్
మజై, మన్ని వాళుమ్ మార్ప ! ఆళిమేని మాయనే ! 24

వరత్తినిల్ శిరత్తై మిక్క వాళెయిన్ఱుమన్ఱవన్,
ఉరత్తినిల్ కరత్తై వైత్త ఉకిర్త్తలత్తై యూన్టినాయ్,
ఇరత్తి నీ యిదెన్న పొయ్? ఇరన్దమణ్ వయిన్ఱుళే
కరత్తి, ఉన్ కరుత్తై యావర్ కాణవల్లర్ కణ్ణనే ! 25

ఆణినోడు పెణ్ణు మాగి యల్లనోడు నల్లవాయ్,
ఊణొడోశై యూఱు మాగి యొన్టలాద మాయైయాయ్,
ప్పూణి పేణు మాయనాగి ప్పాయ్యినోడు మెయ్యుమాయ్,
క్కాణిపేణు మాణియాయ్ క్కరన్దు శెన్ట కళ్వనే! 26

విణ్ కడన్ద శోదియాయ్ ! విళజ్గు శానమూర్త్తియాయ్,
పణ్ కడన్ద తేశ మేపు పావనాశ నాదనే !,
ఎణ్ కడన్ద యోగినోడిరన్దు శెన్టు మాణియాయ్,
మణ్ కడన్ద వణ్ణ నిన్నై యార్ మదిక్కవల్లరే? 27

పడైత్త పారిడన్దు అళన్దు అదుణ్డుమిళ్న్దు ప్పావనీర్,
పడైత్తు అడైత్తదిఱ్కిడన్దు మున్ కడైన్ద పెన్ఱియాయ్ !,
మిడైత్త మాలి మాలి మాన్ విలజ్గు కాలనూర్ పుక,
ప్పడైక్కలమ్ విడుత్త పల్పడైత్తడక్కై మాయనే ! 28

పరత్తిలుమ్ పరత్తై యాది పావనీరణై క్కిడన్దు,
ఉరత్తిలు మొరుత్తినన్నై వైత్తుకన్దదన్టియుమ్,
నరత్తిలుమ్ పిఱత్తి నాద శానమూర్తియాయినాయ్,
ఒరుత్తరుమ్ నినాదు తన్మై యిన్నదెన్నవల్లరే? 29

వానగముమ్ మణ్ణగముమ్ వెఱ్ఱు మేళ్కడల్గళుమ్,
పోనగమ్ శెయ్దు ఆలిలైత్తుయిన్ట పుణ్డరీకనే !,

తేనగమ్ శెయ్ తణ్ణఱుమలర్త్తూయ్ నన్మాలైయాయ్!,
కూనగమ్బుగ త్తెఱిత్త కొన్ఱవిల్లి యల్లైయే. 30

బ్యాగడైరాగం - తరిపుటైతాళం

కాలనేమి కాలనే ! కణక్కిలాద కీర్త్తియాయ్ !,
శాల మేల్మ ముణ్డు పణ్డోర్ పాలనాయ పణ్బనే !,
వేలై వేవ నిల్ వళైత్త వెల్ శినత్త వీర !, నిన్
పాలరాయ పత్తర్ శిత్తమ్ ముత్తి శెయ్యుమ్ మూర్త్తియే! 31

కురక్కిన ప్పడైకొడు కురై కడలి నీమ్దుపోయ్,
అరక్కరజ్గరజ్గ వెమ్ శరమ్ తురన్ద వాది నీ,
ఇరక్క మణ్ కొడుత్తవఱ్కు ఇరక్క మొన్ఱు మిన్ఱియే,
పరక్క వైత్తళన్దుకొణ్డ పఱ్పాద నల్లైయే. 32

మిన్నిఱత్తు ఎయిన్ఱరక్కన్ వీల్మ వెఞ్చరమ్ తురన్దు,
పిన్నవఱ్కురుళ్ పురిన్దు అరశళిత్త పెన్ఱిమోయ్ !,
నన్నిఱత్తోరిన్ శొలేల్మై పిన్నైకేళ్వ !, మన్ను శీర్
ప్పొన్నిఱత్త వణ్ణనాయ పుణ్డరీక నల్లైయే. 33

ఆదియాది యాది నీ యొరణ్డమాది యాదలాల్,
శోదియాద శోది నీ యదుణ్మైయిల్ విళఙ్గినాయ్,
వేదమాగి వేళ్వియాగి విణ్ణినోడు మణ్ణుమాయ్,
ఆదియాగి యాయనాయ మాయ మెన్న మాయమే ! 34

అమ్బులావు మీను మాగి యామైయాగి, ఆళ్మియార్
తమ్బిరానుమాగి మిక్క తన్బుమిక్క దన్టియుమ్,
కొమ్బురావు నుణ్మరుఙ్గల్ ఆయర్మాదర్ పిళ్ళైయాయ్,
ఎమ్బిరాను మాయవణ్ణ మెన్గొలో ఎమ్మీశనే ! 35

అడకత్త పూణ్ములై యశోదైయాయ్చ్చి పిళ్ళైయాయ్,
శాడుదై త్తోర్ పుళ్ళతావి కళ్ళతాయ పేయ్ముగళ్,
వీడ వైత్త వెయ్య కొఞ్జైయివెలముదుశెయ్తు,
ఆడగక్కై మాదర్వాయ్ అముద ముణ్డదెన్ గొలో. 36

కాయ్త్త నీళ్ విళఙ్గని యుదిర్త్తెదిర్న్ద పూఙ్గురున్దమ్
శాయ్త్తు, మా పిళన్ద కైత్తలత్త కణ్ణనెన్బరాల్,
ఆయ్చ్చి పాలై యుణ్డు మణ్ణై యుణ్డు వెణ్ణెయుణ్డు, పిన్
పేయ్చ్చి పాలై యుణ్డు పణ్డోరేనమాయ వామనా ! 37

కడఙ్గలన్ద వన్కరి మరుప్పొశిత్తు ఓర్ పొయ్గై వాయ్,
విడఙ్గలన్ద పామ్బిన్మేల్ నడమ్ పయిట్ట నాదనే !,
కుడఙ్గలన్ద కూత్తనాయ కొణ్డల్ వణ్ణ !, తణ్డుళాయ్
వడఙ్గలన్ద మాలై మార్ప ! కాలనేమి కాలనే ! 38

వెఞ్చెడుత్తు వేలైనీర్ కలక్కినా యదన్టియుమ్,
వెఞ్చెడుత్తు వేలైనీర్ వరమ్బుకట్టి వేలై శూళ్,
వెఞ్చెడుత్త విళిశూళ్ ఇలఞ్జైకట్టళిత్త నీ,
వెఞ్చెడుత్తు మారికాత్త మేగవణ్ణ నల్లైయే. 39

ఆనైకాత్తు ఓరానైకొన్టదన్టి యాయర్పిళ్ళైయాయ్,
ఆనై మేయ్త్తి ఆనెయుణ్డి యన్ఱు కున్ఱ మొన్టినాల్,
ఆనై కాత్తు మైయరిక్కణ్ మాదరార్ తిఱత్తు, మున్
ఆనై యన్ఱు శెన్ఱడర్ త్తమాయ మెన్న మాయమే. 40

ఆరభిరాగం - రూపకతాళం

ఆయనాగి యాయర్ మఙ్గై వేయతోళ్ విరుమ్బినాయ్,
ఆయనిన్నై యావర్వల్ల రమ్బరత్తొడిమ్బరాయ్,
మాయమాయ మాయికొల్ అదన్టి నీ వగుత్తలుమ్,
మాయ మాయ మాక్కినా యున్ మాయమున్ఱు మాయమే. 41

వేటిశైన్ద శెక్కర్ మేని నీఱణిన్ద పున్శడై,
కీఱు తిఙ్గళ్ వైత్తవన్ కైవైత్త వన్ కపాల మిశై,
ఊఱు శెఞ్చురుదియాల్ నిఱైత్త కారణన్దనై,
ఏఱు శెన్ఱడర్త్త ఈశ! పేశు కూశ మిన్టియే. 42

వెళ్ళినత్త వేళ్వెణ్ మరుప్పొశిత్తు, ఉరుత్త మా
కళ్ళనై క్కడిన్దు మణ్ణళన్దు కొణ్డకాలనే !,

వజ్జనత్తు వన్ద పేయ్చ్చి యావిపాలుళ్ వాజ్గినాయ్,
అజ్జనత్త వణ్ణనాయ ఆదిదేవనల్లైయే. 43

పాలిన్ నీర్మై శెమ్బొన్ నీర్మై పాశియిన్ పశుమ్ పుఱమ్,
పోలు నీర్మై పొఱ్ఱుడైత్తడుత్తు వణ్డు విణ్డులామ్,
నీల నీర్మై యెన్టివై నిఱైన్ద కాలమ్ నాన్గుమాయ్,
మాలిన్ నీర్మై వైయగమ్ మఱైత్తతెన్న నీర్మైయే. 44

మణ్ణళాయ్ కొల్ విణ్ణళాయ్ కొల్ మణ్ణళే మయజ్గినిన్ట,
ఎణ్ణమెణ్ణకప్పడాయ్‌కొల్ ఎన్న మాయై, నిన్టమర్
కణ్ణళాయ్ కొల్ శేయై కొలనన్దన్మేఱ్కిడన్ద వెమ్
పుణ్ణియా!, పునన్దూయలజ్గలమ్బునిదనే! 45

తోడు పెన్ఱ్ఱ తణ్డూయలజ్గల్ ఆడు శెన్నియాయ్,
క్కోడు పన్ఱ్ఱి యూళ్ది యేన్ది యజ్జైై పుళ్ళూర్దియాల్,
నాడు పెన్ఱ్ఱ నన్మై నణ్ణ మిల్లై యేనుమ్ నాయినేన్,
వీడుపెన్ఱ్ఱిఱప్పాడుమ్ పిఱప్పఱుక్కు మాశొలే. 46

కారొడొత్త మేని నజ్గళ్ కణ్ణ! విణ్ణిన్ నాదనే!,
నీరిడత్త రావణై క్కిడత్తి యెన్బర్ అన్టియుమ్,
ఓరిడత్తై యల్లై ఎల్లై యిల్లై యెన్బరాదలాల్,
శేర్విడత్తై నాయినేన్ తెరిన్దిజైైఞ్ఞుమా శొలే. 47

కున్టిల్ నిన్ట వానిరున్ద నీళ్‌కడఱ్కిడన్ద, మణ్
ఒన్ట శెన్టతొన్టై యుణ్టతొన్టిడన్ద పన్టియాయ్,
నన్ట శెన్ట నావన్ఱ్ఱుళ్ నల్లుయిర్ పడైత్తవర్క్కు,
అన్ట తేవరమైత్తళిత్త వాదిదేవ నల్లైయే. 48

కొణ్టై కొణ్ట కోదై మీదు తేనులావు కూనికూన్,
ఉణ్టై కొణ్టరజ్గవోట్టి యుళ్మగిఴ్న్ద నాదనూర్,
నణ్టై యుణ్ట్ నారై పేర వాళైపాయ, నీలమే
అణ్టైకొణ్ట కెణ్టై మేయు మన్దణిరరజ్గమే. 49

వెణ్టిరై క్కరుజ్గడల్ శివన్దు వేవ, మున్నొరునాళ్
తిన్టిఱల్ శిలైక్కై వాళి విట్ట వీరర్ శేరుమూర్,
ఎణ్టిశైక్కణజ్గళు మిజైైఞ్జి యాడు తీర్త్త నీర్,
వణ్డిరత్త శోలైవేలి మన్నుశీరరజ్గమే. 50

తోడిరాగం - ఆదితాళం

శరజ్గళై త్తురన్దు విల్ వళైత్తిలజ్జై మన్నవన్,
శిరజ్గళ్ పత్తుఱుత్తుదిర్త్త శెల్వర్ మన్ను పొన్నిడమ్,
పరన్దు పొన్నిరన్దు నున్ది వన్దలైక్కుమ్ వార్ పునల్,
అరజ్గ మెన్బర్ నాన్మగ త్తయన్ పణిన్ద కోయిలే. 51

పొన్ఱ్ఱై యున్ఱ్ఱ మున్ఱ్ఱల్‌యానై పోరెదిర్న్దు వన్దై,
ప్పన్ఱ్ఱి యున్ఱ్ఱుమన్ఱ్ఱదన్ మరుప్పొశిత్త పాకనూర్,
శిన్ఱ్ఱెయిన్ఱ్ఱు మున్ఱ్ఱల్ మూజ్గిల్ మూన్టుతణ్డర్ ఒన్టినర్,
అన్ఱ్ఱపత్తర్ శున్ఱ్ఱి వాఴుమన్దణీ రరజ్గమే. 52

మోడి యొడిలచ్చొయాయ శాబ మెయ్ది ముక్కణాన్,
కూడు శేనై మక్కళోడు కొణ్డు మణ్డి నెఞ్ఞమత్తు
ఓడ, వాణనాయిరమ్ కరజ్గఴిత్త వాదిమాల్,
పీడు కోయిల్ కూడు నీరరజ్గమెన్టు పేరదే. 53

ఇలై త్తలై చ్చురన్దరన్దు ఇలజ్జై కట్టఴిత్తవన్,
మలైత్తలై పిఱన్దిఴిన్దు వన్దు నున్దు శన్దనమ్,
కులైత్తలై త్తిఱుత్తెఱిన్ద కుజ్గుమక్కుఴమ్బినోడు,
అలైత్తూఴుగు కావిరి యరజ్గమేయ వణ్ణలే. 54

మన్నుమా మలర్క్కూత్తి వైయమజ్జై మైన్దనాయ్,
పిన్ను మాయర్ పిన్నైతోళ్ మణమ్ పుణర్న్దదట్టియుమ్,
ఉన్న పాద మెన్న శిన్నై మన్న వైత్తు నల్‌కినాయ్,
పొన్నిశూఴరజ్గ మేయ పుణ్డరీక నల్లైయే. 55

ఇలజ్జైమన్న నైన్దొడైన్దు పైన్దలై నిలత్తుక,
క్కలజ్గ వన్టు శెన్టు కొన్టు వెన్టికొణ్డ వీరనే!,

విలఙ్గు నూలర్ వేదనావర్ నీదియాన కేళ్వియార్,
వలఙ్గొళ క్కుడన్దైయుళ్ క్కిడన్ద మాలు మల్లెయే. 56

శఙ్గు తఙ్గు మున్గైనఙ్జె కొఙ్జె తఙ్గలున్ఱ్ఱవన్,
అఙ్గమఙ్గ అన్ఱు శెన్ఱడర్ తైఞిన్ద ఆళ్ఞియాన్,
కొఙ్గు తఙ్గు వార్కుళల్ మడన్దైమాల్ కుడైన్ద నీర్,
పొఙ్గుతణ్ కుడన్దైయుళ్ కిడన్ద పుణ్డరీకనే! 57

మరఞ్జెడ నడన్దడర్త్తు మత్తయానై మత్తగత్తు,
ఉరఞ్జెడ ప్పుడైత్తోర్ కొమ్బుశిత్తుకన్ద వుత్తమా!,
తురఙ్గమ్ వాయ్ పిళన్దు మణ్ణళన్ద పాద!, వేదియర్
వరఙ్గొళ క్కుడన్దైయుళ్ కిడన్ద మాలు మల్లెయే. 58

శాలివేలి తణ్వయల్ తడమ్ కిడఙ్గు పూమ్బుళిల్,
కోల మాడ నీడు తణ్ కుడన్దై మేయ కోవలా!,
కాలనేమి వక్కిరన్ కరన్ ముఱన్ శిరమువై,
కాలనోడు కూడ విఙ్కునిత్త విత్తైక్ వీరనే! 59

శెళుఙ్గొళు మెబ్బరుమ్ పని పొళిన్దిడ, ఉయర్న్ద వేయ్
విళున్దులర్ నైళున్దు విణ్బుడైక్కుమ్ వేఙ్గడత్తుళ్ నిన్ఱు,
ఎళున్దిరున్దు తేన్ పొరున్దు పూమ్బుళిల్ తళైక్కొళుమ్,
శెళున్దడమ్ కుడన్దైయుట్కిడన్ద మాలు మల్లెయే. 60

కళ్యాణిరాగం - రూపకతాళం

నడన్ద కాల్గళ్ నొన్దవో ! నడుఙ్గ శాల మేనమాయ్,
ఇడన్ద మెయ్ కులుఙ్గవో ! విలఙ్గు మాల్ వరైచ్చురమ్,
కడన్ద కాల్ పరన్ద కావిరి క్కరై క్కుడన్దైయుళ్,
కిడన్దవాఱు ఎళున్దిరున్దు పేశు వాళి కేశనే! 61

కరణ్డ మాడు పొయ్గైయుళ్ కరుమ్ పనై పెరుమ్ పళమ్,
పురణ్డు వీళ వాళై పాయ్ కుఱుఙ్గుడి నెడుమ్తకాయ్!,
తిరణ్డ తోళిరణియన్ శినఙ్గొళాగ మొన్ఱైయుమ్,
ఇరణ్డు కూఱు శెయ్దుగన్ద శిఙ్గ మెన్బదున్నైయే! 62

నన్ఱిరున్దు యోగనీది నణ్ణువార్కళ్ శిన్ఱైయుళ్,
శెన్ఱిరున్దు తీవినైగళ్ తీర్త్త దేవదేవనే !,
కున్ఱిరున్ద మాడనీడు పాడగత్తు మూరగత్తుమ్,
నిన్ఱిరున్దు వెంశికణ్ణై క్కిడన్ద తెన్న నీర్మైయే! 63

నిన్ఱతెన్నై యూరకత్తు ఇరున్దతెన్నై పాడకత్తు,
అతన్ఱు వెంశికణ్ణై క్కిడన్దతు ఇన్నిలాద మున్నెలామ్,
అన్ఱు నాన్ పిఱన్దిలేన్ పిఱన్దపిన్ మఱన్దిలేన్,
నిన్ఱదు మిరున్దదుమ్ కిడన్దదు మెన్నెఞ్ఞళే. 64

నిఱ్పదు మోర్ వెఱ్పగ త్తిరుప్పు విణ్ కిడప్పదుమ్,
నఱ్పెరుమ్ తిరైక్కడలుళ్ నానిలాద మున్నెలామ్,
అఱ్పుద ననన్దశయన నాదిపూతన్ మాదవన్,
నిఱ్పదు మిరుప్పదుమ్ కిడప్పదు మెన్నెఞ్ఞళే. 65

ఇన్ఱు శాదల్ నిన్ఱు శాదలన్ఱియారుమ్ వైయకత్తు,
ఒన్ఱినిన్ఱు వాళ్దలిన్మై కణ్డుమ్ నీశరెన్గొలో!,
అన్ఱు పారళన్ద పాదపోదై యొన్ఱి వానిన్మేల్,
శెన్ఱు శెన్ఱు దేవరాయ్ ఇరుక్కిలాద వణ్ణమే. 66

శణ్డ మణ్డలత్తిమాడు శెన్ఱ వీడు పెఱ్ఱ్ఱు, మేల్
కణ్డు వీడిలాదకాద లిన్ప నాళు మెయ్దువీర్!,
పుణ్డరీక పాద పుణ్ణియ కీర్తి నుమ్ శెవి మడుత్తు
ఉణ్డు, నుమ్ముఱు వినై త్తుయరుళ్ నీఙ్గి యుయ్మినో. 67

ముత్తిఱత్తు వాణియత్తు ఇరణ్డిలొన్ఱుమ్ నీశర్కళ్,
మత్తరాయ్ మయఙ్గిన్ఱతు ఇట్టదిలిఱన్దు పోన్దు,
ఎత్తిఱత్తు ముయ్వదు ఓరుపాయ మిల్లై యుయ్కుఱిల్,
తొత్తిఱుత్త తణ్డువాయ్ నన్మైవై వాళ్త్తి వాళ్మినో. 68

కాణిలు మురుపోలార్ శెవిక్కినాద కీర్ త్తియార్,
పేణిలుమ్ వరన్దర మిడుక్కిలాత దేవరై,
ఆణ మెన్ఱడైన్దు వాళు మాదర్గాళ్ ! ఎమ్మాదిపాల్,
పేణినుమ్ పిఱప్పినుమ్ పిణక్కఱుక్క కిఱ్ఱ్ఱిరే. 69

కున్దమోడు శూలమ్ వేల్గళ్ తోమరజ్గళ్ తణ్డు వాళ్,
పన్దమాన దేవర్కళ్ పరన్దు వానక ముఱు,
వన్ద వాణ నీరైళ్ఞూఱు తోళ్గళై త్తుణిత్త నాళ్,
అన్దవన్ద వాకుల మమరరే యఱివరే. 70

సావేరిరాగం - తిరిప్పుటైతాళం

వణ్డులావు కోదైమాతర్ కారణత్తినాల్ వెకుణ్డు,
ఇణ్డవాణ నీరైళ్ఞూఱు తోళ్గళై త్తుణిత్త నాళ్,
ముణ్డన్ నీఱన్ మక్కళ్ వెప్పు మోడి యజ్గి యోడిడ,
క్కణ్డు నాణి వాణనుక్కిరజ్గినా నెమ్మాయనే. 71

పోదిల్ మజ్గై పూదలక్కిళత్తి దేవి యున్టియుమ్,
పోదు తజ్గు నాన్మొకన్ మకన్ అవన్ మగన్ శొలిల్,
మాదు తజ్గు కూఱ నేఱుతూర్ది యెన్ఱు, వేదనూల్
ఓదుగిన్ఱతు ఉణ్మై యల్లదిలై మన్ఱుఱైక్కిలే. 72

మరమ్ పొద చ్చరమ్ తురన్దు వాలి వీళ్ మున్నోర్నాళ్,
ఉరమ్బొద చ్చరమ్ తురన్ద ఉమ్బరాళి యెమ్బిరాన్,
వరఙ్గుఱిప్పిల్ వైత్తవర్ క్కలాదు వాన మాళిలుమ్,
నిరమ్బు నీడు పోగ మెత్తిఱత్తుమ్ యార్క్కు మిలైయే. 73

అఱిన్దఱిన్దు వామన అడియిణై వణఙ్గినాల్,
శెఱిన్దెళున్ద ఞానమోడు శెల్వముమ్ శిఱన్దిడుమ్,
మఱిన్దెళున్ద తెణ్డిరైయుళ్ మన్ను మాలై వాళ్త్తినాల్,
పఱిన్దెళున్దు తీవినైగళ్ పన్ఱుఱుదల్ పాన్మైయే. 74

ఒట్టినిన్ఱు నన్ఱువమ్ శెయ్తు ఊళియూళితోఱెలామ్,
నిన్ఱు నిన్ఱవన్మణఙ్గళుళ్ళి యుళ్ళమ్ తూయరాయ్,
శెన్ఱు శెన్ఱు దేవదేవర్ ఉమ్బరుమ్బరుమ్బరాయ్,
అన్ఱి యెఙ్గళ్ శెఙ్గణ్మాలై యావర్ కాణవల్లరే. 75

పున్బుల వళియడైత్తు అరక్కిలచ్చినై శెయ్దు,
నన్బుల వళి తిఱన్దు ఞాననఱ్చుడర్ కొళీఇ,

ఎన్బిలెళ్కి నెఱ్ఱురుగి యుళ్ కనిన్దు ఎళున్దదోర్,
అన్బిలన్ఱి యూళియాని యావర్ కాణ వల్లరే. 76

ఎట్టు మెట్టు మెట్టుమా యోరేళుమేళు మేళుమాయ్,
ఎట్టు మూన్టు మొన్టు మాగి నిన్ట వాది దేవనై,
ఎట్టినాయ పేదమోడు ఇఱైఞ్జినిన్టవన్ పెయర్,
ఎట్టెళుత్తు మోదువార్కళ్ వల్లర్ వాన మాళవే. 77

శోర్విలాద కాదలాల్ తుడక్కుఱా మనత్తరాయ్,
నీరరావణై క్కిడన్ద నిన్మలన్ నలఙ్గళుల్,
ఆర్వమోడు ఇఱైఞ్జి నిన్ట అవన్ పెయ రెట్టెళుత్తుమ్,
వారమాగ మోదువార్కళ్ వల్లర్ వాన మాళనే. 78

పత్తినోడు పత్తుమాయ్ ఓరేళినోడు ఓరొన్బదాయ్,
ప్పత్తినాట్టిశై క్కణిన్ట నాడు పెన్ఱి నన్మైయాయ్,
ప్పత్తినాయ తోన్ఱిమోడు ఓరాన్ఱిల్ మిక్క వాదిపాల్,
పత్తరా మవర్క్కలాదు ముత్తి మున్ఱిలాగుమే. 79

వాశి యాగి నేశ మిట్టి వన్దిదిర్న్ద దేనుకన్,
నాశ మాగి నాళులప్ప నన్మై శేర్ పనఙ్గనిక్కు,
వీశి మేల్ నిమిర్న్దతోళి నిల్లై యాక్కినాయ్ కళఙ్కు,
ఆశైయా మవర్క్కలాల్ అమరరాక లాగుమే. 80

శురుట్టిరాగం - తిరిప్పుటైతాళం

కడైన్ద పాఱ్కడఱ్కిడన్దు కాలనేమియై క్కడిన్దు,
ఉడైన్ద వాలితన్దనుక్కు ఉదవవన్దిరామనాయ్,
మిడైన్ద వేళ్ మరఙ్గళు మడఙ్గ ఎయ్దు, వేఙ్గడ
మడైన్ద మాల పాదమే యడైన్దు నాళు ముయ్మినో. 81

ఎత్తిఱత్తు మొత్తునిన్ట ఉయర్న్దుయర్న్ద పెన్ఱిమోయ్,
ముత్తిఱత్తు మూరినీరరావణై త్తుయిన్ట, నిన్
పత్తఱత్త శినైయోడు నిన్ట పాశమ్ విట్టవర్క్కు,
ఎత్తిఱత్తు మిన్ప మిఱ్ఱు మఱ్ఱు మెఱ్ఱు మాగుమే. 82

మట్టులావు తణ్డుళ్లాయలజ్గలాయ్ ! పులన్ కళ్లల్,
విట్టు వీళ్విలాద పోకమ్ విణ్ణిల్ నణ్ణి యేఱినుమ్,
ఎట్టినో డిరణ్డినుమ్ కయిన్నీరినాల్ మనన్దనై
క్కట్టి, వీడిలాదు వైత్తకాదలిన్బమాకుమే. 83

పిన్ పిఱక్క వైత్తనన్ కొల్ అన్టినిన్ను తన్కళ్లఱుక్క,
అన్బుతైక్క వైత్త నాళఱిన్దనన్ కొల్ అళియాన్,
తన్టిఱుత్తోరన్బిలా అఱివిలాద నాయినేన్,
ఎన్దిఱుత్తిలెన్ కొల్ ఎమ్బిరాన్ కుఱిప్పిల్ వైత్తదే. 84

నచ్చరావణై క్కిడన్ద నాద! పాద పోదినిల్,
వైత్త శినై వాఙ్గువిత్తు నీఙ్గ విక్క నీ యినమ్,
మెయ్త్తన్ వల్లె యాదలాల్ అఱిన్దనన్ నిన్మాయమే,
ఉయ్త్తు నిన్మయక్కినిల్ మయక్కలెన్నై మాయనే ! 85

శాడు శాడు పాదనే! శలఙ్గలన్ద పొయ్గైవాయ్,
ఆడరవిన్ వన్ పిడర్ నడమ్ పయిన్ట నాదనే !,
కోడు నీడు కైయ! శెయ్య పాద నాళు ముళ్ళినాల్,
వీడనాగ మెయ్ శెయాద వణ్ణ మెన్గొల్ కణ్ణనే ! 86

నెన్నీరి పెన్నీర కణ్ణన్ విణ్ణినాదనోడు పోదిన్మేల్,
నన్నీరవత్త నాదనోడు మన్నీరుముళ్ళ వానవర్,
కన్నీరపెన్నీరియాల్ వణఙ్గు పాద! నాద! వేద, నిన్
పన్నీరలోర్ పన్నీరు మన్నీర తున్నీరిలేన్ ఉరైక్కిలే. 87

వెళ్ళై వేలై వెఱుపునాట్టి వెళ్ళెయిన్నీరరా వళాయ్,
అళ్ళలాయ్ క్కడైన్దవన్ను అరువరైక్కోరామైయాయ్,
ఉళ్ళ నోయ్గళ్ తీర్ మరున్దు వానవర్క్కు అళిత్త, ఎమ్
వళ్ళలారై యన్టి మన్నీర్ తెయ్వమ్ నాన్ మదిప్పనే. 88

పార్ మిగుత్త పార మున్నొళిచ్చువా నరుచ్చునన్,
తేర్ మిగుత్తు మాయ మాక్కి నిన్ను కొన్టు వెన్టి శేర్,

మారతర్క్కు వాన్ కొడుత్తు వైయ మైవర్పాలదామ్,
శీర్ మిగుత్త నిన్నలా లోర్ దెయ్వమ్ నాన్ మదిప్పనే. 89

కులఙ్గళాయ ఈరిరణ్డి లొన్టిలుమ్ పిఱన్దిలేన్,
నలఙ్గళాయ నఱ్కులైగళ్ నాలిలుమ్ నవిన్టిలేన్,
పులన్గళైన్దుమ్ వెన్టిలేన్ పొఱియిలేన్ పునిద !, ని
న్నిలఙ్గుపాద మన్టి మన్నీర్ పన్నీరే నెమ్మినే! 90

శంకరాభరణ రాగం - రూపకతాళం

పణ్ణులావు మెన్మొళి ప్పదైత్తడఙ్గణాళ్ పొరుట్టు,
ఎణ్ణిలా వరక్కురై నెరుప్పినాల్ నెరుక్కినాయ్,
కణ్ణలాలోర్ కణ్ణిలేన్ కలన్ద శున్నీరమ్ మున్నీరిలేన్,
ఎణ్ణిలాద మాయ నిన్నై ఎన్నుళ్ నీక్కలెన్నుమే. 91

విడైక్కులఙ్గళ్ ఏడడర్తు వెన్టివేఱ్కుణ్ మాదరార్,
కడిక్కలన్ద తోళ్ పుణర్న్ద కాలియాయ ! వేలై నీర్,
పడైత్తడైత్తు అదిఱ్కిడన్దు మున్ కడైన్ద నిన్టనక్కు,
అడైక్కలమ్ పుగున్ద ఎన్నై యఙ్జలెన్న వేణ్డుమే. 92

శురుమ్బరఙ్గ తణ్డుళ్లాయ్ తుదైన్దలర్న్ద పాదమే,
విరుమ్బి నిన్టిరైఞ్జువేఱ్కు ఇరఙ్గ రఙ్గవాణనే !,
కరుమ్బిరున్ద కట్టియే! కడఱ్కిడన్ద కణ్ణనే !,
ఇరుమ్బరఙ్గ వెఞ్జరన్దురన్ద విల్లిరామనే! 93

ఊనిన్మేయ ఆవి నీ ఉఱుక్కమోడుణర్చి నీ,
ఆనిన్మేయ ఐన్దు నీ అవన్నీరుళ్ నిన్ట తూయ్మై నీ,
వానినోడు మణ్ణుమ్ నీ వళఙ్గడ ఱ్చియనుమ్ నీ,
యాను నీ యదన్టి యెమ్బిరానుమ్ నీ యిరామనే ! 94

అడక్కరుమ్ పులన్గళైన్దు అడక్కి యాశై యామనై,
తుడక్కఱుత్త వన్దునిన్తొళిఱ్కుణ్ నిన్ట వెన్నై నీ,
విడక్కరుది మెయ్ శెయాదు మిక్కోరాశై యాక్కిలుమ్,
కడఱ్కిడన్ద నిన్నలాలోర్ కణ్ణిలే నెమ్మణ్ణలే! 95

వరమ్బిలాద మాయై మాయ! వైయ మేఴుమ్ మెయ్మ్మైయే,
వరమ్బిలూఴి యేత్తిలుమ్ వరమ్బిలాద కీర్తియాయ్,
వరమ్బిలాద పల్పిఱప్పు అఱుత్తు వన్దు నిన్ కఴల్,
పొరున్దు మా దిరున్ద నీ వరమ్ శెయ్ పుణ్డరీకనే! 96

వెయ్య వాఴి శఙ్గు తణ్డు విల్లుమ్ వాళు మేన్దుశీర్
క్కైయ!, శెయ్య పోదిల్ మాదు శేరు మార్ప ! నాదనే !,
ఐయిలాయ వాక్కైనో యఱుత్త వన్దు నిన్నడైన్దు,
ఉయ్వతు ఒరుపాయమ్ నీ యెనక్కు నల్క వేణ్డుమే. 97

మఱున్దుఱున్దు వఞ్చమా౯్ఠి ఐమ్బులన్కళాశైయుమ్
తుఱున్దు, నిన్గణాశైయే తొడర్న్దు నిన్ట నాయినేన్,
పిఱన్దిఱున్దు పేరిడర్ శుఴిక్కణిన్ట నీఙ్గుమా,
మఱన్దిడాదు మ౯్ఠినక్కు మాయ! నల్క వేణ్డుమే. 98

కాట్టి నాన్ శెయ్ వల్వినై ప్పయన్ట్టనాల్ మనన్దనై,
నాట్టి వైత్తు నల్లవల్ల శెయ్య వెణ్ణినా రెన,
క్కేట్టదన్టి యెన్న దావి పిన్నై కేళ్వ! నిన్నొడుమ్,
పూట్టివైత్త ఎన్నై నిన్నుళ్ నీక్కల్ పూవైవణ్ణనే! 99

పిఱప్పినోడు పేరిడర్ శుఴిక్కణిన్ట నీఙ్గుమఱితు,
ఇఱప్ప వైత్త ఞాననీశరై క్కరైక్కొడే౯్ఠిమా,
పెఱుక్కరియ నిన్న పాద పత్తియాన పాశనమ్,
పెఱుక్కరియ మాయనే! ఎనక్కు నల్క వేణ్డుమే! 100

శెంజురుట్టిరాగం - రూపకతాళం

ఇరన్దురైప్పదుణ్డు వాఴి యేమనీర్ నిఱత్తమా,
వరన్దరుమ్ తిరుక్కుఱిప్పిల్ వైత్తదాగిల్ మన్నుశీర్,
ప్పరన్ద శినై యొట్టి నిన్ట నిన్న పాదపఙ్కయమ్,
నిరన్దరమ్ నినైప్పదాగ నీ నినైక్కవేణ్డుమే. 101

విళ్వీలాద కాదలాల్ విళఙ్గు పాదపోదిల్ వైత్తు,
ఉళ్ళువేవతూననోయొఴిక్కుమా తెఴిక్కు నీర్,

ప్పళ్ళి మాయ! పట్టియాయ వెట్టివీర! కుట్టినాల్,
తుళ్ళునీర్ వరమ్బు శెయ్ద తోట్టల్! ఒన్ట శొల్లిడే. 102

తిరుక్కలన్దు శేరు మార్ప ! దేవదేవ దేవనే!,
ఇరుక్కలన్ద వేదనీది యాగినిన్ట నిన్మలా !,
కరుక్కలన్ద కాళమేగ మేనియాయ! నిన్ పెయర్,
ఉరుక్కలన్దు ఒఴివిలాదురైక్కుమాఱురై శెయే. 103

కడుమ్ కవన్దన్ వక్కరన్ కరన్ మురన్ శిరమువై,
ఇడన్దు కూఱు శెయ్ద పల్ పడై త్తడక్కై మాయనే!,
కిడన్దిరున్దు నిట్టియఙ్గు పోదునిన్న పొఱ్కఴల్,
తొడర్న్దు వీళ్వినాదదోర్ తొడర్చి నల్క వేణ్డుమే! 104

మణ్ణై యుణ్డుమిఴ్న్దు పిన్ ఇరన్దు కొణ్డళన్దు, మణ్
కణ్ణుళల్ల దిలై యెన్ట వెట్ట కాల మాయినాయ్!,
పణ్ణై వెట్ట విన్ శొల్మఱై కొఱైతఙ్గు పఙ్గయ
క్కణ్ణ!, నిన్నవణ్ణ మల్ల దిలై యెణ్ణుమ్ వణ్ణమే. 105

కఱుత్తెదిర్న్ద కాలనేమి కాలనోడు కూడ వన్ట,
అఱుత్త వాఴి శఙ్గు తణ్డు విల్లుమ్ వాళు మేన్దినాయ్!,
తొఱు క్కలన్ద పూనమదొఴిక్క అన్ట కున్టమున్,
పొఱుత్త నిన్ పుకఴ్కలా లోర్ నేశ మిలై నెఱ్ఱమే! 106

కాయ్ శినత్త కాశిమన్నన్ వక్కరన్ పవుణ్డిరన్,
మాశినత్త మాలిమాన్ శుమాలి కేశి తేనుకన్,
నాశము౯్ఠిఱు వీళ నాళ్ కవర్న్ద నిన్కఴల్కలాల్,
నేశ పాశ మెత్తిఱత్తుమ్ వైత్తిడే నెమ్మినే! 107

కేడిల్ శీర్ వరత్తనాయ్ క్కెడుమ్ వర త్తయనరన్,
నాడినోడు నాట్ట మాయిరత్తనాడు నణ్ణినుమ్,
వీడదాన పోగమెయ్ది వీ౯్ఠిరున్ద పోదిలుమ్,
కూడు మాశై యల్లదొన్టు కొళ్వనో కుఱిప్పిలే. 108

శురుక్కువారై యిట్టియే శురుఙ్గినాయ్ శురుఙ్గియుమ్,
పెరుక్కువారై యిట్టియే పెరుక్క మెయ్దు పెఱ్ఱియోయ్!,
శెరుక్కువార్కళ్ తిక్కుణఙ్గళ్ తీర్ త్తదేవదేవన్ ఎట్ట,
ఇరుక్కువాయ్ మునిక్కుణఙ్గళేత్త యాను మేత్తినేన్. 109

తూయనాయు మట్టియుమ్ శురుమ్బులావు తణ్డుళాయ్,
మాయ! నిన్నై నాయినేన్ వణఙ్గి వాళ్త్తు మీదెలామ్,
నీయుమ్ నిన్ కుఱిప్పినిల్ పాఱుత్తు నల్కు వేలైనీర్,
ప్పాయలోడు పత్తర్ శిత్తమ్ మేయ వేలై వణ్ణనే. 110

మోహనరాగం - రూపకతాళం

వైదు నిన్నై వల్లవా పళ్ళిత్తవర్క్కు మాఱిల్ పోర్,
శెయ్దు నిన్న శెఱ్ఱత్తియిన్ వెన్దవర్ క్కుమ్ వన్దునై,
ఎయ్దలాగు మెన్బర్ ఆదలా లెమ్మాయ! నాయినేన్,
శెయ్ద కుఱ్ఱమ్ నఱ్ఱమాగవే కొళ్ ళాలనాదనే! 111

వాళ్గళాగి నాళ్గళ్ శెల్ల నోయ్మై కుట్టి మూప్పెయ్ది,
మాళునాళతు ఆదలాల్ వణఙ్గి వాళ్ త్తెన్నైఞ్జమే!,
ఆళదాగు నన్మై యెన్ను నన్గుణర్న్దు అదట్టియుమ్,
మీళ్విలాద పోగమ్ నల్క వేణ్డుమ్ మాల పాదమే. 112

శలఙ్గలన్ద శెఞ్జై క్కఱుత్త కణ్డన్ వెణ్డలై,
ప్పులన్ కలఙ్గ ఉణ్ణ పాదకత్తన్ వన్ తుయర్ కెడ,
అలఙ్గన్మార్పిల్ వాశనీర్ కొడుత్తవ నడుత్తశీర్,
నలఙ్గొళ్ మాలై నణ్ణుమ్ వణ్ణ మెణ్ణ వాళ్గి నెఞ్జమే. 113

ఈనమాయ వెట్టు నీక్కి యేద మిట్టి మీదు పోయ్,
వాన మాళవల్లెయేల్ వణఙ్గి వాళ్త్తెన్ నెఞ్జమే!,
ళానమాగి వాయిళాగి ళాలముఱ్ఱు మోరెయిఱ్ఱు,
ఏనమా యిడన్ద మూర్తి యెనై పాద మెణ్ణియే. 114

అత్తనాగి యన్నై యాగి యాళు మెమ్బిరానుమాయ్,
ఒత్తొవ్వాద పల్పిఱప్పాళ్గిత్తు నమ్మై యాట్కొళ్వాన్,

ముత్తనార్ ముకున్దనార్ పుగున్దు నమ్ముళ్ మేవినార్,
ఎత్తినాల్ ఇడర్కడల్ కిడత్తి యేళై నెఞ్జమే ! 115

మాఱు శెయ్ద వాళరక్కన్ నాళులప్ప, అట్టిలఙ్గై
నీఱు శెయ్దు శెన్ఱుకొన్ఱు వెన్ఱికొణ్డ వీరనార్,
వేఱు శెయ్దు తమ్ముళెన్నై వైత్తిడామైయాల్, నమన్
కూఱు శెయ్దుకొణ్డు ఇఱున్ద కుఱ్ఱ మెణ్ణవల్లనే. 116

అచ్చమ్ నోయొడల్లల్ పల్పిఱప్పు అవాయ మూప్పివై,
వైత్త శినై వైత్త వాక్కై మాఱ్ఱి వానిలేఱ్ఱువాన్,
అచ్చుద ననన్దకీర్తి యాదియన్ద మిల్లవన్,
నచ్చు నాగణైక్కిడన్ద నాదన్ వేదకీదనే. 117

శొల్లినుమ్ తొళిల్కణుమ్ తొడక్కూద అన్బినుమ్,
అల్లుమ్ నన్బగలినోడాన మాలై కాలైయుమ్,
వల్లినాణ్ మలర్క్కళత్తి నాద పాద పోదినై,
ప్పుల్లి యుళ్ళమ్ వీళ్ప్పిలాదు పూణ్డు మీణ్డదిల్లైయే. 118

పొన్నిశూళ్ అరఙ్గమేయ పూవై వణ్ణ! మాయ! కేళ్,
ఎన్నదావి యెన్నుమ్ వల్వినైయినుళ్ కొళ్గున్దెళ్గున్దు,
ఉన్న పాద మెన్న నిన్ట వెణ్ శుడర్క్కొళ్గుమలర్,
మన్న వన్దు పూణ్డు వాట్టమిట్టి యెఱ్ఱుమ్ నిన్దదే. 119

ఇయక్కూద పల్పిఱప్పిలెన్నై మాఱ్ఱి యిట్టు వన్దు,
ఉయక్కొళ్ మేగవణ్ణ నణ్ణి యెన్నిలాయ తన్నుళె,
మయక్కినాన్ తన్ మన్ను శోది యాదలాల్ ఎన్నావిదాన్,
ఇయక్కెలా మఱుత్తూద ఇన్బవీడు పెఱ్ఱదే. 120

తిరుచ్చందవిరుత్తప్రబంధ విషయసంగ్రహం

సర్వేశ్వరుడు భక్తిరూపంగా పరిణమించిన జ్ఞానాన్ని ఆళ్వార్లకు అనుగ్రహించగా, "పృథివ్యాది పంచభూతాలకు అంతరాత్మవై, నీచేత సృష్టింపబడ్డ చేతనులకు కర్మయోగం మొదలు వరకు భక్తివరకు గల నీ ఆరాధనలకు తగిన సౌలభ్యాన్ని కలవాడవై ఉండగా, దానిని తెలిపి వారు ఉపాసించకుండా ఉన్నారు, నీవే వచ్చి నా హృదయంలో ప్రవేశించి నిలిచావు" - అని ఆనందిస్తున్నారు -మొదటి నాల్గు పాశురాలలో

ఈ విధంగా ఎంతో గొప్ప జ్ఞానాన్ని కల రుద్రుడు సైతం నీ మహిమను తెలియలేకుండా ఉన్నా, నీవే అందఱికి ఆశ్రయింపదగినవాడవని, అన్నిశబ్దాలచే ప్రతి పాద్యుడవని, నీ అవతార రహస్యాన్ని నీవు తెలియజేస్తే తెలియవచ్చునని, ఆశ్రితులకోసం అర్చావతార రూపంలో సులభుడవై, భక్తులు మెచ్చిన రూపాన్నే నీకు రూపంగా గ్రహించి, అవతరించిన మీ సౌలభ్యాన్ని పరిచ్ఛేదించడం ఎవరికీ సాధ్యం కాదని - భగవానుని సౌలభ్యంలో అభినివేశాన్ని పొందుతున్నారు - **"అఱ్ఱమాఱు"** అనే 15వ పాశురంవరకు.

ఇక, సహజశత్రువులై తోచే తిరువడి (గరుడుడు), ఆదిశేషుడు కలసి ఉండి నేకు సేవ చేసేటట్లుగా నీవు శయనించడం, అమృతమథనాన్ని చేసి నీవు ఆశ్రిత పక్షపాతాన్ని ప్రదర్శించడం, దశరథచక్రవర్తికి కుమారుడవై పుట్టి హనుమానుడు చేసిన కైంకర్యాన్ని స్వీకరించడం, ప్రళయాపదనుండి జగత్తును నీ ఉదరంలో పెట్టుకొని రక్షించడం, శ్రీ నృసింహమూర్తివై అవతరించి శ్రీప్రహ్లాదుని విరోధిని పోగొట్టడం, వామనుడవై వచ్చి భూమిని అర్థించడం, సూరిభోగ్యం అయిన రూపంతో ఆశ్రితులు కోసం గోపసజాతీయుడై భూలోకానికి వచ్చి అవతరించి ఆశ్చర్యకర లీలలను చేయడం ఎవరు తెలియగలరు? - అని అంటూ శ్రీకృష్ణావతారంలో అభినివేశాన్ని చూపుతున్నారు 27వ పాశురంవరకు.

ఈ అనుగ్రహానికి హేతువులు పూర్తి, సౌలభ్యం, సంబంధం - అని, వాని కార్యాలు అయిన వ్యూహ - అవతారాల ద్వారా దానిని ఆవిష్కరించడంలోను, శ్రీరామావతారంలో ఆశ్రితరక్షణకోసం స్వభావనియతిని, జాతినియతిని చూడక

పోవడంలోను, శ్రీకృష్ణావతారంలో యశోదచే కట్టుబడి కొట్టబడేటట్లుగా విధేయుడైన గుణాధిక్యంలోను, సౌలభ్యంలోను అభినివేశాన్ని పొంది, దీనికి సదృశం అయిన స్వామి వటపత్రశాయి రూపంలోను అభినివేశాన్ని పొంది, శ్రీవారాహ-వామనావతారాలను దానితోపాటు అనుభవిస్తున్నారు - 41వ పాశురంవరకు.

తరువాత మూడు పాశురాలతో, రుద్రుని శాపాన్ని పోగొట్టి శ్రీకృష్ణుడై అవతరించి, భూభారాన్ని తగ్గించి, వామనుడై అవతరించి అందరి తలలపై శ్రీచరణాలను పెట్టి, సర్వశేషిత్వాన్ని, సర్వజగత్కారణత్వాన్ని ప్రకాశింపజేయగా, సంసారులు సర్వేశ్వరుని వర్ణంలోను, సౌలభ్యంలోను అభినివేశాన్ని పొందకుండా ఉండడం అనేది ఏమి వారి దుర్వాసనాబలం! అని గర్హించారు.

ఈ రీతిలో సంసారులు భగవానునిపట్ల విముఖులై అనర్థాన్ని పొందే రీతిని చూచి ఆళ్వార్లు సహించలేక, నిర్దోషప్రమాణాలతో, చక్కని తగిన న్యాయాలతో బాహ్య కుదృష్టి సిద్ధాంతాలను నిరసించడంద్వారా భగవానుని పరత్వాన్ని ఉపదేశించినా, వారు ఆభిముఖ్యాన్ని చూపనందువల్ల, మనం వీరివలె కాకుండా, జగత్కారణ భూతుడై, పరమపద నిలయుడైన సర్వేశ్వరుడే ప్రాప్యుడని అతని అనుగ్రహంతో తెలియ గలిగాముకదా! - అని అభినివేశాన్ని పొంది, "నేను ప్రాప్యాన్ని పొందే ఉపాయాన్ని నాకు తెలియజేయాలి" అని అంటూ సమస్త భారాన్ని అతని సన్నిధిలో సమర్పించగా, భగవానుడు తాను శ్రీరంగంలో శయనించి వేంచేసి ఉండే సమృద్ధిని ఆళ్వార్లకు దర్శింపజేశాడు. దానిని దర్శించి అనుభవిస్తున్నారు - 56వ పాశురంవరకు.

"ఇలఙ్జై మన్నన్" అనే 57వ పాశురంనుండి ఆఱు పాశురాలతో - ఆరావము దాశరథి శ్రీచరణాలలో తాము అనుభవించాలని ప్రయత్నించిన చోట అతడు శయనించి ఉండగా, తమ భక్త్యతిశయంవల్ల "తిరుమేని శ్రమపడి అతడు నిద్రిస్తున్నాడు కాబోలు!" అనే అతిశంకను పొంది, "నా భయం తీరేటట్లు ఒక విషయాన్ని నిర్ణయించి నాకు తెలియజేయాలి" అని ఆళ్వార్లు అనగా, వారికి హిరణ్యకశిపుని సంహరించిన వీర్యగుణంతో తిరుక్కుఱుఙ్గుడిలో నిలచిన సన్నివేశాన్ని భగవానుడు దర్శింపజేయగా, దర్శించి నమ్మిపోకుమార్యాన్ని, అతడు తమ మనస్సునుండి విడచిపోకుండా ఉండే ఉపకారాన్ని తలచి అతనిపట్ల అభినివిష్టులవు తున్నారు.

ఈ విధంగా సంసారుల దుర్గతిని చూచి "అర్చిరాదిగతిద్వారా పోయి, స్థిరమైన పురుషార్థాన్ని పొందాలనితలచే వారలారా! భగవద్విషయాన్ని ఆశ్రయించి, మీ విరోధులను పోగొట్టుకొని ఉజ్జీవించాలని చూడండి'' అని ఉపదేశించి, దేవతాంతరాలను ఆశ్రయిస్తే వచ్చే అనర్థాన్ని, రుద్రుని ఆశ్రయించిన బాణాసురుడు పడిన పాట్లను దృష్టాంతంగా వారికి తెలిపి, ఆ సమయంలో శ్రీకృష్ణుడు చేసిన ఉపకారాన్ని వివరించి, శ్రియఃపతియే సర్వసమాశ్రయణీయుడని, అతని అనుగ్రహమే మోక్షప్రదమని, అతని శ్రీచరణాలలో తలను తాకిస్తే అతని అనుగ్రహం లభిస్తుందని, కర్మయోగాది ఉపాయాలలోని దుష్కరత్వాన్ని వారి మనస్సులో పడేటట్లుగా ఉపదేశించారు 82వ పాశురంవరకు.

ఈ రీతిలో పరోపదేశాన్ని చేసినా సంసారులు సంస్కరింపబడలేదు. తాము ఇంకా ప్రకృతి మండలంలోనే ఉన్నందువల్ల, "నా నాథుడు నాగురించి ఏమని అనుకుంటున్నాడో!'' అని ఆళ్వార్లు అతిశంకించి, అతని శ్రీచరణాలలో తమకు కల్గిన రుచిని మార్చి, ఇతర విషయాలలో ప్రావణ్యాన్ని పొందేటట్లు చేయరాదని స్వామిని ప్రార్థించి, తమ అనన్యగతిత్వాన్ని, ఆకించన్యాన్ని తెలిపారు.

ఈ విధంగా ఆకించన్యాన్ని అధికారంగా (యోగ్యతగా) చేసికొని, భగవత్కృప నిరపేక్షోపాయమని నమ్మి, భగవానుని ఆశ్రయించి, అతడు కృపజూపి దర్శనాన్ని ప్రసాదించగా, ఈ గొప్ప విషయాన్ని (ఫలాన్ని) పొందగలిగాను కదా!- అని ఆనందించి, శ్రీరంగనా థుని చూచి, "నీవు నీరూపసౌందర్యాన్ని, శీలగుణాన్ని చూపి చేసిన కృషి ఫలితమే ఇది'' అని ఉపకారస్మృతిలో ప్రబంధాన్ని ఆళ్వార్లు పూర్తిచేశారు.

శ్రీమతే రామానుజాయ నమః

తిరుమళిశైప్పిరాన్ అనుగ్రహించిన

తిరుచ్చన్దవిరుత్తము

తిరుక్కచ్చినమ్బి అనుగ్రహించిన తనియన్

(కలివిరుత్తమ్)

తరుచ్చన్దప్పొళిల్ తళువు తారణియిన్ తుయర్ తీర,
తిరుచ్చన్దవిరుత్తమ్ శెయ్ తిరుమళిశై ప్పిరన్ వరుమూర్,
కరుచ్చన్దమ్ కారగిలుమ్ కమళ్ కోజ్గు మణ నాఱుమ్,
తిరుచ్చన్దత్తుడన్ మరువు తిరుమళిశై వళమ్బదియే.

తరు = వృక్షాల, శన్దమ్ = అందాన్ని కల, పొళిల్ = తోటలతో, తళువు = పరివేష్ఠింపబడ్డ, తారణియిన్ = భూమిలో ఉండేవారియొక్క, తుయర్ తీర = దుఃఖం తీరేటట్లుగా, తిరుచ్చన్ద విరుత్తమ్ శెయ్ = తిరుచ్చన్దవిరుత్తమ్ అనే దివ్యప్రబంధాన్ని అనుగ్రహించిన, తిరుమళిశై ప్పిరాన్ వరు మూర్ = తిరుమళిశై ప్పిరాన్ అవతరించిన దివ్యదేశం ఎటువంటిది? అంటే, కరు శన్దమ్ = గొప్పతనాన్ని పొందికగా కల చందన వృక్షాల, కార్ అకిలుమ్ = నల్ల అగరు కట్టెల, కమళ్ కోజ్గమ్ = పరిమళం అతిశయించిన కోజ్గు వృక్షాల, మణమ్ నాఱుమ్ = సుగంధం వీచేది, తిరు = లక్ష్మీదేవి, శన్దత్తుడన్ = అభినివేశంతో, మరువు = వేంచేసి ఉండేది అయిన, తిరుమళిశై = తిరుమళిశై అనే, వళమ్ పతియే = సంపత్సమృద్ధిని కల్గిన దివ్యతిరుపతియే.

అగరుచెట్లు, చందనవృక్షాలు మొదలైనవానిచే పరివేష్ఠింపడి ఉండే అందమైన తోటలను కల్గిన భూమి అందులో నివసించేవారి దుఃఖం తీరేటట్లుగా **"తిరుచ్చంద విరుత్తమ్"** అనే దివ్యప్రబంధాన్ని అనుగ్రహించిన తిరుమళిశైప్పిరాన్ అవతరించిన దివ్యదేశం తిరుమళిశై. ఆ ఊరిలో గొప్పతనం స్థిరంగా కల్గిన చందనవృక్షాలు, నల్లని అగరుకట్టెలు, పరిమళం నిండుగా ఉన్న కోంగువృక్షాలు, పరిమళాన్ని వీస్తున్నవి. సువాసన మాఱని పూవులో వేంచేసి ఉండే లక్ష్మీదేవి ఆ ఊరిలో సంతోషంతో

పొందికగా స్థిరంగా వేంచేసి ఉన్నది. ఆ ఊరు అందం, సంపద మొదలైనవానిని నిండుగా ఉన్న నగరం.

ఆళ్వార్ల కంటేకూడా వారు అవతరించిన దివ్యదేశాలు మనకు స్తుతించ దగినవి - అని ఈ శ్లోకంలో తెలుపబడింది.

(ఇరువికల్ప నేరిశై వెణ్బా)

ఉలగు మళిశైయు ముళుణర్న్దు, తమ్మిల్
పులవర్ పుగళ్క్కోలాల్ తూక్క, ఉలగుతన్నై
వైత్తెడుత్త పక్కత్తుమ్, మానీర్ మళిశైయే
వైత్తెడుత్త పక్కమ్ వలిదు.

పులవర్ =సర్వజ్ఞుడైన చతుర్ముఖుడు, ఉలకమ్ = తిరుమళిశై అనే దివ్యదేశం తప్ప మిగిలిన లోకాన్ని అన్నిటిని, మళిశైయుమ్ = తిరుమళిశైను, తమ్మిల్ ఉళ్ళు ఉణర్న్దు = ప్రత్యేక ప్రత్యేకంగా తమ మనస్సులో పరిశీలించి, (విశ్వకర్మద్వారా) పుకళ్ క్కోలాల్ తూక్క = తులాదండంతో తూచగా, ఉలకు తన్నై వైత్తు ఎడుత్త పక్కమ్ = లోకాన్ని పెట్టిన వైపుకంటే, మా నీర్ మళిశై = గొప్ప జలసమృద్ధిని కల తిరుమళిశై అనే దివ్యదేశాన్ని పెట్టినవైపు, వలితు = బలిష్ఠమై ఉన్నది, అందువల్ల ఆ వైపు కిందకు వంగింది.

లోకాలను అన్నిటిని త్రాసులోకి ఒక తట్టలో, తిరుమళిశై అనే దివ్యదేశాన్ని ఇంకొక తట్టలో పెట్టి వశిష్ఠ, భార్గవాదిమహర్షులు తూచి చూడగా, తిరుమళిశై దివ్యదేశం ఉన్న పళ్ళెం బరువువల్ల కిందకు వాలిది. ఇటువంటి ఈ దివ్యదేశం నీటి పొష్కల్యాన్ని కల్గినది.

దీనినిబట్టి భూలోకంలోని అన్ని ప్రదేశాలలో తిరుమళిశై చాలా గొప్పది- అని తెలుపడం ద్వారా ఈక్షేత్రమహిమ సూచింపబడింది.

అవతారిక

"తిరుమళిశై ప్పిరాన్" అని శ్రీవైష్ణవ సంప్రదాయ వ్యవహారంలో పేరు పొందిన తిరుమళిశై ఆళ్వార్లు జన్మించిన రీతి, పెరిగిన తీరు శ్రీకృష్ణుడు జన్మించి, పెరిగిన తీరులలో పోలి ఉంటుంది. **"ఒరుత్తి మకనాయ్ ఒళిత్తు వళర"** అనే గోదాదేవి సూక్తి ప్రకారం శ్రీకృష్ణుడు యదుకులంలో ఆవిర్భవించి, గొల్లకులంలో పుట్టిన తరువాత

అక్కడే పెరిగినవాడైతే శ్రీరామావతారంవలె ఉన్నతవంశీయులకే ముఖం చూపించినట్లు కాగలదని తలచి, గొల్లలు, గొల్లెతలు, గోవులు మనలో ఒకడు అని భావించేటట్లుగా తక్కువవారికికూడా సులభుడు -కావడం కోసమేకదా గొల్లపల్లెలో ఒకడుగా పెరిగాడు. ఆవిధంగానే ఈ ఆళ్వార్లుకూడా భగవానుని భగవానుని చిత్తానికి అనుగుణంగా తక్కువవారికి కూడా సులభులు కావడం కోసమే నీచ కులంలో పెరిగారు.

ఈ ఆళ్వార్లకు, భగవానుడు వీరినుండి ఏ ఉపాయానుష్ఠానాన్ని ఆశించ కుండా **"మయర్వఱ మదినల మరుళినన్"** అనే రీతిలో అజ్ఞాన- అన్యథాజ్ఞాన- విస్మృతి- విప్రలంభాది దోషాలు ఏమీ లేని భక్తిరూపాపన్నజ్ఞానాన్ని అనుగ్రహించి, తన దివ్యాత్మస్వరూపాన్ని, తద్గతాలైన జ్ఞానశక్త్యాదికల్యాణగుణాలను, ఈ రెండిటిని వ్యక్తం చేసే దివ్యమంగళ విగ్రహాన్ని, దానికి అలంకారమైన కిరీటం మొదలు కాలి అందెలవరకు గల దివ్యాభరణాలను, ఆ దర్శించేవారికి దివ్యాభరణాలవలె దర్శనాన్ని ఇచ్చే శంఖచక్రాది దివ్యాయుధాలను, ఇవి అన్నీ అడవి కాచిన వెన్నెలవలె వ్యర్థం కాకుండా ఉండేటట్లు వీటిని అనుభవించే శ్రీభూనీళాది దివ్యమహిషీవర్గాన్ని, స్వామి, పిరాట్టి చేరికయే తమకు ధారకపోషక భోగ్యాలుగా కల్గిన అనంత, గరుడ విష్వక్సేనాది నిత్యసూరులను, ముక్తాత్మలను, ఈ అనుభవాన్ని (ఆనందాన్ని) వృద్ధిచేసే పరమపదాన్ని సాక్షాత్తుగా జ్ఞాననేత్రంలో దర్శించేటట్లు చేశాడు. ప్రకృతి- పురుషులతో కూడుకొన్న ఈ ప్రాకృతమైన లీలావిభూతిని సృష్టించి రక్షించి లయం చేయడాన్ని భగవానుడు తాను లీలగా గ్రహించడాన్ని దర్శింపజేశాడు. ఈవిధంగా నిత్యవిభూతికి, లీలావిభూతికి నాయకుడైన భగవానుడు తన గొప్పతనం అంతటిని దర్శింపజేసి నందువల్ల ఆ భగవానుని అనుభవించడం ఒక్కటే భోగంగా కలవారై, **"నోపజనం స్మరన్నిదం శరీరమ్"** (జనాలకు సమీపంలో ఉండే తన పూర్వశరీరాన్ని ముక్తుడు స్మరించనివాడై) అనే రీతిలో సంసారంయొక్క దోషాన్ని అనుసంధించే అవకాశం లేనట్లు ఈశ్వరుడు తమతో కలసి అనుభవించడంవల్ల మార్కండేయ మహర్షి మొదలైనవారివలె చిరకాలం ఈ లోకంలో వేంచేసి ఉన్న ఈ ఆళ్వార్లు "జీవుని స్వరూపానికి తగినదై, పొందడానికి సులభమైన ఈ భగవద్విషయాన్ని సంసారులు కోల్పోవడానికి కారణమేమి?" అని వారిని గూర్చి చింతించారు.

సత్త్వగుణనిష్ఠులైన తాము భగవానునిపట్ల అభినివేశాన్ని పొందినట్లే ఈ లోకంలో ఉండే సంసారిచేతనులు పలువురు రజోగుణంతోను, తమోగుణంతోను

ఏర్పడిన, స్వభావాన్ని వేఱుగా (అన్యథా) తెలియడమనే అన్యథాజ్ఞానం, స్వరూపాన్ని వేఱుగా తెలియడమనే విపరీతజ్ఞానం- అనే రెండు అజ్ఞానాలను కలవారై, **"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై"** (ఎవడు బ్రహ్మను ముందు సృష్టించాడో, ఎవడు వేదాలను అతనికి ఉపదేశించాడో) అని, శ్రుతిలోను, **"యుగకోటిసహస్రాణి విష్ణు మారాధ్య పద్మభూ:, పున స్త్రైలోక్యధాతృత్వం ప్రాప్తవానితి శుశ్రుమ"** (తామరపూవులో జన్మించిన చతుర్ముఖుడు వేయికోట్ల యుగాల కాలం విష్ణువును ఆరాధించి తిరిగి ముల్లోకాలకు పతిగా ఉండే స్థితిని పొందాడని వింటున్నాము) అని, **"తతో హృతేషు వేదేషు బ్రహ్మాణం కశ్మలోఽ విశత్, తతో వచన మబ్రవీత్ వేదా మే పరమంధనమ్"** (తరువాత వేదాలు అపహరింపబడ్డాయి. బ్రహ్మను అజ్ఞానం ఆవరించింది. ఆతరువాత వేదాలను కోల్పోయిన అతడు సర్వేశ్వరునిగూర్చి ఈక్రింది రీతిలో ప్రార్థించాడు. వేదాలే నాకు గొప్ప నేత్రాలు. వేదాలే నాకు గొప్ప ధనం) అని, **"మహాదేవ: సర్వమేధే మహాత్మా హుత్వాఽ త్మానం దేవదేవో బభూవ, సర్వాన్ లోకాన్ వ్యాప్య విష్టభ్య కీర్త్యా విరాజతే ద్యుతిమాన్ కృత్తివాసా:"** (మహాత్ముడైన శివుడు సర్వమేధయాగంలో తననే హోమం చేసికొని దేవదేవుడయ్యాడు. అతడు ఏనుగు చర్మాన్ని ధరించి ప్రకాశించేవాడై, అన్ని లోకాలను తన జ్ఞానంతో వ్యాపించి కీర్తిని వ్యాపింపజేసికొంటూ ప్రకాశిస్తున్నాడు.) అని ఇతిహాస పురాణాలలోను సృష్టింపబడే జీవులై ఉండడం, తపస్సు చేసి పదవిని పొందినవారై ఉండడం, వేదాలను కోల్పోవడం, తండ్రి తలను తటిగి ఆ పాపంవల్ల కపాలం చేతికి అంటుకోగా తిరగడం- మొదలైన కారణాలచేత సంసారిజీవులు అని ప్రామాణికులు అంగీకరించవలసిన బ్రహ్మ, రుద్రుడు మొదలైన దేవతలపట్ల **"ఏక ఏవ రుద్రో న ద్వితీయాయ తస్థౌ"** (రుద్రుడు ఒక్కడే ఉన్నాడు. రెండవవాడు కావడానికి ఎవడూ లేడు) అని, **"హిరణ్య గర్భ స్సమవర్తతాగ్రే"** (మొదట హిరణ్యగర్భుడొకడే ఉన్నాడు) అని మొదలైన అన్యదైవాలను స్తుతించే వాక్యాలను పురస్కరించుకొని, ఆయా దైవాలకు అంతర్యామి అయిన భగవానుని తెలిపే వాక్యాలను పురస్కరించుకొని, తామస పురాణాలను పురస్కరించుకొని వీరే పరమపురుషులు అని తలచి, భగవానునిపట్ల అభినివేశాన్ని లేనివారై క్లేశాలను పొందడం చూచి, వారి దుఃఖం సహ్యం కానందువల్ల "అయ్యో!" అని జాలిపడి ఏ దోషం లేని శ్రుతివాక్యాలతోను, వాటిని వివరించే స్మృతి- ఇతిహాస- సాత్త్విక పురాణవాక్యాలతోను, తగిన న్యాయాలతోను వేదబాహ్యాలైన మతాలను, వేదానికి

అపార్థాన్ని చెప్పే మతాలను తమ ప్రథమప్రబంధం అయిన నాన్ముకన్ తిరువన్దాదితో, చివరి ప్రబంధం అయిన ఈ తిరుచ్చందవిరుత్తంలోని ఎక్కువ భాగంలోను నిరసించి, భగవానుని పరత్వాన్ని ఉపదేశించారు. ఆ తరువాత కూడా లోకులు దానిని వినకుండా ఉండడాన్ని గమనించారు.

అపుడు "నేను వీరివలె కాకుండా, జగత్కారణభూతుడై, పరమపదనిలయుడై, సర్వేశ్వరుడైన శ్రీమన్నారాయణుడే జీవులకు ప్రాప్యుడు" - అని అతని అనుగ్రహం చేత తెలిసికొనగలిగాను. ఇక, ఇతనిని ఆశ్రయించేటపుడు ఇతని పరత్వదశను, వ్యూహదశను నేను చేరి పొందలేను. అవి దూరదేశంలో ఉన్నందువల్ల అవి నాకు ఆశ్రయించగల్గినవి కావు. విభవావతారాలు చాలాకాలంక్రితమే కృత, త్రేతా, ద్వాపరయుగాలలో సంభవించినవి కనుక, అవికూడా మనకు ఆశ్రయించదగినవి కావు. ఈ విధంగా దూరంవల్ల, కాలంవల్ల చాలా విప్రకృష్టాలై ఉన్నాయి. భాగ్యహీనులకు సైతం కోల్పోవలసిన అవసరం లేకుండా అర్చకపరాధీనుడై, తనను ఆశ్రయించిన వారి అన్ని దోషాలను సహించేవాడై, వారు కోరే అన్ని కోరికలను అనుగ్రహించేవాడై ఉన్నాడు" అని అర్చావతారంలోని సౌలభ్యం మొదలైన గుణాలను అనుసంధించి, తమవద్ద ఏ ఉపాయానుష్ఠానం లేకపోవడమే (ఆకించన్యమే) యోగ్యతగా గ్రహించి, అతనినే ఉపాయంగా భావించడమనే ప్రపత్తిని అధికారి అయిన తమకు విశేషణంగా గ్రహించి, "భగవానుని కరుణే దేనినీ ఎదురుచూడని, అపేక్షించని ఉపాయం" అని స్థిరనిశ్చయం చేసికొని, అతనిని ఆశ్రయించి, అతని కరుణను పొంది, తనను దర్శింపజేయగా అతనిని పొందగలిగాను" - అని ఆళ్వార్లు తమకు కల్గిన లాభాన్నిగూర్చి ఈ ప్రబంధం చివరలో పల్కి ప్రబంధాన్ని పూర్తిచేశారు.

శ్రీమతే రామానుజాయ నమః

తిరుమళిశైప్పిరాన్ అనుగ్రహించిన

తిరుచ్చన్దవిరుత్తము

అవతారిక : "భూతేభ్యోఽండం మహాబుద్ధే ! మహత్తదుదకేశయమ్, ప్రాకృతం బ్రహ్మరూపస్య విష్ణోః స్థాన మనుత్తమమ్" (ఓ గొప్ప బుద్ధిమంతుడా! మిక్కిలి పెద్దదై, ఆవరణజలంలో తేలి ఆడే ఈ అండం పంచభూతాలనుండి పుట్టినది. చాలా పెద్ద దివ్యమంగళవిగ్రహంతో కూడిన విష్ణువునకు అప్రాకృతమైన పరమపదం కంటే వేఱయినదై, ప్రాకృతమై, అధమంగా ఉండే స్థానం ఇది) అనే రీతిలో అందానికి కారణమై, శబ్దాదిగుణాలతో కూడి ఉండే భూమి మొదలైన అయిదు భూతాలకు అంతర్యామిగా ఉండే నీవే ఈ లోకానికి ఉపాదానకారణం. ఈ అర్థం వేదాంతాల అర్థాన్ని తెలియనివారైన (వేదాన్ని ప్రమాణంగా అంగీకరించనివారైన) బాహ్యులకు వేదాలకు అపార్థాన్ని పలికే కుదృష్టులకు భావించడానికి సాధ్యం కానిది- అని అంటున్నారు.

పూనిలాయ ఐన్దుమాయ్ పునఱ్కణిన్ఱ నాన్గుమాయ్,
త్తీనిలాయ మూన్ఱు మాయ్ చ్చిఉన్దకాల్ ఇరణ్డుమాయ్,
మీనిలాయ దొన్ఱు మాగి వేఱు వేఱు తన్మైయాయ్,
నీ నిలాయ వణ్ణ నిన్నై యార్ నినైక్కవల్లరే? 1

పూనిల్ ఆయ ఐన్దుమాయ్ = భూమిలో ఎల్లప్పుడు ఉండే శబ్దాది పంచ గుణాలకు నిర్వాహకుడవై, పునల్ కణ్ నిన్ఱ నాన్గుమ్ ఆయ్ = నీటిలో ఉండే నాల్గు గుణాలకు నిర్వాహకుడవై, తీ నిలాయ మూన్ఱు మాయ్ = తేజస్సులో ఉండే మూడు గుణాలకు నిర్వాహకుడవై, శిఉన్ద కాల్ ఇరణ్డుమాయ్ = ప్రాణులన్నిటికి జీవన హేతువు అయినందువల్ల శ్రేష్ఠమైన వాయువులో ఉన్న రెండు గుణాలకు నిర్వాహకుడవై, మీనిల్ ఆయతు ఒన్ఱుమాకి = ఆకాశంలో ఉండే శబ్దమనే ఒక గుణానికి సైతం నిర్వాహకుడవై, వేఱు వేఱు తన్మైయాయ్ = పరస్పరం విలక్షణాలైన దేవాదిపదార్థాలకు ఆత్మవై, నీ నిలాయ వణ్ణమ్ = నీవున్న రీతిని, నిన్నై = నిన్ను, ఆర్ నినైక్కవల్లర్ = ఎవరు స్వప్రయత్నంలోఆలోచించి తెలియగలరు ?

స్వామీ ! నీవు భూమిలో ఉండే శబ్ద-స్పర్శ- రూప- రస- గంధాలనే అయిదు గుణాలై ఉన్నావు. జలంలో ఉండే శబ్ద-స్పర్శ-రూప-రసాలనే నాల్గు గుణాలై ఉన్నావు. నిప్పులో ఉండే శబ్ద-స్పర్శరూపాలనే మూడు గుణాలై ఉన్నావు. అతిశయించిన బలాన్ని కల్గిన వాయువులో గల శబ్ద స్పర్శలనే రెండు గుణాలై ఉన్నావు. ఆకాశంలోని శబ్దమనే గుణమై ఉన్నావు. ఇటువంటి పంచభూతాలు, వాటిలోని గుణాలు నీ అధీనాలై ఉన్నాయి. అంతేకాక, నీవు పరస్పరం విలక్షణమైన దేవాదిపదార్థాలకుకూడా ఆత్మవై ఉన్నావు. ఇటువంటి చేతనవస్తువులకు, అచేతనవస్తువులకు ఆత్మవై ఉన్నా, వాటి గుణాలైన జ్ఞానరాహిత్యవికాసాలు, వ్యాకోచ సంకోచాలు మొదలైనవి నిన్ను అంటని రీతిలోని నీ స్వభావాన్ని భావించగలవారెవరు?

అవతారిక : "సహ యజ్ఞైః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః, అనేన ప్రసవిష్యధ్వమ్ ఏష వోఽస్త్విష్టకామధుక్" (లోకనాథుడైన భగవానుడు యజ్ఞాలతో పాటు జీవులను సృష్ట్యాది కాలంలో సృష్టించి, వారితో ఈవిధంగా పలికాడు- దీనిని పురస్కరించు కొని మీరు వృద్ధిని పొందండి. ఇవి మీరుకోరిన మనోరథాలను ఇస్తుంది) అనే రీతిలో జగత్కారణుడవైన నీచే సృష్టింపబడ్డ జీవులు కర్మయోగం మొదలు పరమభక్తి పర్యంతం గల దశలను పొంది నిన్ను ఆరాధించడానికి, వారి ధ్యానానికి విషయం అయిన శుభాశ్రయం కావడానికి, ఆ పరమభక్తిని పొందినవారికి అన్నివిధాలైన భోగ్యవస్తువులుగా కావడానికి తగినట్లుగా శ్రీకృష్ణుడవై అవతరించి, వారిని రక్షించే నీ స్వభావాన్ని ఎవరు భావించగలరు? అని అంటున్నారు.

ఆఱు మాఱు మాఱుమాయ్ ఓరైన్దు మైన్దు మైన్దుమాయ్,
ఏఱు శీరిరణ్డు మూన్ఱు మేఴు మాఱు మెట్టుమాయ్,
వేఱు వేఱు ఞాన మాగి మెయ్యినోడు పొయ్యుమాయ్,
ఊఱొడోశైయాయనైన్దు మాయవాయ మాయనే ! 2

ఆఱుమాయ్ = అధ్యయన- అధ్యాపన, దాన - ప్రతిగ్రహ, యజన-యాజనాలనే ఆఱు కర్మలకు నిర్వాహకుడవై, ఆఱుమాయ్ = ఆ వైదిక కర్మలను అనుష్ఠించడానికి అనువైన కాలమయిన వసంత-గ్రీష్మ, వర్ష- శరత్ - హేమంత-శిశిరాలనే ఆఱు ఋతువులకు నిర్వాహకుడవై, ఆఱుమాయ్ = ఆగ్నేయం మొదలైన ఆఱు యజ్ఞాలతో ఆరాధ్యుడవై, ఓర్ ఐన్దుమాయ్ = పంచమహాయజ్ఞాలచే ఆరాధ్యుడవై, ఐన్దుమాయ్ = అయిదు ఆహుతులచే ఆరాధ్యుడవై, ఐన్దుమాయ్ = (గార్హపత్యం మొదలైన) పంచాగ్నులను శరీరంగా కల్గినవాడై, ఓర్ శీర్ = గొప్ప

అతిశయాన్ని కల్గిన, ఇరణ్డుమాయ్ = జ్ఞానవైరాగ్యాలనే రెండిటిని నిర్వహించ గల్గినవాడవై, మూన్ఱుమాయ్ = ఆ జ్ఞానవైరాగ్యాలచే సాధ్యమైన పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులనే మూడింటిని నిర్వహించగలవాడవై, ఏఴుమాయ్ = వివేక వివేకాదులు ఏడింటికి నిర్వాహకుడవై, ఆఱుమాయ్ = జ్ఞాన శక్త్యాది ఆఱు గుణాలకు నిర్వాహకుడవై, ఎట్టుమాయ్ = అపహత్మపాప్మత్వాది గుణాష్టకానికి నిర్వాహకుడవై, వేఱు వేఱు ఞానమాకి = బాహ్యసిద్ధాంతాలు, కుదృష్టిసిద్ధాంతాలు- అనే పలు సిద్ధాంతాలచే ప్రతిపాదింబడే సంప్రదాయాలకు నిర్వాహకుడవై, మెయ్యినోడు పొయ్యుమాయ్ = యథార్థజ్ఞానాన్ని కలవారికి సత్యస్వరూపుడవై, అన్యులకు అసత్యరూపుడవై, ఊఱోడోశైయాయ ఐన్దుమాయ్ = స్పర్శం, శబ్దం మొదలైనవానిగా అయ్యేవాడవైన, మాయనే = ఆశ్చర్యకర లీలలను కలవాడా! నిన్నై ఆర్ నినైక్కవల్లర్= నిన్ను ఎవరు స్వప్రయత్నంతో తెలిసికోగలరు?

భగవానుడు అధ్యయనం (తాను వేదాన్ని అభ్యసించడం), అధ్యాపనం (అన్యులకు వేదాన్ని చెప్పడం), యజనం (తాను యజ్ఞం చేయడం), యాజనం (ఇతరులచే యజ్ఞాన్ని చేయించడం), దానం (దానాన్ని ఇవ్వడం), ప్రతిగ్రహం (ఇతరులు దాన మిచ్చినదానిని స్వీకరించడం) -అనే ఆఱు కర్మలకు నిర్వాహకుడు. ఆ కర్మలను అనుష్ఠించదగిన కాలాలు అయిన వసంత- గ్రీష్మ- వర్ష- శరత్- హేమంత- శిశిరాలనే ఆఱు ఋతువులకు నిర్వాహకుడు. ఆగ్నేయం- అగ్నిషోమీయం- ఉపాంశుయాజం- రెండు విధాలైన ఐంద్రాలు- ఐంద్రాగ్నం- అనే ఆఱు యాగాలచే ఆరాధ్యుడు. దేవయజ్ఞం- పితృయజ్ఞం - భూతయజ్ఞం - మనుష్యయజ్ఞం - బ్రహ్మయజ్ఞం- అనే అయిదు మహాయజ్ఞాలచే ఆరాధించదగిన వాడు. ప్రాణ- ఆపాన- వ్యాన- ఉదాన- సమానాలనే అయిదు ఆహుతులచే ఆరాధించదగినవాడు. గార్హపత్యం - ఆహవనీయం - దక్షిణాగ్ని - సభ్యం - అవసథ్యం అనే పంచాగ్నులను శరీరంగా కలవాడు. గొప్ప అతిశయాన్ని కల జ్ఞాన విరక్తులనే రెండిటిని అనుగ్రహించగల్గినవాడు. ఆ జ్ఞానవిరక్తులచే సాధ్యమైన పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులనే మూడింటిని ఇవ్వగలవాడు. వివేకం- వివేకం- అభ్యాసం - క్రియ - కల్యాణం - అనవసాదం - అనుద్ధర్షం- అనే ఏడు గుణాలకు నిర్వాహకుడు.

జ్ఞానం-శక్తి -బలం-ఐశ్వర్యం-వీర్యం-తేజస్సు-అనే ఆఱు గుణాలకు నిర్వాహకుడు. భగవానుడు అపహతపాప్మ (పాపసంబంధం లేనివాడు) విజరుడు,

(ముసలితనం లేనివాడు) విమృత్యువు (మృత్యు లేనివాడు), విశోకుడు (శోకం లేనివాడు), విజిఘత్సుడు (ఆకలి లేనివాడు), అపిపాసుడు (దాహం లేనివాడు), సత్యకాముడు (భక్తులకు అనుభావ్యమైన గుణవిభూతులను కలవాడు), సత్యసంకల్పుడు (ఏవిధంగాను వ్యర్థం కాని సంకల్పాన్ని కలవాడు) -అనే ఎనిమిది గుణాలను కలవాడు. వేఱు వేఱుగా ఉండే జ్ఞానమార్గాలను సృష్టించినవాడు, యథార్థ జ్ఞానాన్ని కలవారికి నిజమైనవాడు (ఉన్నవాడు), అది లేనివారికి లేనివాడు. పరమభక్తిని కలవారికి అన్నివిధాలుగాను భోగ్యమైనవాడు. గోపాలకులంలోకి వచ్చి అవతరించిన ఆశ్చర్యభూతుడు. భగవానుడు తాను ఉన్నచోటనే ఉండి భక్తులను అనుగ్రహించడం మాత్రమేకాక, తన దివ్యమంగళ విగ్రహాన్ని సంపారిసజాతీయంగా చేసి అతడు ఈ లోకంలోకి వచ్చి అవతరించి సహాయపడిన ఆశ్చర్యం ఏమి! ఇటువంటి స్వామిని భావించగలవారెవరూ లేరు.

అవతారిక : మొదటి పాశురంలో, లోకానికి కారణమై ఉండేవాడు భగవానుడే- అని అన్నారు. రెండవ పాశురంలో అతనిని పొందడానికి తగిన ఉపాయాలనుగూర్చి పలికారు. మొదటి పాశురంలో పల్కిన కారణత్వంవల్ల ఏర్పడే లీలావిభూతియోగం, రెండవ పాశురంలో పల్కిన ఉపాయాలకు ఫలమైన నిత్యవిభూతియోగం నిర్హేతుక కృపతో నీవు దర్శింపజేయగా అనాయాసంగా నేను దర్శించినట్లే, స్వప్రయత్నంతో దర్శించగలిగే వారెవరూ లేరు సుమా!- అని అంటున్నారు.

ఐన్దు మైన్దు మైన్దు మాగి యల్లవర్గ్రుళాయుమాయ్,
ఐన్దు మూన్ఱు మొన్ఱు మాగి నిన్ఱ వాదిదేవనే !,
ఐన్దు మైన్దు మైన్దు మాగి యన్దరత్తణైన్దు నిన్ఱు,
ఐన్దుమైన్దు మాయ నిన్నై యావర్ కాణవల్లరే ! 3

ఐన్దుమ్ = ఆకాశాది పంచభూతాలు, ఐన్దుమ్ = అయిదు జ్ఞానేంద్రియాలు, ఐన్దుమ్ = కర్మేంద్రియాలు అయిదు, ఐన్దుమ్ = తన్మాత్రలు అయిదు, మూన్ఱుమ్= ప్రకృతి, మహాన్, అహంకారం - అనే మూడు, ఒన్ఱుమ్ = మనస్సు అనే ఒకటి, ఆకి = ఈ విధమైన ఇరవై నాల్గుతత్త్వాలకు నిర్వాహకుడవై, అల్లవర్గ్రుళ్ ఆయుమాయ్ నిన్ఱ = పూర్వం తెల్పిన అచిత్తువలె కాకుండా చేతనులై ఉండేవారికి అంతర్యామివై ఉన్న, ఆదిదేవనే = జగత్కారణభూతుడా! అన్దరత్తు అణైన్దు నిన్ఱు= పరమపదంలో పొందికగా ఉండి, ఐన్దుమ్ ఐన్దుమ్ ఐన్దుమ్ ఆకి = అప్రాకృత

పంచశక్తులకు, జ్ఞానేంద్రియాలు అయిదింటికి, కర్మేంద్రియాలు అయిదింటికి నిర్వాహకుడవై, ఐన్దు మైన్దు మాయ నిన్రై = శబ్దాదిభోగ్యభూతాలు అయిదుగా, భోగస్థాన- భోగోపకరణ -వైకున్దత్తమర్ -మునివర- ముక్తులనే అయిదు వర్గాలకు నియామకుడవై ఉన్న నిన్ను, యావర్ కాణ వల్లర్ = ఎవరు తెలియగలరు? (ఎవరూ తెలియలేరు).

స్వామీ! నీవు లీలావిభూతిలో, నిత్యవిభూతిలో వేంచేసి ఉండే స్థితిని నాకు దర్శింపచేయగా, నేను ప్రత్యక్షంగా దర్శించినట్లు వేఱెవరు దర్శించగలరు?

భగవానుడు ఇరవై నాల్గు అచేతనతత్త్వాలకు నిర్వాహకుడు. పృథివి, జలం, తేజస్సు, వాయువు, ఆకాశాలనే పంచ భూతాలు, చెవి, జిహ్వ, కన్ను, ముక్కు, త్వక్కు (చర్మం) - అనే అయిదు జ్ఞానేంద్రియాలు, నోరు, చేతులు, కాళ్ళు, గుద, పురీషాలనే అయిదు కర్మేంద్రియాలు, శబ్దస్పర్శరూపరసగంధాలనే అయిదు తన్మాత్రలు, ప్రకృతి, మహాన్, అహంకారం-అనే మూడు తత్త్వాలు, మనస్సు అనే తత్త్వం- అని ఈవిధంగా ఉండే ఇరవై నాల్గు తత్త్వాలను నిర్వహిస్తాడు.

జీవాత్మలందఱిలోను అంతరాత్మగా ఉంటాడు. అతడే జగత్కారణ భూతుడు. ఆదిదైవం. పరమపదంలో నివసించి ఉండేవాడు. పంచశక్తులకు, అయిదు జ్ఞానేంద్రియాలకు, అయిదు కర్మేంద్రియాలకు అతడే నిర్వాహకుడు. శబ్దాదిరూపాలలోని లౌకికభోగ్యాలు అయిదు, భోగస్థాన- భోగోపకరణాలు, వైకుంఠంలోని నిత్యసూరులు, మునులు, ముక్తులు - అనే అయిదు ప్రకారాలకు నిర్వాహకుడై ఉంటాడు. అటువంటి పరమాత్మను మానవులు, దేవతలు, బ్రహ్మాదులు, సనకసనందనాది మునులు సైతం తెలియగలరా?

అవతారిక : **"వేదయతీతి వేదః"** అనే వ్యుత్పత్తినిబట్టి తెలియదగిన అర్థాలను అన్నిటిని తెలియజేసే వేదాలను, మంత్రరహస్యాలను నీవు వ్యక్తం చేసినా, ఆ మార్గంలో నిన్ను తెలిసికొని దాసుడు (నేను) ఉపాసనాన్ని చేయకుండా ఉన్నా, నీవే వచ్చి నా హృదయంలో ప్రవేశించిన ఈ లీల ఏమి ఆశ్చర్యం! - అని అంటున్నారు.

మూన్ఱు ముప్పదాఱినోడు ఒరైన్దు మైన్దు మైన్దు మాయ్,
మూన్ఱు మూర్తి యాగి మూన్ఱు మూన్ఱు మూన్ఱుమాయ్,
త్తోన్ఱుశోది మూన్ఱుమాయ్ త్తుళక్కమిల్ విళక్కమాయ్,
ఏన్ఱె నాని యుళ్పుగున్దదెన్కొలో ! నెమ్మిశనే ! **4**

మూన్ఱు ముప్పతు = ముప్పై మూడు హల్లులకు, ఆఱినోడు ఒరు ఐన్దు మైన్దుమ్ = పదహారు అచ్చులకు, ఐన్దుమ్ = ళకారాది పంచాక్షరాలకు, ఆయ్ = నిర్వాహకుడవై, మూన్ఱు మూర్తి ఆకి=ఋగ్యజుస్సామాలనే మూడు వేదాల స్వరూపివై, మూన్ఱు మూన్ఱు మూన్ఱు మూన్ఱుమాయ్ = ద్వాదశాక్షరీ ప్రతిపాద్యుడవై, మూన్ఱు తోన్ఱు శోతియాయ్ = మూడు అక్షరాలతో కూడిన ప్రణవంలో వెలిగే జ్యోతిర్మయుడవై, తుళక్కమ్ ఇల్ విళక్కమాయ్ = ఏనాడూ నశించని దీపం అయిన ఆకారానికి వాచ్యుడవై, ఎమ్ ఈశనే = నాకు నిరుపాధికశేషియై ఉండేవాడా!, ఏన్ఱు = నా కార్యాలను అన్నిటినీ నీవే నీ బాధ్యతగా తలదాల్చి, ఎన్ ఆవి ఉళ్ = నా హృదయం లోపల, పుకున్దదు = ప్రవేశించి ఉండడం, ఎన్ కొల్ = ఏమి సౌలభ్యం!

భగవన్ ! నీవు వేదాలను, మంత్రరహస్యాలను వ్యక్తం చేశావు. అయితే, నేను ఆ మార్గంలో నిన్ను ఉపాసించలేదు. అయినా, నీవు నా ఆత్మలో కలసి ఉండడం ఏమి నీ సౌలభ్యం! స్వామీ! (దేవభాషలోని) ముప్పై మూడు హల్లు అక్షరాలకు, పదహారు అచ్చులకు, ళకారాది అయిదు అక్షరాలకు నీవే నిర్వాహకుడవు. ఋగ్యజుస్సామాలనే మూడు వేదాల స్వరూపివి నీవే. పన్నెండు అక్షరాలను కల వాసుదేవద్వాదశాక్షరిచేకూడా నీవే ప్రతిపాద్యుడవు. అకార, ఉకార, మకారాలను కల్గిన ప్రణవంలో వెలిగే జ్యోతివి నీవే. ఏనాడూ ఆరని జ్యోతి అయిన ఆకారానికి అర్థభూతుడవు నీవే. నా స్వామీ! నీవే నీ కార్యంగా భావించి నా మనస్సులో ప్రవేశించి, నిన్ను యథాతథంగా దర్శింపజేసిన నీ సౌలభ్యం ఎంత గొప్పది !

అవతారిక : గడచిన పాశురంలో తెలిపిన రీతిలో నన్ను యథాతథంగా తెలియజేయగల వేదాలు, మంత్రరహస్యాలు ఉండగా, మూడవ పాశురంలో **"యావర్ కాణవల్లర్?"** అని అనడం ఏవిధంగా తగును? అని భగవానుని అభిప్రాయంగా తలచి, "అంతర్యామిగా ఉన్నందువల్ల, లోకానికి అద్వితీయకారణంగా ఉన్నందువల్ల, అన్నిటికి ఆధారభూతుడవై ఉండే నీ స్వభావాన్ని స్థూలంగా తెలియగలనే తప్ప, నీ దర్శింపజేయగా నేను దర్శించేటట్లుగా "ఇటువంటివాడు" అని ఎవరికీ తెలియడం సాధ్యం కాదు కనుక, **"యావర్ కాణవల్లరే"** అని అనడం సబబే" అని ఇందులో అంటున్నారు.

నిన్రియఱు మొట్టలా పురుక్కళ్తోఱు మావియాయ్,
ఒన్రియుళ్ కలన్దు నిన్ఱ నిన్నతన్మై యిన్నదెన్ఱు,

ఎన్నుమ్ యార్క్కు మెణ్ణిఱన్ద వాదియాయ్ నిన్నున్దివాయ్,
అన్ను నాన్ముగఱ్ఱయన్ద ఆదిదేవ! నల్లైయే. 5

నిన్ను = స్థావరంగాను, ఇయఙ్గుమ్ = జంగమంగాను ఉండే, ఒన్ను అలా ఉరుక్కళ్ తోఱుమ్ = పలు విధాలైన శరీరాలతో, ఆవియాయ్ = ఆత్మయై, ఒన్ని = పొందికగా ఉండి, ఉళ్ కలన్ద నిన్ర = లోపల అంతటా పూర్ణంగా వ్యాపించి ఉండే, నిన్న= నీయొక్క, తన్మై = స్వభావం, ఇన్నతు ఎన్ను = ఇటువంటిది అని, ఎన్నుమ్= ఏకాలంలో అయినా, యార్క్కుమ్ = ఎటువంటి గొప్పజ్ఞానాన్ని కలవారికి అయినా, ఎణ్ ఇఱున్ద = చింతించడానికి సాధ్యంకాకుండా ఉండే, ఆతియాయ్ = ఆదికారణ భూతుడవైన స్వామీ! అన్ను = పూర్వకాలంలో, నిన్ ఉన్ది వాయ్ = నీ నాభిలో, నాన్ముకన్ = చతుర్ముఖుని, పయన్ర = సృష్టించిన, ఆదిదేవన్ అల్లైయే = ఆదిదేవుడవు కదా!

స్థిరంగా కదలకుండా ఉండే పర్వతాది స్థావరాలు. జంగమాలైన పశు, పక్ష్యాదులు మొదలైన పలు శరీరాలలో అంతరాత్మవై లోపల నిలచి ఉన్నావు. ఇటువంటి నీ స్వభావం ఇటువంటిది అని ఏ కాలంలో అయినా ఎటువంటి జ్ఞానాన్ని కలవారికి అయినా భావించడానికి వీలుకాకుండా ఉన్నది. ఆదికారణ భూతుడవైన నీవు ప్రళయకాలంలో చతుర్ముఖుని సృష్టించిన ఆదిదేవుడవు కదా! నిన్ను ఎవరు దర్శించగలరు?

అవతారిక : గడచిన పాశురంలో "భగవానుడు అన్నిటికి అంతర్యామి అయినందువల్ల, అన్నిటిని ధరించి ఉండేవాడు" అని చెప్పబడింది. "లోకంలో ఒక వస్తువు ఇంకొక వస్తువును ధరిస్తున్నట్లు, ఒకవస్తువు ఇంకొక వస్తువుచే ధరింప బడుతున్నట్లు కన్పడుతున్నదికదా! ఆ విధంగా వస్తుస్థితి ఉండగా, అన్నిటినీ ధరించేవాడను నేను- అని ఏవిధంగా చెప్పడం? అని భగవానుని అభిప్రాయంగా తలచి, "ఆ యా వస్తువు లను ధరించి ఉండేవాడవు నీవే - అని వేదాంతాలలోనే ప్రసిద్ధమైన ఈ అర్థం నీవొక్కడియందే స్థిరంగా ఉన్నదికదా! ఈవిధంగా నీవు అన్నిటిని ధరించి ఉండడాన్ని స్వప్రయత్నంతో ఎవరు దర్శించగలరు ?" అని అంటున్నారు ఈ పాశురంలో.

నాగ మేన్ద మేరువెఱ్ఱి నాగ మేన్ద మణ్ణినై,
నాక మేన్ద మాకమాక మాక మేన్ద వార్పునల్,

మాక మేన్ద మఙ్గుల్ తీయోర్ వాయు వైన్దవైన్ద కాత్తు,
ఏకమేన్ది నిన్ర నీర్మై నిన్గణే యియన్రదే 6

నాక మేన్ద మాక = ఆదిశేషునిచే ధరింపబడే తిరుమేనిని కల స్వామీ!, నాకమ్ = స్వర్గలోకాన్ని, ఏన్ద = ధరించే, మేరు వెఱ్ఱి = మేరుపర్వతాన్ని, నాకమ్= ఆదిశేషునిచే, (లేక) దిగ్గజాలచే, ఏన్ద = ధరింపబడ్డ, మణ్ణినై = భూమిని, మాకమ్= పరమపదాన్ని, మాక మేన్ద వార్ పునల్ = ఆకాశంచేత ధరింపబడిన గొప్ప గంగను, మాకని ఏన్ద మఙ్గుల్ = ఆకాశంచేత ధరింపబడిన మేఘమండలాన్ని, ఓర్ తీ = వైశ్వానరాగ్నిని, ఐన్ద వాయు = అయిదు వృత్తులను కల ప్రాణవాయువులను అయిదింటిని, అమైన్ద కాత్తు = పొందికగా ఉండి రక్షించి, ఏక మేన్ది నిన్ర నీర్మై = అన్నిటినీ ఒకే వస్తువు ధరిస్తున్నదనే ఉపనిషత్తులలో చెప్పబడ్డ స్వభావం, నిన్గణే = నీలోనే, ఇయన్రతు = ఉన్నది.

ఆదిశేషునిచేత ధరింపబడే తిరుమేనిని కలవాడా! మేరుపర్వతంచేత ధరింపబడే స్వర్గలోకాన్ని, ఆదిశేషుడు (దిగ్గజాలు) ధరించే భూమిని, పరమపదాన్ని, ఆకాశం ధరించే గంగను, నింగిచే ధరింపబడే మేఘమండలాన్ని, వైశ్వానరాగ్నిని, పంచవృత్తులను కల ప్రాణాలను భరించి, కాపాడి, అన్నిటినీ ఒకే వస్తువు ధరిస్తూ ఉన్నదని ఉపనిషత్తులలో చెప్పబడినది. ఆ రీతిలోని వైభవం నీ వద్దనేకదా పొందికగా ఉన్నది. నిన్ను ఎవరు తెలియగలరు ?

అవతారిక : నేను జ్ఞానానికి విషయభూతుణ్ణి అయినపుడు, కొందరు నన్ను పరిచ్ఛేదించి తెలియలేకుండా ఉండడం వారి జ్ఞానశక్తులలోని కొఱతవల్లనేకదా! జ్ఞానశక్తులను మిక్కిలిగా కలవారు నన్ను చక్కగా తెలియడానికి సాధ్యమై ఉండగా, "ఎవరు దర్శించగలరు?" అని మీరు అనడం ఏవిధంగా తగినది? అని భగవానుని అభిప్రాయంకాగా, "నీవు గొల్లలలో ఒకడవై అవతరించి,ఈలోకానికి వచ్చి రక్షించే స్వభావాన్ని జ్ఞానంలోను, శక్తిలోను అధికుడని పేరు పొందిన శివుడు సైతం తెలిసి, స్తుతించగలవాడుకాడు- అని అంటున్నారు.

ఒన్ఱిరణ్డు మూర్త్తియాయ్ ఉఱుక్కమో డుణర్చ్చియాయ్,
ఒన్ఱిరణ్డు కాలమాగి వేలైశాల మాయినాయ్,
ఒన్ఱిరణ్డు తీయు మాగి ఆయనాయ మాయనే !,
ఒన్ఱిరణ్డు కణ్ణినాను మున్నై యేత్తవల్లనే. 7

ఒన్టు ఇరణ్డు మూర్త్తియాయ్ = ప్రధానమైన (విష్ణువనే) ఒక మూర్తి, అప్రధానమైన, (బ్రహ్మరుద్రులనే) రెండు మూర్తులై, ఉఱుక్కమోడు ఉణర్చ్చి యాయ్= అజ్ఞానానికి, సత్‌జ్ఞానానికి నియామకుడవై, ఒన్టు ఇరణ్డు కాలమ్ ఆకి = భూతభవిష్యద్వర్తమానాలనే మూడు కాలాలకు నిర్వాహకుడవై, వేలై ఞాలమాయినాయ్= సముద్రపరివేష్ఠితం అయిన భూమండలానికి ప్రవర్తకుడవై, ఒన్టు ఇరణ్డు తీయు మాకి = మూడగ్నులకు (ఆహవనీయ, గార్హ పత్య, దక్షిణాగ్నులనే మూడు అగ్నులకు) నిర్వాహకుడవై, ఆయనాయ = గోపసజాతీయుడవై అవతరించిన, మాయనే = ఆశ్చర్యభూతుడవైన ఓ స్వామీ!, ఒన్టు ఇరణ్డు కణ్ణినానుమ్ = త్రినేత్రుడైన శివుడు కూడా, ఉన్నై = నిన్ను, ఏత్తవల్లనే = స్తుతించగలడా ?

స్వామీ ! నీవు త్రిమూర్తులలో ముఖ్యుడైన విష్ణువుగా, అప్రధానులైన బ్రహ్మ, రుద్రులనే రెండు మూర్తులకు అంతర్యామిగా ఉన్నావు. అజ్ఞానమనే నిద్రకు, జ్ఞానమనే మెలకువకు నీవే నిర్వాహకుడవు. సత్త్వం, రజస్సు, తమస్సు- అనే గుణాలు కల మూడు కాలాలకు నిర్వాహకుడవు. సముద్రం చుట్టి ఉండే భూమండలానికి ప్రవర్తకుడవు. ఆహవనీయం, గార్హపత్యం, దక్షిణాగ్ని- అనే మూడు అగ్నులకు నిర్వాహకుడవు. గోపాలజాతిలో అవతరించిన ఆశ్చర్యభూతుడా! జ్ఞానాన్ని ప్రసాదించేవాడైన శంకరుడు అయినా నిన్ను యథాతథంగా తెలిసికొని స్తుతించ గలడా?

అవతారిక : గడచిన పాశురంలో "ముక్కంటి అయిన శివుడుకూడా నిన్ను పరిచ్ఛేదించి తెలిసికొని స్తుతించగలవాడు కాడు" అని అన్నారు ఈ పాశురంలో "రుద్రుడు మాత్రమేనా? నిత్యవిభూతి, లీలావిభూతి- అనే రెండు లోకాలలో ఉండే వస్తువుల సత్త, స్థితి, ప్రవృత్తి మొదలైనవానిని, కార్యావస్థలోను, కారణావస్థలోను ఉండే లీలావిభూతి అయిన ప్రాకృతలోకాన్ని నడిపించే కాలం నీ అధీనాలు అయేటట్లుగా వాటిని నీవశం చేసికొన్న నిన్ను, పరమపదంలోను, ఈ లోకంలోను పరిచ్ఛేదించి తెలియగలవారెవరూ లేరు- అని అంటున్నారు.

ఆదియాన వానవర్‌క్కు మణ్ణ మాయ వప్పుఱత్తు,
ఆదియాన వానవర్‌క్కు మాదియాన వాది నీ,
ఆదియాన వానవాణర్ అన్దకాల నీ యురైత్తి,
ఆదియాన కాలనిన్నై యావర్ కాణవల్లరే? 8

ఆదియాన కాల = సృష్ట్యాది కాలానికి నిర్వాహకుడైనవాడా!, ఆదియాన = జగత్సృష్ట్యాదికార్యాలకు నిర్వాహకులైన, వానవర్‌క్కుమ్ = బ్రహ్మాదిదేవతలకు, అణ్డమాయ అప్పుఱత్తు = అణ్డమనే పేరును కల ఆ పరమపదంలో ఉండే, ఆదియాన వానవర్‌క్కుమ్= ప్రధానులైన నిత్యసూరులకు, ఆదియాన = నిర్వాహకుడవైన, ఆది = అధిపతివి, నీ= నీవు, ఆదియాన వానవాణర్ = జగత్తుకు నిర్వాహకులైన బ్రహ్మాది దేవతల, అన్తకాలమ్ = (ఆయా పదవులు) పూర్తి అయే కాలాన్ని, నీ ఉరైత్తి = నీవు నిర్ణయించి పల్కుతున్నావు, ఆది కాలమాన నిన్నై = ఆదికాలానికి నిర్వాహకుడవైన నిన్ను, యావర్ కాణవల్లరే = ఎవరు పరిచ్ఛేదించి పలుకగలరు?

లోకోత్పత్తికి కారకులైన బ్రహ్మ, దక్షప్రజాపతి మొదలైనవారికి, సప్తర్షులు, ఆదిత్యులు- మొదలైనవారికి, స్థితికర్త అయిన ఇంద్రునకు, చతుర్దశ మనువులకు, సంహారకర్తలైన రుద్రుడు, అగ్ని, యముడు మొదలైనవారికి నీవే అధిపతివి. అణ్డ శబ్దవాచ్యమైన పరమపదంలో వేంచేసి ఉండే జగత్కారణభూతులైన నిత్యసూరులకు కూడా నీవే అధిపతివి. లోకోత్పత్తిని చేసేవారై, ఊర్ధ్వలోకాలకు అధిపతులైన బ్రహ్మాదుల ఆయుష్కాలం నీ అధీనమే. ప్రళయకాలానికి నిర్వాహకుడవైన నిన్ను దర్శించగలవారెవరు ? ఉభయవిభూతులలో ఉన్నవారెవరూ నిన్ను యథాతథంగా గ్రహించి స్తుతించగలవారు లేరు.

అవతారిక : గడచిన పాశురంలో పల్కిన రీతిలో పరిచ్ఛేదించలేని మహిమను కలవాడు కావడంచేత అన్యఫలాలను ఆశపడేవారిలో ప్రథముడైన రుద్రుడు, వేదాలను తెలిసినవారిలో అగ్రగణ్యులై, నిన్నుతప్ప వేఱు ప్రయోజనం భావించనివారైన సాత్త్వికజ్ఞానులు- నిన్నే ఆశ్రయించడంవల్ల అందరిచే ఆశ్రయింపదగినవాడవు నీవే- అని అంటున్నారు.

తాదులావు కొన్తైమాలై తున్ను శెఞ్జడై చ్చివన్,
నీదియాల్ వణఙ్గు పాద నిన్మలా నిలాయ శీర్,
వేదవాణర్ కీదవేళ్వి నీదియాన కేళ్వియార్,
నీదియాల్ వణఙ్గిట్ట నీర్మై నిన్గణ్ నిట్టదే. 9

తాతు ఉలావు = కేసరాలు ఊగిసలాడే, కొన్తై మాలై = గన్నేరు పూలమాలను, తున్ను శెఞ్జడై = దట్టమైన, ఎట్టని జటలను కల, శివన్ = రుద్రుడు, నీతియాల్ =

క్రమానుసారంగా, వణఙ్గు = నమస్కరించే, పాత = శ్రీచరణాలను కలవాడా! నిన్మలా = నిర్మలుడా !, నిలాయ శీర్ = పూర్ణమైన కల్యాణగుణాలను కల, వేతమ్ వాణర్ = వైదికులు, కీతమ్ వేళ్వియార్ =సామగానం అతిశయించి ఉండే యజ్ఞాదులను నిర్వహించేవారు, నీతియాన కేళ్వియార్ = క్రమానుసారంగా శ్రవణ, మననాలను చేసేవారు- అనే వీరు, నీతియాల్ = శాస్త్రవిధిప్రకారం, వణఙ్గుకిన్ట నీర్మై = నమస్కరించడానికి తగిన స్వభావం, నిన్ కణ్ నిన్తతు = నీవద్దనే ఉన్నది.

కేసరాలు కదలాడే గన్నేరు పూలమాలను, దట్టంగా ఎట్టగా ఉండే జటలను కల శివుడు వేదవిధితో (పురుషసూక్తంతో) నమస్కరించే శ్రీచరణాలను కలవాడా ! నిర్మలుడా! పూర్ణమైన గుణాలను కల వైదికులు, సామగానప్రాచుర్యాన్ని కల్గిన యాగాలను నిర్వహించేవారు, వేదవిహితమార్గం లోపించని రీతిలో శ్రవణం చేయడాన్ని, భావించడాన్ని కలవారు- అనే వీరిచే వైదికక్రమంలో ఉపాసింపబడే స్వరూపం నీయందే ఉన్నది. స్వామీ! నీవద్ద ఏదైనా ఒక ప్రయోజనాన్ని పొంది వెనుకకు వెళ్ళేవారిలో మొదటివాడైన శివుడు, నిన్ను తప్ప ఇంక దేనిని ఆశించని అనన్య ప్రయోజనులైన వైదికులు - అందరూ నిన్నే ప్రార్థించడంవల్ల నీవే అందఱికి శరణ్యుడవు.

అవతారిక : గడచిన పాశురంలో అందరికి సమాశ్రయణీయుడై ఉన్నందువల్ల మోక్షాన్ని గూర్చి ఉపాసించదగినవాడితడే అని అన్నారు. ఇంతమాత్రమే కాదు- **"కారణం తు ధ్యేయః"** (కారణవస్తువే ధ్యానించదగినది, ఉపాసించదగినది) అని, "లోకానికి ఏది ఉపాదానకారణమై ఉన్నదో, అదే ఉపాసించదగినది" అని శ్రుతిలో చెప్పిన రీతిలో కారణత్వంచేత ఏర్పడిన ఉపాస్యత్వంకూడా భగవానునిలోనే ఉన్నది- అని నిరూపించడంకోసం, అతడే ఉపాదానకారణమనే విషయాన్ని సముద్రాన్ని దృష్టాంతంగా చూపి పల్కుతున్నారు.

తన్నుళే తిరైత్తెழుమ్ తరఙ్గ వెణ్డడఙ్గడల్,
తన్నుళే తిరైత్తెழున్ద అడఙ్గుగిన్ట తన్మైపోల్,
నిన్నుళే పిఱన్దిఱన్ద నిఱ్పువుమ్ తిరిపపుమ్,
నిన్నుళే యడఙ్గుగిన్ట నీర్మై నిన్గణిన్ఱదే. **10**

తన్నుళ్ళే తిరైత్తు = తనలో విజృంభించి లేచి, ఎழుమ్ =వ్యాపిస్తున్న, తరఙ్గమ్= కెరటాలను కల్గినదై, వెణ్ తడమ్= తెల్లని ప్రదేశాలను కల్గినదైన, కడల్ =సముద్రం, తన్నుళే తిరైత్తు ఎழున్ద= తనలో విజృంభించి లేచి వ్యాపించి, అడఙ్గు కిన్ట తన్మైపోల్= తిరిగి శాంతించేటట్లే, నిఱ్పువుమ్ తిరిపవుమ్= స్థావరజంగమరూపమైన ప్రపంచం అంతా, నిన్నుళే = నీ స్వరూపంలోనే, పిఱన్ద= పుట్టి, ఇఱున్ద = లయించి, నిన్నుళే= ఈవిధంగా నీ స్వరూపంలోనే, అడఙ్గుకిన్ట నీర్మై =అణగి ఉండే స్వభావం, నిన్ కణ్ = నీలోనే నిన్తతు = నిలచి ఉన్నది.

అలలు వీచకుండా శాంతంగా ఉండే సముద్రంలో వాయువు వీచినపుడు అంతటా కెరటాలు లేస్తాయి. గాలి నిలిచిపోగానే ఆ అలల ఎగసిపాటు తగ్గి సముద్రం ప్రశాంతమవుతుంది. అదే రీతిలో, స్వామీ! నీ స్వరూపంలోపల పుట్టి నశించే పర్వతాది స్థావరాలు, కదలికను కల జంగమాలు - అనే వీటితో కూడిన లోకం అంతా అణగి ఉండే స్వభావం నీవద్దనే ఉన్నది.

కారణవస్తువే ధ్యానించదగినది - **"కారణం తు ధ్యేయః"** అని వేదం ఉపదేశిస్తున్నది. లోకానికి ఉపాదానకారణం భగవానుడే కనుక అతడే ఉపాస్యుడు పొందదగినవాడు - అని ఈపాశురంలో సూచితం.

అవతారిక: "యదా తమ స్త న్న దివాన రాత్రిః సన్న చాసచ్ఛివ ఏవ కేవలః" (ఎపుడు సత్, అసత్తు అయిన స్థూలచిదచిత్తులు లేవో, రాత్రి పగలు అనే భేదం లేదో, తమస్సు అనే మూలప్రకృతి, శివుడు ఒక్కడే ఉన్నాడో) అనే శ్వేతాశ్వతరోపనిషత్తు లోను, **"హిరణ్యగర్భ స్సమవర్తతాగ్రే"** (మొదట హిరణ్యగర్భుడొక్కడే ఉన్నాడు) అనే శ్రుతిప్రమాణంలోను బ్రహ్మ, శివుడు మొదలైనదేవతలకుకూడా కారణత్వం చెప్పబడుతున్నదే- అనే ప్రశ్న రాగా, "నీచే సృష్టింపబడినవారై, నీ గొప్పతనాన్ని ఏదో ఒక విధంగా అయినా పల్కడానికి సామర్థ్యం లేనివారైన ఈ దేవతలు ఆశ్రయించదగిన జగత్కారణవస్తువు కావడానికి అవకాశం ఎక్కడిది? ఇక్కడ ప్రస్తావించిన ప్రమాణాలు, ఇదే విధంగా ఇంద్రాదిపదాలను ప్రయోగించి జగత్కారణవస్తువునుగూర్చి తెలిపే అన్యప్రమాణాలు అవి నేరుగా నిన్నే తెలుపుతున్నవి అని కాని, ఆ దేవతలకు అంతర్యామియైన నిన్ను తెలుపుతున్నవి అని కాని, ఆ దేవతలను పొగడడం కోసంగా చెప్పబడినవి (అర్థవాదవాక్యాలు) అని కాని నిర్వహించాలి కనుక, నీ జగత్కారణత్వానికి ఎక్కడా ఏమీ లోపం లేదుసుమా! - అని అంటున్నారు.

శొల్లినాల్ తొడర్చి నీ శొలప్పడుమ్ పొరుళుమ్ నీ,
శొల్లినా ల్చొలప్పడాదు తోన్ఱుగిన్ట శోది నీ,

శొల్లినా ఱ్ఱైక్కనీ పడైక్క వన్ద తోన్రినార్,
శొల్లినా ఱ్ఱురుఙ్గ నిన్ కుణఙ్గళ్ శొల్లవల్లరే! **11**

శొల్లినాల్ = వేదాంత శాస్త్రంద్వారా, తొడర్చ్చి నీ = ఏకాంతులకు, సంబంధాన్ని కల్గించేవాడవు నీవు, శొలప్పడుమ్ = కొన్ని పురాణాలలో ఆశ్రయణీయులుగా చెప్పబడే, పొరుళుమ్ = దేవాదిపదార్థాలకుకూడా, నీ =నీవు అంతరాత్మవై ఉన్నావు, శొల్లినాల్ = వేదంచేత, శొలప్పడాతు = పరిచ్ఛేదింపబడదు అని, తోన్రుకిన్ర = స్ఫురించే, శోతి = తేజశ్శబ్దవాచ్యుడవు, నీ= నీవే, శొల్లినాల్ = నీవు ప్రకాశింపజేసిన వేదంచేత, పడైక్క= లోకాలను సృష్టించడంకోసం, నీ పడైక్క = నీచే సృష్టింపబడి, వన్ద తోన్రినార్ = వచ్చి జన్మించిన బ్రహ్మాదిదేవతలు, శొల్లినాల్ = శబ్దాలను ప్రయోగించి, శురుఙ్గ = సంగ్రహంగా అయినా, నిన్ కుణఙ్గళ్ = నీ కల్యాణగుణాలను, శొల్లవల్లరే = వర్ణించగలరా?

స్వామీ! వేదాంతశాస్త్రంద్వారా ఏకాంతులకు ఉపాసన ఉపక్రమదశలో రుచిని కల్గించేవాడవు నీవు. శ్రుతి స్మృతులలో ఆశ్రయణీయ దైవాలుగా చెప్పబడ్డవారికి అంతరాత్మవు నీవు. వేదంచేత పరిచ్ఛేదించి తెలియడానికి సాధ్యం కాకుండా ప్రకాశించే పరంజ్యోతివి నీవు. నీవు అనుగ్రహించిన వేదంతో లోకోత్పత్తిని చేయడం కోసం నీవు సృష్టించగా నీ నాభీకమలంలోనుండి పుట్టిన బ్రహ్మ మొదలైనవారు సైతం శబ్దాలను ప్రయోగించి సంగ్రహంగా అయినా నీ కల్యాణగుణాలను కీర్తించగలరా!

అందరికి ఆశ్రయణీయపరతత్త్వం శ్రీమన్నారాయణుడే. బ్రహ్మ, శివుడు మొదలైనవారుకారు - అని అంటున్నారు ఆళ్వార్లు.

అవతారిక : లోకానికి కారణభూతుడవై ఉండి, ఆ జగత్తును సృజించి, పాలించి, లయం చేసి రక్షించడంమాత్రమే కాకుండా, నీకే తగిన దివ్యమంగళ విగ్రహంతో కూడినవాడవై, ఈలోకంలో అంతరించి, లోకాన్ని నీవు రక్షించే రీతిని ఈ లోకంలో భావించగల్గిన వారు ఎవరు? అని అంటున్నారు.

ఉలగుతన్నై నీ పడైత్తి యుళ్ళొడుక్కి వైత్తి, మీణ్డు
ఉలగుతన్నుళే పిఱత్తి యోరిడత్తై యుణ్డైయాల్ !,
ఉలగునిన్నొడొన్ఱి నిఱ్కు వేఱునిర్ర్ర్ర్ర్ యాదలాల్,
ఉలగు నిన్నై యుళ్ళశూళ్ యావరుళ్ళవల్లరే. **12**

ఉలకుతన్నై = లోకాలను, నీ పడైత్తి = నీవు సృష్టిస్తున్నావు, ఉళ్ ఒడుక్కివైత్తి= నిత్యనైమిత్తికాది ప్రళయాపదలలో ఆ లోకాలను ఉదరంలో ఒదిగేటట్లు పెట్టి నీవే రక్షిస్తున్నావు, మీణ్డు = అంతేకాక, ఉలకు తన్నుళే = ఈలోకంలో, పిఱత్తి = అవతరిస్తున్నావు, ఓర్ ఇడత్తై అణ్డై = ఒకచోట నివాసస్థానాన్ని కలవాడవు అని నిర్ణయించడానికి సాధ్యం కానివాడవై ఉన్నావు, ఆల్ = ఆశ్చర్యం, ఉలకు = ప్రపంచం అంతా, నిన్నొడు= శరీరివి అయిన నీతో, ఒన్ఱినిఱ్కు = శరీరమై ఆలింగనం చేసికొని ఉండడంకోసం, వేఱు నిర్ర్ర్ర్ = అసాధారణవిగ్రహంతో విలక్షణుడవై ఉన్నావు, ఆదలాల్ = అందువల్ల, ఉలకిల్= లోకంలో, శూళ్ ఉళ్ళ నిన్నై = ఆశ్చర్యకరమైన రీతులను కల నిన్ను, యావర్ ఉళ్ళవల్లర్ = తెలియగలవారెవరు?

స్వామీ! అచిత్తును ఉపకరణంగా గ్రహించి ప్రాకృతసృష్టిని చేశావు. అంతేకాక, బ్రహ్మాదిదేవతలకు అంతర్యామివై అన్ని పదార్థాలను సృష్టించావు. నిత్య, నైమిత్తిక ప్రళయాలు ఏర్పడినపుడు నామరూపాలను కోల్పోయిన పదార్థాలను నీ ఉదరంలో పెట్టుకొని కాపాడావు. అంతేకాక, ఈలోకం లోపల నీచే సృష్టింపబడ్డ ఒకనికి పుత్రుడవై అవతరించావు. ఇందువల్ల నీవు ఒకచోటును నివాసంగా కలవాడవని నిర్ణయించడానికి వీలు లేనివాడవై ఉన్నావు. లోకం అంతా శరీరివి అయిన నీతో శరీరమై కలసి ఉండగా, నీవు అసాధారణమైన తిరుమేనిని కలవాడవై విలక్షణుడవై ప్రకాశిస్తున్నావు. ఈవిధంగా ఏ రీతిలోను పరిచ్ఛేదించి తెలియ వీలులేనివాడవై ఉన్నందున ఆశ్చరమైన స్వభావాన్ని కల నిన్ను ఎవరు భావించగలరు?

అవతారిక : గడచిన పాశురంలో **"మీణ్డు ఉలకు తన్నుళే పిఱక్కి ..... శూళ్ ఉళ్ళ నిన్నై యార్ ఉళ్ళవల్లరే?"** అని అవతారరహస్యాన్ని తెలియడం ఎవరికి సాధ్యం కాదని అన్నారు. ఆవిధంగా అయితే ఈ అవతారరహస్యాన్ని తెలిసినవారెవరూ లేరా? అనే ప్రశ్న రాగా, "గొల్లకులంలోకి వచ్చి అవతరించిన నీవు ప్రదర్శించిన నీ గొప్పతనాన్ని కొందఱు దర్శించాలే తప్ప, తమ సామర్థ్యంతో దానిని దర్శించిన వారెవరూ లేరు- అని బదులిస్తున్నారు ఈ పాశురంలో.

ఇన్నై యెన్ఱు శొల్లలావతిల్లై యాదుమ్, ఇట్టిడై
ప్పిన్నై కేళ్వ నెన్బర్ ఉన్ పిణక్కుణర్న్ద పెర్ర్ర్ర్ర్యోర్,
పిన్నైయాయ కోలమోడు పేరు మూరు మాదియుమ్,
నిన్నై యార్ నినైక్కవల్లర్ నీర్మైయాల్ నినైక్కిలే. **13**

ఇన్నై ఎన్ఱు = నీవు ఇటువంటివాడవని, శొల్లలావతు = చెప్పదగినది, యాతుమ్ ఇల్లై = ఏ రీతి లేదు, ఉన్ పిణక్కు = నీ అవతారవిషయాలు ఆశ్రితులకు, అనాశ్రితులకుమధ్య ఉండే వివాదాన్ని, ఉణర్న్ద పెరియోర్ = తెలిసిన మహాను భావులు (నిన్ను), ఇట్టిడై = సూక్ష్మమైన నడుమును కల్గినదైన, పిన్నై = నప్పిన్నై ప్పిరాట్టికి, కేళ్వన్ ఎన్బర్= వల్లభుడవని అంటారు, నిన్నై = నీయొక్క, పిన్నై ఆయ కోల మోడు =సర్వవిలక్షణమైన దివ్యమంగళవిగ్రహాన్ని, పేరుమ్ = తిరునామాలను, ఊరుమ్ = దివ్యతిరుపతులను, ఆదియుమ్ = విగ్రహాన్ని పరిగ్రహించడానికి గల కారణాన్ని, నీర్మైయాల్ = నీ కృపవల్ల, నినైక్కిల్ అల్లతు = నీవు తెలియజేస్తే తెలియాలి తప్ప, ఆర్ నినైక్క వల్లర్ = వేఱే విధంగా ఎవరు తెలియగలరు ?

స్వామీ ! నిన్ను ఇటువంటివాడవని చెప్పదగిన రీతి ఏదీ లేదు. నీ అవతార-నామవిషయాలలో నిన్ను ఆశ్రయించినవారికి, అన్యులకు మధ్యగల వివాదాన్ని తెలిసి పండితులు, నిన్ను సూక్ష్మమైన నడుమును కల నప్పిన్నెక్కు వల్లభుడవని అంటారు. నీ సర్వవిలక్షణమైన దివ్యమంగళవిగ్రహాన్ని, తిరునామాలను, దివ్య తిరుపతులను, నీవు అవతరించిన కారణాన్ని, నీకృపవల్ల నీవు తెలియజేస్తే తెలియాలి తప్ప, వేఱు రీతిలో తెలియగలవారెవరు ?

(గీతలో- నీవు **"బహూని మే వ్యతీతాని"** అని ప్రారంభించి **"జన్మ కర్మ చ మే దివ్యమ్"** అని నీవు తెలియజేసినట్లే తెలిపితే తెలియాలి, అంతే)

అవతారిక : "నా అవతారరహస్యాన్ని మీరు ఏవిధంగా తెలిసికొన్నారు ?" అని భగవానుడు అనగా, "అన్యఫలాలను కోరే దేవతలకోసం అద్వితీయ కూర్మమై వచ్చి అవతరించిన నీ సౌలభ్యం, సౌశీల్యం - మొదలైన కల్యాణగుణాలను పరిచ్ఛేదించి తెలియలేనివాడనే అయినా, "ఆ రూపసౌందర్యం వేదాన్ని పురస్కరించు కొనే తెలియదగినది" - అని తెలిసికొన్నాను. అని ఇందులో అంటున్నారు.

తూయ్మై యోగ మాయినాయ్ ! తుళాయఙ్గల్ మాలైయాయ్ !,
ఆమై యాగి యాళ్కడ నీర్ప్పుయిన్ఱ వాది దేవ !, నిన్
నామదేయ మిన్న దెన్న వల్ల మల్ల వాగిలుమ్,
శామవేదకీ దనాయ శక్కరపాణి యల్లైయే. **14**

తూయ్మై యోకమాయినాయ్ = సంసారులు ప్రాకృతశరీరం తొలగి, పరిశుద్ధమైన అప్రాకృతశరీరాన్ని పొందేటట్లుగా అనుగ్రహించేవాడా!, తుళాయ్

అలఙ్గల్ మాలైయాయ్ = తులసీమాలను అలంకరించుకొన్నవాడా!, ఆమై ఆకి = కూర్మరూపివై, ఆళ్ కడల్ = గంభీరమైన సముద్రంలో, తుయిన్ఱ = తూగే, ఆదిదేవ= జగత్కారణభూతుడవైన దేవా!, నిన్ నామతేయమ్= నీ తిరునామాలకు వాచ్యాలైన గుణచేష్టితాలను, ఇన్నతు ఎన్న = ఇటువంటివి అని పరిచ్ఛేదించి పల్కడానికి, వల్లమల్ల ఆకిలుమ్ = మేము సమర్థులం కాకపోయినా, శామ వేద కీతనాయ = సామవేదంలో ప్రతిపాదింపబడినవాడైన, శక్కర పాణి అల్లైయే = శ్రీహస్తంలో శ్రీసుదర్శనాన్ని ధరించిన పరమపురుషుడవు నీవే కదా! (అని మాత్రం చెప్పగలం)

సంసారులు తాము ఎత్తిన నీచమైన ప్రాకృతశరీరంతో అశుద్ధులు అవుతున్నారు. నీ కృపతో తమ జన్మపరంపరను ఛేదించుకొని అప్రాకృతరూపాన్ని పొందుతున్నారు. సంసారుల శుద్ధియోగానికి నాయకుడవు నీవు. నీవే అన్నిలోకాలకు నాథుడవనేవిషయానికి చిహ్నమైన తులసీమాలను అలంకరించుకొని ఉన్నావు. ప్రయోజనాన్ని ఆశించే దేవతలకోసం అమృతమథనానికి అనుకూలమైన కూర్మరూపాన్ని పరిగ్రహించి, గంభీరమైన కడలిలో మందరపర్వతం మునిగి పోకుండా ఉండేటట్లు ధరించి నిద్రిస్తున్నవాడా ! జగత్కారణభూతుడా ! నీతిరునామాలచే వాచ్యాలైన గుణచేష్టితాలు ఇవి ఇవి- అని చెప్పడానికి నాకు సామర్థ్యం లేదు. సామవేదంలో నీవు కీర్తింపబడుతున్నావు. నీ శ్రీహస్తంలో శ్రీసుదర్శనాన్ని ధరించి ఉన్నందువల్ల నీవే పరమపురుషుడవని చెప్పగలం అంతే.

అవతారిక : వేదంచేతనే తెలియదగిన గొప్పతనాన్ని కల నీవు నీ భక్తులను అనుగ్రహించడం కోసం అవతారాలను అన్నిటికి మూలం అయిన క్షీరాబ్ధినాథ రూపంతో పాలకడలిలో తూగుతూ, "అదికూడా పరత్వదశతో సమానం" అని పలికే రీతిలో అక్కడ నుండి దిగి వచ్చి భక్తులు ఆదరించిన రూపాన్నే నీ రూపంగా పరిగ్రహించి, ఈ లోకానికి వచ్చి అవతరించిన నీ సౌలభ్యాన్ని పరిచ్ఛేదించి తెలియడం ఎవరికైనా సాధ్యమా ? - అని తిరుమళిశై ప్పిరాన్ అంటున్నారు.

అఙ్గ మాఱు వేద నాన్గు మాగి నిన్ఱవ నీర్ప్పుళే,
తఙ్గిన్ఱ తన్మైయాయ్ ! తడఙ్గడ ఞ్ఞణత్తలై,
చెఙ్గణాకణై క్కిడన్ద శెల్వ మల్కు శీరినాయ్ !,
శఙ్గవణ్ణ మన్న మేని శార్ఙ్గపాణి యల్లైయే ! **15**

అఙ్గమ్ ఆఱుమ్ = శిక్షా మొదలైన షడంగాలు, వేదమ్ నాన్గుమ్ = అంగి అయిన నాల్గు వేదాలు, అనే వీటికి, ఆకి నిన్ఱ = ప్రవర్తకుడవై ఉండి, అవ నీర్ప్పుళే =

ఆ సాంగమైన వేదాలలో, తజ్గుకిన్ట = సుప్రతిష్ఠితంగా ఉండే, తన్మైయాయ్ = స్వరూపస్వభావాలను కలవాడా!, తడమ్ కడల్ = మహాసముద్రంలో, పణమ్ తలై = పడగల తలలపై, శెమ్ కణ్= ఎఱ్ఱని నేత్రాలను కల, నాక అణై= ఆదిశేషుడనే పడుకపై, కిడన్ద = నిద్రిస్తున్న, మల్కు శెల్వమ్ శీరినాయ్ = నిండైన సంపదను, కల్యాణగుణాలను కలవాడవై, శఙ్గ వణ్ణ మన్న మేని = శంఖంయొక్క (తెల్లని) వర్ణంవంటి వర్ణాన్ని కల తిరుమేనిని కలవాడవై (కృతయుగంలో అవతరించిన), శార్ఙ్గపాణి అఱైయే = త్రేతాయుగంలో ఇక్ష్వాకుకులంలో కోదండరాముడవై అవతరించినవాడవు నీవే కదా!

శీక్ష మొదలైన ఆఱు వేదాంగాలు, అంగిభూతాలైన నాల్గు వేదాలు- మొదలైనవానికి నిర్వాహకా! అఙ్గి అయిన వేదాలలో ప్రతిపాదింపబడే స్వభావాన్ని కలవాడా ! విశాలమైన పాలకడలిలో పడగల పైభాగంలో గల ఎఱ్ఱని నేత్రాలను కల్గినవాడైన ఆదిశేషుడనే పడుకపై నిద్రించేవాడా! పూర్ణమైన సంపదను, కల్యాణగుణాలను కలవాడా! కృతయుగంలో శంఖంయొక్క వర్ణంవలె ఉండే తిరుమేనిని కలవాడవుగా, త్రేతాయుగంలో శార్ఙ్గమనే వింటిని పాలించిన రామునిగాను అవతరించావుకదా ? వేదాలకు, తదంగాలకు ప్రతిపాద్యవిషయమై ఉండే స్వరూప స్వభావాలను కల నీవు భక్తానుగ్రహార్థం పాలకడలిలో నిద్రించి, ఆ వ్యూహదశయే పరత్వదశ అనే రీతిలో అక్కడనుండి బయలుదేరి భక్తులు అభిమానించిన రూపాన్నే నీకు రూపంగా గ్రహించి అవతరిస్తావు.

అవతారిక : క్షీరాబ్ధినుండి దేవరూపంలో, మనుష్యరూపంలో ఈ లోకానికి వచ్చి అవతరించి, రక్షించడాన్నిగూర్చి గడచిన పాశురంలో ఆళ్వార్లు అనుభవించారు. ఇంతటితో నిలువకుండా స్థావరపర్యంతమైన చతుర్విధయోనులలో సైతం అవతరించి, నిన్ను అందరు అనుభవించదగినట్లు నీవు వర్తించినా, ప్రమాణాలు అన్నీ నిన్ను పరిచ్ఛేదించి తెలియసాధ్యం కాకుండా ఉండే రీతిలోకదా నీ అవతార మహిమ ఉన్నది- అని ఇందులో అంటున్నారు.

తలైక్కణత్తుగట్కుళ్ళముబు శాది శోది తోన్ఱిమాయ్,
నిలైక్కణఙ్గళ్ కాణ వన్దు నిన్ఱియేలుమ్ నీడిరుమ్,
కలైక్కణఙ్గళ్ శొల్పొరుళ్ కరుత్తినాల్ నినొక్కాణా,
మలైక్కణఙ్గళ్ పోలుణర్త్తుమ్ మాట్చి నిన్తన్ మాట్చియే. **16**

తలై క్కణమ్ = ప్రాధాన్యాన్ని కల్గిన దేవగణాలు, తుకళ్ = క్షుద్రమైన స్థావరగణాలు, కుళ్ళముబ్బుశాతి = మిశ్రయోనులైన మనుష్య- తిర్యక్ జాతులు = అనే వీటిలో, శోతి = అప్రాకృతమైన తేజస్సుతోపాటు, తోన్ఱిమాయ్ = అవతరించి, నిలై క్కణఙ్గళ్ = దేవాదులు మాత్రమేకాక స్థావరాలుకూడా, కాణ వన్దు = నిన్ను సేవించేటట్లుగా వచ్చి, నిన్ఱియేలుమ్ = నిలిచినవాడవైనా, నీడు=నిత్యమై, ఇరుమ్= విస్తరించిన, కలై క్కణఙ్గళ్ = వేదాదిశాస్త్రసమూహాలు, శొల్ పొరుళినాల్ = అభిధావృత్తిద్వారా, కరుత్తినాల్ = తాత్పర్యవృత్తిద్వారా, నిన్ ఒక్కణా = నీ గొప్ప తనాన్ని భావించలేక, మలై క్కణఙ్గళ్ పోల = పర్వతసమూహాలవలె, ఉణర్త్తుమ్ = అపరిచ్ఛేద్యంగా తెలిపే, మాట్చి = వైలక్షణ్యం, నిన్ తన్ = నీయొక్క, మాట్చియే= వైలక్షణ్యమే అంతే.

స్వామీ ! పాలసముద్రంలో అవతరించి, అందరినీ కాపాడడం మాత్రమేకాక, స్థావర జంగమరూపాలైన నాల్గు విధాలైన జన్మలలో అవతరించి, నిన్ను అన్ని రీతులలో అనుభవించదగిన రీతిలో నీవు ఉన్నా, శాస్త్రాల ద్వారా పరిచ్ఛేదించి తెలియలేనిదై నీ అవతారవైభవం ఉన్నది. గొప్ప దేవగణంలోను, అధమాలైన స్థావరాలలోను, పుణ్యపాపాలు కలసిన తిర్యక్‌జాతులలోను అప్రాకృత జ్యోతిర్మయమైన తిరుమేనితో అవతరించావు. దీనివల్ల దేవతలుమాత్రమే కాక, స్థావరాలుకూడా నిన్ను దర్శించేటట్లు ఉన్నా, నిత్యమైన, విస్తృతమైన వేదవేదాంతాల సమూహాలు సైతం శబ్దార్థాలతో, తాత్పర్యాలతో నిన్ను తెలియలేవు, భావించలేవు. అందువల్ల పర్వతసమూహాలగిలె అపరిచ్ఛేద్యమైన మహిమ ఎంతగొప్పది!

అవతారిక : పరమపదంలో పరవాసుదేవుడవై వేంచేసి ఉండి, నిత్యవిభూతిలో నీ ఆజ్ఞా దండాన్ని చెల్లుబాటు అయేటట్లు చేసి, వ్యూహం మొదలుగా దేవమనుష్య తిర్యక్ స్థావరాలవరకు పలు రూపాలను పరిగ్రహించి అవతరించి, లీలావిభూతిని నడపించి, రక్షించే ఈ నీ ఒక్కొక్క అవతారం అన్ని శాస్త్రాలద్వారా పరిచ్ఛేదించి తెలియడానికి సాధ్యం కాకుండా ఉండగా, వీటికి మించి, సౌలభ్యానికి పరాకాష్ఠ అయిన అర్చావతారమై అవతరించి, దాసుల అభిమతానుగుణంగా నిన్ను మలచుకొని వచ్చిన నీ స్వభావాన్ని (సౌలభ్యాన్ని) ఏమని వర్ణించడం? అని అంటూ సౌలభ్యగుణంలో అభినివేశాన్ని పొందుతున్నారు.

ఏకమూర్తి మూన్ఱు మూర్తి నాలు మూర్తి నన్మై శేర్,
పోకమూర్తి పుణ్ణియత్తిన్ మూర్తి యెణ్ణిల్ మూర్తియాయ్,

నాకమూర్తి శయనమాయ్ నలఙ్గడ ఱ్కిడన్దు, మేల్
ఆకమూర్తి యాయ వణ్ణ మెన్గొల్ ఆదిదేవనే! 17

ఆది దేవనే = సరస్వజగత్కారణభూతుడవైన దేవా!, ఏక మూర్తియాయ్ = పరమపదనిలయుడైన పరవాసుదేవమూర్తివై, మూన్ఱు మూర్తియాయ్= సంకర్షణ-ప్రద్యుమ్న, అనిరుద్ధులనే మూడు రూపాలను కలవాడవై, నాలు మూర్తియాయ్ = ప్రధాన-పురుష- అవ్యక్త- కాలాలనే నాల్గింటిని శరీరంగా కల చతుర్విధమూర్తివై, నన్మై శేర్ = విలక్షణమై, పోక మూర్తి ఆయ్ = భోగానికి అర్హమైన మూర్తివై, పుణ్ణియత్తిన్ మూర్తియాయ్ = పుణ్య స్వరూపుడవై, ఎణ్ ఇల్మూర్తి అయ్ = ఈ విధంగా లెక్కలేనన్ని పలు పలు మూర్తులను కలవాడవై, నలమ్ కడల్ = చక్కని క్షీరాబ్ధిలో, నాకమూర్తి = ఆదిశేషుని తిరుమేనిని, శయనమాయ్ కిడన్దు = పర్యంకంగా కలవాడవై నిద్రించి, మేల్ = అంతకుమించి, ఆకమూర్తి యాయ వణ్ణమ్ = దాసులు అభిమానించిన రూపం అయిన అర్చావతారంగా అవతరించిన నీ స్వభావం (తీరు), ఎన్ కొల్ = ఏమి ఆశ్చర్యం!

సర్వకారణభూతుడవైన స్వామీ ! నీవు పరమపదనిలయుడైన పరవాసుదేవ మూర్తివై ఉన్నావు. వ్యూహమనే దశలో సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధులనే ముగ్గురు మూర్తులై ఉన్నావు. ప్రధాన- పురుష- అవ్యక్త- కాలాలనే వాటిని శరీరంగా కల్గిన నాల్గు మూర్తులుగా ఉన్నావు. కరుణాపూర్ణమైన, హితంతో కూడిన భోగ్యత మూర్తీభవించినవాడవు. నీవు అదృష్టవంతుల పుణ్యఫలమై ఉన్నావు. అంతు లేని విభవావతార రూపాలను కలవాడవై ఉన్నావు. చక్కని పాలసముద్రంలో ఆదిశేషుని తిరుమేనిని పర్యంకంగా కలవాడవై నిద్రిస్తున్నావు. అంతకు మించి భక్తులు ఆదరించిన రూపం అయిన అర్చావతారమై అవతరించే ఈ నీ స్వభావం ఎంత ఆశ్చర్యకరం! పరమపదనిలయుడవై నిత్యవిభూతిని నిర్వహిస్తున్నావు. వ్యూహం మొదలు స్థావరాలవరకు అవతరించి లీలావిభూతిని నిర్వహిస్తున్నావు. వీటిని ఒక్కొక్కటిని ప్రమాణాలద్వారా దర్శించి తెలియడం సాధ్యం కాదు. దానికి మించి, అర్చావతార సులభుడవై, భక్తులు ఆదరించినది ఏ రూపమో ఆ రూపాన్నే గ్రహించి, వారికి పరతంత్రుడవై ఉండే నీ స్వభావం ఎంత గొప్పది !

అవతారిక : **"నాకమూర్తిశయనమ్" (17)** అని, **"తడఙ్గల్ పణైత్తలై చ్చెఙ్గణాకణై కిడన్ద" (15)** అని విభవావతారాలకు అన్నిటికి మూలకందమైన పాలకడలిలో

శయనించి ఉండే పరమాత్మనుగూర్చిన ప్రసంగం రాగానే, ఆళ్వార్ల మనస్సు ఆ స్వామిపట్ల అభినివిష్టమయింది. **"స హి దేవై రుదీర్ణస్య రావణస్య వధార్థిభిః, అర్థితో మానుషే లోకే జజ్ఞే విష్ణు స్సనాతనః"** -(పరమదుర్మార్గుడైన రావణుని వధను కోరే దేవతలచేత ప్రార్థింపబడినవాడు, సనాతనుడైన విష్ణువు మానవలోకంలోకి వచ్చి అవతరించాడు) అనే రీతిలో విభవావతారాలలో నీవద్ద దేవతలు వేడినట్లే పాలకడలిలో పరుండి ఉండమని ఎవరూ ప్రార్థించకపోయినా, శత్రువులు నిండి ఉన్నందువల్ల ఇతనికి పొసగని లీలావిభూతిలోకి వచ్చి నిద్రిస్తున్న నీ అందం, పరార్థత మొదలైన అతిశయాలను తెలిసికొని నిన్ను చేరి, కార్యసిద్ధిని పొందగలిగేవారెవరు? అని ఇందులో అంటున్నారు.

విడత్త వాయోరాయిర మిరాయిరఙ్గణ్ వెన్దழల్,
విడుత్తు వీళ్విలాద పోగ మిక్కశోది తొక్కశీర్,
తొడుత్తు మేల్ వితానమాయ పొవ నీరరావణై,
పడుత్త పాయిల్ పళ్ళికొళ్వ దెన్ గొల్ వేలై వణ్ణనే ! 18

వేలై వణ్ణనే = నల్లని సముద్రవర్ణంవంటి వర్ణాన్ని కల స్వామీ !, విడత్త = విషాన్ని కల్గిన, ఓర్ ఆయిరమ్ వాయ్= వేయి నోళ్ళనుండి, ఇరాయిరమ్ కణ్ = రెండు వేల కళ్ళనుండి, వెమ్ తழల్ = వేడి అగ్నికణాలను, విడుత్తు = వెలువరిస్తూ, వీళ్వు ఇలాత = ఏనాడూ విచ్చేదం లేని, పోకమ్ = భగవదనుభవాన్ని, మిక్క శోతి = మిక్కిలి జ్యోతిస్సును కలవాడవై, వితానమాయ = మేల్‌కట్టువంటి పడగలయొక్క, మేల్= పైభాగంలో, తొక్క = గుంపులు గుంపులుగా ఉన్న, శీర్ = అందాన్ని, తొడుత్తు = కూర్చుకొని, పొవమ్ నీర్ = సముద్రజలంలో, పడుత్త = పడుకగా అమరిఉండే, అరావణై పాయల్ = ఆదిశేషుడనే శయనంలో, పళ్ళికొళ్వతు= పరుండి ఉండే స్వభావం, ఎన్ కొల్ = ఏమి ఆశ్చర్యం!

సముద్రజలవర్ణంవలె ఉండే వర్ణాన్ని కలవాడా ! విషాన్ని కల వేయినోళ్ళను కలవాడు, రెండువేల నేత్రాలతో మిక్కిలి వేడి అయిన విషాగ్నిని వెలువరిస్తూ, ఏనాడూ విశ్లేషం లేని భగవదనుభవాన్ని కలవాడు ఆదిశేషుడు. అతడు గొప్ప తేజస్సును కలవాడు. మేల్కట్టువలె ఉండే అతని పడగలలో సమూహంగా ఉండే అందం గూడుకట్టుకొన్నట్లున్నది. అటువంటి ఆదిశేషుడు సముద్రజలంలో పరుండి

ఉన్నాడు. ఆ ఆదిశేషుడనే పడుకపై శయనించి ఉండే భగవానుని స్వభావం ఎంత ఆశ్చర్యకరం !

వీఱ్ఱ్వీలాత పోకమ్ - భగవానుని తిరుమేనితో ఏవిధమైన విశ్లేషం లేని మేనిని కలవాడు ఆదిశేషుడు. అన్ని రీతులలోను శ్రియఃపతికి ఆదిశేషుడు శేషవృత్తిచేయడంవల్ల భగవదనుభవం అనే భోగానికి ఏనాడూ విచ్ఛేదం లేదు. **మిక్కశోతి** - భగవదనుభవం నిరంతరంగా కలిగేవారికి ఏర్పడే అపూర్వమైన తేజస్సు. **వేలై వణ్ణనై** - తెల్లని పాలసముద్రంలో ఒక నీలసముద్రం పరుండి ఉన్నట్లుండే ఈ పరభాగశోభను కొందరు దర్శించి అనుభవించడంకోసం అనుగ్రహించాడా స్వామి!- అని వ్యాఖ్యానంలోని కొన్ని రస్యాలైన వివరణలు.

అవతారిక : ఎవరూ వేడకుండానే పాలకడలికి వచ్చి శయనించడం ఏమి సౌశీల్యం! సౌలభ్యం! అని గడచిన పాశురంలో అన్నారు. ఈ పాశురంలో- పలు అవతారాలు ఎత్తి ఈ లోకాలను రక్షించడాన్ని చూచి- **"న హి పాలనసామర్థ్యమ్ ఋతే సర్వేశ్వరం హరిమ్, స్థితౌ స్థిరం మహాప్రాజ్ఞ ! భవత్యన్యస్య కస్యచిత్"** (గొప్ప బుద్ధిని కలవాడా! రక్షణలో స్థిరంగా ఉండే సర్వేశ్వరుడైన హరికి తప్ప ఇంక ఎవనికి రక్షించే సామర్థ్యం లేదు కదా) అనే రీతిలో రక్షణాన్ని వేఱెవ్వరూ చేయలేరు కనుక, ఈ లోకం హరికి తప్ప ఇంకెవరి సొత్తు కాని రీతిలో ఉన్నందువల్ల, దీనిని రక్షించేటపుడు ఇతనిని ప్రార్థించవలసిన ఆవశ్యకత లేనందువల్ల పాలకడలిలో ఇతడే నిర్హేతుకకృపతో వచ్చి నిద్రిస్తున్నాడు- అనే విషయం స్ఫురించేట్లు, ఆ రక్షణాలనుగూర్చి పల్కి "లోకదృష్టిలో సహజంగా శత్రువులై కన్పించే గరుడుడు, అనంతుడు ఒకే రీతిలో నీపట్ల భక్తిని కల్గి కైంకర్యం చేసే రీతిలో నీవు నిద్రించడం ఏమి ఆశ్చర్యం!" అని అంటున్నారు.

పుళ్ళదాగి వేదనాన్గు మోదినాయ్ అదన్టియుమ్,
పుళ్ళిన్ వాయ్ పిళన్దు పుట్కొడి ప్పిడిత్త పిన్నరుమ్,
పుళ్ళై యూర్ది యాదలాలదెన్ గొల్ మిన్ గొళ్ నేమియాయ్,
పుళ్ళిన్ మెయ్ప్పగై క్కడల్ కిడత్తల్ కాదలిత్తదే. 19

మిన్ కొళ్ = మహాతేజస్వియై ప్రకాశిస్తున్న, నేమియాయ్ = శ్రీసుదర్శనాన్ని కల స్వామీ!, పుళ్ళతాకి = హంసరూపియై అవతరించి, వేతమ్ నాన్గుమ్ = నాల్గు వేదాలను, ఓతినాయ్ = ఉపదేశించావు, అతు అన్టియుమ్ = అది మాత్రమేకాకుండా,

పుళ్ళిన్ = నిన్ను మింగాలని నోరు తెఱచికొనివచ్చిన బకాసురుని, వాయ్ పిళన్దు = నోటిని చీల్చి (అతనిని సంహరించి), పుళ్ = గరుడుని, కొడి = ధ్వజంగా, పిడిత్త పిన్నర్ = గ్రహించడం మాత్రమేకాక, పుళ్ళై = ఆ పెరియతిరువడిని, ఊర్తి = వాహనంగా చేసికొని సంచరిస్తున్నావు, ఆతలాల్ = ఈ విధంగా పలు రీతులలోని రక్షణోపాయాలను చేస్తున్నా, కడల్ = పాలసముద్రంలో, పుళ్ళిన్ వకై మెయ్ = గరుడజాతికి విరోధి అని తోచే ఆదిశేషుని తిరుమేనిపై, కిడత్తల్ = పరుండి ఉండడాన్ని, కాతలిత్తతు = ఆశపడడం అనే, అతు = ఆ కార్యం, ఎన్గొల్ = ఏ అభిప్రాయంతో ? (చెప్పు).

మెఱుపువలె మెఱిసే సుదర్శన చక్రాన్ని కలవాడా! నీవు హంసరూపివై అవతరించి నాల్గు వేదాలను ఉపదేశించావు. అంతమాత్రమే కాకుండా నిన్ను మింగాలని నోరు తెఱచికొని వచ్చిన బకాసురుని నోటిని చీల్చావు. గరుడుని ధ్వజంలో కల్గి ఉండడమేకాక, ఆ గరుడుని వాహనంగా చేసికొని పయనిస్తున్నావు. ఈ విధంగా పలువిధాలైన రక్షణోపాయాలను చేయడమేకాక, పాలకడలిలో గరుడునకు సహజశత్రువు అయిన ఆదిశేషునిపై నీవు శయనించి ఉండడం ఏమి ఆశ్చర్యం.

"పుళ్ళతాకి వేదనాన్గుమ్ ఓదినాయ్" అని అంటూ స్వామి ప్రమాణాన్ని అనుగ్రహించిన రీతి, **"పుళ్ళిన్ వాయ్ పిళన్దు"** అని ప్రమేయభూతుడైన తనను అనుగ్రహించిన రీతి తెలుపబడింది. **"కడలిలే కాతలిత్తు క్కిడత్తల్ ఎన్కొల్?"** అని కూడా పాఠాంతరం ఉన్నది.

అవతారిక : "అన్యప్రయోజనాలను ఆశించే బ్రహ్మ మొదలైన దేవతలు స్తుతించేటట్లుగా క్షీరాబ్ధిలో పరుండి ఉండే ఈ పరత్వమే సౌలభ్యానికి పరాకాష్ఠగా ఉన్నది. అమృతం కోసం మథనం చేసినపుడు మందరపర్వతాన్ని వీపుపై మోయడంకోసం కూర్మ రూపివైన సౌలభ్యమే పరత్వానికి పరాకాష్ఠగా ఉన్నది. ఈ పరత్వం, సౌలభ్యం విడదీసి నా మనస్సులో స్పష్టపడేటట్లు నీవే తెలియజేయాలి" అని అంటున్నారు ఈ పాశురంలో.

కూశ మొన్ను మిన్ని మాశుణమ్ పడుత్తు, వేలైనీర్
పేశ నిన్ఱ తేవర్ వన్దు పాడ మున్ కిడన్దదుమ్,

పాశ నిన్ట నీరిల్ వాళ్ళు మామైయాన కేశవా!,
ఏశ వన్టు నీ కిడన్ద వాఱు కూఱు తేఱవే. 20

మున్ = అనాదికాలంగా, వేలై నీర్ = సముద్రజలంలో, కూశమ్ ఒన్ఱుమ్ ఇన్ఱి= కొంచెంకూడా సందేహించకుండా, మాశుణమ్ = (సర్పరూపుడైన) ఆదిశేషుని, పడుత్తు = పడుకగా పఱుచుకొని, పేశ నిన్ట = స్తోత్రాన్ని చేయడంకోసం ఉండే, తేవర్ = బ్రహ్మాదిదేవతలు, వన్ద = క్షీరాబ్ధికి వచ్చి, పాడ కిడన్దతుమ్ = పాడేటట్లుగా శయనించి ఉండే తీరును, అన్ట = దేవతలకోసం సముద్రాన్ని చిలికిన ఆ కాలంలో, పాశమ్ నిన్ట = వరుణపాశాలు ఉండే, నీరిల్ వాళ్ళుమ్ = సముద్రంలో నివసించే, ఆమైయాన కేశవా (ఎన్ట) = కూర్మమనే క్షుద్రజంతువుగా అవతరించిన కేశవా!, అని, ఏశ = అవివేకులు పలికేటట్లు, అన్ట = అపుడు, నీ కిడన్ద వాఱు = నీ పరుండి ఉన్న తీరును, తేఱ = దాసుడు చక్కగా తెలిసికొనేటట్లు, కూఱు = నాకు అనుగ్రహించు.

అనాదికాలంగా సముద్రజలంలో ఏమాత్రం సందేహించకుండా ఆదిశేషుని పడుకగా పఱుచుకొని, నిన్ను స్తోత్రం చేయడంకోసంగా ఉండే బ్రహ్మాదిదేవతలు వచ్చి స్తుతించేటట్లుగా నీవు శయనించడాన్నిగూర్చి నీవు నాకు తెలియజేయాలి. దేవతకోసం సముద్రాన్ని చిలికిన ఆ కాలంలో వరుణపాశాలు ఉండే సముద్రంలో నివసించే కూర్మమనే క్షుద్రజంతువై పుట్టినవాడా! అని అవివేకులు నిందించేటట్లు సముద్రంలో శయనించి ఉండడాన్ని దాసుడు తెలిసికొనే రీతిలో చక్కగా నీవే అనుగ్రహించాలి.

"పాశమ్ నిన్ట నీర్" -పరమపదంకంటే ఈ జలప్రదేశమే చక్కని భోగ్యమైన చోటు - భగవానుడు ఆశపడదగిన చోటు. **("పాశమ్"** -వరుణపాశాలు) ఈ పాశురంలోని కేశవనామం బ్రహ్మరుద్రులకు ఉత్పాదకుడనే విషయాన్ని సూచిస్తుంది.

అవతారిక : సముద్రాన్ని చిలికిన కాలంలో కూర్మమైన సౌలభ్యానికి మించి, సముద్రానికి రెండు వైపుల నిలిచి చిలకడం మొదలైన పలు లీలలను సాక్షాత్తు చేసి, "దేవతలు సముద్రాన్ని చిలికారు" అని దేవతలకు సముద్రాన్ని చిలికిన గొప్పతనం చెందేటట్లు చేసిన తీరును చూచినపుడు, రావణుని సాక్షాత్తు సంహరించి, "వానరసేన రావణుని సంహరించింది" - అని అందరు పొగడేటట్లుగా వానర వీరులకు విజయం చెంది నట్లున్నది" అని పల్కి, "భక్తుల విషయంలో నీకుండే

ఈ పక్షపాతం నాకు తెలిసేటట్లు నేరుగా చక్కగా తెలియజేయాలి" అని అంటున్నారు. అంటే - "లోకం అంతా నీ సొత్తై ఉండగా, భక్తులపట్ల మాత్రం ఈవిధంగా పక్షపాతాన్ని నీవు చూపడం ఏమి ఆశ్చర్యం!" అని విస్మయపడుతున్నారు.

అరఙ్గనే! తరఙ్గనీర్ కలఙ్గ వన్టు కున్టు శూళ్,
మరఙ్గళ్ తేయ మానిలమ్ కులుఙ్గ మాశుణమ్ శులాయ్
నెరుఙ్గ, నీ కడైన్దపోదు నిన్ట శూరర్ ఎన్ శెయ్దార్?,
కురఙ్జై యూళుగన్ద వెన్దై! కూఱు తేఱ వేణ్డిదే. 21

కురఙ్జై = వానరసేనలను, ఆళ్కన్ద ఎన్దై = ఆనందంతో పాలించిన తండ్రీ! అరఙ్గనే = శ్రీరంగనాథా!, అన్ట = దుర్వాసమహర్షిశాపంచేత సంపదను కోల్పోయి, దేవతలు శరణు పొందిన అపుడు, తరఙ్గ నీర్ = అలలను కల సముద్రం, కలఙ్గ = కలత చెందేటట్లు, కున్టు శూళ్ = మందరపర్వతాన్ని చుట్టిఉండే, మరఙ్గళ్ తేయ= వృక్షాలస్థితి చెడేటట్లు, మా నిలమ్ = గొప్ప భూమి, కులుఙ్గ = అల్లల్లాడేటట్లు, మాశుణమ్ = వాసుకి అనే నాగాన్ని, నెరుఙ్గ శులాయ్ = బిగువుగా చుట్టి, నీ = నీవు, కడైన్దపోతు = (పాలకడలిని) చిలికినపుడు, నిన్ట =దగ్గరలో ఉన్న, శూరర్ = గొప్ప శూరులైన దేవాసురులు, ఎన్ శెయ్దార్ = ఏ కార్యం చేశారు?, ఇతు = ఈ విషయాన్ని, వేఱు = విశేషించి, తేఱ =నేను తెలిసికొనేటట్లు, కూఱు = చెప్పు.

వానరవీరులనుండి సంతోషంతో కైంకర్యాన్ని (సేవను) గ్రహించినవాడా ! శ్రీరంగనాథా ! దుర్వాసముని శాపవశంచేత దేవతలు తమ సంపదను కోల్పోయి దుఃఖించి, నిన్ను శరణుపొందినపుడు అలలను కల సముద్రం కలత చెందేటట్లు, మందరపర్వతం చుట్టూ ఉండే వృక్షాలు కదలేటట్లు, గొప్ప భూమి కుంగేటట్లు, వాసుకి అనే సర్పాన్ని గట్టిగా చుట్టి సముద్రాన్ని నీవు చిలికినపుడు సమీపంలో ఉండే వానరులు, దేవాసురులు ఏం కార్యం చేశారు ? ఈ విషయాన్ని విశేషించి నేను తెలిసికొనేటట్లు అనుగ్రహించాలి.

సముద్రాన్ని చిలికినపుడు కూర్మవై అవతరించిన సౌలభ్యానికి మించి, అపుడు అన్ని పనులను నీవే చేసి "దేవతలు సముద్రాన్ని చిలికారు" అని లోకులు దేవతలను పొగడే రీతిలో వారిని నీవు అభిమానించడం, రావణుని నీవే నశింపజేసినా, "వానరవీరులు లంకను నాశనం చేశారు" అని లోకంలోని వారు

వానరవీరులపై విజయాన్ని ఆరోపించి పొగడే రీతిలో ఉన్నది. ఈవిధంగా వారిని నీవు అభిమానించడం ఎంత ఆశ్రితపక్షపాతం!

అవతారిక : "ప్రళయంలో జీవులకు ఆపద సంభవించినపుడు వటపత్ర శాయివై, నీవు సర్వసమర్థుడవనే విషయం స్ఫురించేటట్లుగా అందఱిని నీ గొప్ప ఉదరంలో పెట్టుకొని రక్షించిన నీకు "దాసులపట్ల ప్రేమను కలవాడు" అని నిన్ను కీర్తించడం నీకొక అతిశయమా ? అని అంటున్నారు. గడచిన పాశురంలో పల్కిన ఆశ్రితపక్షపాతం నీకు సహజమేతప్ప గొప్పతనం కాదని భావం.

పణ్డు మిన్ఱు మేలుమాయ్ ఓర్ పాలనాగి, ళాలమేళుమ్
ఉణ్డు మణ్డి యాలిలై త్తుయిన్ఱ వాదిదేవనే !,
వణ్డు కిణ్డు తణ్డుళాయలఙ్గలాయ్ !, కలన్ద శీర్
పుణ్డరీకపావై శేరు మార్ప ! పూమినాదనే ! 22

పణ్డుమ్ = సృష్టికి ముందుకాలంలోకూడా, ఇన్ఱుమ్ = సృష్టికాలం అయినపుడు, మేలుమ్ = ప్రళయకాలంలోను, ఆయ్ = చేయి విడువకుండా రక్షించేవాడవై, ళాలమ్ ఏళుమ్= సప్తలోకాలను, మణ్డి ఉణ్డు = ప్రళయప్రవాహం ముంచెత్తకుండా ఉండేటట్లు ఆశపడి ఆరగించి, ఓర్ పాలన్ ఆకి = సాటి లేని చిన్న శిశువువై, ఆలిలై = మట్టి ఆకులో, తుయిన్ఱ = తూగుతున్న, ఆది దేవనే = మూలపురుషా !, వణ్డు = తుమ్మెదలు, కిణ్డు = (మధువుకోసం వచ్చి) పానం చేసే రీతిలో, తణ్ = చల్లని, తుళాయ్ అలఙ్గలాయ్ = తులసీమాలను అలంకరించినవాడా! శీర్ కలన్ద = అందం చేరిన, పుండరీకమ్ = తామరపూవులో పుట్టిన, పావై= లక్ష్మీదేవి, శేరుమ్ = వచ్చి సంశ్లేషించే, మార్బ = వక్షఃస్థలాన్ని కలవాడా!, పూమి నాతనే = భూమికి నాథుడైనవాడా! (అని ఆళ్వార్లు అభినివేశాన్ని పొందుతున్నారు.)

సృష్టికి ముందు కాలం, సృష్టికాలం, ప్రళయకాలం- అనే మూడు కాలాలలోను లోకాలను రక్షించేవాడా! లోకాలను అన్నిటిని ప్రళయకాలం గ్రహించకుండా ఉండేటట్లు వాటిని ఆరగించి, సాటి లేని గొప్ప బాలకుడవై, చిన్న మట్టి ఆకుపై నిద్రించిన జగత్కారణభూతుడా ! మధువును తాగాలని తుమ్మెదలు వచ్చి ముసిరే చల్లని తులసీమాలను అలంకరించుకొన్నవాడా ! అందం నిండుగా ఉండే తామరపూవులో జన్మించిన లక్ష్మీదేవి వచ్చి సంశ్లేషించే వక్షఃస్థలాన్ని కలవాడా ! శ్రీభూమీనాయకా ! (అని ఆళ్వార్లు స్తుతిస్తున్నారు)

ఈవిధంగా శ్రీభూమి నాయకుడైన గొప్పతనాన్ని కల భగవానుడు ప్రళకాలంలో ఎవరూ లేనివానివలె ఒంటరిగా కన్నులను మూసికొని నిద్రించాడు- అని వ్యాఖ్యాన సూక్తి.

అవతారిక : ప్రళయంలో జీవులకు కల్గిన ఆపదను పోగొట్టడంకోసం వటపత్రశాయి అయిన అఘటితఘటనాసామర్థ్యానికి మించి, నీ అప్రాకృతమైన తిరుమేనిని -**"నరస్యార్ధ తనుం కృత్వా సింహస్యార్ధతనుం తథా"** (శరీరంలో కిందిభాగం మానవ రూపంవలె, పైభాగం సింహరూపంవలె ఆవిర్భవించిన నరసింహమూర్తి) అనే రీతిలో కింది భాగం మానవునివలె, పైభాగం సింహంవలె - ఈవిధంగా రెండు జాతులను (రూపాలను) ఒక రూపంలో మేళవించి, అపేక్షించకపోయినా తండ్రి అయిన హిరణ్యకశిపునివల్ల కుమారుడైన ప్రహ్లాదునకు కల్గిన ఆపదలను చూచి సహించలేక నీవు ఆవిర్భవించిన అఘటితఘటనాసామర్థ్యాన్ని ఎవరు పరిచ్ఛేదించి తెలియగలరు? అని అంటున్నారు.

వానిఱత్తోర్ శీయమాయ్ వళైన్ద వాళెయిన్ఱవన్,
ఊన్ నిఱత్తుకిర్తల మళుత్తినా యులాయ శీర్,
నానిఱత్త వేదనావర్ నల్ల యోగినాల్ వణఙ్గు,
పానిఱ క్కడల్ కిడన్ద పఱ్పనాబ నల్లైయే. 23

వాల్ నిఱత్తు = తెల్లని వర్ణాన్ని కల్గిన, శీయమాయ్ = సాటి లేని నరసింహమూర్తియై అవతరించి, వళైన్ద = వంపు తిరిగిన, వాళ్ = కాంతిని కల, ఎయిన్ఱవన్ = దంతాలను కల హిరణ్యకశిపునియొక్క, ఊన్ నిఱత్తు = శరీరంలోని మర్మస్థానాలలో, ఉకిర్త్తలమ్ = చేతి గోళ్ళను, అళుత్తినాయ్ = అదిమినవాడా!, ఉలాయ = లోకం అంతటా సంచరించే (వ్యాపించే), శీర్ =గుణాలను కల, నాల్ నిఱత్త = ఉదాత్త- అనుదాత్త- స్వరిత- ప్రచయాలనే నాల్గు స్వరాలను కల, వేదమ్= వేదాలను, నావర్ = నాలుకలో కల్గినవారు, నల్ల = విలక్షణమైన, యోకినాల్= ఉపాయంతో, వణఙ్గు = నమస్కరించడానికి నెలవైన, పాల్ నిఱకడల్ = పాల సముద్రంలో, కిడన్ద = పరుండిన, పఱ్పనాబనల్లైయే = పద్మనాభుడవు నీవేకదా!

భగవన్ ! ప్రళయకాలంలోని ఆపదను పోగొట్టి, సాటి లేని చిన్నబాలకుడవై, మట్టి ఆకు చిగురులో నీవు నిద్రించిన సన్నివేశం చాలా అద్భుతమైన లీల. ఈ అఘటిత ఘటనాసామర్థ్యంకూడా నరసింహరూపాన్ని ధరించిన సామర్థ్యం ముందు

ఒక విషయంగా లెక్క పెట్టదగినదా ? నీ అసాధారణమైన తిరుమేనిలో ఏకదేశాన్ని మానవరూపంగాను, ఇంకొక భాగాన్ని సింహరూపంగాను గ్రహించి, ఈవిధంగా రెండు జాతులను ఒకటిగా చేసి, స్తంభంలో ఆవిర్భవించిన స్థితిని తెలియగల్గిన వారెవరు? తెల్లని వర్ణాన్ని కల్గిన సాటి లేని నృసింహమూర్తియై అవతరించి, వంగిన, కాంతిని కల్గిన దంతాలను కల హిరణ్యకశిపుని శరీరంలోని మర్మస్థానాలలో చేతి గోళ్ళను అదిమినవాడా! నాల్గు విధాలైన స్వరాలను కల్గిన వేదాలను జిహ్వాగ్రంలో కల్గినవారు విలక్షణమైన ప్రపత్తితో నమస్కరించే చోటు అయిన పాలకడలిలో పరుండి ఉండే పద్మనాభుడవు నీవేకదా!

అవతారిక : ఇతరులను పరిశుద్ధులను చేసేవారిలో అగ్రగణ్యుడవై, సాటి లేని భోగ్యతను కలవాడవై, నిన్ను అనుభవించే వారిని (తన భక్తులను) రక్షించగల దివ్యాయుధాలను కల నీవు నీ భక్తుడైన ప్రహ్లాదుని నృసింహమూర్తిని పరిగ్రహించి ఆవిర్భవించి రక్షించిన నీ ఈ గొప్పతనాన్ని నిత్యసూరులో, లేక లక్ష్మీదేవియో తెలియగలరు తప్ప వేఱెవరు తెలియగలరు? అని అంటూ మళ్ళీ ఇందులో ఆ నృసింహమూర్తి గొప్పతనంలో అభినివేశాన్ని పొందుతున్నారు.

కజ్జై నీర్ పయన్దపాద పజ్గయత్తెమ్మణ్ణలే !,
అజ్జై యాళి శఙ్గు తణ్డు విల్లుమ్ వాళు మేన్దినాయ్ !,
శిజ్గ మాయ దేవదేవ ! తేనులావు మెన్మలర్
మజ్జై, మన్ని వాళుమ్ మార్ప ! ఆళిమేని మాయనే ! 24

కజ్జై నీర్ = గంగాతీర్థాన్ని, పయన్ద = సృష్టించిన, పాత పజ్గయత్తు = శ్రీచరణపద్మాన్ని కల్గిన, ఎమ్ అణ్ణలే = స్వామీ!, అమ్ కై = అందమైన శ్రీహస్తంలో, ఆళి శఙ్గు తణ్డు విల్లుమ్ వాళుమ్ = శ్రీసుదర్శనం, పాంచజన్యం, కౌమోదకి, శార్ఙ్గమ్, నందకం అనే చక్రం, శంఖం, గద, విల్లు, ఖడ్గాలను, ఏన్దినాయ్ = ఎత్తి ధరించినవాడా!, శిజ్గమ్ ఆయ = నృసింహమై అవతరించిన, తేవ తేవ = దేవాధిదేవా!, తేన్ ఉలావుమ్ = తేనె నిండుగా ఉన్న, మెన్ మలర్ = సుకుమారం అయిన తామరపూవులో పుట్టిన, మజ్జై =లక్ష్మీదేవి, మన్ని వాళుమ్ = (ఆ పూవును విడచి వచ్చి) పొందికగా వేంచేసి ఉండేటట్లున్న, మార్బ = వక్షఃస్థలాన్ని కలవాడా!, ఆళి= సముద్రంవంటి, మేని = తిరుమేనిని కల, మాయనే = ఆశ్చర్యభూతుడా! (అని ఆళ్వార్లు అభినివేశాన్ని పొందుతున్నారు)

గంగాతీర్థాన్ని సృష్టించిన, భోగ్యమైన శ్రీచరణాలను కల మా స్వామీ! అందమైన శ్రీహస్తాలలో శ్రీసుదర్శనం, పాంచజన్యం, కౌమోదకి, శార్ఙ్గం, నందకం -అనే అయిదు ఆయుధాలను ధరించినవాడా! నృసింహరూపివి అయిన దేవాధిదేవా! తేనె నిండుగా ఉండే, మృదువైన తామరపూవులో జన్మించిన లక్ష్మీదేవి ఆ పూవును సైతం విడచి వచ్చి పొందికగా నివసించే వక్షఃస్థలాన్ని కల్గినవాడా ! సముద్రంవంటి తిరుమేనిని కల ఆశ్చర్యభూతుడా!

అవతారిక : అన్యప్రయోజనాలను అపేక్షించని ప్రహ్లాదుని యొక్క శత్రువులను వధించిన రీతిని మళ్ళీ అనుసంధిస్తూ, ఆ ప్రహ్లాదునికంటే అధముడై, అన్యప్రయోజనాన్ని కాంక్షించేవాడైన ఇంద్రునికోసం నిన్ను యాచకునిగా చేసికొని, ఆ ఇంద్రునికంటే అధముడై, భగవానునిపట్ల అభినివేశం లేని సంసారిజీవులకు ప్రళయసమయంలో ఆపద కల్గినపుడు నీ ఉదరంలో ఏ విధమైన క్లేశం లేకుండా ఉండేటట్లు పెట్టుకొని రక్షించిన నీ ఆపత్సఖత్వాన్ని తెలియగలవారెవరు స్వామీ? అని అంటున్నారు.

వరత్తినిల్ శిరత్తై మిక్క వాళెయిన్ఱు మన్ఱవన్,
ఉరత్తినిల్ కరత్తై వైత్త ఉకిర్త్తలత్తై యూన్టినాయ్,
ఇరత్తి నీ యిదెన్న పొయ్? ఇరన్డమణ్ వయిన్ఱుళే
కరత్తి, ఉన్ కరుత్తై యావర్ కాణవల్లర్ కణ్ణనే ! 25

వరత్తినిల్ = బ్రహ్మ ఇచ్చిన వరంలో, శిరత్తై మిక్క = అధికమైన నమ్మికను కలవాడై, వాళ్ ఎయిన్ఱు = ఖడ్గంవంటి (భయంకరం అయిన) కోరపళ్ళను కల్గిన, మన్ఱవన్ = శత్రువైన హిరణ్యకశిపుని, ఉరత్తినిల్ = వక్షస్సులో, కరత్తై వైత్తు = శ్రీహస్తాలను ఉంచి, ఉకిర్ త్తలత్తై = నఖాలను, ఊన్టినాయ్ = అదిమావు, నీ= ఇటువంటి నీవు, ఇరత్తి = ఒకానొక సమయంలో (మహాబలిదగ్గరకు పోయి) యాచించావు, ఇతు ఎన్న పొయ్ = ఇదేమి మాయ?, ఇరన్ద = ఆవిధంగా యాచించిపొందిన, మణ్ = ఈ భూమిని, వయిన్ఱుళే = (ప్రళయసమయంలో) ఉదరం లోపల, కరత్తి = దాచి ఉంచావే, కణ్ణనే =శ్రీకృష్ణా !, ఉన్ = ఈవిధంగా చేసే నీ, కరుత్తై = అభిప్రాయాన్ని, యావర్ = ఎవరు, కాణవల్లర్ ? = దర్శించి తెలియగలరు ? (ఎవరూ లేరు)

శ్రీకృష్ణా! బ్రహ్మ ఇచ్చిన వరంవల్ల చాలా నమ్మికను కల్గినవాడై, ఖడ్గంవంటి భయంకరమైన కోరపళ్ళను కల్గినవాడైన ఆశ్రితవిరోధి హిరణ్యకశిపుని యొక్క వక్షఃస్థలంలో హస్తాలను పెట్టి, గోళ్ళను అదిమి అతనిని సంహరించావు. ఇటువంటి నీవు ఒకానొక సమయంలో మహాబలి దగ్గరకు పోయి, భూమిని యాచించావు. మహాబలివద్ద భూమిని యాచించే ఈ లీల ఎంతటి ఆశ్చర్యకరమైన మాయ ! మహాబలి దగ్గర యాచించి పొందిన ఆ భూమిని ఇంకొక సమయంలో నీ ఉదరంలో పెట్టుకొని దాచి కాపాడావు. శ్రీకృష్ణుడవై అవతరించి, కుడి చేయి ఏదో ఎడమ చేయి ఏదో తెలియని గొల్లలను, పశువులను రక్షించి వారికి నాయకుడవైన నీవు అనుగ్రహించాలి. లేకపోతే నిన్ను ఎవరు భావించగలరు ? నీవు నృసింహమూర్తివై అవతరించడాన్ని చూస్తే, అపారమైన శక్తిని కలవాడవని తెలుస్తున్నది. ఇంద్రుని ప్రార్థనను మన్నించి వామనుడవై వచ్చి యాచించిన వృత్తాంతాన్ని చూస్తే అశక్తుడవని తోస్తుంది. ప్రళయాపదలో రక్షించడాన్ని చూస్తే -నీకు మించిన సర్వజ్ఞుడు, సర్వశక్తి ఈలోకంలో ఎవరూ లేరని తోస్తుంది. ఇటువంటి శక్తి- అశక్తులను, మాటిమాటి ప్రదర్శిస్తూ నీవు పలు పలు ఆశ్చర్య చేష్టితాలను చేయడంలోని తాత్పర్యం ఏమి?

అవతారిక : సమస్తవస్తువులను నిర్వహించే నీవు నిత్యసూరులు అనుభవించే భోగ్యమైన తిరుమేనితో ఈ లోకంలో భక్తులకోసం దేవతలలో ఒకడవైన వామనుడుగా, గోపాలురలో ఒకడవైన శ్రీకృష్ణునిగా అవతరించి చేసిన అబ్బురమైన లీలలను ఎవరు తెలియగలరు? అని అంటున్నారు. అందం, అందరితో ఏ తేడా లేకుండా కలిసి ఉండే స్వభావం మొదలైన విషయాలలో వామనావతారంతో శ్రీకృష్ణావతారానికి సామ్యం ఉన్నందువల్ల, రెండు అవతారాలను చేర్చి పల్కుతున్నారు- ఈ పాశురంలో.

ఆణినోడు పెణ్ణు మాగి యల్లవోడు నల్లవాయ్,
ఊణొడోశై యూఱు మాగి యొట్టలాద మాయైయాయ్,
ప్పూణి పేణు మాయనాగి ప్పాయ్యినోడు మెయ్యుమాయ్,
క్కాణిపేణు మాణియాయ్ క్కరన్దు శెన్ఱ కళ్వనే! 26

ఆణినోడు = పురుషజాతికి, పెణ్ణుమాకి = స్త్రీజాతికి ప్రవర్తకుడవై, అల్లవోడు= (ఈ) రెండు జాతులకు చేరని నపుంసకపదార్థాలు, నల్ల వాయ్= ఈ మూడింటిలో గొప్పవి- అనే వీటికి అన్నిటికి నిర్వాహకుడవై, ఊణొడు = రసం, ఓశై = శబ్దం, ఊఱు మాకి = స్పర్శం మొదలైన గుణాలకు నియామకుడవై, ఒట్ట అలాత = లోకంలో ఉండే అన్ని వస్తువులుగా పరిణమించే, మాయై ఆయ్ = ప్రకృతికి నిర్వాహకుడవై, పూణి పేణుమ్ = పశువులను మేపే, ఆయనాకి = గోపాలుడవై, పాయ్యినోడు = భగవదస్తిత్వాన్ని కాదనే దుర్యోధనాదులకు లేనివాడవై, మెయ్యు మాయ్ = భగవ దస్తిత్వాన్ని అంగీకరించే పాండవులకు ఉన్నవాడవై, కాణి పేణుమ్= మూడడుగుల నేలను ఆశపడిన, మాణి ఆయ్ = బ్రహ్మచారియై, కరన్దు = నిన్ను (నీ నిజవైభవాన్ని) దాచుకొని, శెన్ఱ = మహాబలియాగశాలకు పోయిన, కళ్వనే = చోరుడా!, (ఉన్నై = నిన్ను, మతిక్కవల్లార్ = పరిచ్ఛేదించి తెలియగల్గినవారు, యార్ = ఎవరు?)

లోకవిస్తరణ కోసం స్త్రీ - పురుషులందరిలో అంతర్యామివై ఉండి నిర్వహించే వాడా! ఈ స్త్రీ- పురుషజాతులుకంటే వేఱయిన పుంసకవస్తువై, ఈ మూడు జాతులలోని ఉత్తమమైనవాటికి నిర్వాహకుడా ! రూపరసగంధ స్పర్శాది విషయాలను నిర్వహించేవాడా!, అన్ని వస్తువులుగా పరిణమించే ప్రకృతితత్త్వానికి నిర్వాహకుడా! పశువులను ఆదరించే గోపాలుడవై, దుర్యోధనాదుల పట్ల అసత్యంతో కూడినవాడవై, పాండవులపట్ల సత్యస్వరూపుడవై, మూడడుగుల నేలను ఆశపడిన వామన బ్రహ్మచారివై నీ రూపాన్ని మఱుగుపఱుచుకొన్న మోసగాడా! నిన్ను పరిచ్ఛేదించి తెలియగలవారెవరు?

అవతారిక : సమస్తలోకంలో ఉండే చేతనాచేతనవస్తువులకంటే చాలా విలక్షణుడవైన నీ అంతులేని పరత్వాన్ని తెలిసినా, సౌలభ్యగుణంతో ప్రేరేపింపబడి భూమిని కొలిచిన నీ రూపం, గుణం మొదలైనవానిని పరిచ్ఛేదించి తెలియగల వారెవరు ? అని ఇందులో అంటున్నారు.

విణ్ కడన్ద శోదియాయ్ ! విళఙ్గు ఞానమూర్త్తియాయ్,
పణ్ కడన్ద తేశ మేవు పావనాశ నాదనే !,
ఎణ్ కడన్ద యోగినోడిరన్దు శెన్ఱు మాణియాయ్,
మణ్ కడన్ద వణ్ణ నిన్నై యార్ మదిక్కవల్లరే? 27

విణ్ కడన్ద =విభువైన మూలప్రకృతి తనలోపల ఉండేటట్లుగా దానిని అతిక్రమించిన, శోతియాయ్ = స్వయంప్రకాశస్వరూపుడా!, విళఙ్గు = స్వప్రకాశం అయిన, ఞానమ్ = జీవాత్మను, మూర్త్తియాయ్ = శరీరంగా కలవాడా!, పణ్

కడన్ద = వేదాలచే పరిచ్ఛేదించడానికి సాధ్యం కాని, తేశ మేవు = పరమపదంలో నిత్యవాసం చేసేవాడవై, పావనాశ = హేయప్రత్యనీకుడవైన, నాతనే = సర్వేశ్వరా!, ఎణ్ కడన్ద= లెక్కించడానికి సాధ్యంకాని, యోకినోడు = ఆశ్చర్యశక్తితో కూడినవాడవై, మాణి యాయ్ = బ్రహ్మచారివై, ఇరన్ద = మూడడుగుల నేలను యాచించి, శెన్ఱు= వెడలి, మణ్ = భూమి, కడన్ద వణ్ణమ్ = కొలిచిన రీతిని, నిన్నై = నిన్ను, మతిక్క వల్లర్= పరిచ్ఛేదించగలవారు, ఆర్ = ఎవరు?

విభువైన మూలప్రకృతి నీలో చేరి ఉండే రీతిలోని స్వరూపవైభవాన్ని కల స్వయంప్రకాశమూర్తీ! స్వయంప్రకాశమైన జ్ఞానాన్ని కల జీవాత్మను శరీరంగా కలవాడా! వేదాలచే పరిచ్ఛేదించడానికి సాధ్యం కాని, పరమపదంలో నిత్యవాసాన్ని చేసే హేయప్రత్యనీకుడవైన సర్వేశ్వరా! లెక్కకు మించి ఉండే కల్యాణగుణాలను కలవాడవైనా, వామనబ్రహ్మచారివై యాచించి మహాబలిదగ్గర భూమిని కొలిచి పొందిన స్వభావాన్ని కల నిన్ను పరిచ్ఛేదించగలవారెవరు ?

వేదం భగవానుని **'మహతో మహీయాన్"** అనగా, ఆళ్వార్లు **"విన్ కడన్ద శోతియాయ్"** అని, **"అణో రణీయాన్"** అని వేదం అనగా, ఆళ్వార్లు **'విళఙ్గు ఞాన మూర్తియాయ్"** అని అనుగ్రహించారు - అని వ్యాఖ్యానసూక్తి.

అవతారిక : అనాయాసమైన సంకల్పంతో అండకారణమైన జలాన్ని సృష్టించడం మొదలైన అన్ని సృష్టికార్యాలను నిర్వహించగల నీవు నీచే సృష్టింపబడ్డ లోకంలో భక్తులను కాపాడడంకోసం నీ మహిమలను మఱుగుపఱుచుకొని పలు అవతారాలను ఎత్తి, భక్తులకు విరోధులైన దుష్టులను దివ్యాయుధాలతో స్వయంగా నీవే ఎదిర్చి సంహరించడం అనే ఈ ఆశ్చర్యాలు ఎవరికీ తెలియగల్గినవి కావు- అని అంటున్నారు. (తరువాత పాశురంలో గల **"ఒరుత్తరుమ్ నినాతు తన్నై ఇన్నతెన్న వల్లరే!"** అనే చోటగల క్రియాపదంతో ఈ పాశురం అన్వయిస్తున్నది.)

పడైత్త పారిడన్ద అళన్ద అదుణ్డుమిழ్న్ద ప్పావనీర్,
పడైత్తు అడైత్తదిక్కిడన్ద మున్ కడైన్ద పెన్ఱియోయ్ !,
మిడైత్త మాలి మాలి మాన్ విలఙ్గు కాలనూర్ పుక,
ప్పడైక్కలమ్ విడుత్త పల్‌పడైత్తడక్కై మాయనే ! **28**

పావమ్ నీర్ = ((బ్రహ్మాండాలకు కారణం అయిన) ఏకార్ణవాన్ని, పడైత్తు = సృష్టించి, పడైత్త = (తరువాత అండం, బ్రహ్మ మొదలైనవారి సృష్టిపూర్వకంగా) సృష్టింపబడ్డ, పార్ =భూమిని, ఇడన్ద = శ్రీవరాహమూర్తివై అండభిత్తినుండి విడదీసి ఉద్ధరించి, అళన్ద = త్రివిక్రముడవై కొలిచి, ఉణ్డు = (ప్రళయంలో) ఉదరంలో పెట్టుకొని రక్షించి, ఉమిழ్న్ద = ప్రళయం గడచిపోగానే వెలువరించి, పావనీర్ = లంకకు అగడ్త అయిన సముద్రాన్ని, అడైత్తు = సేతువులును కట్టి దాటి, మున్ = పూర్వం ఒకానొక సమయలో, అతిల్ = ఆ సముద్రంలో, కిడన్ద = పరుండి, కడైన్ద= (ఒకానొక సమయంలో అమృతోద్ధరణార్థం దానిని) చిలికిన, పెన్ఱియోయ్= ఇటువంటి అంతులేని గొప్పతనాలను కలవాడా!, మిడైత్త = గర్వించి వచ్చిన, మాలి= మాలి అనే రాక్షసుడు, విలఙ్గు మాన్ మాలి = అతిక్షుద్రుడైన సుమాలి అనే రాక్షసుడు - అనే వీరు, కాలన్ ఊర్ పుక = యమలోకానికి పోయి చేరేటట్లు, పడై క్కలమ్ = ఆయుధాలను, విడుత్త = ప్రయోగించిన, పల్ = పలు రీతులలోని, పడై = దివ్యాయుధాలను, తడ క్కై = విశాలమైన శ్రీహస్తంలో కల్గిన, మాయనే = ఆశ్చర్యమైన శక్తిని కల స్వామీ!, (ఉన్నై యార్ మతిక్కవల్లర్ = నిన్ను ఎవరు పరిచ్ఛేదించి తెలియగలరు).

స్వామీ! అండసృష్టికి కారణమైన అర్ణవాన్ని సృష్టించావు. దానికి తరువాత అండాలను, బ్రహ్మాదులను సృష్టించావు. సృష్టింపబడ్డ భూమిని వరాహరూపంతో అండభిత్తినుండి విడదీసి ఉద్ధరించావు. ఆ భూమిని మహాబలివద్దనుండి యాచించి కొలిచావు. ఆ భూమినే ప్రళయకాలంలో నీ ఉదరంలో పెట్టుకొని కాపాడావు. దానికి పిమ్మట ఆ భూమిని వెలువరించావు. లంకకు అందమైన సేతువును కట్టి, బంధించి ఆకారధిని తొలగదోశావు. పూర్వం ఆ సముద్రంలో శయనించావు. ఒక పర్యాయం అమృతాన్ని ఉద్ధరించడంకోసం సముద్రాన్ని చిలికావు. ఇటువంటి అంతు లేని గొప్పతనాలను కలవాడా! నీ పై కోపించి వచ్చిన మాలి అనే అసురుడు, మృగంవలె గొప్ప బలాన్ని కల సుమాలి అనేవాడు- వీరు యమలోకానికి పోయి చేరేటట్లుగా ప్రయోగించిన పలు రీతులలోని దివ్యాయుధాలను విశాలమైన బాహువులలో కల ఆశ్చర్యకరమైన శక్తిని కలవాడా! నిన్ను ఎవరు పరిచ్ఛేదించి తెలియ గలరు?

(ఈ పాశురంలో క్రియాపదం లేదు. పై పాశురంలో కాని, ముందు పాశురంలో కాని అన్వయించాలి)

అవతారిక : గడచిన పాశురంలో, **"మనసైవ జగత్సృష్టిం సంహారం చ కరోతి యః, తస్యారిపక్షక్షపణే కియానుద్యమవిస్తరః?"** (ఎవరు మనస్సుతోనే లోకంయొక్క

సృష్టిని, సంహారాన్ని చేస్తున్నాడో, అతనికి శత్రువులను నిరసించడంలో ఏమాత్రం పెద్ద ప్రయత్నం కావాలి?) అనే రీతిలో ఒక చిన్న సంకల్పంతోనే లోకాన్ని సృష్టించడాన్ని, సంహరించడాన్ని చేయగలవాడు భక్తులపట్ల గల దయతో, సులభమైన కార్యాలకోసంకూడా పలు అవతారాలను ఎత్తి రక్షిస్తాడు- అని చెప్పబడింది. ఈ పాశురంలో ఈ అనుగ్రహానికి కారణం -ఇతని పరత్వంవల్ల ఏర్పడిన పూర్తి, శ్రియఃపతిత్వంవల్ల ఏర్పడిన సౌలభ్యం అవర్జనీయమైన సంబంధం- అని, ఆ కృపతోనే వ్యూహం, విభవం మొదలైన అవతారాలను ఎత్తుతున్నాడు. అని పల్కి, ఇటువంటి స్వామి దయను ఇదమిత్థంగా తెలియడం ఎవరికీ సాధ్యం కాదు- అని అంటున్నారు.

పరత్తిలుమ్ పరత్తై యాది పావనీరణై క్కిడన్దు,
ఉరత్తిలు మొరుత్తితన్నై వైత్తుకన్దదట్టియుమ్,
నరత్తిలుమ్ పిఱత్తి నాద ఞానమూర్తియాయినాయ్,
ఒరుత్తరుమ్ నినాదు తన్మై యిన్నదెన్నవల్లరే? 29

నాద = స్వామీ!, ఞానమూర్తి ఆయినాయ్ = జ్ఞానస్వరూపి అయినవాడా!, పరత్తిలుమ్ పరత్తై ఆది = పరాత్పరుడవై ఉన్నావు, ఒరుత్తితన్నై = సాటి లేని లక్ష్మీదేవిని, ఉరత్తిల్ = వక్షఃస్థలంలో, వైత్తు = విశ్లేషించకుండా ధరించి, ఉకన్దు = ఆనందించి, పావమ్ నీర్ = క్షీరాబ్ధిలోని, అణై = శయనంలో, కిడన్దు =నిద్రించి, అతు అన్రియుమ్ = ఈ రీతులలో ఆశ్రితరక్షణాన్ని చేయడమేకాక, నరత్తిలుమ్ = హేయమైన మనుష్యజాతిలోకూడా, పిఱత్తి = వచ్చి జన్మించావు, నినాతు తన్మై = నీ అనుగ్రహస్వభావాన్ని, ఒరుత్తరుమ్ = ఎవరూకూడా, ఇన్నతు ఎన్న నినాతు = ఇటువంటిది అని పరిచ్ఛేదించడానికి, వల్లరే = సమర్థులా!, (ఎవరూ సమర్థులుకారు)

స్వామీ ! నీ పరత్వానికి అవధిని చూడలేక పోయేటట్లే, నీ సౌలభ్యానికి కూడా అవధిని చూడడం సాధ్యం కాదు. నాథా ! జ్ఞానస్వరూపా ! గొప్ప వస్తువులలో గొప్పవస్తువై ఉండేవాడా! సాటి లేని లక్ష్మీదేవిని నీ వక్షఃస్థలంలో నిత్యం సంశ్లేషించి ఆనందిస్తున్నావు. ఆమెతో భోగరసాలను అనుభవిస్తున్నావు. సముద్ర జలమనే పడుకలో శయనించి ఉన్నావు. ఈ రీతిలో భక్తులను కాపాడడమే కాక, అల్పమైన మానవజాతిలో అవతరిస్తున్నావు. నీవు కరుణ చూపే తీరు ఇటువంటిది అని పరిచ్ఛేదించి తెలిసి చెప్పగల్గినవారెవరు ?

"నరత్తిలుమ్ పిఱత్తి" - రామకృష్ణాది రూపాలలో మానవజాతిలో జన్మించావని భావం. ఇది తిర్యక్‌జాతిలోని అవతారాలకుకూడా ఉపలక్షణం. భగవానుని క్షీరసాగరశాయిత్వం, లక్ష్మీపతిత్వం, పరాత్పరత్వం ఇందులో ప్రస్తావింపబడ్డాయి.

అవతారిక : గడచిన పాశురంలో **"నరత్తిలుమ్ పిఱత్తి"** అని మానవజాతిలో జనించిన అవతారాలు సామాన్యంగా ప్రస్తావింపబడ్డాయి. దానికి ముందు పాశురంలో **"అతుణ్డు ఉమిళ్న్దు"** అని వటపత్రశాయి అవతారం ప్రస్తావింపబడింది. వాటిని అనుసరించి, ఈ పాశురంలో వటపత్రశాయియొక్క అత్యంతబాల్యంలోను, అందంలోను, శక్తిలోను, మనుష్యావతారాలలో ఒకటి అయిన శ్రీరామావతారంలో మానవుడై ప్రవర్తించిన రీతికి అనుగుణంగా చేసిన బాల్యలీలలోను, వీరకృత్యాలలోను అభినివేశాన్ని పొందుతున్నారు.

వానగముమ్ మణ్ణగముమ్ వెఱ్పు మేళ్కడల్గళుమ్,
పోనగమ్ శెయ్దు ఆలిలైత్తుయిన్ట పుణ్డరీకనే !,
తేనగమ్ శెయ్ తణ్ణఱుమలర్తుళాయ్ నన్మాలైయాయ్!,
కూనగమ్బుగ త్తెఱిత్త కొ్ర్రవిల్లి యఱైయే. 30

వాన్ అకముమ్ = స్వర్గంలో ఉన్నవారిని, మణ్ అకముమ్ = భూలోకంలో ఉన్నవారిని, ఏళ్ వెఱ్పుమ్ = సప్త కులపర్వతాలను, ఏళ్ కడల్ కళుమ్ = సప్త సాగరాలను, పోనకమ్ శెయ్తు = ఆరగించి, ఆలిలై = మట్టి ఆకులో, తుయిన్ట = నిద్రించిన, పుండరీకనే = తామరలవంటి సుకుమారాలైన అవయవాలను కల స్వామీ!, తేన్ శెయ్ = తేనె నిండుగా ఉండే, అకమ్ = లోపలి భాగాన్ని కల్గినదై, తణ్ = చల్లనిదై, నఱు = పరిమళిస్తున్నదై, మలర్ తుళాయ్= వికాసాన్ని కల్గినదైన తులసిని, నల్ మాలైయాయ్ = చక్కని మాలగా అలంకరించుకొన్నవాడా!, నీ = నీవు, కూన్ = గూనియొక్క గూనితనాన్ని, అకమ్ = లోపలకు, పుక = పోయేటట్లు, తెఱిత్త = అదిమిన, కొ్ర్రమ్ = విజయాన్ని కల, విల్లి అఱైయే = వింటిని కలవాడవుకదా!

స్వర్గలోకాన్ని, భూమిని, ఏడు కులపర్వతాలను, ఏడు సముద్రాలను ఆరగించి ఒక అపూర్వమైన మట్టిఆకు చిగురులో శయనించిన పుండరీకాక్షా ! తేనె నిండుగా ఉండే లోపలి భాగాన్ని కల్గినదై, చల్లనిదై, సువాసనను కల్గినదైన తులసిని చక్కని మాలగా అలంకరించుకొన్నవాడా! నీవు గూనియొక్క గూనితనాన్ని ఆమె

శరీరంలోపలే అణగిపోయేటట్లు వింటిని సంధించిన విజయాన్ని పొందిన ధనుస్సును కలవాడవు కదా!

ఈ పాశురంలో ఆళ్వార్లు శ్రీరామచంద్రుని వీరలక్ష్మిలో అభినివేశాన్ని పొంది పల్కుతున్నారు.

అవతారిక : గడచిన పాశురంలో అవతారాలను ఎత్తి ఇతడు రక్షించిన రీతిని అనుభ వించారు ఈ పాశురంలో ఇతనిని పొందాలని ప్రయత్నించినవారిపట్ల ఆ అవతారాల ద్వారా ఇతడు చేసే పలు ఉపకారాలను అనుభవిస్తున్నారు.

కాలనేమి కాలనే ! కణక్కిలాద కీర్త్తియాయ్ !,
ఞాల మేళు ముణ్డు పణ్డోర్ పాలనాయ పణ్బనే !,
వేలై వేవ నిల్ వళైత్త వెల్ శినత్త వీర !, నిన్
పాలరాయ పత్తర్ శిత్తమ్ ముత్తి శెయ్యుమ్ మూర్త్తియే! 31

కాలనేమి = కాలనేమి అనే అసురునకు, కాలనే = యముడైనవాడా!, కణక్కు ఇలాత = లెక్క లేని, కీర్త్తియాయ్ = కీర్తిని కలవాడా !, పణ్డు = పూర్వం ఒకానొక సమయంలో, (ప్రళయకాలంలో), ఞాలమ్ ఏళుమ్ = ఏడు లోకాలను, ఉణ్డు = ఆరగించి, ఓర్ పాలనాయ = ఒక చిన్న బాలుని రూపాన్ని ధరించిన, పణ్బనే = ఆశ్చర్యభూతుడా!, వేలై = సముద్రజలం, వేవ = ఆవిరి అయేటట్లుగా, విల్ = (శ్రీశార్ఙ్గమనే) వింటిని, వళైత్త =వంచిన, వెల్ = శత్రువులను జయించే, శినత్త = కోపాన్ని కల్గిన, వీర = వీరా!, నిన్ పాలర్ ఆయ = నీ పాదచ్ఛాయలో ఒదిగి ఉండే, పత్తర్ = భక్తుల, శిత్తమ్ = చిత్తానుసారం, ముత్తి శెయ్యుమ్ = (వారికి) మోక్షాన్ని అనుగ్రహించే, మూర్త్తియే = స్వామీ!,

కాలనేమి అనే అసురునకు యమునివంటివాడా! లెక్కలేనన్ని కల్యాణ గుణాలను కలవాడా ! పూర్వం ప్రళయకాలంలో ఏడు లోకాలను ఆరగించి ఒక చిన్న శిశువు రూపాన్ని ఎత్తిన ఆశ్చర్యభూతుడా ! సముద్రజలం సలసల కాగేటట్లుగా వింటిని వంచినవాడవై శత్రువులను జయించే కోపాన్ని కల్గిన వీరా ! నిన్ను ఆశ్రయించిన భక్తుల మనస్సును వేఱొక విషయంతో సంబంధం లేకుండా ఉండేటట్లు చేసే ప్రభావాన్ని కలవాడా!

(కాలనేమి - రావణుని మామ. ఇతడు తారకాసుర యుద్ధంలో వధింప బడ్డాడు.)

అవతారిక : "భక్తుల విరోధులను జయించి, వారి కార్యాలను సఫలం చేసేటపుడు, శ్రీరాముడు ధర్మయుద్ధం చేసి రాక్షససంహారాన్ని చేసినట్లుగా, కార్యాన్ని చేయడం కద్దు. మహాబలిద్దకు వామనుడై పోయి యాచించి, అతనిని వంచించి, అతనిని జయించినట్లు కార్యాన్ని నిర్వహించే తీరుకూడా కద్దు. భక్తుల విరోధుల నిరసనంలో ఇటువంటి తీరులోనే కార్యాన్ని చేయాలి అనే నిర్బంధం ఇతనికి లేదు- అని ఇందులో అంటున్నారు.

కురక్కిన ప్పడైకొడు కురై కడలి నీమ్దుపోయ్,
అరక్కరఞ్చరఞ్చ వెమ్ శరమ్ తురన్ద వాది నీ,
ఇరక్క మణ్ కొడుత్తవఱ్కు ఇరక్క మొన్ను మిన్దియే,
పరక్క వైత్తళన్దకొణ్ద పఱ్పాద నల్లెయే. 32

కురక్కినమ్ = వానరుల సమూహం అనే, పడై కొడు = సేనను సహాయంగా చేసికొని, కురై = ఘోషిస్తున్న, కడలిన్ = సముద్రంలో, మీతు పోయ్ = (ఆనకట్టను కట్టి) వేంచేసి, అఞ్చ = ఆ లంకలో ఉండే, అరక్కర్= రావణాదిరాక్షసులు, అరఞ్చ = నశించేటట్లు, వెమ్ = క్రూరమైన, శరమ్ = బాణాలను, తురన్ద = వారిపై ప్రయోగించిన, ఆది =వీరుల నాయకుడవు, నీ = (స్వామీ) నీవే సుమా!, ఇరక్క = నీవు వామనుడవై పోయి యాచించగా, మణ్ = మూడడుగుల నేలను, కొడుత్త వఱ్కు= (నీకు) దానం ఇచ్చిన మహాబలికి, ఇరుక్క = నివసించడానికి, ఒన్ఱుమ్= ఒక అడుగు నేలకూడా, ఇన్దియే = లేకుండా ఉండేటట్లు, పరక్కవైత్తు = (శ్రీచరణాన్ని) మిక్కిలిగా వ్యాపింపజేసి పెట్టి, అళన్దు కొణ్ద = ముల్లోకాలను స్వాధీనం చేసికొన్న, పఱ్పనాబన్ అల్లెయే = తామరలవంటి శ్రీచరణాలను కల స్వామివి నీవే కదా!

వానరసమూహారూపంలోని సేనను సహాయంగా చేసికొని శబ్దించే సముద్రానికి ఆనకట్టను కట్టి, పయనించి ఆ లంకలో ఉండే అసురులు భయపడేటట్లుగా తీవ్రమైన వేడిమిని కల బాణాలను ప్రయోగించిన మహావీరుడవు నీవే. నీవు వామనుడవై వెళ్ళి యాచించగా నీకు మూడడుగుల నేల దానాన్ని ఇచ్చిన మహాబలికి ఉండడానికి ఒక అడుగు నేలకూడా లేకుండేటట్లు విస్తరించి కొలిచిన తామరవంటి శ్రీచరణాన్ని కలవాడవుకదా!

అవతారిక : భగవానుడు భక్తులను రక్షించేటపుడు ఈ రీతిలోనే రక్షించాలి అనే నిర్బంధం ఏదీ లేదు - అని గడచిన పాశురంలో అన్నారు. ఈ జాతికి

చెందినవాడే స్వామిని పొందడానికి సాధ్యం- అనే నిర్బంధంకూడా లేదు- అని అంటున్నారు ఈ పాశురంలో.

మిన్నిఱుత్తు ఎయిఱ్ఱరక్కన్ వీழ వెఞ్శరమ్ తురన్దు,
పిన్నవఱ్కరుళ్ పురిన్దు అరశళిత్త పెఱ్ఱియోయ్ !,
నన్నిఱుత్తోరిన్ శొలేழై పిన్నైకేళ్వ !, మన్ను శీర్
ప్పొన్నిఱుత్త వణ్ణనాయ పుణ్డరీక నల్లైయే. **33**

మిన్ నిఱుత్తు = మెఱుపు రంగుతో సాటి వచ్చే, ఎయిఱు = దంతాలను కల్గిన, అరక్కన్ = రావణుడు, వీழ = నశించేటట్లు, వెమ్ శరమ్ = క్రూరమైన బాణాలను, తురన్దు = అతనిపై ప్రయోగించి, (అతనిని సంహరించి) పిన్నవఱ్కు= అతని తమ్ముడే అయిన విభీషణునకు, అరుళ్ పురిన్దు = అనుగ్రహించి, అరశు అళిత్త = పట్టాభిషేకాన్ని చేసిన, పెఱ్ఱియోయ్ = స్వామీ! , నల్ నిఱుత్తు= చక్కని వర్ణాన్ని కల్గినదై, ఓర్ = సాటి లేని, ఇన్ = మధురమైన, శొల్ = వాక్కును కల్గినదై, ఏழై = నీపట్ల చాపల్యాన్ని కల్గిన, పిన్నై = నప్పిన్నైకు, కేళ్వ = వల్లభుడైనవాడా!, మన్ను శీర్ = నిత్యసిద్ధాలైన కల్యాణగుణాలను కలవాడవై, పొన్ నిఱుత్త వణ్ణన్ ఆయ = బంగారు వంటి వర్ణాన్ని కల్గినది. దివ్యమంగళవిగ్రహాన్ని కలవాడైన, పుండరీకన్ అల్లైయే= పుండరీకాక్షుడవు నీవే కదా!

మెఱుపువలె కాంతిని కల్గిన దంతాలను కల రావణుడు నశించేటట్లు క్రూరమైన బాణాలను అతనిపై ప్రయోగించి, అతని అనుజుడైన విభీషణుని అనుగ్రహించి అతనికి రాజ్యాన్ని ఇచ్చిన స్వామీ ! చక్కని వర్ణాన్ని కల్గినదై, సాటి లేనిదై, మధురమైన వాక్కులను కల్గినదై, నీపట్ల అనురాగాన్ని కల్గినదైన నప్పిన్నై ప్పిరాట్టికి వల్లభుడా! ఎల్లప్పుడు కల్యాణగుణాలను కలవాడవై, బంగారంవలె స్పృహణీయాలైన అవయవ సముదాయశోభను కల పుండరీకాక్షుడవుకదా !

అవతారిక : గడచిన పాశురంలో, భగవానునిపట్ల రుచిని (అభినివేశాన్ని) కల విభీషణాళ్వా న్‌ను, అతని జన్మవల్ల రాక్షసుడనే నైచ్యాన్ని చూడకుండా అనుగ్రహించిన శ్రీరాముని మహాగుణాన్ని అనుభవించారు. ఈ పాశురంలో కార్యవస్తువులు, కారణవస్తువులు, యథార్థజ్ఞానాన్ని కల్గించే ప్రమాణాలు, ఆ ప్రమాణాలచేత తెలియబడే ప్రమేయాలు- అనే అన్నిటిని నీ వశంలో ఉండేటట్లు

కల్గిఉండే నీవు నాల్గు విధాలైన పురుషార్థాలలో రుచి లేనివారికి రుచిని కల్గించడం కోసం గోపాలుడవైన శ్రీకృష్ణునిగా వచ్చి అవత రించడం ఏమి ఆశ్చర్యం! అని అంటున్నారు.

ఆదియాది యాది నీ యొరణ్డమాది యాదలాల్,
శోదియాద శోది నీ యదుఞ్మైయిల్ విళఙ్గినాయ్,
వేదమాగి వేళ్వియాగి విణ్ణినోడు మణ్ణుమాయ్,
ఆదియాగి యాయనాయ మాయ మెన్న మాయమే ! **34**

ఆది ఆది ఆది = (జగత్తుకు) మూడు విధాలైన కారణాలు, నీ = నీవే, ఓర్ అణ్డమ్ = బ్రహ్మాండంలోపల ఉండే సకలపదార్థాలకు, ఆది = నిర్వాహకుడవు నీవే అవుతున్నావు, ఆదలాల్ =అందువల్ల, శోతియాత =పరీక్షించవలసిన అక్కరలేని, శోతి = పరంజ్యోతివి, నీ = నీవే, అతు = ఆ పరంజ్యోతి, ఉఞ్మైయిల్ = ప్రమాణసిద్ధం అయినందువల్ల, విళఙ్గినాయ్ = (వేఱు దేనిచేత కాకుండా) స్వయంగానే నీవు ప్రకాశిస్తున్నావు, వేదమ్ ఆకి = వేదాలకు నిర్వాహకుడవై, వేళ్వి ఆకి = యజ్ఞాలచే ఆరాధ్యుడవై, విణ్ణినోడు మణ్ణుమాయ్ = నిత్యవిభూతికి, లీలావిభూతికి నియామకుడవై, ఆది ఆకి = ఈవిధంగా సర్వకారణభూతుడవై ఉన్నా, ఆయన్ ఆయ = గోపాలుడవై అవతరించిన, మాయమ్ = మాయ, ఎన్న మాయమ్ = ఏమి ఆశ్చర్యమో!

లోకోత్పత్తికి ఆవశ్యకమైన ఉపాదానం, నిమిత్తం, నహకారి- అనే మూడు కారణాలు నీవే అవుతున్నావు. బ్రహ్మాండంలోపల ఉండే అన్ని వస్తువులకు నిర్వాహకుడవుకూడా నీవే. ఇటువంటి సర్వకారణభూతుడవు కనుక పరీక్షించవలసిన అవసరం లేని పరంజ్యోతివి నీవే. అట్టి జ్యోతి అయిన నీవు ప్రమాణసిద్ధుడవు కావడంవల్ల వేఱొకదానివల్ల కాకుండా నీవే స్వయంగా ప్రకాశిస్తున్నావు. వేదనిర్వాహకుడా! ఆ వేదంలో చెప్పబడే యాగాలచే ఆరాధింప బడేవాడా ! నిత్య-లీలావిభూతులకు నియామకా! ఇటువంటి సర్వకారణభూతుడవై యుండి, గోపాలుడవై అవతరించిన నీ మాయ ఎంత ఆశ్చర్యకరం!

అవతారిక : గడచిన పాశురంలో, ఇంద్రియాలకు గోచరం కాని అప్రాకృతమైన తిరుమేనిని గోపాలురతో ఒకడు అయిన శ్రీకృష్ణుని రూపంగా చేసి, అభినివేశం లేనివారికికూడా అభినివేశాన్ని కల్గిస్తూ అవతరించిన గొప్పతనాన్నిగూర్చి పలికారు. ఈ పాశురంలో, ఒక గొల్లవనిత అయిన యశోదకు దారంతో కట్టడానికి, కట్టు

విప్పడానికి, కొట్టడానికి వీలయిన రీతిలో లోబడిన సౌలభ్యగుణాతిశయాన్ని అనుసంధించి, తిరిగి శ్రీకృష్ణావ తారంలోనే అభినివిష్టులవుతున్నారు.

అమ్బులావు మీను మాగి యామైయాగి, ఆళ్తియార్
తమ్బిరానుమాగి మిక్క తన్బుమిక్క దన్తియుమ్,
కొమ్బరావు నుణ్మరుఙ్గుల్ ఆయర్మాదర్ పిళ్ళైయాయ్,
ఎమ్బిరాను మాయవణ్ణ మెన్గొలో ఎమ్మ్రిశనే ! 35

ఎమ్ ఈశనే = మా స్వామీ! (నీవు), ఆళ్తియార్ = శ్రీసుదర్శనాన్ని కల్గిన, తమ్బిరానుమ్ ఆకి = పరమపురుషుడవై ఉండి, అమ్బు ఉలావుమ్ = నీటిలో సంచరిస్తున్న, మీనుమ్ ఆకి = మత్స్యమై, ఆమై ఆకి = కూర్మమై అవతరించి, మిక్కతు= అతిశయాన్ని పొంది, అన్బు మిక్కతు = మిక్కిలి ప్రేమను ప్రదర్శించావు, అట్టి యుమ్= ఇంతకు మించి, కొమ్బు = ప్రబ్బలితీగవలె, అరావు = సర్పంవలె, నుణ్= సూక్ష్మమైన, మరుఙ్గుల్ = నడుమును కల, ఆయర్ మాతర్ = యశోదకు, పిళ్ళైయాయ్ = కుమారుడవై పుట్టి, ఎమ్బిరానుమ్ ఆయ = మా స్వామివై ఉన్న, వణ్ణమ్ ఎన్ కొల్ = స్థితి ఏమి ఆశ్చర్యకరం!

స్వామీ ! నీవు పరతత్త్వానికి సూచకం అయిన శ్రీసుదర్శనాన్ని శ్రీహస్తంలో కల్గిన పరమపురుషుడవై, జలంలో సంచరించే మత్స్యంగా, కూర్మంగా అవతరించిన అతిశయాన్ని పొందావు. మిక్కిలి అనురాగాన్ని- ప్రేమను ప్రదర్శించావు. ఇంతకు మించి ప్రబ్బలి తీగవలె, సర్పంవలె ఉండే సూక్ష్మమైన నడుమును కల గోపిక అయిన యశోదాదేవికి కుమారుడవై పుట్టి మాకు స్వామి అయిన నీ స్వభావం ఎంత అద్భుతం !

అవతారిక : గడచిన పాశురంలో పల్కిన ఆశ్రితపారతంత్ర్యాన్నిగూర్చి మళ్ళీ పల్కుతూ ఈ శ్రీకృష్ణావతారంలోని పూతనాసంహారమనే ఆశ్చర్యకరమైన లీలలో అభినివేశాన్ని పొందుతున్నారు.

అడకత్త పూణ్ములై యశోదైయాయ్చ్చి పిళ్ళైయాయ్,
శాడుదై త్తోర్ పుళ్ళతావి కళ్ళతాయ పేయ్మగళ్,
వీడ వైత్త వెయ్య కొఙ్జైమైయవెలముదుశెయ్తు,
ఆడగక్కై మాదర్వాయ్ అముద ముణ్డదెన్ గొలో. 36

ఆడకత్త = స్వర్ణమయమైన, పూణ్ = ఆభరణాలను, అలంకరించుకొన్న, ములై = స్తనాలను కల, అశోతై = యశోద అనే, ఆయ్చ్చి =గోపకాంతకు, పిళ్ళైయాయ్= కుమారుడవై పుట్టి, శాడు = శకటాసురుని, ఉదైత్తు= శ్రీచరణాలతో తన్ని, విఱుగ గొట్టి, ఓర్ పుళ్ళతావి =చిన్నబిడ్డలను సంహరించే ఒక మాయావి, కళ్ళతాయ = కృత్రిమమైన తల్లి అయిన, పేయ్ మకళ్ = పిశాచి పూతన, వీడ = నీ ఉసురుపోవాలని, వైత్త = నీ అధరంలో పెట్టిన, వెయ్య = (విషం పూసిన) క్రూరమైన, కొఙ్జై = స్తనాలలో ఉండే, ఐయ = సూక్ష్మమైన, పాల్ = పాలను, అముతు శెయ్తు = పీల్చి తాగి, ఆడక క్కై = బంగారు చేతిగాజులను కల్గిన, మాతర్ = స్త్రీల, వాయ్ అముతమ్ = అధరంలో ఉండే అమృతాన్ని, ఉణ్ణతు = ఆస్వాదించినది, ఎన్ కొల్= ఏమి అబ్బురం!

స్వామీ ! బంగారుమయం అయిన ఆభరణాలను అలంకరించుకొన్న స్తనాలను కల యశోదాదేవి అనే గోపికకు కుమారుడవై జన్మించావు. నిన్ను చంపాలని వచ్చిన శకటాసురుని నీ శ్రీచరణాలతో తన్ని సంహరించావు. చిన్న శిశువులకు హాని చేసే ఒక పిశాచి రూపాన్ని ధరించి వచ్చిన మాయాజనని రూపంలోని పూతన నశించడంకోసం నీ నోటిలో విషం పూసిన క్రూరమైన స్తనాలలోని సూక్ష్మమైన పాలను ఆరగించావు. తరువాత బంగారు వలయాలను అలంకరించుకొన్న చేతులను కల గోపికల అధరామృతాన్ని ఆస్వాదించడం ఏమి ఆశ్చర్యం ! పూతన దగ్గర తాగిన విషానికి ఇది పరిహారమా! ఏమి!

అవతారిక : తిరిగి, శ్రీకృష్ణావతారంయొక్క బాల్యక్రీడను, యౌవనదశలోని లీలలను అనుభవించేవారై, బాల్యంవల్ల, సౌలభ్యం వల్ల వ్యత్యాసం గమనించకుండా అందఱినీ సంశ్లేషించినందువల్ల శ్రీకృష్ణావతారంతో సాటివచ్చే వటపత్రశాయిని, శ్రీవరాహ మూర్తిని, వామనావతారాన్ని, శ్రీకృష్ణావతారంతో కలిపి అనుభవిస్తున్నారు.

కాయ్త్త నీళ్ విళఙ్గని యుదిర్త్తెదిర్న్ద పూఙ్గురున్దమ్
శాయ్త్తు, మా పిళన్ద కైత్తలత్త కణ్ణనెన్బరాల్,
ఆయ్చ్చి పాలై యుణ్డు మణ్ణై యుణ్డు వెణ్ణెయుణ్డు, పిన్
పేయ్చ్చి పాలై యుణ్డు పణ్డోరేనమాయ వామనా ! 37

కాయ్త్త = కాయలతో నిండినది, నీళ్ = ఔన్నత్యాన్ని కల్గినది అయిన, విళఙ్గని = (అసురావిష్టాలు అయిన) వెలగచెట్టు పండ్లను, ఉతిర్త్తు = రాలగొట్టి

(ఆ అసురుని వధించి), ఎతిర్ న్ద = ఎదిరించిన, పూ కురున్దమ్ = అందమైన కుందవృక్షమై ఉండే అసురుని, శాయ్త్తు = సంహరించి, మా = గుఱ్ఱం రూపాన్ని గ్రహించి వచ్చిన అనే అసురుని, పిళన్ద = రెండు ఖండాలుగా చీల్చిన, కై త్తలత్త = శ్రీకరాలను కల, కణ్ణన్ ఎన్బర్ = శ్రీకృష్ణుడవని (నిన్ను జ్ఞానులు) అంటారు, ఆయ్చ్చి = యశోదయొక్క, పాలై = స్తన్యాన్ని, ఉణ్డు= ఆరగించి, వెణ్ణెయ్ = వెన్నను, ఉణ్డు = ఆరగించి, పేయ్చ్చి = పూతనయొక్క, పాలై = పాలను, ఉణ్డు= ఆరగించి, పిన్ =తరువాత కల్పాంతరంలో, మణ్ణై = భూమిని, ఉణ్డు = ఆరగించి, (ఉదరంలో పెట్టుకొని), పణ్డు = కల్పారంభంలో, ఓర్= సాటి లేని, ఏనమ్ ఆయ = వరాహరూపిగా అవతరించిన, వామనా = వామనమూర్తీ !

కాయలతో నిండినది, ఉన్నతమైనది అయిన వెలగ చెట్టులోని పండ్లను రాలగొట్టి, ఆచెట్టులో ఆవేశించి ఉండే అసురుని సంహరించినవాడు, దారిలో నిలచి ఉండే, పూచిన కుందవృక్షాన్ని సమూలంగా పెళ్ళగించి అందులోని అసురుని చంపినవాడు, గుఱ్ఱం రూపాన్ని ధరించి వచ్చిన కేశి అనే అసురుని రెండు ఖండాలుగా చీల్చిన శ్రీహస్తాలను కల శ్రీకృష్ణుడు - అని జ్ఞానులు నిన్ను పల్కుతారు. గోపిక అయిన యశోద యొక్క పాలను ఆరగించి, పూతన స్తన్యాన్ని ఆరగించి, కల్పం చివరలో భూమిని ఉదరంలో పెట్టుకొని, కల్పం ఆదిలో సాటి లేని వరాహమూర్తివై అవతరించి, మహాబలిదగ్గరకు వచ్చి ఆభూమిని పొందడం కోసం వామనుడవై అవతరించినవాడా !

తనను తక్కువగా మార్చుకొని భక్తులను రక్షించిన సౌలభ్యానికి, ఏమాత్రం సంకోచించకుండా అందరిని సంశ్లేషించిన శీలగుణానికి శ్రీకృష్ణావతారంతో వామనావతారానికి సామ్యం ఉన్నందువల్ల ఈ అవతారాలను కలిపి ఇక్కడ ఆళ్వార్లు అనుభవిస్తున్నారని వ్యాఖ్యానశ్రీసూక్తి.

అవతారిక : "పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్, ధర్మసంస్థానార్థాయ సంభవామి యుగే యుగే" అనే ప్రమాణానుసారం శత్రువులను సంహరించడానికి, భక్తులను రక్షించడానికి చేసిన శ్రీకృష్ణావతార లీలలను కొన్నిటికి అనుభవిస్తున్నారు.

కడఙ్గలన్ద వన్కరి మరుప్పాశిత్తు ఓర్ పాయ్గై వాయ్,
విడఙ్గలన్ద పామ్బిన్మేల్ నడమ్ పయిన్ట నాదనే !,

కుడఙ్గలన్ద కూత్తనాయ కొణ్డల్ వణ్ణ !, తణ్డుళాయ్
వడఙ్గలన్ద మాలై మార్ప ! కాలనేమి కాలనే ! 38

కడమ్ = మదజలంతో, కలన్ద = వ్యాప్తమైన, వన్ = బలమైన, కరి = కువలయాపీడమనే ఏనుగుయొక్క, మరుప్పు = కొమ్మును(దంతాన్ని), ఒశిత్తు = విఱిచి, ఓర్ = ఒక, పాయ్గై వాయ్ = మడుగు రేవులో, విడమ్ కలన్ద = విషం కలిసిన, పామ్బిన్ మేల్ = కాళీయుడనే సర్పం తలలపై, నడమ్ పయిన్ట = నృత్యాన్ని చేసిన, నాతనే = స్వామీ!, కుడమ్ కలన్ద = కుండలను ఎత్తి, కూత్తనాయ = నృత్యాన్ని చేసిన, కొణ్డల్ వణ్ణ = కాలమేఘంవంటి శ్రీకృష్ణా!, తణ్ = చల్లని, తుళాయ్ వడమ్ కలన్ద= తులసీమాలతో కూడిన, మాలై = మాలను అలంకరించుకొన్న, మార్బ = వక్షఃస్థలాన్ని కలవాడా!, కాలనేమి = కాలనేమి అనేవానికి, కాలనే = మృత్యువైనవాడా! (అని ఆళ్వార్లు అభినివేశాన్ని పొందుతున్నారు)

మదజలంతో కూడిన, బలం నిండుగా ఉండే కువలయాపీడమనే ఏనుగు దంతాన్ని విఱిచినవాడవై, ఒక మడుగులోని రేవులో విషాన్ని కల్గిన కాళియుని పడగలపై నర్తనాన్ని చేసిన స్వామీ ! కుండలను తలపై పెట్టుకొని నర్తనమాడిన, మేఘంవంటి వర్ణాన్ని కలవాడా ! చల్లని తులసియొక్క మాలతో కూడిన వనమాలను కల్గిన వక్షఃస్థలాన్ని కలవాడా ! కాలనేమి అనే అసురునకు మృత్యువువంటివాడా !

అవతారిక : గడచిన పాశురంలో, భగవానుని సాధుపరిత్రాణాన్నిగూర్చి, దుష్కృద్వినాశాన్ని గూర్చి అనుభవించారు. ఇందులో, గడచిన పాశురంలో చెప్పబడ్డ గోపాలుర అవధిలో భక్తి లేని ఇంద్రుడు మొదలైన దేవతలు తనను శరణు వేడినదే కారణంగా, వారి శత్రువులైన రక్కసుల సమూహాన్ని నశింపజేసి, వారి నివాసాన్ని తిరిగి అనుగ్రహించిన రీతిని, ఆ ఇంద్రుడే భక్తులైన గోపాలురకు విరోధి అయినపుడు, ఆకలికోపంతో తన అవధిని మీఱిన అతనిని సంహరించకుండా, గోవర్ధనగిరిని ఎత్తి గోగోపీగోపాలు రను రక్షించిన సౌలభ్యాన్ని అనుభవిస్తున్నారు.

వెఞ్చెడుత్తు వేలైనీర్ కలక్కినా యదన్బియుమ్,
వెఞ్చెడుత్తు వేలైనీర్ వరమ్బుకట్టి వేలై శూళ్,
వెఞ్చెడుత్త విళ్ళిశూళ్ ఇలఙ్గైకట్టళిత్త నీ,
వెఞ్చెడుత్తు మారికాత్త మేగవణ్ణ నల్లైయే. 39

వెఱ్ఱు ఎడుత్తు = మందరపర్వతాన్ని ఎత్తి పెట్టి, వేలై నీర్ = సముద్రజలాన్ని, కలక్కినాయ్ = కలత పొందించావు (చిలికావు), అతు అన్టియుమ్ = అంతేకాక, వెఱ్ఱు ఎడుత్తు = పర్వతాలతో, వేలై నీర్ = దక్షిణసముద్రంలో, వరమ్బు కట్టి = ఆనకట్టను కట్టి, వేలై శూழ్ = సముద్రాన్ని అగడ్తగా కల్గిన, వెఱ్ఱు ఎడుత్త విళ్ళి శూழ్ = త్రికూటపర్వతంలో విశ్వకర్మచే నిర్మింపబడి, దాటడానికి సాధ్యంకాని ప్రాకారాలతో చుట్టబడి ఉండే, ఇలజ్జై = లంకయొక్క, కట్టు = రక్షణను, అழిత్త = పాడుచేసిన, నీ = నీవు, వెఱ్ఱు = గోవర్ధనపర్వతాన్ని, ఎడుత్తు = గొడుగుగా ఎత్తి, మారి = శిలావర్షంనుండి, కాత్త = అడ్డుకొన్న, మేక వణ్ణన్ అల్లైయే = కాలమేఘంవంటి శ్యామలవర్ణాన్ని కలవాడవుకదా!

మందరపర్వతాన్ని ఎత్తి సముద్రజలాన్ని కలత పొందించినవాడా ! అంతేకాక, పర్వతాలతో దక్షిణసముద్రంలో, వానరవీరుల సహాయాన్ని తీసికొని ఆనకట్టను కట్టినవాడా ! సముద్రంచేత అందంగా పరివేష్ఠింపబడినది, పర్వతాల వంటి ఎత్తైన ప్రాకారాలనుచేత పరివేష్ఠింపబడినది అయిన లంకయొక్క రక్షణను నశింపజేసిన వాడా ! నీవు గోవర్ధనపర్వతాన్ని గొడుగుగా ఎత్తి వడగళ్ళవర్షంవల్ల బాధపడే గో గోపీగోపజనాలను కాపాడిన మేఘవర్ణుడవుకదా !

ఇందులో ఆழ్వార్లు, ఇంద్రాదుల విరోధులైన రాక్షసవర్గాన్ని నశింపజేసి, వారికి ఉండడానికి చోటు లేకుండా చేశాడని, ఆ ఇంద్రుడు శిలావర్షాన్ని కురిపించి, గోపకులకు, గోవులకు విరోధి అయినపుడు అతని గర్వాన్ని అణచి భక్తును కాపాడాడని భగవానుని సౌలభ్యాన్ని అనుభవించారు.

అవతారిక : ఈశ్వరాభిమానులైన తమను, ఈశ్వరులుగా అభిమానించే దేవతలను స్వామి రక్షించిన తీరునుగూర్చి గత పాశురంలో పలికారు. ఈ పాశురంలో, ప్రయోజనాంతరాన్ని కోరని భక్తులను రక్షించేటపుడు నిత్యసూరులకు స్వామిని అయిన లక్ష్మీదేవి, బద్ధజీవులకు అధమావధి అయిన పశువులు- అనే భేదం లేకుండా తనను వీడి వారు బ్రతుకలేని వారి స్థితినే కారణంగా గ్రహించి, వారి విరోధులను సంహరించి, వారిని రక్షించే అబ్బురాలను అనుభవిస్తున్నారు.

ఆనైకాత్తు ఓరానైకొన్టదన్టి యాయర్‌పిళ్ళైయాయ్,
ఆనై మేయ్‌త్తి ఆనెయుణ్ణి యస్టు కుట్ట మొన్టినాల్,
ఆనై కాత్తు మైయరిక్కణ్ మాదరార్ తిఱత్తు, మున్
ఆనై యస్టు శెట్టడర్ త్తమాయ మెన్న మాయమే. 40

ఆనై = గజేంద్రుని, కాత్తు = రక్షించి, అతు అన్టి = అంతేకాక, ఆయర్ పిళ్ళైయాయ్ =గోపాలకుమారుడవై, ఓర్ ఆనై = కువలయాపీడమనే ఒక ఏనుగును, కొన్టు = సంహరించి, ఆనై = పశువులను, మేయ్‌త్తి = మేపావు, ఆ = గోవుల, నెయ్ = నేతిని, ఉణ్ణి = ఆరగించావు, అన్టు = ఇంద్రుడు ఎడతెగని వర్షాన్ని కురిపించిన కాలంలో, కున్టమ్ ఒన్టినాల్ = గోవర్ధనమనే ఒక పర్వతాన్ని ఎత్తి, ఆనై= పశువులను, కాత్తు = రక్షించి, మై = కాటుకను పెట్టుకొని, అరి = ఎఱ్ఱని రేఖలను కల్గిన, కణ్ = కన్నులను కల, మాతరార్ తిఱత్తు = నప్పిన్నై ప్పిరాట్టికోసం, అన్టు= ఆ కాలంలో, మున్‌శెన్టు = ఆమెకు ఎదురుగా వెళ్ళి, ఆనై = ఏడు ఎద్దులను, అడర్త్త = సంహరించిన, మాయమ్ = ఆశ్చర్యం, ఎన్న మాయమ్ = ఏమి ఆశ్చర్యం!

శ్రీగజేంద్రుని నీవు రక్షించావు. అంతేకాక, గోపకులానికి బాలుడవై అవతరించి, కువలయాపీడమనే ఏనుగును సంహరించావు. పశువులను మేపావు. ఆవుల నేతిని ఆరగించావు. ఇంద్రుడు శిలావర్షాన్ని వర్షించినపుడు గోవర్ధనమనే ఒక పర్వతాన్ని ఎత్తి పశువులను కాపాడావు. కాటుకతో అలంకరింపబడిన, ఎఱ్ఱని రేఖలను కల నేత్రాలను కల్గిన నప్పిన్నైప్పిరాట్టికోసం పూర్వం ఒకనాడు ఆమె సమక్షానికి చేరి, ఏడు ఎద్దులను మర్దించిన ఆశ్చర్యం ఏమి ఆశ్చర్యం !

అవతారిక : నీచే అభిమానింపబడేవారిని వారి జాతిలోనే జన్మించి, వారి శేషత్వ స్వరూపానికి తగినట్లు వారిని రక్షించే రీతిని, నీపట్ల భక్తిలేని సంసారిజీవులను, వారి కర్మానుసారంగా నీ సంకల్పంతో రక్షించే రీతిని భావిస్తే, ఇవి ఎవరివల్ల పరిచ్ఛేదించి తెలియడానికి సాధ్యం కాకుండా ఉన్నాయి- అని ఇందులో అంటున్నారు.

ఆయనాగి యాయర్ మఙ్జై వేయతోళ్ విరుమ్బినాయ్,
ఆయనిన్నై యావర్‌వల్ల రమ్బరత్తొడిమ్బరాయ్,
మాయమాయ మాయికొల్ అదన్టి నీ వగుత్తలుమ్,
మాయ మాయ మాక్కినా యున్ మాయమున్‌ర్‌ను మాయమే. 41

మాయ = ఆశ్చర్యకరమైన లీలలను చేసేవాడా ! ఆయన్ ఆకి = గోపబాలుడవై పుట్టి, ఆయర్ మఙ్జై = గోపకన్య అయిన నప్పిన్నై ప్పిరాట్టియొక్క, వేయ తోళ్ = వెదుళ్ళవంటి బాహువులను, విరుమ్బినాయ్ = ఆశపడి కౌగలించుకొన్నావు, అమ్బరత్తొడు = ఊర్ధ్వలోకాలలో ఉన్నవారు, ఇమ్బరాయ్ = ఈలోకంలో ఉన్నవారిలో, యావర్ = ఎవరు, నిన్నై = నీ స్వరూపాన్ని, ఆయ వల్లర్ = విచారించి తెలిసికొన

గలరు? (ఎవరూ తెలిసికోలేరు.) (ఈవిధంగా తెలియలేక పోవడం), మాయమ్ = ప్రకృతిని గూర్చిన, మాయై కొల్ = అజ్ఞానంవల్లనా? కాదు. (సర్వజ్ఞునికైనా నీ స్వరూపం తెలియడానికి సాధ్యం కానిదే), అతు అట్టి = అదియే కాక (అది ఆవిధంగా ఉండనీ), నీ = సర్వశక్తివి అయిన నీవు, వకుత్తలుమ్ = నిన్ను నమస్కరించి, శరణు పొందడానికి వీలుగా జీవులకు కరణ- కళేబరాదులను అనుగ్రహించినా, మాయ= (చేతనులు వాటిని సరిగా ఉపయోగించుకొని సన్మార్గంలో సంచరించకుండా) నశించిపోగా, (ఆ వినాశనాన్ని చూచి సహించలేక), మాయమ్ ఆక్కినాయ్ = (వీరిని లయం చేయడమే మంచిది అని తలచి) ప్రకృత్యవస్థలో లీనం చేశావు, ఉన్ = నీ యొక్క, మాయ ముర్‌ర్‌ుమ్ = సంకల్పాదులన్నీ, మాయమే = ఆశ్చర్యజనకాలే సుమా!

ఆశ్చర్యభూతుడా ! నీవు గోపబాలుడవై జన్మించి, గోపకన్యక అయిన నప్పిన్నై ప్పిరాట్టియొక్క వెదుళ్ళవంటి బాహువులను ఆశపడి సంశ్లేషించావు. బ్రహ్మ మొదలైనవారు కాని, భూలోకంలో విశేషమైన జ్ఞానాన్ని కలవారు కాని సర్వశక్తిని కల నిన్ను తెలియగల్గినవారు ఎవరు? ఈ విధంగా తెలియలేకుండా ఉండడం ప్రకృతిసంబంధంవల్ల వారికి కల్గిన అజ్ఞానంవల్ల కాదు. సర్వజ్ఞులై ఉన్నవారికి సైతం నీ స్వరూపం తెలియడానికి సాధ్యం కానిదే. స్వయంపూర్ణుడైనవాడు ఒక గోపవనిత యొక్క సౌందర్యంలో మనస్సు పారవేసికొన్నాడంటే దీనిని ఎవరు విచారించి తెలియగలరు? అది అట్లుండనీ. సర్వశక్తులను కల నిన్ను సేవించి శరణాగతి చేయడానికి వీలుగా కరణకళేబరాలను జీవులకు ఇచ్చి ఉపకరించావు. అయితే, చేతనులు వాటిని ఉపయోగించి సద్గతిలో చరించకుండా నశించిపోతూ ఉండగా ఆ వినాశాన్ని నీవు చూచి సహించలేక, వీరిని లయం చేయడమే ఇపుడు వీరికి హితం - అని భావించి, ప్రకృత్యవస్థను పొందించి నిలిపావు. నీ మనోవ్యాపార రూపమైన సంకల్పం అంతా ఆశ్చర్యకరమే సుమా!.

అవతారిక : "నీ వకుత్తలుమ్ మాయ మాయ మాక్కినాయ్" అని ఈలోకాన్ని సృష్టించడం, లయంచేయడం నీవే అని, **"ఏక ఏవ రుద్రః"** (రుద్రుడొక్కడే ఉన్నాడు) అని, **"సర్వో హ్యేష రుద్రః"** (ఇది అంతా రుద్రుడే) అని గల ప్రమాణాలను అనుసరించి రుద్రుడే సంహారకార్యాన్ని నిర్వహిస్తున్నాడు అని, (పలు ప్రమాణాలను బట్టి చతుర్ముఖుడే సృష్టికార్యాన్ని నిర్వహిస్తున్నాడు అని) చెప్పబడుతూ ఉండగా, నన్నే సృష్టిస్థితిలయాలనే కార్యత్రయాన్ని కల్గి ఉండడం అనే అప్రమేయమహిమను కలవానినిగా పల్కడం ఏ విధంగా తగును?- అని భగవానుని అభిప్రాయం కాగా, ఆ

రుద్రునకు కల్గిన ఆపదను నివారించడంకోసం అవతరించి, వారితో ఒకడవై, నిన్ను తక్కువ చేసికొన్న స్థితిలో ఉండి పోగొట్టిన నీకు ఈ సందేహానికి పరిహారం చెప్పడం సాధ్యం కాదా? నీవే దీనికి సమాధానాన్ని పలకాలి- అని అంటున్నారు.

వేఱిశైన్ద శెక్కర్ మేని నీఱణిన్ద పున్శడై,
కీఱు తిఙ్గళ్ వైత్తవన్ కైవైత్త వన్ కపాల మిశై,
ఊఱు శెఙ్గురుదియాల్ నిఱైత్త కారణన్దనై,
ఏఱు శెన్దడర్త్త ఈశ! పేశు కూశ మిన్దియే. **42**

కూశమ్ ఇన్దియే = సంకోచం (జయం) లేకుండా, శెన్ఱు = వెళ్ళి (నప్పిన్నై ప్పిరాట్టికోసం, ఏఱు = ఏడు ఎద్దులను, అడర్త్త = అదిమిన, ఈశ = స్వామీ!, వేఱు = వేఱుగా, ఇశైన్ద = సంహారలీలకు తగినది అయిన, శెక్కర్ మేని = ఎఱ్ఱని శరీరాన్ని కలవాడవై, నీఱు అణిన్ద =భస్మాన్ని పూసికొన్నవాడై, పున్ శడై = హేయమైన జటలలో, కీఱు తిఙ్గళ్ = చంద్రఖండాన్ని, వైత్తవన్ = ధరించుండేవాడైన శివుడు, కై = తన చేతిలో, వైత్త = ధరించిన, వల్ = బలమైన, కపాల్ మిశై = కపాలాన్ని, ఊఱు = నీ తిరుమేనినుండి స్రవించే, శెమ్ = ఎఱ్ఱని, కురుతియాల్ = రక్తంతో, నిఱైత్త = నిండించిన, కారణమ్ తనై = కారణాన్నిగూర్చి, పేశు = పల్కు.

విలక్షణమైన సంహారకార్యానికి తగినట్లుగా ఉండే ఎఱ్ఱని శరీరాన్ని కలవాడై, భస్మధారియై, కళావశిష్టుడైన చంద్రుని జటలలో ధరించేవాడైన రుద్రుడు తన చేతిలో ధరించిన, చేతినుండి వీడిపోని కపాలాన్ని నీ తిరుమేనినుండి స్రవించిన ఎఱ్ఱని రుధిరంతో నిండించిన కారణాన్నిగూర్చి, ఏమీ సంకోచించకుండా వెళ్ళి, నప్పిన్నై ప్పిరాట్టి కోసంగా ఏడు ఎద్దులను మర్దించిన స్వామీ!, నీవే చెప్పాలి.

శాస్త్రాలకు వశులు కాని జంతుజాతిలో జన్మించిన ఏడు వృషభాలను సంహరించావు. ఈశ్వరత్వం ప్రకాశించే రీతిలో నిలిచి ఉన్నావు. రుద్రుడు తన ఈశ్వరత్వంవల్ల వచ్చిన అతిశయం పోకుండా ఉన్నా పాతకం చేసినవాడయ్యాడు. ఆ పాతకం నీ కృపవల్ల తీరింది. ఈ మీ ఇద్దరి వ్యత్యాసాన్ని తెలియగల వారెవరు? **"కూశ మిన్దియే పేశు :- అహం వో బాంధవో జాతః -ఎన్ఱు శిలర్‌క్కు దేవరీరుడైయ మేన్మైయై మఱైత్తు ప్పరిమాఱుకిఱపడియై నినైత్తు క్కూశాతే జన్మ కర్మ చ మే దివ్యమ్ -ఎన్గిఱపడియే అవతారత్తినుడైయ అప్రాకృతత్వత్తై ఉళ్ళపడి అఱికిఱ ఎనక్కు అరుళిచ్చెయ్యవేణుమ్"** అని వ్యాఖ్యాన శ్రీసూక్తి.

అవతారిక : గడచిన పాశురంలో పల్కినట్లే శివుని పాపాన్ని పోగొట్టడమే కాక, శ్రీకృష్ణుడవై వచ్చి అవతరించి, భూమికి భారం అయిన కంసుని, అరిష్టాసురుని, ధేనుకాసురుని, కేశి, ప్రలంబుడు, నరకుడు, బాణుడు, పూతన, శకటాసురుడు- మొదలైన కంసుని సహాయకులతో పాటు సంహరించడంవల్ల, ఆ శివుడు మొదలైన దేవతలతో పాటు, క్రిమికీటకాదులు మొదలైన అల్పజంతువులతో పాటు భేదం లేకుండా అందరి తలలపై వామనుడవై జన్మించి త్రివిక్రముడవై పెరిగి, శ్రీచరణాలను పెట్టి నీవే అందరికి స్వామివి అనే విషయాన్ని చాటింపు వేసినందువల్ల, లోకానికి కారణ భూతుడవు నీవే సుమా!- అని అంటున్నారు.

వెఞ్చినత్త వేఴ్మవెణ్ మరుప్పొశిత్తు, ఉరుత్త మా
కఞ్చనై క్కడిన్దు మణ్ణళన్దు కొణ్డకాలనే !,
వఞ్చనత్తు వన్ద పేయ్చ్చి యావిపాలుళ్ వాఙ్గినాయ్,
అఞ్చనత్త వణ్ణనాయ ఆదిదేవనల్లైయే. **43**

వెమ్ = ఉగ్రమైన, శినత్త = కోపాన్ని కల, వేఴ్మమ్ = కువలయాపీడం అనే ఏనుగుయొక్క, వెణ్ = తెల్లని, మరుప్పు = దంతాన్ని, ఒశిత్తు = విఱిచి, (ఆ ఏనుగును సంహరించి), ఉరుత్త= కోపిష్ఠుడై, మా = బలిష్ఠుడై ఉండే, కఞ్చనై = కంసుని, కడిన్దు = వధించి, వఞ్చనత్తు వన్ద = వంచనతో వచ్చిన, పేయ్చ్చి = పూతనయొక్క, ఆవి = ప్రాణాన్ని, పాలుళ్ = స్తనక్షీరాన్ని తాగే భావనతో, వాఙ్గినాయ్= ఆరగించినవాడా!, మణ్ = (త్రివిక్రముడవై) భూమిని అంతటినీ, అళన్దు కొణ్డ = కొలిచిన, కాలనే = శ్రీచరణాలను కలవాడా!, నీ = నీవు, అఞ్చనత్త = కాటుక(రంగు) వంటి, వణ్ణనాయ = కాంతిని కలవాడైన, ఆదిదేవన్ అల్లైయే = ఆదిపురుషుడవు కదా!

క్రూరమైన కోపాన్ని కల కువలయాపీడమనే ఏనుగుయొక్క తెల్లని కొమ్మును విఱిచావు. కోపిష్ఠివాడై, మహాబలవంతుడైన కంసుని సంహరించావు. వంచనతో వచ్చిన పూతన ఉసురును స్తన్యక్షీరాన్ని తాగే భావనతో గ్రసించావు. భూమిని మూడడుగులతో కొలిచిన శ్రీచరణాలను కలవాడా ! నల్లని రంగును కలవాడవై కారణభూతుడై ప్రకాశించేవాడవుకదా !

భగవానుడు శివుని శాపాన్ని మాత్రమే పోగొట్టడం కాకుండా, శ్రీకృష్ణుడై అవతరించి, భూమికి భారమైన కంసుని అతని పరివారంతో పాటు నిరసించాడు.

అంతేకాక, ఆ రుద్రుడు మొదలైనవారితో, క్రిమికీటకాదులతో భేదం లేకుండా అందరి తలలపై తన శ్రీచరణాలను పెట్టి, అతడే అందరికి నాథుడు అని తెలియజేసినందువల్ల జగత్కారణభూతుడు అతడే - అని తెలుస్తున్నది.

అవతారిక : "మణ్ణళన్దు కొణ్డ కాలనే!" అని అంటూ జీవులకు తమ శేషత్వస్వరూపాన్ని తెలిపిన రీతి, **"అఞ్చనత్తవణ్ణన్"** అని ఈ క్రమాన్ని తెలిసినవారు ధ్యానించదగిన అప్రాకృతమైన తిరుమేని గడచిన పాశురంలో తెలుపబడ్డాయి. కృత-త్రేతా- ద్వాపర- కలియుగాలనే నాల్గు యుగాలలోను సత్వం మొదలైనగుణాల ప్రాధాన్యాన్ని పురస్కరించుకొని జనాలు తెలుపు, ఎఱుపు, ఆకుపచ్చని రంగు, నలుపు- అనే రంగులను కోరేవారు కనుక, గడచిన పాశురంలో చెప్పిన కాలమేఘంవంటి నల్లని తిరుమేనియొక్క వర్ణాన్నిగూర్చి, యుగ క్రమంలో వారు కోరే తెలుపు మొదలైన వర్ణాలను ఆరోపించుకొని ఆ యా కాలాలలో వారికి సాక్షాత్కరించినా, సంసారులు ఈ భగవానుని నిరాదరిస్తున్నారే! వీరి దుర్వాసనాబలం ఎంత ప్రబలం! అని ఆళ్వార్లు వాపోతున్నారు.

పాలిన్ నీర్మై శెమ్బొన్ నీర్మై పాశియిన్ పశుమ్ పుఱమ్,
పోలు నీర్మై పొఱ్ఱైత్తడుత్తు వణ్డు విణ్డులామ్,
నీల నీర్మై యెట్టివై నిఱైన్ద కాలమ్ నాన్గుమాయ్,
మాలిన్ నీర్మై వైయగమ్ మఱైత్తతెన్న నీర్మైయే. **44**

పాలిన్ = పాలయొక్క వర్ణంవంటి, నీర్మై = తెల్లని రంగు, శెమ్ పొన్ = ఎఱ్ఱని బంగారపురంగువంటి, నీర్మై = ఎఱ్ఱదనం, పాశియిన్ = నాచుయొక్క, పశుమ్ పుఱమ్ పోలుమ్ = పచ్చని రంగువంటి, నీర్మై = పచ్చదనం, పొఱ్ఱై = అందాన్ని కల్గిన, తడత్తు =తటాకంలో ఉండే, వణ్డు = తుమ్మెదలు, విణ్డు ఉలామ్= ఱెక్కలను విచ్చుకొని సంచరించే, నీలమ్ = నల్ల కలువల రంగువంటి, నీర్మై = వర్ణం, ఎన్ఱు ఇవై = అనే ఈ నాల్గు వర్ణాలు, నిఱైయ = నిండుగా కల్గి, కాలమ్ నాన్గుమ్ ఆమ్ = నాల్గు యుగాలకు నిర్వాహకుడైన, మాలిన్ నీర్మై= ఆశ్రిత వ్యాముగ్ధుడైన భగవానుని సౌలభ్యగుణాన్ని, వైయకమ్ = ఈలోకంలో ఉన్నవారు, మఱైత్తతు = నిరాకరించడం, ఎన్న నీర్మై = ఏమి స్వభావం?

భగవానుడు నాల్గు యుగాలలో నాల్గు వర్ణాలను కలవాడై అవతరిస్తాడు. కృతయుగంలో ఉండేవారు శుద్ధసాత్త్వికస్వభావులు కనుక, వారు తెల్లని వర్ణాన్ని

ఆశపడతారు. అందువల్ల వారి ఆశకు తగినట్లుగా తెల్లని వర్ణాన్ని కృతయుగంలో స్వామి స్వీకరిస్తాడు. త్రేతాయుగంలో ఎట్టని బంగారు రంగును గ్రహిస్తాడు. ద్వాపర యుగంలో పాచి (నాచు) రంగువలె పచ్చని రంగును గ్రహిస్తాడు. కలియుగంలో అందమైన తటాకంలో ఉండే, తుమ్మెదలు ముసిరి మధుపానాన్ని చేసి, అందువల్ల కల్గిన సంతోషంతో రెక్కలను విప్పి సంచరించే నల్లని కలువ పూవుల వర్ణం వంటి వర్ణాన్ని భగవానుడు గ్రహిస్తాడు.

అవతారిక : భగవానుని సౌలభ్యాన్ని సైతం మించి ఉండే సంసారుల పాపవాసనవల్ల కల్గిన గొప్ప నష్టాన్నిగూర్చి గడచినపాశురంలో ఆళ్వార్లు పలికారు. ఈ పాశురంలో వారిలో ఒకడనైన నాకు నీ పరత్వాన్ని, సౌలభ్యాన్ని, భక్తులకు సులభుడవై, మిగిలిన వారికి దుర్లభుడవై ఉండే రీతిని చూపి, నన్ను నీ వశం చేసికొన్నావే! ఇదేమి ఆశ్చర్యం! అని అంటున్నారు.

మణ్ణుళాయ్ కొల్ విణ్ణుళాయ్ కొల్ మణ్ణుళే మయఙ్గినిన్ఱు,
ఎణ్ణుమెణ్ణకప్పడాయ్కొల్ ఎన్న మాయై, నిన్ఱమర్
కణ్ణుళాయ్ కొల్ శేయై కొలనన్దన్మేఱ్కిడన్ద వెమ్
పుణ్ణియా!, పునన్దుళాయలఙ్గలమ్బునిదనే! **45**

అనన్దన్ మేల్ = ఆదిశేషుడై, కిడన్ద = పరుండి ఉండే, ఎమ్ పుణ్ణియా= మా సుకృత స్వరూపుడవైన స్వామీ !, పునమ్ = తన స్వస్థానంలో పెరిగిన, తుళాయ్= తులసిలో కూర్చబడ్డ, అలఙ్గల్ =మాలను కల, అమ్ పునితనే = పరమపావనుడా!, మణ్ ఉళాయ్ కొల్ = లీలావిభూతిలో అవతరించి ఉంటావు, ఇదేమి? విణ్ ఉళాయ్ కొల్ = పరమపదంలో వేంచేసి ఉంటావు, ఇదేమి? మణ్ణుళ్ = ఈ భూమిలో, మయఙ్గి నిన్ఱు = విపరీతజ్ఞానాన్ని కలవారై ఉండే సంసారులు, ఎణ్ణుమ్ ఎణ్ = ఆశపడే మనోరథాలకు, అకప్పడాయ్కొల్ = పట్టుబడవు (అందవు), ఇదేమి?, నిన్ తమర్ = నీ భక్తులైన అనన్య ప్రయోజనులకు, కణ్ ఉళాయ్ కొల్ = నేత్రగోచరుడవై ఉన్నావు, ఇదేమి? శేయై = (మిగిలినవారికి) దూరస్థుడవై ఉన్నావు, ఎన్న మాయై = ఇదేమి ఆశ్చర్యం!

ఆదిశేషునిపై శయనించి ఉండే స్వామీ! నాకు ఉపాయమైనవాడా! స్వస్థలంలో ఏపుగా పెరిగిన తులసితో కూర్పబడ్డ మాలను కల పరమపావనా! అప్రాకృతుడవైన నీవు లీలావిభూతిలో ప్రాకృత శరీరంతో అవతరించావు. ఆవిధంగా అవతరించిన

నీవు పరమపదంలో నిత్యసూరులకు నాయకుడవుగానే ఉన్నావు. భూమిలో వ్యామోహాన్ని (అజ్ఞానాన్ని) పొందిన సంసారులు భావించే భావనకు లోబడని వాడవుగా ఉన్నావు. నీపట్ల భక్తిని కలవారికి వారి నేత్రాలలోనే ఉంటావు. నీ దాసుల విరోధులకు చాలా దూరంలో ఉంటావు. ఇదేమి ఆశ్చర్యం!

అవతారిక : "అనన్ద మేల్ కిడన్ద ఎమ్ పుణ్ణియా !" అని భగవానుడే సహజమైన ఉపాయం అనే అతని స్వరూపాన్ని గతపాశురంలో తెలుపబడంవల్ల, ఈ లీలావిభూతిలోకి వచ్చి, వ్యూహాల రూపంలో ఆవిర్భవించి, విభవావతారాలను ఎత్తి, గరుడవాహనుడవై భక్తులుండే చోటికి వెళ్ళి, ఈ లోకులను రక్షించిన కాలాన్ని అంతా నేను పోగొట్టు కొన్నాను. ఇంకా నిన్ను కోల్పోని రీతిలో జన్మమరణాలు మొదలైన అంతరాయాలు తొలగి దాసుడనై నేను నిన్ను పొందే దారిని తెలియజేయాలి స్వామీ! - అని అంటున్నారు.

తోడు పెఱ్ఱ తణ్డుళాయలఙ్గల్ ఆడు శెన్నియాయ్,
క్కోడు పఱ్ఱి యాళి యేన్ది యఞ్జిఱై ప్పుళ్ళూర్దియాల్,
నాడు పెఱ్ఱ నన్మై నణ్ణ మిల్లై యేనుమ్ నాయినేన్,
వీడుపెఱ్ఱిఉప్పాడుమ్ పిఱప్పుఱుక్కు మాశొలే. **46**

తోడు పెఱ్ఱ = దళాలను కల్గిన, తణ్ తుళాయ్ = చల్లని తులసితో కూర్చిన, అలఙ్గల్ =మాలిక, ఆడు = వెలిగే, శెన్నియాయ్ = కిరీటాన్ని కలవాడా !, కోడు = పాంచజన్యాన్ని, పఱ్ఱి = ధరించి, ఆళి = శ్రీసుదర్శనాన్ని, ఏన్ది = ధరించి, అమ్ శిఱై = అందమైన రెక్కలను కల, పుళ్ = గరుడుని, ఊర్తి = వాహనంగా కల్గిఉన్నావు, ఆల్ = ఆశ్చర్యం, నాడు పెఱ్ఱ= మిగిలినవారు (దేశం అంతా) పొందిన, నన్మై = హితాన్ని, నణ్ణమిల్లై యేనుమ్ = నేను పొందకపోయినా, నాయినేన్ = నీచుణ్ణి అయిన నేను, వీడు పెఱ్ఱు = మోక్షాన్ని పొంది, ఇఉప్పాడుమ్= మరణంతోపాటు, పిఱప్పు = జన్మించడం అనే సంసారాన్ని, అఱుక్కుమ్ ఆ = ఛేదించే రీతిని, శొల్ = అనుగ్రహించాలి.

రేకులు విరిసిన, చల్లని తులసితో కూర్పబడ్డ మాలను, భక్తులపట్ల కదలాడే కిరీటాన్ని కలవాడా ! శ్రీపాంచజన్యాన్ని ధరించి, శ్రీసుదర్శనుని ధరించి, అందమైన రెక్కలను కల గరుడుని వాహనంగా నడుపుతున్నావు. అయ్యో ! ఆకాలంలో ఉండే జనులు పొందిన ఆ నీ దర్శనమనే భాగ్యాన్ని నేను పొందలేకపోయినా,

కుక్కవలె నీచుణ్ణి అయిన నేను మోక్షాన్ని పొంది, ఈ శరీరవిమోచనాన్ని పొంది, వేఱొక దివ్యరూపాన్ని పొందే ఉపాయాన్ని నీవే అనుగ్రహించాలి.

అవతారిక : గడచిన పాశురంలో **"అడియేన్ వీడు పెఱ్ఱు పిఱవిప్పుక్కుమ్ వగైయై అరుళిచ్చెయ్య వేణుమ్"** (దాసుడనైన నేను మోక్షాన్ని పొంది, జన్మను ఛేదించుకొనే మార్గాన్ని అనుగ్రహించాలి) అని అన్నారు. దానికి భగవానుడు "పరం- వ్యూహం- విభవం అనే రీతిలో నన్ను ఆశ్రయించడానికి పలు రూపాలు చోట్లు ఉన్నాయి కదా! దేనిలో దేనినైనా ఆశ్రయించి నన్ను పొందవచ్చుకదా!" అని అనగా, "ఆ చోట్లలో ఆశ్రయించడం అంటే నాకు సాధ్యం కాదు. ఇక, నాకు నిన్ను తెలిసికొని ఆశ్రయించదగిన ఒక చోటును దేనినైనా తెలియజేయి" అని అంటున్నారు.

కారొడొత్త మేని నఙ్గళ్ కణ్ణ! విణ్ణిన్ నాదనే!,
నీరిడత్త రావణై క్కిడత్తి యెన్బర్ అన్నియుమ్,
ఓరిడత్తై యల్లై ఎల్లై యిల్లై యెన్బరాదలాల్,
శేర్విడత్తై నాయినేన్ తెరిన్దిత్తైఇ్ఞమా శొలే. **47**

కారొడు + ఒత్త = కాలమేఘంతో సాటి వచ్చే, మేని = తిరుమేనిని కలవాడవై, నఙ్గళ్ = మాకు అనుభావ్యుడవైన, కణ్ణ = శ్రీకృష్ణా!, విణ్ణిన్ నాతనే = నిత్యసూరి నాథా!, నీర్ ఇడత్తు = పాలసముద్రంలో, అరా అణై = ఆదిశేషుడనే పడుకలో, కిడత్తి= పరుండి ఉన్నావు, అన్నియుమ్= అంతేకాక, ఓర్ ఇడత్తై అల్లై =ఒక చోటును నివాసస్థలంగా కలవాడవు కావు, ఎల్లై ఇల్లై = నీవు నివసించే చోట్లకు కూడా అంతులేదు, ఎన్బర్ = అని అంటారు, ఆతలాల్ = ఈవిధంగా నీవు ఉండే చోటు సులభం కానందువల్ల, నాయిన్ = చాలా నీచుణ్ణి అయిన నేను, శేర్విడత్తై = ఆశ్రయించడానికి తగిన చోటును, తెరిన్దు= ఇది అని తెలిసికొని, ఇత్తైఇ్ఞమ్ ఆ = ఆశ్రయించే రీతిని, శొల్ = అనుగ్రహించాలి.

కాలమేఘంతో పోలిన తిరుమేనిని కల మా శ్రీకృష్ణా ! నిత్యసూరులకు స్వామీ ! నీవు పాలకడలిలో ఆదిశేషుడనే పర్యంకంలో నిద్రిస్తున్నావు -అని జ్ఞానులు అంటారు. అంతేకాక, నీవు ఒక చోటును నివాసస్థానంగా కలవాడవు కావు. నీవు వేంచేసి ఉండే చోట్లకు అంతం లేదు- అనికూడా అంటారు. ఈ విధంగా నీవు ఉండే చోటు సులభం కానందువల్ల చాలా నీచుణ్ణి అయిన నేను ఆశ్రయించదగిన చోటును నేను తెలిసి ఆశ్రయించేటట్లుగా అనుగ్రహించు.

"ఓరిడత్తై యల్లై" -భగవానుని ఉపాసించే అధ్యాత్మవిద్యలు (బ్రహ్మవిద్యలు) - దహరవిద్య, శాండిల్యవిద్య, వైశ్వానర విద్య, ఉపకోసలవిద్య- మొదలైన వానికి అంతు లేదు - అని ఇక్కడ వ్యాఖ్యాన శ్రీసూక్తి.

అవతారిక : భక్తులు ఆశ్రయించదగిన చోట్లు పెక్కింటిని ఏర్పాటు చేశాను కదా! వాటిలో దేనినైనా ఆశ్రయించి కొలిచే భక్తులకు వారు ఆశ్రయించిన క్రమాన్ని అనుసరించి వారు కోరే ఫలాలను నేను ఇవ్వగలనే గాని మీకు మాత్రం ఆశ్రయించ వలసిన చోటును నిర్దేశించి చెప్పడం నాకు బాధ్యతా ఏమి? అని భగవానుని అభిప్రాయంగా తలచి, "నిన్ను ఆశ్రయించని వారు, ఆశ్రయించినవారు - అనే భేదం లేకుండా వారి వారికి తగినట్లు హితాన్ని చేసే స్వభావాన్ని కలవాడవుగా నీవు ఉన్నప్పుడు నా మనోరథాన్ని తీర్చడం కూడా నీ బాధ్యతే కదా - అని ఇందులో అంటున్నారు.

కున్ఱిల్ నిన్ఱు వానిరున్దు నీళ్కడఱ్కిడన్దు, మణ్
ఒన్ఱు శెన్ఱతొన్ఱై యుణ్డాతొన్ఱిడన్దు పన్నియాయ్,
నన్ఱు శెన్ఱ నావఱ్ఱుళ్ నల్లుయిర్ పడైత్తవర్క్కు,
అన్ఱు తేవరమైత్తళిత్త వాదిదేవ నల్లైయే. **48**

కున్ఱిల్ = శ్రీవేంకటాద్రిలో, నిన్ఱు = నిలచిఉండి, వాన్ = పరమపదంలో, ఇరున్దు = కూర్చుని ఉండి, నీళ్ = పెద్దదైన, కడల్ = పాలకడలిలో, కిడన్దు = పరుండి ఉండి, మణ్ = ఈ భూమిని, ఒన్ఱు =ఇంకొకసారి, శెన్ఱు = త్రివిక్రముడవై వ్యాపించి, ఒన్ఱు = ఇంకొకసారి, అతై = ఆ భూమిని, ఉణ్డు = మింగి, ఒన్ఱు = ఇంకొకసమయంలో, అతు = ఆ భూమిని, పన్నియాయ్ = వరాహరూపివై, ఇడన్దు= ఉద్ధరించి, నన్ఱు శెన్ఱ = చక్కగా గడిచిన, నాళ్ అవఱ్ఱుళ్= దినాలలో, నల్ ఉయిర్= సత్పురుషులను, పడైత్తు = సృష్టించి, అన్ఱు = అపుడు, అవర్క్కు = ఆ మానవులకు, తేవర్ = తమ తమ గుణాలకు తగిన రీతిలో ఆశ్రయించ దగిన దేవతలను, అమైత్తు= ఏర్పరచి, (ఈరీతులలో), అళిత్త = హితాన్ని చేసిన, ఆది దేవన్ అల్లైయే= పరమపురుషుడవు నీవే సుమా!

స్వామీ ! శ్రీవేంకటాద్రిపై నిలచి ఉండి, పరమపదంలో కూర్చుని ఉండి, విశాలమైన క్షీరాబ్ధిలో పరుండి ఉండి, సాటి లేని భూమిని కొలిచి, సాటి లేని ఆ భూమిని నీ ఉదరంలో పెట్టుకొని కాపాడి, వరాహమూర్తివై సాటి లేని ఆ భూమిని

గుచ్చిఎత్తి, చక్కగా గడచిన కాలంలో మంచి జీవులనే పైరును వేసి పెంచి, అపుడు ఆ జీవులు తమ తమ గుణాలకు తగినట్లుగా వారు ఆశ్రయించదగిన దేవతలను సృష్టించి (ఏర్పరచి)- ఈవిధంగా హితాన్ని చేసే పరమపురుషుడవు నీవేకదా !

అవతారిక : "శేర్ విడత్తై నాయినేన్ తెరిన్దిడైక్కు మాశొలే" అని ప్రార్థించిన ఈ ఆళ్వార్లకు, వీరున్న ఈ భూమిలోనే నేత్రగోచరుడై, విభవావతారాలలో గల సౌశీల్యం మొదలైన స్వభావానికి తగిన కల్యాణగుణాలు కోల్పోని రీతిలో పరత్వానికి, సౌలభ్యానికి అనుగుణమైన కల్యాణగుణాలను అన్నిటిని వ్యక్తం చేస్తూ శ్రీరంగంలోని దివ్యాలయంలో నిద్రించే తన గొప్ప వైభవాన్ని భగవానుడు దర్శింపజేయగా ఆళ్వార్లు దానిని దర్శించి ఆనందిస్తున్నారు- ఈ పాశురంలో.

కొణ్డై కొణ్ డ కోదై మీదు తేనులావు కూనికూన్,
ఉణ్డై కొణ్డరఙ్గవోట్టి యుళ్మగిళ్న్ద నాదనూర్,
నణ్డై యుణ్డు నారై పేర వాళైపాయ, నీలమే
అణ్డైకొణ్డు కెణ్డై మేయు మణ్డణిరరఙ్గమే. 49

కొణ్డై = జుట్టుముడిలో, కొణ్డ = అలంకరింపబడిన, కోదై మీతు = మాలికలో, తేన్ ఉలావు = తుమ్మెదలు పరిభ్రమించే, కూని =గూనియొక్క, కూన్ = నడుములోని గూనితనాన్ని (వంకరను), ఉణ్డై కొణ్డు= వింటిలో ఉండను పెట్టి ప్రయోగించి, అరఙ్గ వోట్టి = అదిమి, ఉళ్ మకిళ్న్ద = మనస్సులో ఆనందించిన, నాతన్ = భగవానునియొక్క, ఊర్ = దివ్యదేశం (ఏది ? అంటే), నారై = నీటికొంగలు, నణ్డై ఉణ్డు = ఎండ్రకాయలను తిని,పేర = కదులుతూ దగ్గరకు రాగా, వాళై = చేపలు, పాయ తుళ్ళి = పైకి ఎగురుతూ అటు ఇటు తుళ్ళిపడగా, కెణ్డై = బేడిసచేపలు, నలమ్ = నల్ల కలువపూలను, అణ్డై కొణ్డు = రక్షణగా గ్రహించి, మేయుమ్ = మేసే, అమ్ =అందమైన, తణ్ = చల్లని, నీర్ = నీటి సమృద్ధిని కల, అరఙ్గమ్ = శ్రీరంగం.

కేశపాశంలో అలంకరించుకొన్న పూమాలపై తుమ్మెదలు సంచరించే గూని నడుములో ఉండే గూనితనాన్ని వింటిలో బంతిని సంధించి ప్రయోగించి, ఆమె గూనితనం ఆమెలో అణగిపోయేటట్లు చేసి ఆనందించిన శ్రీరాముడు నివసించే దేశం శ్రీరంగం. అక్కడ ఎండ్రకాయలను తిని నీటికొంగలు సంచరించగా, వాటిని

చూచి బేడిసచేపలు తుళ్ళగా, నల్లకలువలను రక్షణగా చేసికొనిన చేపలు, ఆ బేడిస చేపలను భయం లేకుండా తినే అందమైన, చల్లని నీటి సమృద్ధిని కల శ్రీరంగం.

ఇక్కడ స్వాపదేశార్థం ఏమంటే- ఎండ్రకాయలు- సంసారులను లక్షిస్తాయి. ఇందువల్ల ఎండ్రకాయలను తినే నీటికొంగలు అహంకారాన్ని నిర్దేశిస్తాయి. సంసారులను అహంకారం బాధిస్తుంది. తమ ప్రయత్నంతో ఉజ్జీవించవచ్చునని ప్రయత్నించేవారిని **"వాళై"** - బేడిసచేపలు సూచిస్తాయి. అవి నీటికొంగలు కంటికి కన్పడకుండా ఉండేటట్లు వేటే చోటికి పోయే ప్రయత్నం- ఒకడు స్వప్రయత్నంతో తను తానే రక్షించుకొనే ప్రయత్నాన్ని సూచిస్తుంది. శఫరం, అహంకారం, స్వ ప్రయత్నం (కొంగలు, బేడిసచేపలు) భయానికి మూలం - అని భావిస్తుంది. ఇక్కడ ఈ శఫరం (ఒక విధమైన మత్స్యం) శరణాగతుడైన ప్రపన్నుని సూచిస్తుంది. నల్లకలువ నీలవర్ణాన్ని కల భగవానుని సూచిస్తుంది. బేడిసచేప చేసే పని నీలవర్ణుడైన భగవానుని రక్షణగా గ్రహించి, భయం తీర్చుకొని, స్వప్రయత్నంనుండి విరమించి, ఆనందించే ప్రపన్నుని సూచిస్తుంది. దీనివల్ల శరణాగతుడైన ప్రపన్నుని భయం తీరిన స్థితి, మిగిలినవారి భయపడే స్థితి ఈ పాశురంలో సూచింపబడ్డాయి- అని వ్యాఖ్యానవివరణం.

అవతారిక : ఆంతరశత్రువైన అహంకారాన్ని పోగొట్టే శ్రీరామావతారవైభవాన్ని, శత్రువులు సమీపంలో ఉన్నా భయం ఏమాత్రం లేకుండా ఉండగల్గిన గొప్ప ఆశ్రయమైన దివ్యదేశం శ్రీరంగంయొక్క గొప్పతనాన్నిగూర్చి గత పాశురంలో పలికారు. ఈ పాశురంలో బాహ్యవిరోధులను పోగొట్టగల్గిన శ్రీరామావతార మహిమను, అందటిచే ఆశ్రయిందగినదై ఉండే శ్రీరంగక్షేత్రంయొక్క గొప్పతనాన్ని తెలుపుతున్నారు.

వెణ్డిరై క్కరుఙ్గడల్ శివన్దు వేవ, మున్నొరునాళ్
తిణ్టిఱల్ శిలైక్కై వాళి విట్ట వీరర్ శేరుమూర్,
ఎణ్డిశైక్కణఙ్గళు మిరైత్తి యాడు తీర్త్త నీర్,
వణ్డిరత్త శోలైవేలి మన్నుశీరరఙ్గమే. 50

మున్ ఒరు నాళ్ = పూర్వం ఒకానొక సమయంలో, వెణ్ = తెల్లని, తిరై = అలలను కల, కరు కడల్ = నల్లని సముద్రం, శివన్దు వేవ = ఎట్టని రంగును పొందే రీతిలో మఱిగి సలసల కాగగా, తిణ్ తిఱల్ = మిక్కిలి బలిమిని కల, శిలై = శ్రీశార్ఙ్గమనే వింటినుండి, వాళి = బాణాలను, కై విట్ట = ప్రయోగించిన, వీరర్

మహోవీరుడైన శ్రీరాముడు, శేరుమ్ = పొందికగా ఉండి నివసించే, ఊర్ =దివ్యదేశం (ఏది? అంటే), ఎణ్ తిశై = ఎనిమిది దిక్కులలో ఉండే, కణజ్గళుమ్ = జనసమూహాలు అన్నీ, ఇఱైఞ్జి = నమస్కరించి, ఆడుమ్ = అవగాహించే, తీర్త్త నీర్ = పుణ్యతీర్థాలను కల్గినదై, వణ్డు = తుమ్మెదలు, ఇరైత్త = పాడుతున్న, శోలై = తోటలను, వేలి = పర్యంతసీమగా కల్గినదై, శీర్ మన్ను= అందం నిలకడగా కల్గినదైన, అరజ్గమ్ = శ్రీరంగమే.

పూర్వం, తెల్లగా ఉండే అలలను కల నల్లని సముద్రం. బాణాలనుండి వెలువడే బాణాగ్నిచేత వేగి కాలిపోయే రీతిలో మిక్కిలి బలిమిని కల శార్జ్గమనే వింటినుండి బాణాలను ప్రయోగించిన మహోవీరుడైన శ్రీరాముడు నివసించే దేశం- ఎనిమిది దిక్కులలో ఉండే జనసమూహాలు సేవించి స్నానం చేసే పరిశుద్ధమైన జలాన్ని కల్గినది, తుమ్మెదలు శబ్దించే తోటలను పర్యంతసీమలలో కల్గినది, అందం నిండుగా ఉన్నది అయిన శ్రీరంగం.

అవతారిక : సముద్రానికి కలత కల్గించి, దానిని తనకు కైంకర్యాన్ని చేసేటట్లు చేసిన వైనం గతపాశురంలో అనుసంధింపబడింది. దానికి పిమ్మట ఆ సముద్ర తీరాన్ని చేరి, రావణుని సంహరించిన వీరుడైన శ్రీరాముడు నిత్యవాసం చేసే చోటై, పదునాల్గు లోకాలు అణగి ఉండే బ్రహ్మాండాన్ని సృష్టించిన బ్రహ్మ-తన పదవిని పొందడంకోసం ఆశ్రయించిన దివ్యదేశం శ్రీరంగం- అని అంటున్నారు.

శరజ్గళై త్తురన్దు విల్ వళైత్తిలఙ్జై మన్నవన్,
శిరజ్గళ్ పత్తుఱుత్తుదిర్త్త శెల్వర్ మన్ను పొన్నిడమ్,
పరన్దు పొన్నిరన్దు నున్ది వన్దలైక్కుమ్ వార్ పునల్,
అరజ్గ మెన్బర్ నాన్ముగ త్తయన్ పణిన్ద కోయిలే. 51

విల్ =వింటిని, వళైత్తు = వంచి, శరజ్గళై = బాణాలను, తురన్దు = ప్రయోగించి, ఇలఙ్జై మన్నన్ = రావణుని, పత్తు శిరజ్గళ్ = పది తలలను, అఱుత్తు ఉతిర్త్త = ఖండించి కిందకు పడగొట్టిన, శెల్వర్ = శ్రీమంతుడు (శ్రీరాముడు), మన్ను = నిత్యవాసం చేసే, పొన్ ఇడమ్= దివ్యదేశం (ఏది? అంటే), నిరన్దు = మిక్కిలి, పరన్దు= విస్తరించి, పొన్= బంగారాన్ని, నున్ది వన్దు = కొట్టుకొనివచ్చి, అలైక్కుమ్= ప్రవహించే, వార్ పునల్ =కావేరినదిని కల్గినదై, నాన్ముకత్తు = చతుర్ముఖుడైన, అయన్ = బ్రహ్మ, పణిన్ద = ఆశ్రయించే చోటు అయిన, కోయిల్ = కోవెల అయిన, అరజ్గమ్= శ్రీరంగమే, (అని), ఎన్బర్ = విజ్ఞులంటారు.

వింటిని వంచి, బాణాలను ప్రయోగించి, లంకకు ప్రభువైన రావణుని పది తలలను ఖండించి కిందపడేటట్లు చేసిన వీరలక్ష్మిని కల శ్రీరాముడు నిత్యవాసం చేసే, అభిలషించదగిన చోటు శ్రీరంగం. అక్కడ బంగారాన్ని కొట్టుకొని వచ్చే కావేరీనది ప్రవహిస్తున్నది. చతుర్ముఖుడైన బ్రహ్మ సేవించే కోవెల శ్రీరంగం- అని జ్ఞానులు అంటారు.

అవతారిక : శ్రీరామావతారానికి వెనుకబడినవారికోసం శ్రీరంగం దివ్యాలయంలోకి వేంచేసి అనుగ్రహించిన రీతిని గత మూడు పాశురాలలో తెలిపారు. ఇక, ఈ పాశురంలోను, దీనికి తరువాత పాశురంలోను శ్రీకృష్ణావతారానికి వెనుక బడినవారికోసం ఇక్కడకు వచ్చి అనుగ్రహించిన తీరును అనుగ్రహిస్తున్నారు. గత పాశురానికి ఈ పాశురానికి మధ్య ఉండే సంబంధం ఏమి ? అని అంటే, గడచిన పాశురంలో పల్కినట్లే, ప్రాకృతలోకాలకు అన్నిటికి నాయకుడై, జ్ఞానంలో గొప్పవాడైన బ్రహ్మకు మాత్రమే పొందదగినదిగా కాకుండా, భగవానుని తప్ప వేఱు ప్రయోజనాన్ని ఆశించనివారై అతనిని తప్ప వేఱు ఉపాయాన్ని తెలియనివారికి అనుభావ్యమైన చోటుగా శ్రీరంగ దివ్యాలయం ఉన్నదని అంటున్నారు- ఈ పాశురంలో.

పొన్నై యున్ఱ మున్ఱల్యానై పోరెదిర్న్దు వన్దై,
ప్పన్ని యున్ఱుమున్ఱదన్ మరుప్పొశిత్త పాకనూర్,
శిన్నైయున్ఱు మున్ఱల్ మూజ్గిల్ మూన్ఱుతణ్డర్ ఒట్టినర్,
అన్ఱపత్తర్ శున్ని వాళుమన్డణీ రరజ్గమే. 52

పొన్నై ఉన్ఱ = పర్వతాలలో సంచరించి, మున్ఱల్ = బలిష్ఠమైన, యానై= కువలయాపీడం అనే ఏనుగు, పోర్ = యుద్ధాన్ని చేయడానికి, ఎతిర్న్దు వన్దతై = ఎదిర్చి రాగా, ఆ ఏనుగును, ఉన్ఱు = స్థిరంగా, పన్ని = పట్టుకొని, మన్ఱు = మఱియు, అతన్ = దానియొక్క, మరుప్పు = దంతాలను, ఒశిత్త = విఱిచివేసిన, పాకన్ = మావటివాని వంటి శ్రీకృష్ణుని, ఊర్ = దివ్యదేశం (ఏది? అంటే), శిఱు= చిన్న, ఎయిఱు = కణుపులను కల్గినదై, మున్ఱల్ = ముదిరిన, మూజ్గిల్ = వెదుళ్ళచేత చేయబడ్డ, మూన్ఱు తణ్డర్ = త్రిదండాన్ని కలవారైన సన్న్యాసులు (జీయర్ స్వాములు), ఒట్టినర్ = ఏకాంతులు, అన్ఱ పన్ఱర్ = విషయాంతరాలు మొదలైనవానిలో ఏ సంబంధం లేనివారు, శున్ని = చుట్టి, వాళుమ్ = నివసించే చోటు అయిన, అమ్ = అందమైన, తణ్ =చల్లని, నీర్ = నీటిని కల, అరజ్గమ్ = శ్రీరంగమే.

రాతిశిలలపై నిలచి ఉండే, మిక్కిలి బలాన్ని కల కువలయాపీడమనే ఏనుగు తనతో పోరాడడంకోసం ఎదురు రాగా, ఆ గజాన్ని దృఢంగా పట్టుకొని, దాని దంతాలను విరిచిన మావటివానివలె ఉండే శ్రీకృష్ణుడు నివసించే చోటు శ్రీరంగం. చిన్న దంతాలవంటి కణుపులను కల, ముదిరిన వెదుళ్ళచే చేయబడ్డ త్రిదండాన్ని కల్గిన సన్న్యాసులు (జీయర్ స్వాములు), ఏకాంతులు, విషయాంతరాలో సంగం లేనివారు, చేరి నివసించే చోటు అందమైన, చల్లని తీర్థాన్ని కల శ్రీరంగం.

అవతారిక : తన మనుమడైన అనిరుద్ధుని మనోరథానికి వ్యతిరేకంగా ప్రవర్తించినవాడు, బలాఢ్యుడు అయిన బాణాసురుడు మొదలైనవారిని నిరసించినట్లే, ఇపుడు భక్తుల మనోరథాలకు ఆటంకాలను పోగొట్టడంకోసం ఆశ్రీకృష్ణుడు ఎల్లప్పుడు నిత్యవాసం చేసే చోటు శ్రీరంగదివ్యాలయమేనని అంటున్నారు.

మోడి యోడిలచ్చెయాయ శాబ మెయ్‌ది ముక్కణాన్,
కూడు శేనై మక్కళోడు కొణ్డు మణ్డి నెఞ్ఞమత్తు
ఓడ, వాణనాయిరమ్ కరఙ్గళిత్త వాదిమాల్,
పీడు కోయిల్ కూడు నీరరఙ్గమెన్ఱు పేరదే. 53

మోడియోడు = కాళికాదేవి, ఇలచ్చెయాయ = సిగ్గును కల్గించే, శాపమ్ ఎయ్‌తి = శాపాన్ని పొందిన, ముక్కణాన్ = ముక్కంటి, మక్కళోడు = స్వజనంతో, కూడు = కలిసిన, శేనై = సేనను, కొణ్డు = పిలుచుకొనిపోయి, వెమ్ = భయంకరమైన, శమత్తు = యుద్ధరంగంలోనుండి, మణ్డి ఓడ = వేగంగా పారిపోగా, వాణన్ = బాణాసురుని, ఆయిరమ్ కరమ్ = వేయి బాహువులను, కళిత్త = ఖండించిన, ఆది మాల్ = పరమపురుషుని, పీడు = గొప్పతనం కల, కోయిల్ = కోవెల, నీర్ కూడు = కావేరీ నదితో కూడిన, అరఙ్గమ్ ఎన్ఱు = శ్రీరంగం అనే, పేరతు = తిరునామాన్ని కల్గినది.

సాధుజనులు చూడడానికికూడా సిగ్గుపడేటట్లుగా శాపాన్ని రుద్రుడు పొందాడు. త్రినేత్రుడైన ఆ శివుడు కాళికాదేవితో, తన పుత్రులతో కూడిన సేనను వెంటబెట్టుకొని యుద్ధంలో అతివేగంగా పరుగెత్తి పోయేటట్లుగా బాణాసురుని వేయి బాహువులను ఖండించిన జగత్కారణభూతుడైన శ్రీకృష్ణుని గొప్ప కోవెల శ్రీరంగం. గొప్ప వైభవాన్ని కల్గిన కోవెల. జలపౌష్కల్యాన్ని కల కావేరితో కూడినది శ్రీరంగం.

అవతారిక : సాత్త్వికులకు పొందడానికి సాధ్యం కాని రీతిలో రక్షణను (కోటలను) కల లంకను బాణాతో నాశనం చేసిన శ్రీరాముడు, ఆ అవతారంలో తనకు వెనుకబడిన వారు తనను అనుభవించడంకోసం అడ్డు అయిన స్వాతంత్ర్యం అనే కోటను బ్రద్దలుచేయడంకోసం, లంకలో రావణవధను చేసినపుడు కల్గిన శ్రమ తీరేటట్లు కావేరీనది తన చేతులతో పాదసంవాహనం చేయడంకోసం వచ్చి శయనించే చోటు శ్రీరంగం- అని అంటున్నారు- ఈ పాశురంలో. గడచిన రెండు పాశురాలలో భక్తులు తనను అనుభవించడంలోని బాహ్యశత్రువులను స్వామి నిరసించిన తీరు చెప్పబడింది. ఈ పాశురంలో, భక్తులు తనను అనుభవించేటపుడు 'ఈ అనుభవం నాకు ఆనందాన్ని కల్గిస్తుంది'' అని భావింపజేసే ఆంతరశత్రువు అయిన స్వాతంత్ర్యాన్ని, లంకలోని కోటలను ధ్వంసం చేసినట్లే, నాశనం చేస్తాడు శ్రీరంగనాథుడు- అని తెలుపబడుతున్నది. ద్వయంలో ఉత్తరఖండంలోని **"నారాయణాయ నమః"** అనే భాగంయొక్క అర్థం ఇక్కడ అనుసంధింపబడింది.

ఇలై త్తలై చ్చరన్దరన్దు ఇలఙ్గై కట్టళిత్తవన్,
మలైత్తలై ప్పిఱన్దిళిన్దు వన్దు నున్దు శన్దనమ్,
కులైత్తలై త్తిఱుత్తెఱిన్ద కుఙ్కుమక్కుళమ్బినోడు,
అలైత్తొళుగు కావిరి యరఙ్గమేయ వణ్ణలే. 54

ఇలై త్తలై = పత్రాల (ఆకుల) వంటి తలలను (అగ్రభాగాలను) కల, శరమ్= బాణాలను, తురన్దు = ప్రయోగించి, ఇలఙ్గై = లంకయొక్క, కట్టు = కోటలను, అళిత్తవన్ = నాశనం చేసిన శ్రీరాముడు, మలై త్తలై = సహ్యపర్వతంలో, పిఱన్దు = పుట్టి, ఇళిన్దు = అక్కడనుండి ప్రవహించి, వన్దు = వేగంగా ప్రవహించి వచ్చి, శన్దనమ్ = చందన వృక్షాలను, నున్దు = పేర్చి కొట్టుకొని వస్తున్నది, కులైత్తు = కుంకుమలతలను శిథిలం చేసి, అలైత్తు = వాటి అల్లల్లాడించి, ఇఱుత్తు = విఱిచి వేయగా, అపుడు, ఎఱిన్ద = ఆ తీగల నుండి వెలువడిన, కుంకుమమ్ = కుంకుమ ధూళివల్ల ఏర్పడిన, కుళమ్బినోడు = పంకంతో పాటు, అలైత్తు= అలలతో తాకుతూ, ఒళుకు = ప్రవహించే, కావిరి = కావేరిని కల, అరఙ్గమ్ = శ్రీరంగంలో, మేయ = వేంచేసి ఉండే, అణ్ణల్ = స్వామి, (**"ఇలఙ్గై కట్టళిత్తవన్ అరఙ్గమేయ వణ్ణల్"** అని తాత్పర్యం)

పత్రంవలె ఉండే అగ్రభాగాలను కల బాణాలను ప్రయోగించి లంకయొక్క రక్షణను నాశనం చేసినవాడు శ్రీరాముడు. ఆ స్వామి శ్రీరంగంలో వేంచేసి ఉన్నాడు.

అక్కడ కావేరీనది ప్రవహిస్తున్నది. ఆ కావేరీనది సహ్యామనే పర్వతంనుండి పుట్టి కిందకు ప్రవహిస్తూ, చందన వృక్షాలను కొట్టుకొని వస్తూ, కుంకుమలతలను కూలగొడుతూ ప్రవహిస్తున్నది. కుంకుమలతలను భగ్నం చేసి వచ్చేటపుడు వానినుండి వెలువడే ఎఱ్ఱని కుంకుమ పంకంతో కూడిన ఎఱ్ఱని అలలతో తాకుతూ వచ్చే కావేరి శ్రీరంగంలో ప్రవహిస్తున్నది.

అవతారిక : ఈవిధంగా భక్తుకోసం శ్రీరంగంలో పరుండి ఉన్న రీతిని దర్శింపజేసి, శ్రీభూమినీళానాయకుడవై ఉన్నా నాకు మఱువడానికి సాధ్యం కానట్లు నన్ను స్వీకరించావే! అని ఇందులో అంటున్నారు.

మన్నుమా మలర్‌క్ష్‌త్తి వైయమఱ్ఱై మైన్దనాయ్,
పిన్ను మాయర్ పిన్నైతోళ్ మణమ్ పుణర్న్దదన్టియుమ్,
ఉన్న పాద మెన్న శిన్నై మన్న వైత్తు నల్‌కినాయ్,
పొన్నిశూ‌ழ్‌రఙ్గ మేయ పుణ్డరీక నల్లైయే. 55

మా మలర్ = గొప్ప తామరపూవులో, మన్ను = నిలకడగా ఉండే, కిழ్‌త్తి = లక్ష్మీదేవికి, వైయమ్ మఱ్ఱై = భూదేవికి, మైన్దన్ ఆయ్ = వల్లభుడై, పిన్నుమ్ =ఇంకా, (తరువాత), ఆయర్ = గోపాలుడైన కుంభుని కుమార్తె, పిన్నై = నప్పిన్నైప్పిరాట్టి యొక్క, తోళ్ = బాహువులతో, మణమ్ పుణర్న్దు = సంశ్లేషాన్ని పొంది, ప్రకాశించేవాడవై, అతు అన్టియుమ్ = అంతకు మించి, ఉన్న పాతమ్ = నీ శ్రీచరణాలను, ఎన్న శిన్నై = నా మనస్సు లోపల, మన్న వైత్తు = పొందికగా నిలిపి, నల్‌కినాయ్ = అనుగ్రహించిన స్వామీ!, నీ=నీవు, పొన్ని శూ‌ழ్ = కావిరి చుట్టి ఉండే, అరఙ్గమ్ మేయ = శ్రీరంగంలో వేంచేసి ఉండే, పుణ్డరీకన్ అల్లైయే = తామరలవంటి దివ్యావయవాలను కల దేవుడవు కదా!

స్వామీ ! నీవు భక్తులను రక్షించడంకోసం శ్రీరంగంలో పరుండి ఉన్నావు. శ్రీదేవి, భూదేవి, నీళాదేవి- అనే దేవేరులకు నాయకుడవు, నీకు వారిపట్ల కల ప్రేమ తక్కువ అనే రీతిలో నన్ను అంగీకరించిన నీ ప్రేమ ఎంత ఆశ్చర్యకరం! ఎఱ్ఱని తామరపూవులో జన్మించిన లక్ష్మి, భూదేవి - అనే ఇద్దరికి వల్లభుడవు, అంతేకాక గోపకన్యకగా అవతరించిన నీళాదేవి బాహువులతో సంశ్లేషించావు. అంతేకాదు, నీ శ్రీచరణాలను నా హృదయంలోపల పొందిక ఉండేటట్లు పెట్టి అనుగ్రహించిన స్వామీ! నీవు కావేరీనదిచే పరివేష్ఠితమై శ్రీరంగంలో వేంచేసి ఉండే, తామరలవంటి అవయవాలను కల దేవుడవు కదా !

అవతారిక : ఈ పాశురంనుండి ఆఱు పాశురాలలో తిరుక్కుడన్తై దివ్యదేశంలోని స్వామి నిద్రించే రీతిని అనుభవిస్తున్నారు. ఈ మొదటి పాశురంతో- దాసులకు విరోధి అయిన రావణుని నశింపజేసిన శ్రీరామునకు తరువాతి కాలంలోనివారైన, తననే ప్రయోజనంగా కోరినవారైన భక్తులకు తనను పొందడంలో ఎదురయ్యే ఆటంకాలను పోగొట్టి, వారు చేసే ప్రదక్షిణనమస్కారాదుల రూపంలోని భక్తిసూచకాలైన కార్యాలను స్వీకరించడం కోసం తిరుక్కుడన్తైలో శయనించి ఉండే రీతిని అనుభవిస్తున్నారు.

ఇలఙ్గైమన్న నైన్దొడైన్దు పైన్దలై నిలత్తుక,
క్కలఙ్గ వన్టు శెన్టు కొన్టు వెన్టికొణ్ట వీరనే!,
విలఙ్గు నూలర్ వేదనావర్ నీదియాన కేళ్వియార్,
వలఞ్గొళ క్కుడన్తైయుళ్ క్కిడన్ద మాలు మల్లైయే. 56

అన్టు = ఆనాడు (పూర్వకాలంలో), ఇలఙ్గై మన్నన్ = రావణుని, ఐన్దొడు ఐన్దు = పది, పై తలై = బలిష్ఠమైన శిరస్సులు, నిలత్తు = భూమిపై, ఉక = పడిపోయేటట్లు, కలఙ్గ = (ఆ రాక్షసుడు భయపడి) కలత చెందేటట్లు, శెన్టు = లంకలో ప్రవేశించి, కొన్టు = (అతని బంధువులతో పాటుగా అతనిని) వధించి, వెన్టి కొణ్ట =విజయాన్ని పొందిన, వీరనే = మహావీరుడా!, విలఙ్గు నూలర్ = శరీరంలో యజ్ఞోపవీతాన్ని కలవారు, వేతమ్ నావర్ =వేదాలను నాలుక చివరలో కలవారు, నీతియాన కేళ్వియార్ = గొప్ప ఆచార్యుల దగ్గర సారమైన అర్థాలను విని తెలిసికొన్నవారు అయిన వైదికులు, వలమ్ కొళ = కైంకర్యాలు చేసేటట్లుగా, కుడన్తై యుళ్ = కుంభఘోణక్షేత్రంలో (తిరుక్కుడన్తైలో), కిడన్ద = నిద్రించే, మాలు మల్లైయే= సర్వేశ్వరుడవు నీవేకదా!

పూర్వం ఒకానొక సమయంలో లంకకు ప్రభువైన రావణుని పది బలిష్ఠాలైన శిరస్సులను భూమిపై దొర్లిపడేటట్లుగా, ఆ రాక్షసుడు భీతిల్లి కలత చెందేటట్లుగా అతడు ఉండే చోటికి పోయి అతనిని నశింపజేసి, విజయాన్ని పొందిన వీరా ! దేహంపై ప్రకాశించే యజ్ఞోపవీతాన్ని కలవారు, వేదాలను జిహ్వాగ్రంలో కలవారు, సదాచార్యుని సన్నిధిలో సారార్థాలను ఆలకించి తెలిసికొన్నవారు అయిన వైదికులు సేవించేటట్లుగా కుంభఘోణక్షేత్రంలో వేంచేసి ఉండే స్వామివి నీవేకదా!

అవతారిక : తనను పొందడంలో (చేరడంలో) ఎదురయ్యే ఆటంకాలను పోగొట్టి భక్తులనుండి వారు చేసే కైంకర్యాలను పరిగ్రహిస్తాడు స్వామి- అని అన్నారు-

గడచిన పాశురంలో. అంతటితో నిలువకుండా, ఏనాడూ స్వామిని విశ్లేషించని లక్ష్మీదేవియొక్క భగవదనుభవానికి అవరోధంగా నిలిచిన రావణుని నశింపజేసినట్లే అవతారాలకు వెనుకబడినవారు తనను చేరడంలో అడ్డుగా ఉండేవారిని నిరసించడం కోసం తిరుక్కుడన్దైను చేరి స్వామి నిద్రిస్తున్న రీతిని ఇందులో అనుభవిస్తున్నారు.

శఙ్ఖ తఙ్ఖ మున్గైనఙ్ఖై కొఙ్ఖై తఙ్ఖలుర్ర్రవన్,
అఙ్గమఙ్గ అన్ఱు శెన్ఱడర్ త్తెఱిన్ద ఆళ్ఴియాన్,
కొఙ్ఖు తఙ్ఖు వార్కుళల్ మడన్దైమాల్ కుడైన్ద నీర్,
పొఙ్ఖుతణ్ కుడన్దైయుళ్ కిడన్ద పుణ్డరీకనే! 57

శఙ్ఖ తఙ్ఖ = (నిత్యసంశ్లేషంచేత) శంఖంతో చేయబడ్డ వలయాలను (గాజులను) పొందికగా కల్గిన, మున్ కై = ముంజేతులను కల, నఙ్ఖై = ప్పిరాట్టియొక్క, కొఙ్ఖై = స్తనతటంలో, తఙ్ఖల్ ఉర్ర్రవన్ = విహారాన్ని అభిలషించిన పాపి అయిన రావణుని, అఙ్గమ్ = శరీరం, మఙ్గ = నశించేటట్లు, అడర్త్తు = ఎదిరించి, అన్ఱు = అపుడు, ఎఱిన్ద = (అతని తలలను) ఖండించిన, ఆళ్ఴియాన్= సముద్రంవలె శ్రమహరం అయిన తిరుమేనిని కల శ్రీరాముడు, కొఙ్ఖు తఙ్ఖు = పరిమళం నిత్యంగా కల్గిన, నీర్ = పొడుగైన, కుళల్ = అవగాహించిన, వీర్ = తీర్థం, పొఙ్ఖు = వృద్ధి చెందే (పొందే), తణ్ =చల్లని, కుడన్దైయుళ్ = తిరుక్కుడన్దై దివ్యదేశంలో, కిడన్ద = శయనించి ఉండే, పుండరీకన్ = సుందరాంగుడు.

చేతి వలయాలతో అలంకరింపబడ్డ శ్రీహస్తాలను కల్గిన లక్ష్మీదేవియొక్క స్తనతటంలో సంశ్లేషించాలని ఆశ పడిన నీచుడైన రావణుని శరీరం నశించేటట్లు అపుడు ఒకానొకనాడు అతడున్న చోటికి పోయి పోరు సల్పి, అతని శిరస్సును ఖండించినవాడు శ్రీరాముడు. అతడు సువాసనిండుగా కల, దీర్ఘమైన కేశాలను కల స్త్రీలు లోపల ప్రవేశించి స్నానం చేసిన తీర్థం పొంగడంవల్ల చల్లగా ఉండే తిరుక్కుడన్దై క్షేత్రంలో నిదురించే తామరలవంటి అంగాలను కల అతృప్తామృత స్వరూపుడు.

అవతారిక : భక్తుకోసం యమళార్జునాలని చెప్పబడే మద్దిచెట్ల జంటరూపంలో నిలచి ఉండే అసురులు మొదలైన విరోధులను నిరసించిన నీవు ఆ కాలానికి వెనుకబడిన వారికి సహాయపడడంకోసం భక్తుల పట్లగల గొప్ప ఆశ్రితవ్యామోహంవల్ల తిరుక్కుడన్దైలోకి వచ్చి వేంచేసి ఉన్నావు- అని అంటున్నారు.

మరఙ్గెడ నడన్దడర్త్తు మత్తయానై మత్తగత్తు,
ఉరఙ్గెడ ప్పుడైత్తోర్ కొమ్బుశిత్తుకన్ద పుత్తమా!,
తురఙ్గమ్ వాయ్ పిళన్ద మణ్డళన్ద పాద!, వేదియర్
వరఙ్గొళ క్కుడన్దైయుళ్ కిడన్ద మాలు మల్లైయే. 58

మరమ్ = యమళార్జునాలనే మద్దిచెట్ల జంట, కెడ= నశించేటట్లు, నడన్దు = నడిచి, మత్త యానై = (కువలయాపీడమనే) మదించిన ఏనుగును, అడర్త్తు = మదాన్ని అణచి, మత్తకత్తు = ఆ ఏనుగు కుంభస్థలంపై, ఉరమ్ కెడ = దాని బలం నశించేటట్లుగా, పుడైత్తు = ప్రహరించి, ఓర్ కొమ్బు = దాని గొప్ప దంతాలను, ఒశిత్త = విఱిచివేసిన, ఉత్తమా = సర్వోత్కృష్టుడా!, తురఙ్గమ్ = గుఱ్ఱం రూపాన్ని ధరించిన కేశి అనే అసురుని, వాయ్ = నోటిని, పిళన్దు = బద్దలుచేసి, (అతనిని సంహరించిన స్వామీ!), మణ్ =లోకాలను, అళన్ద = కొలిచిన, పాద = శ్రీచరణాలను కలవాడా!, వేదియర్ = వైదికులు, వరమ్ = తమ వరాలను (కోరికలను), కొళ = పొందేటట్లుగా, కుడన్దైయుళ్ కిడన్ద మాలుమ్ అల్లైయే = తిరుక్కుడన్దైలో పరుండిన ఆశ్రితవ్యాముగ్ధుడవు కదా!

మద్దిచెట్ల జంట విరిగి పడేటట్లుగా దోగాడుతూ, మదజలాన్ని కల్గిన కువలయాపీడమనే గజాన్ని అణచి, దాని మస్తకంలో బలం నశించేటట్లుగా కొట్టి, సాటి లేని దాని దంతాలను విఱిచి ఆనందించిన పరమపురుషా ! అశ్వరూపాన్ని ధరించి వచ్చిన కేశి అనే అసురుని నోటిని చీల్చి, అతనిని నశింపజేసిన స్వామీ ! లోకాలను కొలిచిన శ్రీచరణాలను కలవాడా ! వేదవిదులు నీదగ్గర వరాలను పొందేటట్లుగా తిరుక్కుడన్దై దివ్యక్షేత్రంలో శయనించి ఉండే ఆశ్రితవ్యాముగ్ధుడవు నీవు కదా !

అవతారిక : ద్వాపరయుగంలో అవతరించిననాటినుండి భక్తుల విరోధులను నిరసించిన గొప్ప బలాన్ని కలవాడవై, గుణాలతో భక్తులను వశం చేసికోవడంకోసం అవతరించిన శ్రీకృష్ణుడు కలియుగంలో ఉన్నవారి కొఱత తీరేటట్లు అన్ని రీతులలోను నిండైన తిరుక్కుడన్దై దివ్యదేశంలో నిద్రించే రీతిని అనుభవిస్తున్నారు.

శాలివేలి తణ్వయల్ తడమ్ కిడఙ్గు పూమ్బొళిల్,
కోల మాడ నీడు తణ్ కుడన్దై మేయ కోవలా!,

కాలనేమి వక్కిరన్ కరన్ మురన్ శిరమువై,
కాలనోడు కూడ విఱ్ఱునిత్త విల్లై వీరనే! 59

శాలి = ఎట్టని ధాన్యపుపంటను, వేలి = పర్యంతసీమలలో కల్గిన, తణ్ = చల్లని, వయల్ = చేలు, తడమ్ = విశాలమైన, కిడఙ్గు = అగడ్తలు, పూ = పూచిన, పొழில్ = తోటలు, కోలమ్ = అందంగా, నీడు = ఉన్నతంగా ఉండే, మాడమ్ = హర్మ్యాలు - అనే వీటిని కల్గినదై, తణ్ = చల్లని, కుడన్దై = మేయ = ఆదరించి వేంచేసి ఉండే! కోవలా = గోపాలా! కాలనేమి = కాలనేమి, వక్కరన్ = దంతవక్త్రుడు, కరన్ = క్రూరుడైన, మురన్ = మురుడు - అనే వీరి, శిరమువై = శిరస్సులను, కాలనొడు = యమలోకానికిపోయి, కూడ = చేరేటట్లు, విల్లై = వింటిని, కునిత్త = వంచిన, విల్ కై = అందమైన వింటిని ధరించిన శ్రీహస్తాన్ని కల, వీరనే = అద్వితీయుడవైన వీరా!, (అని ఆழ్వార్లు స్తుతిస్తున్నారు)

ఎట్టని ధాన్యాల పైరును పర్యంత సీమలలో కల చల్లని సస్యక్షేత్రాలు, వాటి లోపల వ్యాపించి ఉండే అగడ్తలు, నిండుగా పూచిన తోటలు, అందమైన, ఎత్తైన హర్మ్యాలు- అనే వీటిని కల్గిన, చల్లని తిరుక్కుడన్దైలో వేంచేసి ఉండేవాడు శ్రీకృష్ణుడు. అతడు కాలనేమి, దంతవక్త్రుడు, మురుడు- అనే వీరి శిరస్సులు యమలోకానికిపోయి చేరేటట్లుగా వింటిని వంచిన అందమైన శ్రీహస్తాన్ని కల అద్వితీయవీరుడు.

అవతారిక : ఈలోకంలో ఉండే అర్చాస్థలాలు, చేతనులు నన్ను ఆశ్రయించడం కోసంగా ఏర్పడినవి. వారు నన్ను అనుభవించడంకోసం ఉన్నది పరమపదమే- అని భావించ కుండా, **"నిలైయార నిన్ఱాన్"** (పెరియ-తిరు-6-9-8) అనే రీతిలో తాను నిలచి ఉన్న సన్నివేశంలోని అందంలో అభినివేశాన్ని పొందేవారికి తిరుమలలో నిలచి కటాక్షించి, **"కిడన్దదోర్ కిడక్కై,"** (తిరుమాలై-23) అనే రీతిలో శయనించే సొబగులో అభినివేశాన్ని పొందేవారికి తిరుక్కుడన్దైలో శయనించి - ఆ అందాన్ని ప్రదర్శించి కటాక్షించి, ఈ విధంగా నీ అందాన్ని ఇక్కడే తన భక్తులు అనుభవించేటట్లుగా చేయడంలో నీ భక్తులపట్ల నీకుగల అమిత వ్యామోహమేకదా కారణం- అని అంటున్నారు.

శెழுఙ్గొழு మ్బెరుమ్ పని పొழிన్దిడ, ఉయర్న్ద వేయ్
విழுన్దులర్ న్దెழுన్ద విణ్బుడైక్కుమ్ వేఙ్గడత్తుళ్ నిన్ఱ,

ఎழுన్దిరున్ద తేన్ పొరున్ద పూమ్బొழிల్ తழைక్కొழுమ్,
శెழுన్దడమ్ కుడన్దైయుట్కిడన్ద మాలు మల్లైయే. 60

శెழுమ్ కొழுమ్ = నిరంతరం ధారలుగా స్రవించే, పెరుమ్ పని = దట్టమైన పొగమంచు, పొழிన్దిడ = కురిసినపుడు, ఉయర్న్ద = అంతకు ముందు పైకి ఉన్నతంగా లేచిన, వేయ్ = వెదుళ్ళు, విழுన్దు = (ఆ మంచు బరువువల్ల) భూమిపై వాలి, ఉలర్న్దు = (తరువాత ఆ మంచు సూర్యకిరణాలవల్ల) ఆవిరియైన తర్వాత, ఎழுన్దు = (ఆ వెదుళ్ళు) పైకి లేచి, విణ్ = స్వర్గలోకాన్ని, పుడైక్కుమ్ = తాకే రీతిలోని ఔన్నత్యాన్ని కల, వేఙ్గడత్తుళ్ = వేంకటాద్రిలో, నిన్ఱు = నిలచి ఉండి, తేన్ = తుమ్మెదలు, ఎழுన్దు = పైకి లేచి ముసరడం, ఇరున్దు = కింద వాలి ఉండడం- అనే దశలతో, పొరున్దు = పొందికగా ఉండే, పూ = పూలతో నిండిన, పొழிల్= తోటలను, తழை కొழுమ్ = విస్తరించి, ఉన్నతంగా కల్గినదై, శెழுమ్ = నిబిడమైన, తడమ్ = తటాకాలతో కూడిన, కుడన్దైయుళ్ = తిరుక్కుడన్దైలో, కిడన్ద = పరుండి ఉండే, మాల్ అల్లైయే = స్వామివి నీవేకదా!

మిక్కిలి దట్టమైన పొగమంచు కురవగా, ఉన్నతంగా ఉండే వెదుళ్ళు ఆ మంచు తడివల్ల ఏర్పడిన బరువుతో భూమిపై వాలి, తరువాత సూర్యకిరణాలతో ఆ మంచు ఎండి పోగానే పైకి లేచి ఆకాశాన్ని తాకే తిరుమలలో నిలచి ఉండి, తుమ్మెదలు ఉన్నతంగా పైకి లేచి, తిరిగి కిందకు వచ్చి వాలే, విస్తరించిన దట్టంగా ఉండే పూచిన తోటలను కల తిరుక్కుడన్దైలో నిదురించే తండ్రివి నీవేకదా!

అవతారిక : గడచిన పాశురంలో పల్కిన రీతిలో భోగస్థానం అయిన తిరుక్కుడన్దైలో శయనించి ఉండే ఆరావముదాழ్వార్ (ఆ దివ్యదేశంలోని అర్చామూర్తి తిరునామం) శ్రీచరణాలలో తాము అనుభవించడం ఆరంభించినపుడు (సేవచేయడం ఆరంభించి నపుడు) ఆ మూర్తి నోఱు తెఱచి మాటలాడడం కాని, తమను ఆలింగనం చేసికోవడం కాని చేయకుండా ఒకే రీతిలో పరుండి ఉండడాన్ని గమనించి, "అత్యంతం మృదులమైన ఈ తిరుమేనితో చాలా శ్రమను కల్గించేవి అయిన లోకాలను కొలువడం మొదలైన కార్యాలను చేసినందువల్ల ఆ శ్రమతీరడం కోసం పరుండి ఉన్నావా! ఏమి?" అని తమ అభినివేశాతిశయంవల్ల సందేహాన్ని పొంది, "నా భయం తీరేటట్లు ఈవిధంగా పరుండి ఉండే కారణాన్ని తెలియజేయాలి" అని ఈ పాశురంలో అంటున్నారు వీరి విషయంలో తిరువెఃకాలో అర్చామూర్తి

రూపంగా వేంచేసి ఉండే స్వామి వీరు చెప్పిన రీతిలో చేసినందువల్ల, ఈ స్వామి అర్చావతారంగా ఉన్నా తాము ప్రశ్నించిన ప్రశ్నలకు లేచి బదులిస్తాడు- అనే భావనతో **"ఎழுన్దిరున్దు పేశు"** అని అంటున్నారు కాబోలు.

నడన్ద కాల్గళ్ నొన్దవో ! నడుఙ్ఞాల మేనమాయ్,
ఇడన్ద మెయ్ కులుఙ్గవో ! విలఙ్ఞు మాల్ వరైచ్చురమ్,
కడన్ద కాల్ పరన్ద కావిరి క్కరై క్కుడన్దైయుళ్,
కిడన్దవాఱు ఎழுన్దిరున్దు పేశు వాழ్ది కేశనే! 61

విలఙ్ఞు = నీరు ప్రవహించకుండా ఉండేటట్లు అడ్డుగా ఉండే, మాల్ = మిక్కిలిగా వ్యాపించిన, వరై = పర్వతాలను, శురమ్ = ఎడారిప్రాంతం మొదలైన దుర్గమాలైన మార్గాలను, కడన్ద = వేగంగా దాటి వచ్చే, పరన్ద = విస్తారమైన, కాల్= కాలువలను కల, కావిరి = కావేరీనదియొక్క, కరై = తీరంపై గల, కుడన్దైయుళ్ = తిరుక్కుడన్దై దివ్యదేశంలో, కిడన్ద వాఱు = నిద్రించే రీతి, నడన్ద = లోకాలను కొలిచినపుడు, (వనంలో సంచరించినపుడు) కాల్కళ్ = శ్రీచరణాలు, నొన్దవో = శ్రమపడినందువల్లనా? (లోకాలను కొలిచిన శ్రమ తీరడంకోసమా? అరణ్యవాస సమయంలో కల్గిన శ్రమతీరడంకోసమా?), ఞాలమ్ = భూదేవి, నడుఙ్ఞ = పాతాళంలో రూపు మాసిపోయి, నన్ను ఉద్ధరించేవారు ఎవరూ లేరే! అని) జంకిన కాలంలో, ఏనమ్ ఆయ్ = మహావరాహమై, ఇడన్ద = ఆ భూమిని అండభిత్తినుండి విడిపించి, ఉద్ధరించినపుడు, మెయ్ = తిరుమేని, కులుఙ్గవో = శ్రమపడినందు వల్లనా? (వరాహమై లోకాలను కొలిచిన శ్రమ తీరడం కోసమా?), కేశనే = ఓ కేశవా!, ఎழுన్దిరున్దు = (ఏ శ్రమ తీరడం కోసం శయనించావు - అనే విషయాన్ని) లేచి, పేశు = పల్కు, వాழ్ది = ఈ శయనసౌందర్యం నీకు నిత్యమంగళంగా ఉండాలి.

లోకాలను కొలిచిన (లేక, అరణ్యంలో సంచరించిన) నీ శ్రీచరణాలు అలసి పోవడంవల్లనా ! లేక, భూదేవి రక్షకుని చూడలేక భీతిల్లినపుడు మహావరాహమూర్తివై ఆమెను అండభిత్తినుండి విడదీసి ఉద్ధరించినపుడు నీ తిరుమేనికి కల్గిన శ్రమవల్లనా! నీరు ప్రవహించడానికి సాధ్యం కానట్లు అడ్డుగా ఉండే గొప్ప గొప్ప పర్వతాలు, ఎడారి ప్రాంతాలు మొదలైన దుర్గమప్రాంతాలను వేగంగా దాటివచ్చే కావేరీనది యొక్క తీరంలో ఉండే తిరుక్కుడన్దైలో నీవు శయనించి ఉండే కారణాన్ని లేచి చెప్పాలి. కేశవా ! నీకు (నీ శయనసౌందర్యానికి) మంగళం కలగాలి.

అవతారిక : తిరుక్కుడన్దైలో పరుండి ఉండడానికి గల కారణాన్ని నిర్ణయించలేక, "అలసటవలననా! ఏమి!" అని పల్కిన ఈ ఆళ్వార్లకు హిరణ్యకశిపుని నశింపజేసిన వీర్యగుణంతో తిరుక్కుఱుఙ్గుడిలో నిలచిన సన్నివేశంలో వేంచేసి ఉండే రీతిని దర్శింపజేయగా, దానిని చూచి సమాశ్వాసాన్ని పొంది, నమ్బి (అచటి అర్చామూర్తి), సౌకుమార్యాన్ని అనుసంధించి, "మొఱటువాడైన హిరణ్యకశిపుని నశింపజేశావు- అని పూర్వులు పల్కడం ఇంత సుకుమారుడవైన నిన్నేనా!" అని ఆశ్చర్యపోతున్నారు.

కరణ్డ మాడు పొయ్గైయుళ్ కరుమ్ పనై పెరుమ్ పழమ్,
పురణ్డు వీழ వాళై పాయ్ కుఱుఙ్గుడి నెడుమ్తకాయ్!,
తిరణ్డ తోళిరణియన్ శినఙ్గొళాగ మొయ్దైయుమ్,
ఇరణ్డు కూఱు శెయ్దుగన్ద శిఙ్గ మెన్బదున్నైయే! 62

కరణ్డమ్ = నీటికాకులు, ఆడు = సంచరించే, పొయ్కై యుళ్ = చెఱువులలో, కరు = నల్లని, పెరు =పెద్ద, పనై పழమ్ = తాటిపళ్ళు, పురణ్డు వీழ = పడిదొర్లగా, (వాటిని చూచి నీటికాకులుగా భ్రమించి భయపడిన), వాళై = చేపలు, పాయ్ = తుళ్ళి, వేగంగా చలించి మెఱిసే, కుఱుఙ్గుడి = తిరుక్కుఱుఙ్గుడిలో వేంచేసి ఉండే, నెడుమ్ తకాయ్ = మహానుభావా!, తిరణ్డ తోళ్ = దృఢమైన బాహువులను కలవాడైన, ఇరణియన్ = హిరణ్యకశిపుని, శినమ్ కొళ్ = మాత్సర్యం ప్రకాశించే, ఒన్ఱు = కాఠిన్యంలో సాటి లేని, అకత్తై = శరీరాన్ని, ఇరణ్డు కూఱు శెయ్తు = రెండు ఖండాలుగా చీల్చి, ఉకన్ద = ఆనందించిన, శిఙ్గమ్ ఎన్బతు = నరసింహమూర్తి అని అనడం, నిన్నైయో = నిన్నేనా!, (సుకుమారుడవైన నిన్ను మొఱటువాడైన సింహమని అనడం తగునా?)

నీటి కాకులు సంచరించే నీటి మడుగులలో నల్లని పెద్ద తాటిపళ్ళు నీటిలో పడి దొర్లగా, బేడిసచేపలు ఆ తాటి పండ్లను నీటికాకులుగా భ్రమించి పరుగెత్తి వేగంగా సంచరించే తిరుక్కుఱుఙ్గుడిలో వేంచేసి ఉండే మహానుభావా ! బలిసిన భుజాలను కల హిరణ్యకశిపుని మాత్సర్యాన్ని వ్యక్తం చేసే సాటి లేని గొప్ప శరీరాన్ని రెండు భాగాలుగా చేసి ఆనందించిన నరసింహమూర్తివి - అని అనడం నిన్నేనా! సుకుమారుడవైన నిన్ను మొఱటు అయిన సింహమని అనడం తగునా?

అవతారిక : "నీవు నీ తిరుమేని సౌకుమార్యాన్ని గమనించకుండా శ్రీప్రహ్లాదునిపట్ల గల వాత్సల్యంతో ప్రేరితుడవై హిరణ్యకశిపుని వధించడాన్నికూడా

ఒక విధంగా అంగీకరించవచ్చు. నిన్ను అభిమానించని సంసారుల అభిమతసిద్ధికోసం నీ సౌకుమార్యాన్ని గమనించకుండా కోవెలలో నిలచిన సన్నివేశం, కూర్చున్న సన్నివేశం మొదలైనవానిని దర్శింపజేసి వేంచేసి ఉండడం చాలా ఆశ్చర్యాన్ని కల్గించే స్వభావం సుమా!" అని అంటున్నారు.

నట్టిరున్ద యోగనీది నణ్ణువార్కళ్ శిన్తైయుళ్,
శెన్ఱిరున్ద తీవినైగళ్ తీర్త్త దేవదేవనే !,
కున్ఱిరున్ద మాడనీడు పాడగత్తు మూరగత్తుమ్,
నిన్ఱిరున్ద వెంకణై క్కిడన్ద తెన్న నీర్మైయే! **63**

నట్ట ఇరున్ద = (యోగాభ్యాసానికి తగిన ఆసనంలో) క్రమానుసారంగా చక్కగా కూర్చుని, యోగమ్ నీతి = యోగమనే ఉపాయాన్ని, నణ్ణువార్కళ్ = సాధించే యోగులయొక్క, శిన్తైయుళ్ = హృదయాలలో, శెన్ఱ ఇరున్ద = ప్రవేశించి ఉండి, తీ వినైకళ్ = వారి దుష్కర్మలను, తీర్త్త = తీర్చిన (పోగొట్టిన), దేవదేవనే = దేవాధిదేవా!, కున్ఱ ఇరున్ద = పర్వతాలను తీసికొని వచ్చి చేర్చి పెట్టినట్లున్న, నీడు= ఎత్తైన, మాడమ్ = హర్మ్యాలను కల, పాడకత్తుమ్ = తిరుప్పాడకమ్ అనే దివ్యదేశం లోను, ఊరకత్తుమ్ =తిరువూరకమ్ అనే దివ్యదేశంలోను, వెంకణై = తిరువెంకణై అనే దివ్యదేశంలోను, ఇరున్ద = (క్రమంగా) కూర్చుని ఉండే సన్నివేశంగాను, నిన్ఱ= నిలచి ఉండే సన్నివేశంలో, కిడన్దతు = శయనసన్నివేశంలో, వేంచేసి ఉండడం, ఎన్న నీర్మై = ఏమి సౌహార్దం! ఆహా!

యోగాభ్యాసానికి తగిన ఆసనంలో క్రమానుసారం స్థిరంగా ఉండి, ధ్యానయోగమనే ఉపాయంతో నిన్ను పొందాలి- అని ప్రయత్నించేవారి మనస్సును చేరి, అనాదిగా విషయాంతరాలతో ఇది దూషితం అని ఏమీ గర్హించకుండా అక్కడ వేంచేసి ఉండి, వారి క్రూరపాపాలను పోగొట్టే దేవాధిదేవా ! పర్వతాలవలె ఉన్నతంగా ఉన్న భవనాలను కల్గిన, విశాలమైన తిరుప్పాడకమ్‌లోను, ఆవిధంగా ఉండే ఊరకమ్‌లోను నీవు కూర్చుని, నిలచి ఉండి, తిరువెంకాలో శయనించి ఉండడం ఏమి నీ సౌలభ్యం!

అవతారిక : గడచిన పాశురంలో అనుభవించిన సౌలభ్యాన్ని కల్గిన భగవానుడు నాకు తనపట్ల రుచిని కల్గించడంకోసం **"తిరువూరకమ్"** మొదలైన

దివ్యతిరుపతులలో నివాసాన్ని ఏర్పరచుకొని, నాకు అభినివేశం కల్గిన తరువాత నా మనస్సులో ప్రవేశించి, నాపట్ల ఉండే గొప్పప్రేమతో నిలచి ఉండడం, కూర్చోవడం మొదలైన అన్ని వ్యాపారా లను చేస్తూ ఉన్నందువల్ల, ముందు (గడచిన)పాశురంలో ప్రస్తావించిన సౌలభ్యం నా విషయంలో ఫలించింది అయినది- అని అంటున్నారు.

నిన్ఱతెన్నై యూరకత్తు ఇరున్దతెన్నై పాడకత్తు,
అతన్ట వెంకణై క్కిడన్దతు ఇన్నిలాద మున్నెలామ్,
అన్ట నాన్ పిఱన్దిలేన్ పిఱన్దపిన్ మఱన్దిలేన్,
నిన్ఱదు మిరున్దదుమ్ కిడన్దదు మెన్నెఞ్ఞళే. **64**

ఎన్నై = నిరుపాధికుడైన తండ్రి అయిన (స్వామి అయిన) భగవానుడు, ఊరకత్తు = తిరువూరకమ్ అనే దివ్యతిరుపతిలో, నిన్ఱతు = నిలచి ఉండడం, పాడకత్తు = తిరుప్పాడకమ్ అనే దివ్యతిరుపతిలో, ఇరున్దతు = వేంచేసి (కూర్చుని ఉండడం), వెంకణై = తిరువెంకా అనే దివ్యతిరుపతిలో, కిడన్దతు = పరుండి ఉండడం, ఎపుడు? అని అంటే, ఎన్ ఇలాత = నేను జన్మించని, మున్ ఎలామ్ = పూర్వకాలంలోనే, అన్ట = అపుడు, నాన్ = నేను, పిఱన్దిలేన్ = జ్ఞానజన్మను పొందలేదు, పిఱన్ద పిన్ = అది పొందిన తరువాత (జ్ఞానం కల్గిన తరువాత) మఱన్దిలేన్ = మఱువ లేదు (అందువల్ల), నిన్ఱతుమ్ = అతడు తిరువూరకమ్‌లో కూర్చుని ఉండడం, కిడన్దతుమ్ = తిరువెంకాలో పరుండి ఉండడం - అనే వ్యాపారాలు అన్నీ, ఎన్ నెఞ్ఞళే = నా మనస్సులోనే చేస్తున్నాడు సుమా!

నేను జన్మించడానికి ముందు భగవానుడు తిరువూరకమ్ అనే దివ్యదేశంలో, తిరుప్పాడకమ్‌లో కూర్చుని, తిరువెంకాలో శయనించి ఉన్నాడు. అపుడు నాకు జ్ఞానం కలుగలేదు. నాకు జ్ఞానం కల్గిన తరువాత ఇక మఱువలేదు. అందువల్ల భగవానుడు **"ఊరకమ్, పాడకమ్"** మొదలైన దివ్యదేశాలలో చేసే లీలలను అన్నిటిని నా మనస్సులోనే చేస్తున్నాడు.

"పూర్వాచార్యర్కళ్ ఇదిల్ అర్థమ్ అఱివదఱ్కు మున్బు తఙ్గళై పిఱన్దార్కళాక నినైత్తిరార్కళ్. ఇదిల్ అర్థజ్ఞానమ్ పిఱన్ద పిన్బు, పిఱన్దపిన్ మఱన్దిలేన్- ఎన్గిఱపడియే అత్తై యొழிయ వేఱొన్ఱాల్ కాలక్షేపమ్ పణ్ణి యఱియార్కళ్" అనే ముముక్షుప్పడి సూత్రం స్మరణీయం.

అవతారిక : తమ విషయంలో సర్వేశ్వరుడు చేసిన ఉపకృతి తమ మనస్సునుండి తొలగి పోయినందువల్ల ఇంకా ఇంకా అందులోనే అభినివేశాన్ని

పొంది "తిరుమలలో నిలచి ఉండడం, పరమపదంలో కూర్చుని ఉండడం, పాలకడలిలో శయనించి ఉండడం నాకు తన శ్రీపాదాలలో రుచి (అభినివేశం) కల్గని కాలంలోనే కదా! ఇపుడు ఆ వ్యాపారాలను అన్నిటిని నా మనస్సులో చేస్తున్నాడు- అని అంటున్నారు.

నిఱ్ఱుదు మోర్ వెఱ్ఱగ త్తిరుప్పు విణ్ కిడప్పుదుమ్,
నట్రెరుమ్ తిరైక్కడలుళ్ నానిలాద మున్నెలామ్,
అఱ్ఱుద ననన్తశయన నాదిపూతన్ మాదవన్,
నిఱ్ఱుదు మిరుప్పుదుమ్ కిడప్పుదు మెన్నెఱ్ఱుళే. 65

అఱ్ఱుతన్ = జ్ఞానశక్త్యాదులతో ఆశ్చర్యభూతుడు, అనన్త శయనన్ = ఆదిశేషునిపై పరుండి ఉన్నవాడు, ఆది పూతన్ = జగత్కారణభూతుడు, మాతవన్= శ్రియఃపతి అయిన స్వామి, ఓర్ = అద్వితీయమైన, వెఱ్ఱకత్తు = వేంకటాచలంపై, నిఱ్ఱతుమ్=నిలచి ఉండడం, విణ్ = పరమాకాశం అనే పరమపదంలో, ఇరుప్పతుమ్= కూర్చుని (వేంచేసి) ఉండడం, నల్ = చక్కని, పెరు = పెద్ద, తిరై = అలలను కల, కడలుళ్ = క్షీరాబ్ధిలో, కిడప్పతుమ్ = పరుండి ఉండడం, నాన్ ఇలాత = నేను శేషశేషి క్రమాన్ని తెలియక, అసత్కల్పుడనై ఉన్న, మున్ ఎలామ్ = పూర్వకాలంలో, (ఇపుడు ఏమి? అని అంటే, నిలుచుని ఉండడం, కూర్చుని ఉండడం, పరుండి ఉండడం అంతా నా మనస్సులో).

సాటి లేని తిరుమలలో వేంచేసి ఉండడం, పరమపదమనే పరమాకాశంలో కూర్చుని ఉండడం, చక్కగా విస్తరించే అలలను కల పాలకడలిలో శయనించడం అంతా నేను శేష-శేషి క్రమాన్ని తెలియ లేక అసత్ప్రాయుడనై ఉండే కాలంలో సంభవించింది. భగవానుడు జ్ఞానం, శక్తి మొదలైనవానితో ఆశ్చర్యభూతుడు, శేషశయనంపై పరుండి ఉండేవాడు, జగత్కారణభూతుడు, శ్రీమన్నారాయణుడు అతడు - అని నేను క్రమాన్ని తెలిసి పరిచర్య చేసిన తరువాత ఆ స్వామియొక్క లీలలు అన్నీ నా మనస్సులోనే సంభవిస్తున్నాయి. స్వామి నిలవడం, కూర్చోవడం, పరుండడం- అన్నీ నా మనస్సులోనే.

అవతారిక : ఈ విధంగా భగవానుని పొందడం సులభమై ఉండగా, ఈ లౌకికజీవనం అనే సంసారం అల్పంగా ఉండడం, నశ్వరంగా ఉండడం మొదలైన పలు దోషాలను కల్గినదనే విషయం సాక్షాత్తుగానే గమనించదగినవై ఉండగా,

భగవానుని పొందడం వల్ల ఈ లోకానికి తిరిగి రాకుండా పరమపదంతోనే గొప్ప ఆనందావహమైన జీవనం అనే మోక్షాన్ని పొందడానికి సాధ్యమై ఉండగా, సంసారులు భగవానుని పొందకుండా ఉండడానికి ఏమి కారణమో?" అని ఆశ్చర్యంతో అంటున్నారు.

ఇన్ఱు శాదల్ నిన్ఱు శాదలన్తియారుమ్ వైయకత్తు,
ఒన్ఱినిన్ఱు వాఴ్దలిన్మై కణ్డుమ్ నీశరెన్గొలో!,
అన్ఱు పారళన్ద పాదపోదై యొన్ఱి వానిన్మేల్,
శెన్ఱు శెన్ఱు దేవరాయ్ ఇరుక్కిలాద వణ్ణమే. 66

ఇన్ఱు = జన్మించాడు అనే క్షణంలోనే, శాతల్ = చావడమో (లేక), నిన్ఱు = చిరకాలం ఉండి, (చివరకు), శాతల్ = చావడమో, అన్ఱి = ఈ రెండిటిలో ఏదో ఒక రీతిలో తప్ప, యారుమ్ = ఊర్ధ్వలోకవాసులైన బ్రహ్మాదులుకూడా, వైయకత్తు= ఈలోకంలో, ఒన్ఱి నిన్ఱు = చిరంజీవిగా ఉండి, వాఴ్తల్ ఇన్మై = ఉజ్జీవించలేరు - అనే విషయాన్ని, కణ్డుమ్ = చూచినా, నీశర్ = నీచులు, అన్ఱు = పూర్వం, పార్ అళన్ద = భూమిని పూర్తిగా కొలిచిన, పాద పోదై = పాదారవిందాన్ని, ఉన్ని = శిన్దిత్తు, శెన్ఱు శెన్ఱు = అర్చిరాది మార్గంలో పయనించి, వానిన్ మేల్ = పరమపదాన్ని అధిరోహించడానికి, శెన్ఱు శెన్ఱు = వెడలి, తేవరాయ్ = నిత్యసూరులతో సమానంగా, ఇరుక్కిలాత వణ్ణమ్ = ఉండని రీతి, ఎన్ కొల్ = ఏమో!

జన్మించిన వెంటనే మరణించడం, నూఱేండ్లు జీవించిన తరువాత మరణించడం- అనే ఈ రెండిటిలో ఏదీ లేని గొప్పవారైన బ్రహ్మ మొదలైన దేవతలుకూడా ఈ లోకంలో చిరంజీవిగా జీవించడం వీలు కాదు- అనే విషయాన్ని కన్నులారా చూస్తున్నాము. ఆ విధంగా గ్రహించినా జ్ఞానం లేని మూఢులు (మహాబలి లోకాన్ని అపహరించిన) ఆ కాలంలో అన్నిలోకాలను కొలిచిన శ్రీచరణమనే తామరపూవును ఆరాధించి చింతించి, అర్చిరాది మార్గంద్వారా పోయి పరమపదాన్ని చేరి, పరమపదంలోని నిత్యసూరులతో చేరకుండా ఉండడం ఏమి ఆశ్చర్యం ! విచారకరం ! అయ్యో!

అవతారిక : గడచిన పాశురంలో సంసారులు తమ హితాన్నిగూర్చి తాము తెలియలేకుండా ఉండడాన్ని చూచి, ఆఴ్వార్లు చాలా బాధపడ్డారు. "ఏనాడైనా ఒకనాడు ఇందులో అభిరుచి కల్గితే దీనిని వారు కోల్పోకూడదు" అని భావించి,

వీరి దుర్గతిని చూడడం వల్ల కల్గిన కరుణతో ఈపాశురంనుండి 73వ పాశురంవరకు గల 7 పాశురాలలో సంసారులను ఉద్దేశించి ఉపదేశాన్ని చేస్తున్నారు. ఈప్రకృత పాశురంలో "అర్చిరాది గతిలో పయనించి, ఏనాడూ నాశనం లేని, చ్యుతి లేని బ్రహ్మానుభవాన్ని పొందాలనే భానను కలవారలారా! పొందదగిన ప్రాప్యం, దానిని పొందడానికి తగిన ఉపాయం తానే అయిన భగవానుని పొంది మీరు మీ ఆటంకాలను తొలగించుకొని ఉజ్జీవించాలని ప్రయత్నించండి" అని అంటున్నారు.

శణ్డ మణ్డలత్తిమాడు శెన్ఱు వీడు పెఱ్ఱు, మేల్
కణ్డు వీడిలాదకాద లిన్ఱ నాళు మెయ్దువీర్!,
పుణ్డరీక పాద పుణ్ణియ కీర్తి నుమ్ శెవి మడుత్తు
ఉణ్డు, నుమ్ముఱు వినై త్తుయరుళ్ నీఙ్గి యుయ్మినో. 67

శణ్డన్ = సూర్యుని, మణ్డలత్తిమాడు = మండలం మధ్యమార్గంలో, శెన్ఱు = పోయి, వీడు పెఱ్ఱు = పరమపదాన్ని చేరి (అక్కడ), మేల్ వీడు ఇలాత = ఏనాడూ నాశం లేని, కాతల్ = భక్తియొక్క ఫలం అయిన, ఇన్బమ్ = కైంకర్యసుఖాన్ని, నాళుమ్ = నిత్యంగా, ఎయ్తువీర్ = పొందాలనే అభిలాషను కలవారలారా! (ముముక్షువులారా), పుణ్డరీకమ్ = తామరపూవువంటి, పుణ్ణియ = పరిశుద్ధమైన, కీర్త్తి = కీర్తిని, నుమ్ = మీ, శెవి = చెవులలో, మడుత్తు = పెట్టుకొని, ఉణ్డు = అనుభవించి, నుమ్ = మీ, ఉఱు = ప్రబలమైన, వినై = పాపఫలం అయిన, తుయరుళ్ =దుఃఖాలనుండి, నీఙ్గి = తొలగి, ఉయ్మ్మిన్ = ఉజ్జీవించండి.

సూర్యమండలమధ్యమార్గం ద్వారా పోయి పరమపదాన్ని పొంది, అక్కడ ఏనాడూ నాశనం లేని భక్తిఫలం అయిన కైంకర్యసుఖాన్ని నిత్యంగా పొందాలని ఆశపడేవారలారా ! తామరపూవువంటి భగవానుని శ్రీచరణాల పరిశుద్ధమైన కల్యాణగుణాలను మీ కర్ణాలలో సోకేటట్లు చేసి అనుభవించి, మీ ప్రబల పాపాల ఫలంగా కలిగే దుఃఖాలనుండి విడివడి ఉజ్జీవించండి.

అవతారిక : సంసారులు సత్త్వరజస్తమస్సులనే మూడు గుణాలలో ఏదో ఒకదానిని అధికంగా కల్గి ఉన్నందున, రజోగుణం, తమోగుణం ఉద్రిక్తమైనవారై, ఆ గుణాలకు తగినట్లుగా రజోగుణాన్ని కల్గిన దేవతలను, తమోగుణాన్ని కల్గిన దేవతలను ఆశ్రయించి వారివద్దనుండి హితాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నవారిని అడ్డుకొంటూ, "ఆత్మ సంసారబంధం నుండి విడుదలను పొంది మోక్షాన్ని పొందాలని

కోరేవారై, సత్త్వగుణం అతిశయించి ఉన్నవారు అందరిలో ఉత్కృష్టడైన పరమపురుషుని పొంది, ఉజ్జీవించాలని చూడండి- అని అంటున్నారు.

ముత్తిఱత్తు వాణియత్తు ఇరణ్డిలొన్ఱుమ్ నీశర్కళ్,
మత్తరాయ్ మయఙ్గిన్ఱతు ఇట్టదిలిఱన్దు పోన్దు,
ఎత్తిఱత్తు ముయ్వదు ఓరుపాయ మిల్లై యుయ్కుఱిల్,
తొత్తిఱుత్త తణ్డుళాయ్ నన్మాలై వాళ్త్తి వాళ్మినో. 68

ముత్తిఱత్తు = మూడు విధాలైన (సాత్త్వికరాజసతామసాలైన), వాణియత్తు= ఫలాలలో, ఇరణ్డిల్ = (సాత్త్వికఫలం తప్ప) మిగిలిన రెండిటిలో, ఒన్ఱుమ్ = కోరికను కలవారైన, నీశర్కళ్ = నీచులైన మనుష్యులలో, అతిల్ = ఆ లోకంలో, ఇట్టు = ఆ కర్మఫలాలను తీర్చుకొని, ఇఱన్దు = వాటిని అనుభవించడంకోసం పరిగ్రహించిన శరీరాన్ని విడచి, పోన్దు = (మళ్ళీ తిరిగి గర్భవాసమార్గంలో) భూలోకానికి వచ్చి, మత్తరాయ్ = దేహమే ఆత్మఅనే భ్రమను కలవారై, మయఙ్గుకిన్ఱతు = మోహాన్ని పొందుతారు (అటువంటివారికి), ఉయ్వతు = ఉజ్జీవనం అయిన, ఓర్ ఉపాయమ్= ఒక సాధనం, ఎత్తిఱత్తుమ్ = ఏ దారిలోను, ఇల్లై = లేదు, (పైకి అధిరోహించి, కిందకు అవరోహణం చేస్తూ పరిభ్రమించడం లేని స్థిరమైన పురుషార్థాన్ని పొందడానికి ఉపాయం ఏదీ లేదు), ఉయ్ కుఱిల్ = మీకు ఉజ్జీవించాలనే ఆశ ఉంటే, తొత్తు ఇఱుత్త = గుత్తులు గుత్తులుగా నిబిడంగా ఉన్న, తణ్ = చల్లని, తుళాయ్ = తులసీమాలను కలవాడైన, నల్ మాలై = పరమపురుషుని, వాళ్త్తి = మంగళాశాసనం చేసి, వాళ్మిన్ = ఉజ్జీవించండి.

సత్త్వరజస్తమస్సులనే గుణాలభేదం చేత మూడు రీతులలోని ఫలాలతో (సాత్త్వికం తప్ప) మిగిలిన రెండు ఫలాలలో ఆశను కల నీచులైన మానవులు, ఆ లోకంలో తమ కర్మఫలాలను అనుభవించి తీర్చుకోవడం కోసం అక్కడ తాము స్వీకరించిన శరీరాలను పోగొట్టుకొని తిరిగి, గర్భవాసమార్గంలో భూలోకంలోకి వచ్చి, "దేహమే ఆత్మ" అనే తగని భావాన్ని కలవారై మోహిస్తారు. అటువంటి మీరు ఉజ్జీవించే దారి లేదు. మీకు ఉజ్జీవించే ఆశ ఉంటే గుత్తులు గుత్తులుగా దట్టంగా ఉండే చల్లని తులసీమాలను కలవాడైన భగవానుని స్తుతించి ఉజ్జీవించండి.

అవతారిక : **"ఎత్తిఱత్తుమ్ ఉయ్వతోర్ ఉపాయ మిల్లై"** (ఏ రీతిలోను ఉజ్జీవించడానికి వేఱొక ఉపాయం లేదు) అని అనడం ఎందుకు? అది ఏవిధంగా

పొసగుతుంది? అన్యదైవాలను ఆశ్రయించడంవల్ల మోక్షాన్ని పొందవచ్చునుకదా!" అని కొందరు ప్రశ్నించగా, "అన్యదైవాలను ఆశ్రయించడం చాలా శ్రమను కల్గిస్తుంది. ఆ విధంగా శ్రమపడి ఆశ్రయించినా, మోక్షాన్ని ఇవ్వడంలో వారికి శక్తి లేదు. అందుచేత జగత్తుకు అంతటికి కారణభూతడైన పరమాత్మనే ఆశ్రయించి, పాప ఫలంగా అనాదికాలంగా వెంబడించి వస్తున్న సంసారబంధాన్ని ఛేదించుకోండి" అని ఈ పాశురంలో ఆళ్వార్లు లోకులకు ఉపదేశిస్తున్నారు.

కాణిలు మురుపొలార్ శెవిక్కినాద కీర్ త్తియార్,
పేణిలుమ్ వరన్దర మిడుక్కిలాత దేవరై,
ఆణ మెన్నడైన్దు వాళ్ను మాదర్గాళ్ ! ఎమ్మాదిపాల్,
పేణినుమ్ పిఱప్పినుమ్ పిణక్కఱుక్క కిర్ర్తిరే. 69

కాణిలుమ్ = చూచినా, ఉరు ప్పొలార్ = వికారమైన రూపాన్ని కల్గినవారుగా, శెవిక్కు = చెవులకు, ఇనాత = భోగ్యంకాని (కఠోరమైన), కీర్త్తియార్ = చరిత్రలను కలవారుగాను, పేణిలుమ్ = (ఇటువంటి వికారమైన కనుబొమలను, హేయమైన చరిత్రను విచారించకుండా) ఆశ్రయించినా, వరమ్ తర = (ఆశ్రయించినవారికి) అభీష్టాన్ని ఇవ్వడానికి, మిడుక్కు ఇలాత = శక్తి లేనివారై ఉండే, తేవరై = దేవతలను, ఆణ మెన్ను = శరణమని గ్రహించి, అడైన్దు = వాటిని పొంది, వాళ్ను మ్ = చెడిపోతున్న, ఆతర్కాళ్ = గుడ్డివారలారా !, ఎమ్ ఆతి పాల్ = సర్వకారణభూతుడైన భగవానుని విషయంలో, పేణి = కైంకర్యాలను చేసి, నుమ్ = మీ, పిఱప్పు ఎనుమ్ = సంసారమనే, పిణక్కు = పెద్ద పొదను, అఱుక్క = నఱుకడాన్ని, కిర్ర్తీర్ = చేయగలరా?

చూచినా వికారాన్ని కల్గించే రూపాన్ని కలవారై, చెవులకు వినడానికి కఠోరాలైన చరిత్రలను కల్గినవారై ఉండే దైవాలను, ఆశ్రయించినా వరాలను ఇవ్వడానికి శక్తి లేని దేవతలను శరణమని ఆశ్రయించి, వారిచ్చే నశ్వరఫలాలను పొంది నశించి పోయే అంధులారా! సర్వజగత్కారణభూతుడైన భగవానుని వద్ద సపర్యలను చేసి, మీ సంసారమనే పెద్ద ముళ్ళపొదను ఖండించుకొనకూడదా !

అవతారిక : "వరన్దరు మిడుక్కిలాత తేవర్" (వరాలను అనుగ్రహించడంలో శక్తి లేని దైవాలు) అని అంటూ అందరినీ మోక్షప్రదానశక్తిని లేని దైవాలుగా చెప్పవచ్చునా? రుద్రాదిదేవతలను ఆశ్రయించి పలువురు తమ అభీష్టాలను పొందలేదా ! అని కొందరు ప్రశ్నించగా, రుద్రుని ఆశ్రయించి, అతనికి బాగా సన్నిహితుడై మెలగిన

బాణాసురుడు పడిన పాట్లు, రుద్రుడు అతనిని రక్షించాలని ప్రయత్నించి పొందిన పరాజయం, ఆ రుద్రునకు సహాయకులుగా ఉన్న దేవతలకే తెలుసు" అని అంటున్నారు.

కున్దమోడు శూలమ్ వేల్గళ్ తోమరఙ్గళ్ తణ్డు వాళ్,
పన్దమాన దేవర్కళ్ పరన్దు వానక ముఱ,
వన్ద వాణ నీరైఞ్ఞూఱు తోళ్గళై త్తుణిత్త నాళ్,
అన్దవన్ద వాకుల మమరరే యఱివరే. 70

కున్దమోడు = (కుంతం) ఈటెలతోపాటు, శూలమ్ = శూలాలు, వేల్కళ్ = వేలాయుధాలు, తోమరఙ్గళ్ = చేతి రోకళ్ళు, తణ్డు = గదలు, వాళ్ =ఖడ్గాలు, అనే వీటితో, పన్దమాన = గుంపులుగా ఉండే, తేవర్కళ్ = దేవతలు, పఱన్దు = (పలు దిక్కులలో) చెదఱిపోయి, వానకమ్ = తాము తమ నివాసాలైన ఊర్ధ్వలోకాలలో, ఉఱ = చేరగా, వన్ద = తరువాత బాహువులను ఆడిస్తూ ఎదిరించి వచ్చిన, వాణన్ = బాణాసురుని, ఈర్ ఐఞ్ఞూఱు = వేయి, తోళ్కళై = బాహువులను, తుణిత్త నాళ్ = ఖండించిన ఆనాడు (ఆ దేవతలు), అన్ద అన్ద ఆకులమ్ = వాచామగోచరమైన వారు పొందిన ఆయా వ్యాకులాన్ని, అమరరే = దేవతలే, అఱివర్ = తెలిసికోగలరు (దానినిగూర్చి వారినే అడగాలి. మాకు తెలియదు.)

ఈటెలు, శూలాలు, వేలాయుధాలు, ఇనుప పొట్టి రోకళ్ళు (తోమరాలు), గదలు, ఖడ్గాలు- అనే వీటిని ధరించిన, గుంపులు గుంపులుగా ఉండే దేవతలు నాల్గు దిక్కులలో చెదఱిపోయి ఆకాశంలో ఉండే తమ నివాసాలను పొందిన తరువాత, భుజాలను చఱుచుకొంటూ ఎదిరించి వచ్చిన బాణాసురుని వేయి బాహువులను స్వామి ఖండించి గెంటివేసినపుడు ఆ దైవాలు అనుభవించిన దుఃఖాలు ఎటువంటివో మేము తెలియము. అతనితోపాటు పరుగెత్తిన దేవతలే వాటిని తెలియగలరు.

అవతారిక : తనకు భక్తుడైన బాణాసురుని రక్షిస్తానని శపథం చేసి, తన పుత్రులను, తనకు విధేయులాలైన కాళి, అగ్ని మొదలైన దేవతలను వెంటబెట్టుకొని రుద్రుడు బాణాసురుని కృష్ణుని బారినుండి రక్షించాలని ప్రయత్నించి, ఆ విధంగా రక్షించ లేనందువల్ల అతనిని శ్రీకృష్ణుని వశం చేసి తప్పించుకొని పారిపోయినందువల్ల "తనను ఆశ్రయించినవానిని ఒకడు ఈవిధంగా వదలిపెట్టి పారిపోవడమా!" అని

లజ్జించి శ్రీకృష్ణుడు తానే స్వయంగా బాణాసురునిపట్ల కరుణతో అతని ప్రాణాలతో విడిచిపెట్టినందువల్ల, రుద్రుడు రక్షకుడు కాడు - అనే విషయం ప్రత్యక్షసిద్ధంగా తెలుస్తున్నదికదా! ఈ విషయాన్ని ఇంకొకరు వివరించాలా? ఏమి! అని అంటున్నారు.

వణ్డులావు కోదైమాతర్ కారణత్తినాల్ వెకుణ్డు,
ఇణ్డవాణ నీరైఇఱ్ఱుఱు తోళ్గళై త్తుణిత్త నాళ్,
ముణ్డన్ నీఱన్ మక్కళ్ వెప్పు మోడి యజ్గి యోడిడ,
క్కణ్డు నాణి వాణనుక్కిరజ్గినా నెమ్మాయనే. 71

వణ్డు = తుమ్మెదలు (మకరందంకోసం), ఉలావు = పరిభ్రమించే, కోతై = పూమాలికలను అలంకరించుకొన్న, మాతర్ కారణత్తినాల్ = ఉషాదేవి కారణంవల్ల, వెకుణ్డు = కోపాన్ని పొంది, ఇణ్డ = గర్వించి వచ్చిన, వాణన్ = బాణాసురుని, ఈర్ ఐఇఱ్ఱుఱు తోళ్కళై = వేయి బాహువులను, తుణిత్త నాళ్ = ఖండించినపుడు, ముణ్డన్ = బోడిగుండును కలవాడై, నీఱన్ = భస్మధారి అయిన రుద్రుడు, మక్కళ్ = అతని కుమారులు, వెప్పు = జ్వరదేవత, మోడి = శక్తి, అజ్గి = అగ్నిదేవత, ఓడిడ = (ఇంకా మిగిలినవారు తమ ప్రాణాలను దక్కించుకోవడంకోసం బాణాసురుని విడచిపెట్టి) పారిపోయినపుడు, కణ్డు = (ఈ విధంగా వెన్ను చూపి క్షుద్రులతో కలసి యుద్ధం చేయాలని వచ్చామే ! అని) సిగ్గుపడి, వాణనుక్కు = బాణాసురుని విషయంలో, ఇరజ్గినార్ = కృపను చూపినవాడు, ఎమ్మాయన్ = ఆశ్చర్యశక్తియుక్తుడైన భగవానుడే. (ఎమ్ అయన్= మా గోపాలుడే -అని కూడా చెప్పవచ్చు).

తుమ్మెదలు నిరంతరం సంచరించే మాలికలను అలంకరించుకొన్నది బాణాసురుని పుత్రిక ఉషాదేవి. ఆమెకోసం, కోపించి ఎదిరించి వచ్చిన బాణాసురుని వేయి బాహువులను ఖండించినపుడు బోడిగుండును, భస్మం పూసికొన్న శరీరాన్ని కల రుద్రుడు, అతని కుమారులు, జ్వరదేవత, శక్తి, అగ్ని, దేవత- అనే వీరు పరుగులు తీయడాన్ని చూచి సిగ్గు చెందిన బాణాసురునిపట్ల కరుణను చూపినవాడు మన శ్రీకృష్ణుడే.

అవతారిక : "రుద్రుని ఈలోకంలో ఉండే కొందరు మోక్షప్రదాత అని ఆశ్రయించి, ఆరాధించడాన్ని గమనిస్తున్నాము. శైవాగమాలలోను, తామసపురాణాల లోను అతడు పరమపురుషుడని చెప్పబడుతున్నాడు. ఆవిధంగా ఉండగా, "అతడు

మోక్షాన్ని ఇచ్చే పరతత్త్వం కాదు" అని గడచిన పాశురంలో మీరు పల్కడంలో ఏవిధంగా పొసగు తుంది?" అని కొందరు ప్రశ్నించగా, ఎవరిచేత నిర్మింపబడక పోవడం (రచింపబడక పోవడం) అనే అపౌరుషేయత్వం, ఏనాడూ నశించకుండా ఎప్పటికీ నిలచి ఉండడమనే నిత్యత్వం మొదలైన అతిశయాలను కల్గినదై, ఆగమం మొదలైన (పురుషనిర్మితాలైన) పౌరుషేయం ప్రమాణాలకు గల అజ్ఞానభ్రమ విప్రలంభ విస్మృత్యాది దోషాలు ఏవీ లేనిదైన వేదంలో శివుడు జీవకోటిలోనికి చేరినవాడుగానే చెప్పబడినందున, "మట్టిచెట్టుపై పిశాచం ఉన్నది" అనే జనంలోని ప్రసిద్ధివలెనే ఇది కూడా అసత్యమైనది, వంచించడానికి చెప్పే మాటవలె శైవాగమాదులు అన్నీ అయథార్థాలే" అని ఈ పాశురంలో అంటున్నారు.

పోదిల్ మజ్డై పూదలక్కిழత్తి దేవి యట్టియుమ్,
పోదు తజ్గు నాన్ముకన్ మకన్ అవన్ మగన్ శొలిల్,
మాదు తజ్గు కూఱు నేఱతూర్ది యెన్ఱు, వేదనూల్
ఓదుగిన్ఱతు ఉణ్మై యల్లదిల్లై మఱ్ఱుమైక్కిలే. 72

పోతిల్ మజ్డై = పద్మనివాసిని అయిన లక్ష్మీదేవి, పూతల క్కిழత్తి = భూదేవి, తేవి = దేవేరులు, అట్టియుమ్ = అంతేకాక, పోతు తజ్గు = తిరునాభీకమలంలో పొందికగా ఉండేవాడైన, నాన్ముకన్ = చతుర్ముఖుడు, మకన్ = పుత్రుడై ఉన్నాడు, శొలిల్ = ఇంకా చెప్పినట్లయితే, మాతు తజ్గు = పార్వతి నివాసం చేసే, కూఱన్ = ఒక భాగాన్ని కలవాడై, ఏఱతు = వృషభాన్ని, ఊర్తి = వాహనంగా కల్గిన రుద్రుడు, అవన్ మకన్ = అతని (చతుర్ముఖుని) కుమారుడు, ఎన్ఱు = అని ఈవిధంగా, వేత నూల్ = వేదశాస్త్రం, ఓదుకిన్ఱతు = అధ్యయనం చేయబడుతున్న విషయం, ఉణ్మై = నిజం, మఱ్ఱుమైక్కిలే = అంతే కాక, అల్లతు = ఈవిధంగా కాని వేఱొక అర్థాన్ని (శివపారమ్యాన్ని), ఉరైక్కిల్ = (శైవాగమాదులను పురస్కరించుకొని) చెప్పాలని చూస్తే, ఇల్లై = అది అసత్యం.

తామరపూవును పుట్టినిల్లుగా కల్గిన, నిత్యయువతి అయిన లక్ష్మీదేవి, భూమండలానికి నాయకి అయిన భూదేవి భగవానునకు పత్నులుగా ఉన్నారు. **"శ్రీశ్చ తే లక్ష్మీ శ్చ పత్న్యౌ"** అని అంటున్నది వేదం. శ్రియఃపతిత్వానికి మించి ఇంకొక గొప్పతనం అవసరం లేదు. అయినా అంతకు మించి భగవానుని

తిరునాభీకమలమనే పుష్పంలో పొందికగా ఉండేవాడైన చతుర్ముఖ బ్రహ్మ అతని పుత్రుడు. (**'స ప్రజాపతి రేకః పుష్కరపర్ణే సమభవత్)** వేదవాక్యాలను విచారించి పల్కితే పార్వతికి శరీరంలో సగభాగాన్ని ఇచ్చినవాడై, ఎద్దును వాహనంగా కల్గిన శివుడు ఆ బ్రహ్మయొక్క కుమారుడు. **(బ్రహ్మణః పుత్రాయ జ్యేష్ఠాయ)** ఈవిధంగా వేదమనే శాస్త్రం తెలిపే అర్థమే సత్యం. దానికి విరుద్ధాలైన ఆగమాలను పురస్కరించుకొని పల్కడం ఆరంభిస్తే అది వేదవిరుద్ధమైనదే కావడంవల్ల, అసత్యమైన వాక్కు అవుతుంది.

అవతారిక : గడచిన పాశురంలో "శ్రీమన్నారాయణుడే ఆశ్రయణీయుడు. బ్రహ్మ,రుద్రుడు బద్ధజీవకోటిలోనికి చేరినవారే కనుక ఆశ్రయణీయులు కారు" అని చెప్పబడింది. ఈ పాశురంలో ఆ శ్రియఃపతియే సంసారులను కటాక్షించడం కోసంగా మానవులలో ఒకడై అవతరించి కాలంలో బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారి పదవులలో ఉన్నవారికి సైతం మోక్షాన్ని అనుగ్రహించగల్గినవాడయ్యాడు - అని పల్కడంద్వారా మిగిలిన దైవాలకు కూడా దేవదేవుడైన ఇతనికి గల వైలక్షణ్యాన్ని ప్రతిపాదిస్తున్నారు -ఇందులో.

మరమ్ పొద చ్చరమ్ తురన్ద వాలి వీళ్ మున్నోర్నాళ్,
ఉరమ్బొద చ్చరమ్ తురన్ద ఉమ్బరాళి యెమ్బిరాన్,
వరజ్గుటిప్పిల్ వైత్తవర్ క్కలాదు వాన మాళిలుమ్,
నిరమ్బు నీడు పోగ మెత్తిఉత్తుమ్ యార్క్కు మిల్లైయే. 73

మున్నోర్ నాళ్ = పూర్వం ఒకానొక సమయంలో, మరమ్ = ఏడు సాలవృక్షాలు, పొత = రంధ్రం పడేటట్లుగా, శరమ్ = బాణాలను, తురన్ద = ప్రయోగించి, (దాని తరువాత) వాలి = (రావణుని తోకకు బంధించి, తిరిగిన గొప్ప బలిష్ఠుడైన) వాలి, వీళ్ = నశించేటట్లు, ఉరమ్ = అతని వక్షస్సులో, పొత = ప్రవేశించేటట్లు, శరమ్= బాణాన్ని, తురన్ద = ప్రయోగించిన, ఉమ్బరాళి = దేవాధిదేవుడైన, ఎమ్బిరాన్ = స్వామి, వరమ్ = గొప్ప, కుటిప్పిల్ = తమ మనస్సులో, వైత్తవర్క్కు అలాతు = ఎవరిని అనుగ్రహిస్తాడో వారికి తప్ప, వానమ్ = ఊర్ధ్వలోకాలను, ఆళిలుమ్ = పాలించినా, యార్క్కుమ్ = మిగిలిన ఇంకా ఎవరికీ కూడా, నీడు = శాశ్వతమై, నిరమ్బు = పూర్ణమైన, పోకమ్ = కైంకర్యసుఖం, ఎత్తిఉత్తుమ్ = ఏ రీతిలోను, ఇల్లై = లభించదు.

పూర్వం త్రేతాయుగంలో ఏడు సాలవృక్షాలను తొలిచి కూలగొట్టే రీతిలో బాణాన్ని ప్రయోగించి దాని తరువాత వాలి నశించేటట్లు అతని వక్షఃస్థలంలో నాటుకొనేటట్లుగా బాణాన్ని ప్రయోగించిన దేవాధిదేవుడైన భగవానుడు శ్రీరాముడు. తన గొప్ప మనస్సులో ఎవరిని భావించి అనుగ్రహిస్తాడో వారికి తప్ప, బ్రహ్మాదిలోకాలను పాలించినా మిగిలినవారికి శాశ్వతమై, పరిపూర్ణమైన సుఖం ఏవిధంగాను లభించదు. (ఈ పాశురంలో పరగతస్వీకారం సూచింపబడింది.)

అవతారిక : ఆశ్రయించదగినవాడైన ఆ భగవానుని కరుణే మోక్షసాధనం. అయితే, మోక్షాన్ని పొందాలని కోరే ఈ అధికారి (ముముక్షువు) అతనికి (భగవానునకు) కరుణ కల్గడానికి చేయవలసినది ఏమి ?- అని అంటే, శ్రీవామన మూర్తి శ్రీచరణాలనే రక్షకంగా గ్రహించి, ఆశ్రయించి, నమస్కరించడం, క్షీరాబ్ధినాథుని శీలగుణాన్నిగూర్చి పలికే తిరునామాలను నోరార పల్కడం మొదలైనవానిని చేస్తే ఈపురుషార్థం తనకు తానే లభిస్తుంది- అని అంటున్నారు.

అటిన్దటిన్దు వామన అడియిణై వణఙ్గినాల్,
శెటిన్దెళున్ద ఞానమోడు శెల్వముమ్ శిఱన్దిడుమ్,
మటిన్దెళున్ద తెళ్ళిరైయుళ్ మన్ను మాలై వాళ్త్తినాల్,
పటిన్దెళున్దు తీవినైగళ్ పఱ్ఱఅుదల్ పాన్మైయే. 74

వామనన్ = వామనుడై త్రివిక్రమరూపాన్ని ధరించి లోకాలను కొలిచిన స్వామి యొక్క, అడి ఇణై = శ్రీచరణద్వంద్వాన్ని, అటిన్దు అటిన్దు = ఉపాయమని, ఉపేయమని తెలిసికొని, వణఙ్గినాల్ = నమస్కరిస్తే, శెటిన్దు = పరమశ్లాఘ్యంగా, ఎళున్దు = వృద్ధి చెందిన, ఞానమోడు = జ్ఞానంతోపాటు, శెల్వముమ్ =భక్తి అనే సంపద కూడా, శెటిన్దు = పరమశ్లాఘ్యంగా, ఎళున్ద = వృద్ధిచెందిన, తెళ్ = స్వచ్ఛమైన, తిరైయుళ్ = అలలను కల క్షీరాబ్ధిలో, మన్ను = నిత్యవాసం చేసే, మాలై =సర్వేశ్వరుని, వాళ్త్తినాల్ = సంకీర్తనం చేస్తే, ఎళున్ద = ఆత్మస్వరూపంలో వృద్ధిచెందిన, తీ వినైకళ్ = క్రూరమైన పాపాలు, పటిన్దు = సమూలంగా పెళ్ళగింపబడి, పఱ్ఱు అఱుతల్ = సవాసనగా నశించిపోవడం, పాన్మైయే = సహజమే (అనాయాసంగా నశిస్తాయని భావం.)

వామనుడై అవతరించిన భగవానుని రెండు శ్రీచరణాలను ఉపాయంగా-ఉపేయంగా తెలిసికొని, వాటిని సేవిస్తే, ఆత్మనుగూర్చిన యథార్థజ్ఞానంతో పాటు

భక్తి అనే సంపద పరిపూర్ణంగా లభిస్తుంది. విస్తరించి విజృంభిస్తున్నవి, స్వచ్ఛంగా ఉన్నవి అయిన అలలను కల పాలసముద్రంలో నిత్యవాసాన్ని చేసే ఆశ్రిత వ్యాముగ్ధుని సంకీర్తనం చేస్తే, ఆత్మస్వరూపంలో చేరి ఉండే పాపాలు సమూలంగా వాసనలేకుండా నశించిపోవడం సహజమే.

అవతారిక : "భగవానునే ప్రాప్యంగా, ప్రాపకంగా నిశ్చయించుకోవడం -అనే ప్రపత్తి ద్వారాగాని, అతని తిరునామాలను స్వయంప్రయోజనంగా అనుసంధించడం ద్వారా గాని, అతని కటాక్షానికి లక్ష్యం కాకుండా ఎదురయ్యే ఆటంకాలను అధిగమించి సులభంగా అతనిని పొందవచ్చు" అని గడచిన పాశురంలో అన్నారు. 'స్వప్రయత్నం మొదలైన అన్యోపాయాలలో ప్రవేశించి, అతనిని పొందడం చాలా దౌర్లభ్యంతో కూడుకొన్నది" అని అంటూ ఈ పాశురంనుండి వరుసగా 7 పాశురాలలో తెలుపుతున్నారు. ఈ పాశురంద్వారా కర్మయోగంనుండి పరమభక్తి పర్యంతం తమ ప్రయత్నంతో సాధించడం చాలా అరుదు- అని అంటున్నారు.

ఒన్టినిన్ను నల్ తవమ్ శెయ్తు ఊழிయూழிతోఱెలామ్,
నిన్ను నిన్నవన్గుణఙ్గళుళ్ళి యుళ్ళమ్ తూయరాయ్,
శెన్ను శెన్ను దేవదేవర్ ఉమ్బరుమ్బరుమ్బరాయ్,
అన్టి యెఙ్గళ్ శెఙ్గణ్మాలై యావర్ కాణవల్లరే. 75

ఒన్టి నిన్ను = మనస్సు చలించకుండా నిలిచి ఉండి, నల్ తవమ్ = విలక్షణమైన తపస్సును (అంటే- కర్మయోగాన్ని), ఊழி ఊழి తోఱు ఎలామ్ = పలు పలు జన్మపరంపరలలో, శెయ్తు = అనుష్ఠించి, అవన్ = ఆ సర్వేశ్వరుని, కుణఙ్గళ్ = కల్యాణగుణాలను, నిన్ను నిన్ను = ఒంటబట్టేటట్లుగా, ఉళ్ళి = అనుసంధించి, ఉళ్ళమ్ తూయరాయ్ = పరిశుద్ధమైన అంతఃకరణాన్ని కలవారై, శెన్ను శెన్ను = పైపై మెట్లకు ఎక్కి (అంటే - శ్రవణ, మనన, నిదిధ్యాసనాలనే సోపానాలను ఎక్కి), ఉమ్బర్ ఉమ్బర్ ఉమ్బరాయ్ అన్టి = పరభక్తి పరజ్ఞాన పరమభక్తులను కలవారై- ఈవిధంగా అయితే తప్ప, తేవర్ తేవర్ = (మిగిలిన రీతిలో) దేవదేవులై ఉన్నా, ఎఙ్గళ్ శెమ్ కణ్ మాలై = ఎఱ్ఱని తామరలవంటి కన్నులతో మమ్ములను అనుగ్రహించిన ఆశ్రితవ్యా ముగ్ధుని, యావర్ = ఎవరు, కాణ వల్లర్ = దర్శించగలరు?

మనస్సును అభినివిష్టం చేసి, స్థిరంగా నిలిపి, ఫలాన్ని ఆశించని గొప్ప కర్మయోగాన్ని పలు కల్పాలతరబడి జన్మజన్మలుగా అనుష్ఠించి, ఆ సర్వేశ్వరుని

కల్యాణగుణాలను మెల్లమెల్లగా అనుభవానికి వచ్చేటట్లుగా అనుసంధించి, పరిశుద్ధమైన మనస్సును కలవారై, క్రమంగా శ్రవణమననాదులనుండి ధ్యానం వరకు గల మెట్లను అధిరోహించి, పరభక్తి -పరజ్ఞాన- పరమభక్తులనే స్థితులను అధిగమిస్తే తప్ప నిత్యసూరులకు నిర్వాహకుడై, పుండరీకాలవంటి నేత్రాలతో మమ్ములను రక్షించే శ్రీకృష్ణుని ఎవరు దర్శించగలరు ?

అవతారిక : కర్మయోగాన్ని మొదట ఆరంభిస్తే కర్మలను అనుష్ఠించడానికి కావలసిన ఎన్నో ద్రవ్యాలను ఎంతో శ్రమపడి సంపాదించాలి. ఆ విధంగా సంపాదించినా, యజ్ఞం, యాగం మొదలైన కర్మలను అనుష్ఠించేటపుడు ఇతరులను సహాయంగా చేసికొన్నందువల్ల దోషాలు ఏర్పడతాయి. ఈ కారణంవల్ల ఇంద్రియాలద్వారా అనుష్ఠించే కర్మయోగాన్ని మొదట ప్రారంభించకుండా, ఇంద్రియాలు ప్రవర్తించకుండా నిరోధించడమనే జ్ఞానయోగాన్ని మొదట ఆరంభిద్దాం- అని తలచి జ్ఞానయోగాన్ని ఆరంభించినవారుకూడా అతనిని దర్శించడం దుర్లభం - అని అంటున్నారు.

పుణ్బుల వழியడైత్తు అరక్కిలచ్చినై శెయ్దు,
నణ్బుల వழி తిఱన్దు ఞానఱుచ్చుడర్ కొళీఇ,
ఎణ్బిలెళ్కి నెఞ్ఞురుగి యుళ్ కనిన్దు ఎழுన్దదోర్,
అణ్బిలన్టి యూழியాయై యావర్ కాణ వల్లరే. 76

పుల్ = క్షుద్రులైన, పులన్ వழி = శబ్దాది విషయాలలో, ఆసక్తిని పొంది సంచరించే ఇంద్రియాల మార్గాన్ని, అడైత్తు = నిరోధించి, అరక్కు ఇలచ్చినై శెయ్తు= (ఆ దారిలో) లక్కముద్రను వేసి, వాసన అనువర్తించకుండా చేసి, నల్ పుల్ వழி = సద్విషయమార్గాన్ని తిఱన్దు = తెఱచి, ఞానమ్ = జ్ఞానమనే, నల్ శుడర్ = విలక్షణమైన ప్రభను, కొళీ ఇ = వెలిగించి (జ్ఞానాన్ని బాగా ప్రకాశింపజేసి), ఎన్బు ఇల్ = ఎముకలకు నిలయమైన శరీరం, ఎళ్కి = శిథిలమై, నెఞ్ఞు = మనస్సు, ఉరుకి = కఱిగి (ఇటువంటి స్థితిలో), ఉళ్ కనిన్ద = లోపల పరిపక్వమైన, ఎழுన్దతు= వృద్ధి చెందినది, ఓర్ = విలక్షణమైన ఒక, అన్బిల్ అన్టి = ప్రేమకల్గితే తప్ప, ఆழியాయై= శ్రీసుదర్శనాన్ని శ్రీహస్తంలో ధరించిన స్వామిని, యావర్ కాణ వల్లర్= ఎవరు దర్శించగలరు?

అల్పాలైన శబ్దాదివిషయాలలో ఇంద్రియాలు పరుగులు తీసే దారిని నిరోధించి, ఆ దారిని మూసి లక్కముద్రను వేసి, సద్విషయమార్గాన్ని తెఱచి, జ్ఞానమనే విలక్షణం అయిన ప్రభను ప్రకాశింపజేసి, ఎముకల గూడు అయిన శరీరం శిథిలం కాగా, మనస్సు కఱిగి - ఇటువంటి స్థితిలో మనస్సులో పరిణతిని పొంది, పరమభక్తి రూపంగా ఉద్గతమైన సాటి లేని భక్తి ఏర్పడితే తప్ప శ్రీసుదర్శన చక్రాన్ని ధరించినవానిని ఎవరు దర్శించగలరు?

అవతారిక : గడచిన రెండు పాశురాలలో కర్మయోగాన్ని, జ్ఞానయోగాన్ని అంగంగా చేసికొని, సాధించబడే భక్తియోగంతో భగవానుని పొందవచ్చు- అని అన్నారు. అది వేదాంత ప్రక్రియానుగుణంగా చెప్పబడింది. ఈ పాశురంనుండి అయిదు పాశురాలలో ఇతిహాస- పురాణ- ప్రక్రియలో భగవానునిపట్ల భక్తిని కల్గి, అతనిని పొందడంలోని సౌలభ్యాన్నిగూర్చి పల్కుతున్నారు. అందులో, ఈ పాశురం ద్వారా- చేతనాచేతనాలకు అన్నిటికి అంతర్యామియై, జగత్కారణభూతుడై ఉండే సర్వేశ్వరుని అష్టాంగ ప్రణామాన్ని పురస్కరించుకొని, తిరుమంత్రాన్ని జపించి భక్తియోగాన్ని అనుష్ఠించేవారు పరమపదాన్ని తమ వశం చేసికొంటారు- అని అంటున్నారు.

ఎట్టు మెట్టు మెట్టుమా యోరేழுమేழு మేழுమాయ్,
ఎట్టు మూస్టు మొన్టు మాగి నిన్ట వాది దేవనై,
ఎట్టినాయ పేదమోడు ఇఱైఞ్జినిన్టవన్ పెయర్,
ఎట్టెழுత్తు మోదువార్కళ్ వల్లర్ వాన మాళవే. 77

ఎట్టుమ్ ఎట్టుమ్ ఎట్టుమాయ్ = ఇరవై నాల్గు తత్త్వాలకు నిర్వాహకుడై, ఓర్ ఏழுమ్ = సప్త ద్వీపాలకు, ఏழுమ్ = సప్త సాగరాలకు, ఏழுమాయ్ = సప్త కులపర్వతాలకు నిర్వాహకుడై, ఎట్టు మూస్టుమ్ ఒన్టుమ్ ఆకి నిన్ట = ద్వాదశాదిత్యులకు అంతరాత్మగాను ఉండే, ఆది దేవనై = పరమపురుషుని, ఎట్టినాయ పేతమోడు = అష్టాంగవిధిక్రమంలో, ఇఱైఞ్జి నిన్టు = ప్రణామం చేసి, అవన్ పెయర్ = ఆ భగవానునకు వాచకం అయిన, ఎట్టు ఎழுత్తుమ్ = తిరువ అష్టాక్షరీమహా మంత్రాన్ని, ఓతువార్కళ్ = అనుసంధించేవారు, వానమ్ = పరమపదాన్ని, ఆళ వల్లర్ = పాలించగల్గినవారు.

భగవానుడు, కర్మేంద్రియాలు అయిదు, జ్ఞానేంద్రియాలు అయిదు, శబ్దాదివిషయాలు అయిదు, పంచభూతాలు, మనస్సు, మహాన్, అహంకారం, ప్రకృతి- అనే ఇరవైనాల్గు అచేతనతత్త్వాలకు అంతరాత్మగా ఉన్నాడు. ఏడు దీవులు, ఏడు కులపర్వతాలు, ఏడు సముద్రాలు- మొదలైనవానికి నిర్వాహకుడై ఉన్నాడు. పన్నెండుమంది ఆదిత్యులకు అంతర్యామిగా ఉన్నాడు. ఇటువంటి జగత్కారణ భూతుడైన భగవానుని అష్టాంగప్రణామంతో నమస్కరించి, అతని నామాలలో ఎనిమిది అక్షరాలను కల అష్టాక్షరిని నోటితో ఉచ్చరించేవారు పరమపదాన్ని ఏలగలవారవుతారు.

అవతారిక : తిరుమంత్రంద్వారా ఉపాసించేవారు పరమపదాన్ని పొందవచ్చునని గత పాశురంలో అన్నారు. "ఉపాసనరూపమైన ధ్యానానికి విషయమైన భగవానుని దివ్యమంగళరూపం ఇందుకోసం ఆవశ్యకం కదా"- అనే ప్రశ్నకు సమాధానాన్ని ఈ పాశురంలో ఆழ்వార్లు పల్కుతున్నారు. తనచే సృష్టింపబడ్డ ఈ లోకంలోని భక్తులకోసంగా పాలకడలిలోకి వచ్చి శయనించి ఉండే క్షీరాబ్ధినాథుని శుభాశ్రయంగా చేసికొని ఆశ్రయించి, అష్టాక్షరీమహామంత్రంతో తమకు, భగవానునకు మధ్య గల సంబంధాన్ని తెలిసికొని, అతనిని ఆశ్రయించి, నిరంతరం భక్తిని కలవారై ఉండేవారు పరమపదానికి చేరి నిత్యకైంకర్యసామ్రాజ్యాన్ని పొందడం నిశ్చయం - అని అంటున్నారు.

శోర్విలాద కాదలాల్ తుడక్కుఱా మనత్తరాయ్,
నీరరావణై క్కిడన్ద నిన్మలన్ నలఞ్గழல్,
ఆర్వమోడు ఇఱైఞ్జి నిన్టు అవన్ పెయ రెట్టెழுత్తుమ్,
వారమాగ మోదువార్కళ్ వల్లర్ వాన మాళనే. 78

నీర్ = పాలకడలిలో, అరావణై = ఆదిశేషుడనే పడుకపై, కిడన్ద = నిద్రిస్తున్న, నిన్మలన్ = అఖిలహేయప్రత్యనీకుడైన భగవానునియొక్క, నలమ్ = మంచి (గొప్ప), కழల్ = శ్రీచరణాలను (భక్తివిరోధుల పాపాలను పోగొట్టే శ్రీచరణాలను), ఆర్వమోడు = భక్తితో (ఆర్తితో), ఇఱైఞ్జి నిన్టు = ఆశ్రయించి, శోర్వు ఇలాత = విషయాంతరాల సంగంవల్ల తల్లడిల్లిన, కాతలాల్ = భక్తితో, తుడక్కుఱా = భగవదనుభవిచ్ఛేదం లేకుండా ఏకాగ్రమైన, మనత్తరాయ్ = మనస్సును కలవారై,

అవన్ = ఆ భగవానుని, ఎట్టు ఎ౭ుత్తుమ్ =తిరునామమైన అష్టాక్షరిని, వారమ్ ఆక = ఇదే మనకు రక్షకం అనే పూర్ణమైన నమ్మికతో, ఓతువార్‌కళ్ = అనుసంధించే వారు, వానమ్ ఆళ = పరమపదాన్ని పాలించడంలో, వల్లర్ = సమర్థులు.

పాలకడలిలో ఆదిశేషుడనే పడుకలో నిద్రిస్తున్న అమలుడైన భగవానుని గొప్పవైన శ్రీచరణాలను భక్తితో స్తుతించి, ఏ కొఱత లేని ప్రేమతో అతనిని ఆశ్రయించి, విషయాంతరాలవల్ల చలించని భక్తితో భగవదనుభవంలో అంతరాయం లేకుండా ఏకాగ్రమైన మనస్సును కలవారై, ఆ స్వామి అష్టాక్షరీనామాన్ని ఇదే మనకు రక్షకమనే దృఢమైన విశ్వాసంతో అనుసంధించేవారు పరమపదాన్ని ఏలగలవారవుతారు.

అవతారిక : "క్షీరాబ్ధినాథుని ధ్యానించడం ఆ కడలికి అత్యంతం చేరువలో ఉండే శ్వేత ద్వీపంలో నివసించేవారికే సాధ్యం తప్ప, మిగిలిన సంసారులకు వీలు కాదే!" అనే ప్రశ్న లేవగా, "అవతారాలకు అన్నిటికి మూలమైన క్షీరాబ్ధినుండి తన పరత్వాన్ని లెక్కించకుండా ఈలోకానికి వచ్చి పది అవతారాలను ఎత్తి సులభుడై ఉండేవాని శ్రీచరణాలలో అవతారరహస్యజ్ఞానాన్ని పురస్కరించుకొని భక్తిని అనుష్ఠించేవారు మోక్షాన్ని పొందవచ్చు. మిగిలినవారు పొందే అవకాశమే లేదు" అని ఇందులో అంటున్నారు.

పత్తినోడు పత్తుమాయ్ ఓరే౭ినోడు ఓరొన్బదాయ్,
ప్పత్తినాన్దిశై క్కణిన్ట నాడు పెఱ్ఱ నన్మైయాయ్,
ప్పత్తినాయ తోఱ్ఱమోడు ఓరాఱ్ఱల్ మిక్క వాదిపాల్,
పత్తరా మవర్క్కలాదు ముత్తి ముఱ్ఱలాగుమే. 79

పత్తినోడు = పది దిక్కులకు, పత్తుమాయ్ = పదిమంది దిక్పాలకులకు అంతర్యామియై, ఓర్ ఏ౭ినోడు = సప్తస్వరాలు, ఓర్ ఒన్బతాయ్ = శృంగారాది నవ కావ్యరసాలు - అనే వీటికి ప్రవర్తకుడై, పత్తు నాల్ దిశై క్కణ్ నిన్ట = పద్ధాలుగు రీతులలోని, నాడు = లోకాలలో ఉన్నవారు, పెఱ్ఱ = పొందదగిన, నన్మైయాయ్ = హితంకోసం, పత్తినాయ తోఱ్ఱమోడు = దశావతారాలతో ఆవిర్భవించి, ఆఱ్ఱల్ మిక్క = క్షమాగుణాన్ని సంపూర్ణంగా కల్గిన, ఓర్ ఆతి పాల్ = భగవానుని విషయంలో, పత్తరామవర్క్కలాతు = భక్తిని కలవారికి తప్ప, ముత్తి = మోక్షపురుషార్థం, ముఱ్ఱల్ ఆకుమే = పరిపక్వం అవుతుందా! (ముదురుతుందా!)

భగవానుడు దశదిశలకు, పదిమంది దిక్పాలకులకు అంతర్యామిగా ఉన్నాడు. ఏడు స్వరాలు, తొమ్మిది రసాలు- అనే వీటికి ప్రవర్తకుడు. పదునాల్గు లోకాలలో ఉండేవారు పొందదగిన హితంకోసం పది విధాలైన అవతారాలతో భగవానుడు అవతరించాడు. క్షమాగుణంలో పూర్ణుడైన భగవానుని విషయంలో భక్తిని కలవారై ఉన్నవారికి తప్ప మిగిలినవారికి మోక్షఫలం పరిపక్వం అవుతుందా ?

అవతారిక : అవతారరహస్యజ్ఞానాన్ని పురస్కరించుకొని భక్తియోగాన్ని అనుష్ఠించడం మోక్షానికి కారణం - అని గడచిన పాశురంలో పలికారు. ఇందులో అతని అవతారా లలో ఒకటి అయిన శ్రీకృష్ణుడు తన భక్తుల విరోధులను నశింపజేయడమే కర్తవ్యంగా కలవాడు - అని అనుసంధించి, అతని శ్రీచరణాలలో భక్తిని కల్గి ఉన్నవారికి తప్ప అన్యులకు పరమపదంలోని నిత్యసూరులతో కలసి వారి గోష్ఠిలో చేరి భగవానుని దర్శించి ఆనందించడం సాధ్యం కాదు- అని అంటున్నారు.

వాశి యాగి నేశ మిన్ఱి వన్దెదిర్న్ద దేనుకన్,
నాశ మాగి నాళులప్ప నన్మై శేర్ పనఙ్గనిక్కు,
వీశి మేల్ నిమిర్న్దతోళి నిల్లై యాక్కినాయ్ క౭ుఱ్కు,
ఆశైయా మవర్క్కలాల్ అమరరాక లాగుమే. 80

వాశి ఆకి = ధేనుక (గవయమృగ) రూపాన్ని ధరించి, నేశమ్ ఇన్ఱి = భక్తి లేనివాడై, వన్దు ఎతిర్న్ద = వచ్చి ఎదిరించిన, తేనుకన్ = ధేనుకాసురుని, నాశమాకి = మృతప్రాయుడై, నాళ్ ఉలప్ప = (అతని) ఆయుస్సు పూర్తి అయే రీతిలో, మేల్ నిమిర్న్ద = బాగా ఉన్నతంగా ఎత్తబడ్డ, తోళిన్ = బాహువులతో, నన్మై శేర్ = అందమైన, పనమ్ కనిక్కు = తాటిపండ్లపై, వీశి = ఎత్తి విసిరివేసి, ఇల్లై ఆక్కినాయ్= (ఆఅసురుని) సంహరించిన నీయొక్క, క౭ుఱ్కు = శ్రీచరణాలపట్ల, ఆశైయా మవర్క్కలాల్ = ఆశను (భక్తిని) కలవారికి తప్ప మిగిలినవారికి, అమరర్ ఆకల్ = నిత్యసూరులతో సాటి రావడం, ఆకుమే = తగునా?

కంచరగాడిద రూపాన్ని ధరించి, భక్తి లేనివాడై వచ్చి ఎదిరించిన ధేనుకాసురుడు మృతప్రాయుడు అయేటట్లు, అతని ఆయుస్సు ముగిసేటట్లు బాగా ఉన్నతంగా ఎత్తబడ్డ బాహువులతో అందమైన వెలగపండ్లపై ఎత్తి విసరి అతనిని

సంహరించిన నీ శ్రీచరణాలపట్ల స్నేహాన్ని (భక్తిని) కలవారికి తప్ప మిగిలినవారికి నిత్యసూరులతో సామ్యం చెప్పడం తగినదా ?

అవతారిక : గడచిన పాశురాలలో వ్యూహరూపి అయిన క్షీరాబ్ధినాథుని, శ్రీకృష్ణుడు మొదలైన విభవరూపాలను ఆశ్రయించి ఉజ్జీవించవచ్చు - అని అన్నారు. "క్షీరాబ్ధి నాథుని రూపం దేశంవల్ల, విభవరూపాలు కాలంవల్ల విప్రకృష్టాలుకదా" అనే సందేహం కలుగగా, ఆ లోటు ఏమీ లేకుండా ఈ లోకంలో ఈ కాలంలో ఉండేవారు సైతం ఆశ్రయించగలిగేటట్లు తిరుమలలోకి వచ్చి నిలచి ఉన్నాడు. అతని శ్రీచరణాలను ఆశ్రయించి ఉజ్జీవించడానికి ప్రయత్నించండి" అని పల్కి, 75వ పాశురం నుండి ప్రారంభించిన పరోపదేశాన్ని ఈ పాశురంతో ముగిస్తున్నారు.

కడైన్ద పాల్కడల్కిడన్ద కాలనేమియై క్కడిన్ద,
ఉడైన్ద వాలితన్దనుక్కు ఉదవవన్దిరామనాయ్,
మిడైన్ద వేழ్ మరఞ్ఞు మడఞ్ఞ ఎయ్దు, వేఙ్గడ
మడైన్ద మాల పాదమే యడైన్దు నాళు ముయ్మినో. 81

కడైన్ద = కూర్మావతారంలో చిలుకబడిన, పాల్ కడల్ = పాలసముద్రంలో, కిడన్ద = పరుండి, కాలనేమియై = కాలనేమి అనే అసురుని, కడిన్ద = సంహరించి, ఉడైన్ద = భయపడిన, వాలి తన్దనుక్కు = వాలికి తమ్ముడైన సుగ్రీవునకు, ఉతవ= ఉపకారం చేయడంకోసం, ఇరామనాయ్ వన్ద = శ్రీరాముడై వచ్చి సాక్షాత్కరించి, మిడైన్ద = ఒకదానితో ఇంకొకటి కలిసిఉండే, ఏழ్ మరఞ్ఞుమ్ = ఏడు సాలవృక్షాలను, అడఞ్ఞ = ఏడు ఏడుగా ఉండే కులపర్వతాదులను మిగిలినవానిని, ఎయ్తు= బాణాలతో తొలిచి, (రంధ్రం చేసి), వేఙ్గడమ్ = శ్రీవేంకటాద్రిలో, అడైన్ద= వేంచేసి ఉండేవాడైన, మాల = ఆశ్రితవ్యాముగ్ధుని, పాతమే = శ్రీచరణాలనే, నాళుమ్= ప్రతిదినం, అడైన్దు = ఆశ్రయించి, ఉయ్మిన్ = ఉజ్జీవించండి.

అమృతం కోసం మథింపబడ్డ పాలసముద్రంలో స్వామి శయనించి ఉన్నాడు. కాలనేమి అనే అసురుని వధించినవాడతడు. భయపడి దాగి ఉండే, వాలికి అనుజుడైన సుగ్రీవునకు ఉపకారం చేయడంకోసం శ్రీరాముడై వచ్చి ప్రత్యక్ష మయ్యాడు. ఒకదానితో ఇంకొకటి చేరి దట్టంగా ఉండే ఏడు సాలవృక్షాలను, ఏడు పర్వతాలను, మిగిలిన వానిని బాణంతో తొలిచాడు. శ్రీవేంకటాద్రిలో వేంచేసి ఉండేవాడైన ఆ భగవానుని శ్రీచరణాలను ప్రతిదినం ఆశ్రయించి ఉజ్జీవించండి.

అవతారిక : గడచిన పాశురంతో ఇతరులకు చేసే ఉపదేశాన్ని ముగించారు. ఇకపై భగవానునితో సంవాదం చేసే రీతిలో కొన్ని పాశురాలను, తాము ప్రాప్యాన్ని పొందడాన్నిగూర్చి చివరి పాశురాలలో భగవానుని ఉద్దేశించి "నీ శ్రీచరణాలలో భక్తిని కలవారు నిత్యసూరులతో సమానులు" అని అంటున్నారు. దీనికి కారణం ఇతరులకు మోక్షోపాయంగా చెప్పబడ్డ పరభక్తి ఉపాసకునకు ఉపాయంలోని చివరి మెట్టుగా ఉన్నది. భగవానునే ఉపాయంగా గ్రహించిన ప్రపన్నునకు ఆస్వామి అనుగ్రహంచేత పొందబడే ప్రాప్యాలలో ఈ పరభక్తియే మొదటిదై ఉన్నది. భగవానునితో సంభాషణ రూపంగా కన్పించే పాశురాలలో మొదటిది అయిన ఉన్న ఈ పాశురంలో - "స్వామి మానవునిగా జన్మించినప్పటికీ పరత్వాన్ని కల్గినవాడుగా ఉండడాన్ని, అవతారాలకు అన్నిటికీ మూలకారణం అయిన పాలకడలిలో శయనించి ఉండే సౌలభ్యాన్ని అనుసంధించి, 'నీ శ్రీచరణాలలో అభినివేశాన్ని కలవారు ఈ లోకంలో ఉన్నప్పటికీ వారికి పరమపదంలోని ఆనందమే కల్గుతుంది" అని అంటున్నారు.

ఎత్తిఱత్తు మొత్తునిన్ఱు ఉయర్న్దుయర్న్ద పెరుమైయోయ్,
ముత్తిఱత్తు మూరినీరరావణై త్తుయిన్ఱ, నిన్
పత్తిఱత్త శిన్తైయోడు నిన్ఱ పాశమ్ విట్టవర్క్కు,
ఎత్తిఱత్తు మిన్ప మిఱ్ఱు మఱ్ఱు మెఱ్ఱు మాగుమే. 82

ఎత్తిఱత్తుమ్ = ఏజాతిలో అవతరించినా, ఒత్తు నిన్ఱు = సజాతీయుడనే కారణంతో చేతనాచేతనాలతో పోలి ఉన్నా, ఉయర్న్దు ఉయర్న్ద = గుణవిశేషంతో ఇంకా ఇంకా ఉన్నతమైన, పెరుమైయోయ్ = ప్రభావాన్ని కల్గినవాడా!, ముత్తిఱత్తు = మూడు విధాలైన, మూరి నీర్ = జలాన్ని కల్గిన క్షీరాబ్ధిలోని, అరా అణై = శేష శయనంలో, తుయిన్ఱ = తూగే, నిన్ =నీ, పత్తు అఱుత్తు = భక్తిని మిక్కిలిగా కల్గిన, శిన్తైయోడు నిన్ఱు = మనస్సుతో కూడి ఉండి, పాశమ్ = విషయాంతరాల సంబంధాన్ని, విట్టవర్క్కు = సవాసనగా విడచినవారికి, ఎత్తిఱత్తుమ్ = సర్వవిషయ మైన, ఇన్బమ్= సుఖం, ఇఱ్ఱుమ్ =ఈలోకంలో అయినా, అఱ్ఱుమ్ = ఆలోకంలో అయినా, ఎఱ్ఱుమ్= మిగిలిన ఏలోకంలో అయినా, ఆకుమ్ = సులభం కాగలదు.

ఒక జాతిలో అవతరించినపుడు ఆ జాతికి ఒక విధంగా ఒప్పి ఉండేటట్లుగా అవతరించినా, గుణాధిక్యంవల్ల కల్గిన పరత్వాన్ని కలవాడా! పాలసముద్రంలో

అనంతుడనే పర్యంకంపై నిద్రించే నీ విషయంలో భక్తితోకూడిన మనస్సును కలవారై, విషయాంతరాలతో సంబంధాన్ని సవాసనగా విడచినవారికి అన్ని విధాలైన సుఖాలు ఇక్కడ ఉండే సమయంలో, పరమపదంలో ఉండే సమయంలో, శరీరాన్ని విడచి పరమపదాన్ని చేరే దారిలో కల్గుతాయి.

అవతారిక : గడచిన పాశురంలో "భక్తిని కలవారికి ఈ లోకంలో, ఆ లోకంలో భేదం లేకుండా అంతటా ఆనందమే కల్గుతుంది" అని అన్నారు. **"సంసారం సాగరం ఘోర మనంతక్లేశభాజనమ్, త్వా మేవ శరణం ప్రాప్య నిస్తరంతి మనీషిణః"** (మనస్సును జయించినవారు నిన్నే ఉపాయంగా పొంది, లెక్కలేనన్ని దుఃఖాలకు జన్మస్థానమై, చాలా ఘోరమైన సంసారమనే సముద్రాన్ని దాటుతున్నారు) అనే రీతిలో దుఃఖమయం అయిన ఈ సంసారజీవితంలో ఆనందం కల్గుతుందా? అనే ప్రశ్నరాగా, "పరమపదంలోని ఆనందంసైతం సంసారంలోనే ఉంటూ నీ శ్రీచరణాలలో నిరంతరమైన భక్తిని కల్గి ఉండి పొందే ఆనందానికి సాటి రాదు" అని అంటున్నారు.

మట్టులావు తణ్దుళాయలఙ్గలాయ్ ! పులన్ కళల్,
విట్టు వీళ్విలాద పోకమ్ విణ్ణిల్ నణ్ణి యేఱినుమ్,
ఎట్టినో డిరణ్డెనుమ్ కయిఱ్ఱినాల్ మనన్దనై
క్కట్టి, వీడిలాదు వైత్తకాదలిన్బమాకుమే. **83**

మట్టు ఉలావు = తేనె నిత్యంగా ఉండే, తణ్ =చల్లని, తుళాయ్ = తులసితో కూర్పబడ్డ, అలఙ్గలాయ్ = మాలను అలంకరించుకొన్నవాడా!, పులన్ = దర్శనీయమైన (అందమైన), కళల్ = (నీ) శ్రీచరణాలను, విట్టు = (ఈలోకంలో అనుభవించడాన్ని) విడచి పెట్టి, విణ్ణిల్ ఏఱి = పరమపదాన్ని అధిరోహించి (చేరి), వీళ్వు ఇలాత = నాశం లేని, పోకమ్ = భోగాన్ని, నణ్ణినుమ్ = పొంద గల్గినా, (అది అటు ఉండనీ), ఈలోకంలో ఉంటూనే, ఎట్టినోడు ఇరణ్డు ఎనుమ్ = **"పత్తు"** అనే శబ్దంచే చెప్పబడే భక్తి అనే, కయిఱ్ఱినాల్= పాశంతో, మనమ్ తనై = మనస్సును, కట్టి = బంధించి, వీడు ఇలాతు = విచ్ఛేదం లేని రీతిలో, వైత్త = కల్గిన, కాతల్ = ప్రేమవల్ల ఏర్పడ తగిన, ఇన్బమ్ = ఆనందానికి, ఆకుమే = ఆ పరమపదానుభవం సాటివస్తుందా?

తేనె నిరంతరం స్రవించే, చల్లని తులసితో కూర్పబడ్డ మాలికను అలంకరించుకొన్నవాడా! దర్శించదగిన నీ శ్రీచరణాలను విడచి, నాశం లేని

మోక్షసుఖాన్ని చేరి పొందినా, భక్తి అనే దారంతో మనస్సును ఇతరవిషయాలలో ప్రవేశించకుండా ఉండేటట్లుగా కట్టివేసి, విచ్ఛేదం లేని రీతిలో నీ శ్రీచరణాలలో నిలుపబడ్డ భక్తివల్ల కలిగే ఆనందానికి ఆ పరమపదానుభవం సైతం సాటి అవుతుందా!

అవతారిక : "వీడిలాతు వైత్త కాదలిన్బ మాకుమే?" అని మోక్షానందంకంటే ఉన్నతమైనదిగా గత పాశురంలో చెప్పబడ్డ భక్తి తమలో కన్పించనందున, తమను శరీరసంబంధంతో కూడుకొన్నవారినిగా గమనించినందున, సర్వేశ్వరుడు తన ఇష్టానుసారం చేయగల సర్వస్వతంత్రుడు కనుక, మోక్షరూపఫలం అతని సంకల్పంచేతనే లభిస్తుంది కనుక, "నా విషయంలో భగవానుడు తన శ్రీచరణాలలో పరమభక్తిని కలవాడనుగా చేయాలని అనుకుంటున్నాడా? లేక, సదా ఈ సంసారం మండలంలో జన్మించి ప్రవర్తించడమే జీవనయాత్రగా చేసేటట్లుగా నిత్యసంసారిని చేయాలని అను కుంటున్నాడా? అతని మనస్సులో ఏమని అనుకుంటున్నాడు?" అని ఈ పాశురంలో అంటున్నారు.

పిన్ పిఱక్క వైత్తనన్ కొల్ అన్టినిన్ఱ తన్కళుక్కు,
అన్బుపైక్క వైత్త నాళఱిన్దనన్ కొల్ అళియాన్,
తన్టిఱత్తోరన్బిలా అఱివిలాద నాయినేన్,
ఎన్దిఱత్తిలెన్ కొల్ ఎమ్బిరాన్ కుఱిప్పిల్ వైత్తదే. **84**

ఆళియాన్ = శ్రీసుదర్శనాన్ని చేతిలో ధరించిన భగవానుడు, పిన్ = ఈ శరీరావసానానికి తరువాత, పిఱక్క = ఇంకా కొన్ని శరీరాలను నేను ధరించాలని, వైత్తనన్ కొల్ = మనస్సులో భావించాడా ఏమి? అన్టి = లేక, తన్ కళుక్కు = తన శ్రీచరణాలలో, నిన్ఱ =నిలకడగా నిలచి, అన్బు = ప్రేమ, ఉపైక్క = పరమభక్తి రూపంలో పరిణమించడమనే దార్ఢ్యాన్ని కల్గి ఉండేటట్లు, వైత్తు = సంకల్పించి, అనాళ్ = పరమపదంలో చేరి ఆనందించే అద్వితీయమైన ఒక దినాన్ని, అఱిన్దవన్ కొల్ = మనస్సులో భావించాడా?, తన్ తిఱత్తు = తన విషయంలో, ఓర్ అన్బు ఇలా = కొంచెం కూడా భక్తి (ప్రేమ)లేని వాడను, అఱివు ఇలా = వివేకం లేనివాడను, నాయినేన్ = (కుక్కవలె) నీచుడను అయిన, ఎన్ తిఱత్తిల్ = నా విషయంలో, ఎమ్బిరాన్ = స్వామి, కుఱిప్పిల్ వైత్తతు = మనస్సులో భావించినది, ఎన్ కొల్ = ఏదో కదా? (తెలియలేను)

శ్రీసుదర్శనాన్ని ధరించిన (కల్గిన) భగవానుడు నేను ఇంకా కొన్ని జన్మలు ఎత్తేటట్లుగా మనస్సులో భావిస్తున్నాడా ఏమి ! లేకపోతే, తన శ్రీచరణాలలో స్థిరంగా నిలచి ఉండే నాకు భక్తి నిలకడగా నిలచి ఉండేటట్లుగా సంకల్పించి, పరమపదంలోకి నేను చేరి అనుభవించే ఒక దినాన్ని మనస్సులో భావించి ఉంటాడుకదా! తన విషయంలో కొంచెంకూడా ప్రేమ లేనివాడను, వివేకం లేనివాడను, నీచుడను అయిన నా విషయంలో భగవానుడు ఏమని భావిస్తున్నాడో తెలియలేకున్నాను.

అవతారిక : "నన్ను ఈ ప్రాకృతమైన శరీరంతో ఇంకా నిలిపి ఉంచడాన్ని చూచినపుడు నన్ను నశింపజేయాలని తలుస్తున్నావా! లేక, ఉజ్జీవింపచేయాలని తలుస్తున్నావా ?- అన్నది తెలియలేకుండా ఉన్నాను. మొట్టమొదట నీ కృపతో నీ శ్రీచరణాలపట్ల కల్గిన అభినివేశం తొలగేటట్లుగా అన్యవిషయాలలో ఆసక్తి నాకు కలుగకుండా ఉండేటట్లు చేయాలి" అని స్వామిని వేడుతున్నారు.

నచ్చరావణై క్కిడన్ద నాద! పాద పోదినిల్,
వైత్త శిన్నై వాఙ్గువిత్తు నీఙ్గ విక్క నీ యినమ్,
మెయ్త్తన్ వల్లై యాదలాల్ అఱిన్దనన్ నిన్మాయమే,
ఉయ్త్తు నిన్మయక్కినిల్ మయక్కలెన్నై మాయనే ! 85

నచ్చు = (ఆశ్రిత విరోధులపై) విషాన్ని ఉమిసే, అరా అణై = ఆదిశేషుడనే పడుకపై, కిడన్ద = నిద్రిస్తున్న, నాత = నాథా!, పాత పోతినిల్ = నీ శ్రీచరణపద్మాలలో, వైత్త = ఇపుడు పెట్టబడిన (కల్గి ఉండే), శిన్నై = మనస్సును, వాఙ్గ విత్తు = దానినుండి మరలించి, నీఙ్గవిక్క = చిరకాలం దూరం కావడం చాలదు అన్నట్లు ఇంకా దూరం అయేటట్లు చేయగల, నీ =సర్వశక్తి అయిన నీవు, ఇనమ్ = ఇంకా, మెయ్త్తన్ = నిజంగానే, వల్లై ఆతల్ = సమర్థుడవై ఉన్నావు- అన్నది, అఱిన్దనన్ = తెలిసి కొన్నాను, మాయనే = ఆశ్చర్యమైన శక్తిని కలవాడా!, ఎన్నై = నన్ను, నిన్ మాయమే = నీ మాయాలీలతో, ఉయ్త్తు = నడిపి, మయక్కినిల్ = ప్రాకృత పాశాలలో పెట్టి, మయక్కల్ = వ్యామోహపఱచవద్దు.

శత్రువులపై విషాన్ని ఉమిసే ఆదిశేషుడనే పర్యంకంలో పరుండి ఉండే సర్వేశ్వరా! నీ శ్రీచరణాలు అనే తామరపూవులో నిలుపబడ్డ నా మనస్సును అందులోనుండి నివర్తించేటట్లు చేసి, ఇతర విషయాలలో ప్రవేశింపజేయడంలో

స్వతంత్రుడవైన నీవు ఇంకా నిజంగా సమర్థుడవే. సందేహం లేదు. అందువల్ల, నిన్ను సర్వస్వతంత్రుడవని గ్రహించాను. ఆశ్చర్యచేష్టితాలను చేసేవాడా! శరణాగతుడనైన నన్ను నీ మాయాచేష్టితాలలోనే నడపించి, ప్రాకృతవిషయాలలోనే వ్యామోహాన్ని కల్గి ఉండేటట్లు కలుగజేయకు.

అవతారిక : "ఆళ్వార్లూ ! మిమ్ములను నానుండి దూరం చేసి, శబ్దాది విషయాలలో వశం అయేటట్లు చేస్తాను- అని మీ విషయంలో మీరు సందేహ పడడానికి కారణం ఏమి?" అని భగవానుని అభిప్రాయంగా తలచి, "ఎటువంటి విరోధులను అయినా నిరసించగల నీవు నా శరీరసంబంధాన్ని పోగొట్టి, నిన్ను పొందాలనే నా ఆశను నెఱవేర్చకుండా ఉండడాన్ని చూస్తే నేను సందేహపడకుండా ఉండగలనా?" అని ఇందులో అంటున్నారు.

శాడు శాడు పాదనే! శలఙ్గలన్ద పొయ్గైవాయ్,
ఆడరవిన్ వన్ పిడర్ నడమ్ పయిన్ట నాదనే !,
కోడు నీడు కైయ! శెయ్య పాద నాళు ముళ్ళినాల్,
వీడనాగ మెయ్ శెయాద వణ్ణ మెన్గొల్ కణ్ణనే ! 86

శాడు = శకటాసురుని, శాడు = తన్ని భగ్నం చేసిన, పాతనే = శ్రీచరణాలను కలవాడా!, శలమ్ కలన్ద = విషమే అధికమై, అందులో కొంచెం జలం కలసి ఉండే, పొయ్కై వాయ్ = ఒక మడుగులో, ఆడు అరవిన్ = గర్వంతో పడగలను విప్పి ఆడుతున్న కాళియునియొక్క, వన్ పిడర్ = బలమైన కంఠంపై (పడగలపై), నడమ్ పయిన్ట = నర్తనం చేసిన, నాతనే =స్వామీ !, కోడు = శ్రీపాంచజన్యంతో, నీడు = నిత్యాలంకృతమైన, కైయ = శ్రీహస్తాన్ని కల, కణ్ణ = శ్రీకృష్ణా !, శెయ్య = ఎఱ్ఱ తామరలవలె ఎఱ్ఱని, పాతమ్ = నీ శ్రీచరణాలను, నాళుమ్ = ప్రతిదినం, ఉళ్ళినాల్ = దాసుడనైన నేను ధ్యానిస్తున్నప్పటికీ, మెయ్ = నిజంగానే, వీడనాక = ముక్తునిగా (నన్ను), శెయాత వణ్ణమ్ = చేయకుండా ఉండే తీరు, ఎన్ కొల్ = ఏమో కదా!

శకటాసురుని భగ్నం చేసి వధించిన శ్రీచరణాన్ని కలవాడా ! విషంతో జలం కలిసినదని అనేటట్లుగా విషం ఎక్కువగా ఉండే మడుగులో కోపంతో ఆడే కాళియుడనే సర్పంయొక్క బలిష్ఠమైన పడగలపై నర్తనం చేసిన స్వామీ !

శ్రీపాంచజన్యమనే శంఖంతో ఎల్లప్పుడు కూడి ఉండే శ్రీహస్తాన్ని కలవాడా ! శ్రీకృష్ణా ! ఎట్టని నీ శ్రీచరణాలను అన్ని సమయాలలోను ధ్యానిస్తూ ఉన్నా, నన్ను పరమపదంలో ఉండేవానినిగా చేయడంలేదే ! ఇదేమి !

అవతారిక : "శెయ్య పాదమ్ నాళు ముళ్ళినాల్" అని గడచిన పాశురంలో నన్నే మీకు రక్షకంగా గ్రహించినట్లు అన్నారు. నేను తప్ప ఇంకొక శరణం మీకు ఏమీ లేదా ?" అని భగవానుని అభిప్రాయంగా భావించి, తమకు వేఱు గతి లేదు -అనే విషయాన్ని ఈ పాశురంనుండి మూడు పాశురాలలో ఆళ్వార్లు తెలుపుతున్నారు. లోకంలో పలువురు రక్షకంగా గ్రహింపబడడంచేత, రక్షకుడని భావించదగిన బ్రహ్మ, రుద్రుడు కూడా తమ పదవికోసం నీ అనుగ్రహాన్ని ఎదురుచూచేటపుడు సర్వాధికుడవైన నీవు తప్ప నాకు ఇంకొక రక్షకం ఏది?" అని ప్రపన్నులైన తమకు యోగ్యతను కల్గించే అనన్యగతిత్వాన్ని ఈ పాశురంలో విన్నపించడానికి ఆళ్వార్లు ప్రయత్ని స్తున్నారు.

నెన్ఱిప్ పెఱ్ఱ కణ్ణన్ విణ్ణినాదనోడు పోదిన్మేల్,
నన్ఱవత్త నాదనోడు మఱ్ఱుమున్న వానవర్,
కన్ఱుపెఱ్ఱియాల్ వణఙ్గు పాద! నాద! వేద, నిన్
పన్ఱలాలోర్ పఱ్ఱు మఱ్ఱ తుఱ్ఱిలేన్ ఉరైక్కిలే. 87

నెన్ఱిప్ పెఱ్ఱ = లలాటంలో పొందిన, కణ్ణన్ = నేత్రాన్ని కల రుద్రుడు, విణ్ణిన్ = స్వర్గానికి, నాతన్ = స్వామి అయిన దేవేంద్రుడు, పోతిన్ మేల్ = నాభీకమలంలో పుట్టిన, నల్ తవత్తు = గొప్ప తపస్సును కల్గిన, నాతన్ = అండాధిపతి అయిన బ్రహ్మ, మఱ్ఱుమ్ ఉళ్ళ = ఇంకా ఉండే, వానవర్ =దేవతలు, కన్ఱ = తాము అభ్యసించిన, పెఱ్ఱియాల్ = క్రమానికి అనుగుణంగా, వణఙ్గు = వచ్చి నమస్కరించే, పాత = శ్రీచరణాలను కలవాడా!, నాత = నాథా!, వేద = వేదప్రతి పాద్యుడైనవాడా!, ఉరైక్కిల్ = నా అధ్యవసాయాన్నిగూర్చి చెప్పడం ఆరంభిస్తే (చెబుతాను, వినండి), నిన్ పఱ్ఱలాల్ = నిన్నే ఆశ్రయంగా కల్గి ఉండడం తప్ప, మఱ్ఱు = ఇంకొక, ఓర్ పఱ్ఱు = ఒక ఆశ్రయాన్ని, ఉఱ్ఱిలేన్ = నేను మనస్సులో కూడా స్పృశించలేదు.

ఫాలభాగంలో నేత్రాన్ని కల్గిన శివుడు, దేవలోకానికి నాథుడైన ఇంద్రుడు, తామరపూవులో పుట్టిన గొప్ప తపస్సును కల బ్రహ్మ, మిగిలిన పలువురు దేవతలు

వారు వారు అభ్యసించిన దారిలో వచ్చి ఆశ్రయించే శ్రీచరణాలను కలవాడా ! నాథా ! వేదాలచే ప్రతిపాదింపబడేవాడా ! చెప్పడం ఆరంభిస్తే నిన్ను ఆశ్రయించడం తప్ప, ఆశ్రయంగా ఇంకొక వస్తువును నేను మనస్సులోకూడా భావించను.

అవతారిక : గడచిన పాశురంలో బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారు తమ పదవులను పొందడం భగవానునివల్లనే- అని అన్నారు.ఈ పాశురంలో "వారికి ఏదైనా ఆపద వస్తే దానిని నీద్వారానే తీర్చుకోవలసినట్లుగా వారికి గొప్పగా అనుగ్రహించే నిన్ను తప్ప వేఱొకరిని నేను దైవంగా లెక్కిస్తానా ? అని అంటున్నారు.

వెళ్ళై వేలై వెఱ్ఱునాట్టి వెళ్ళెయిన్ఱిరా వళాయ్,
అళ్ళలాయ్ క్కడైన్దవన్ఱు అరువరైక్కోరామైయాయ్,
ఉళ్ళ నోయ్గళ్ తీర్ మరున్దు వానవర్క్కు అళిత్త, ఎమ్
వళ్ళలారై యన్ఱి మఱ్ఱోర్ తెయ్వమ్ నాన్ మదిప్పనే. 88

వెళ్ళై వేలై = తెల్లని సముద్రం అయిన క్షీరాబ్ధిలో, వెఱ్ఱు = మందరపర్వతాన్ని, నాట్టి = నాటి (నిలిపి), వెళ్ ఎయిఱు = తెల్లని కోరలను కల, అరా = వాసుకి అనే సర్పాన్ని, అళాయ్ = కవ్వపుదారంగా చుట్టి, అళ్ళల్ ఆ = అలలు నిబిడంగా ఉండేటట్లు, కడైన్ద అన్ఱు = సముద్రాన్ని చిలికిన కాలంలో, అరువరైక్కు = ధరించలేనిదైన ఆ పర్వతానికి, ఓర్ ఆమైయాయ్ = ధారకం అయిన అద్వితీయ కూర్మమై, వానవర్క్కు = దేవతలకు, ఉళ్ళ నోయ్కళ్ = ఏర్పడిన వ్యాధులను (బాధలను), తీర్ మరున్దు = తీర్చగల్గిన మందు అయిన అమృతాన్ని, అళిత్త = (సముద్రంనుండి చిలికి ఉద్ధరించి) ఇచ్చిన, ఎమ్ వళ్ళలారై అన్ఱి = మన ఉదారుడైన భగవానుని తప్ప, మఱ్ఱోర్ = వేఱొక, తెయ్వమ్ = దేవతను, నాన్ మదిప్పనే = నేను ఒక విషయంగా లెక్కిస్తానా?

తెల్లదనాన్ని కల్గిన పాలసముద్రంలో మందరపర్వతాన్ని నాటి, తెల్లని దంతాలను కల వాసుకి అనే సర్పాన్ని చుట్టి, అలలు నిబిడంగా ఉండేటట్లుగా చిలికిన ఆనాడు, భరించడానికి సాధ్యం కాని ఆ పర్వతానికి ధారకం అయిన సాటి లేని కూర్మంగా అవతరించి, దుర్వాస మహర్షి శాపవశంచేత కల్గిన కష్టాలను పోగొట్టే అమృతాన్ని లక్ష్మీకటాక్షాన్ని దేవతలకు అనుగ్రహించిన పరమోదారుడైన భగవానుని తప్ప వేఱొక దేవతను తెలియని నేను అతనిని తప్ప ఇంకొకనిని ఒక వస్తువుగా లెక్కిస్తానా!

అవతారిక : బ్రహ్మాదిదేవతలందఱిని తన పరత్వానికి ఏకొఱతలేని రీతిలో రక్షించడం మాత్రమే కాకుండా, **"కృష్ణాశ్రయాः కృష్ణబలాः, కృష్ణనాథాశ్చ పాండవాः , కృష్ణः పరాయణం చైషాం జ్యోతిషా మివ చంద్రమాः"** (పాండవులు శ్రీకృష్ణుని ఆధారంగాను, అతనినే బలంగాను, అతనినే స్వామిగాను ఆశ్రయించారు. నక్షత్రాలకు చంద్రునివలె, వారికి శ్రీకృష్ణుడు గొప్ప గతి) అనే రీతిలో పాండవులకు దూతయై, సారథియై తనను సులభుని చేసికొని, అడ్డు లేని తన సంకల్పంతో వారి ప్రత్యర్థి బలగాన్ని నశింపజేసి, రాజ్యాధికారాన్ని వారికి సంపాదించి ఇచ్చిన నిన్ను తప్ప వేఱు దైవం ఉన్నదని భావిస్తానా!" అని అంటున్నారు.

పార్ మిగుత్త పార మున్నొళిచ్చువా నరుచ్చునన్,
తేర్ మిగుత్తు మాయ మాక్కి నిస్టు కొన్టు వెన్టి శేర్,
మారతర్క్కు వాన్ కొడుత్తు వైయ మైవర్పాలదామ్,
శీర్ మిగుత్త నిన్నలా లోర్ దెయ్వమ్ నాన్ మదిప్పనే. 89

మున్ = పూర్వకాలంలో, పార్ = భూమిలో, మికుత్త = మిక్కిలి అధికంగా ఉన్న, పారమ్ = భారంగా ఉండే దుష్టవర్గాన్ని, ఒళిచ్చువాన్ = నశింపజేయడంకోసం, అరుచ్చునన్ = అర్జునునియొక్క, తేర్ = రథాన్ని, మికుత్తు = చక్కగా నడపి, మాయమ్ = పగులును రాత్రిగా చేయడం మొదలైన) అద్భుతలీలలను, ఆక్కి నిస్టు = చేసి, కొన్టు = శత్రువులను సంహరించి, వెన్టి శేర్ = జయాన్ని పొందాలని తలచిన, మారతర్క్కు = మహారథులైన దుర్యోధనాదులకు, వాన్ కొడుత్తు = వీరస్వర్గాన్ని ఇచ్చి, వైయమ్ = భూమండలాన్ని, ఐవర్ పాలతామ్ = పంచపాండవుల పాలు చేసిన, శీర్ మికుత్త = కల్యాణగుణాలు నిండుగా ఉండే, నిన్నలాల్ = నిన్ను తప్ప, ఓర్ తెయ్వమ్ = ఇంకొకదైవాన్ని, నాన్ మతిప్పనే = నేను ఆదరిస్తానా?

పూర్వం ఒకానొక సమయంలో భూలోకంలో పగలును రాత్రిగా చేయడం మొదలైన ఆశ్చర్యకరలీలలను చేశావు. పాండవులకు సారథి అయ్యావు. శత్రువులను సంహరించావు. విజయాన్ని పొందగలమని తలచిన మహారథులైన దుర్యోధనాదులకు వీరస్వర్గాన్ని ఇచ్చావు. భూమిని పంచపాండవులకు చెందేటట్లు వారి కీర్తిని అధికంగా చేశావు. అటువంటి నిన్ను తప్ప ఇంకొక దేవతను నేను ఆదరిస్తానా!

అవతారిక : 87వ పాశురం నుండి "నీవు తప్ప వేఱొకరు నాచే ఆశ్రయించదగినవారు కారు" అని అంటూ తమకు ఇంకొక గతి లేదనే అనన్య

గతిత్వాన్ని చెప్పారు. ఈ పాశురంలో "ఆశ్రయించదగినవాడవు నీవే అయినా, నిన్ను పొందడానికి నీ చరణాలు తప్ప నావద్ద ఉపాయమని చెప్పదగినది ఏదీ లేదు" అని తమ ఆకించన్యాన్నిగూర్చి పల్కుతున్నారు.

కులజ్గళాయ ఈరిరణ్డి లొన్టిలుమ్ పిఱన్దిలేన్,
నలజ్గళాయ నల్కలైగళ్ నాలిలుమ్ నవిన్టిలేన్,
పులన్గళైన్దుమ్ వెన్టిలేన్ పొఱియిలేన్ పునిద !, ని
న్నిలజ్ఞుపాద మన్టి మఱ్ఱోర్ పఱ్ఱిలే నెమ్మీశనే! 90

పునిత = పరిశుద్ధుడైన, ఎమ్ ఈశనే = మా స్వామీ!, కులజ్గళాయ = బ్రాహ్మణాది వర్ణాలైన, ఈర్ ఇరణ్డిల్ = నాల్గింటిలో, ఒన్టిలుమ్ = దేనిలోను, పిఱన్దిలేన్ = నేను జన్మించలేదు, నలజ్గళాయ = జీవులకు హితాన్ని చూపే, నల్ కలైకళ్ నాలిలుమ్ = మంచి నాల్గు వేదాలలోను, నవిన్టిలేన్ = అభ్యాసం చేయలేదు, పులన్కళ్ ఐన్దుమ్ = పంచేంద్రియాలను, వెన్టిలేన్ = జయించలేదు, పొఱియిలేన్ = శబ్దాది విషయాలలో చిక్కుకొని ఉన్నాను (అందువల్ల), నిన్ = నీ, ఇలజ్గు = మిక్కిలి ప్రకాశించే, పాతమ్ అన్టి = శ్రీచరణాలు తప్ప, మఱ్ఱు ఓర్ = వేఱొక, పఱ్ఱు ఇలేన్ = ఆశ్రయాన్ని కలవాడను కాను.

పరిశుద్ధుడవైన స్వామీ ! నాల్గు వర్ణాలలోని ఏ వర్ణంలోను నేను పుట్టలేదు. (హితాన్ని) మంచిని తెలిపే నాల్గు వేదాలను అభ్యాసం చేయలేదు. పంచేంద్రియాలను జయించలేదు. శబ్దాది లోకిక సుఖాలలో చిక్కుకొన్నాను. అనన్యగతిని అందువల్ల గొప్పగా ప్రకాశించే నీ శ్రీచరణాలను తప్ప వేఱొక జీవనోపాయాన్ని కలవాడను కాను.

అవతారిక : "శాస్త్రఫలం ప్రయోక్తరి" (ఎవడు సాధనానుష్ఠానాన్ని చేస్తాడో అతడే శాస్త్రంలో చెప్పబడ్డ ఫలాన్ని పొందుతాడు) అనే రీతిలో ఫలాన్ని పొందేవారు మీరే అయినపుడు, మీరు ఫలాన్ని పొందంలోని ఆటంకాలు తీరడానికి మీరే ప్రయత్నించవద్దా ! "నీ శ్రీచరణాలు తప్ప ఇంకొక ఉపాయం లేదు" అని మీరు అనడ సబబేనా ?" అని భగవానుని అభిప్రాయంగా తలచి "ఈ విషయంలో (ప్రాజ్ఞ్యాయం) చాలా సనాతనమైన పద్ధతి ఒకటి ఉన్నది. అది ఏమంటే- అశోకవనంలో ఉన్న సీతాదేవి నిన్ను పొందడానికి తాను రాక్షసులను వధించలేదే ! ఆమె ఆవిధంగా ప్రయత్నించి నపుడుకదా నా ఆటంకాన్ని పోగొట్టుకోవడానికి నేను

ప్రయత్నించాలి. అందువల్ల అనన్యశరణుడనై, ఆకించనుడనైన నన్ను "నిన్ను కాపాడుకోవడానికి నీవే ప్రయత్నించాలి" అని పల్కి నీవు "నన్ను తొలగదోయకుండా ఉండాలి"- అని అంటున్నారు.

పణ్ణులావు మెన్మొழி ప్పడైత్తడజ్గణాళ్ పొరుట్టు,
ఎణ్ణిలా వరక్కరై నెరుప్పినాల్ నెరుక్కినాయ్,
కణ్ణులాలోర్ కణ్ణిలేన్ కలన్ద శుత్రమ్ మత్రిలేన్,
ఎణ్ణిలాద మాయ నిన్నై ఎన్నుళ్ నీక్కలెన్మనే. 91

పణ్ ఉలావుమ్ = కుటిఞ్జి, గాంధారం, కామరం-మొదలైన రాగాలు వెలిగే, మెన్ మొழி = తీయని వాక్కులను కల, పడై = ఖడ్గంవంటి, తడమ్ = విశాలమైన, కణాళ్ పొరుట్టు = కన్నులను కల సీతాదేవికోసం, ఎణ్ ఇలా = లెక్కలేని, అరక్కరై= రాక్షసులను, నెరుప్పినాల్ = శరాగ్నిలో, నెరుక్కినాయ్ = నశింపజేసినవాడా!, కణ్ణులాల్= (నాకు) నీవు నిర్వాహకుడవై ఉండడం తప్ప, ఓర్ కణ్ ఇలేన్ = ఇంకొక నిర్వాహకుని కలవాడనుకాను, కలన్ద = మనస్సు కలిసిన, శుత్రమ్ మత్రు ఇలేన్= సంబంధం ఇంకొకటి లేదు, ఎణ్ ఇలాత = అనంతమైన, మాయ = ఆశ్చర్యశక్తిని కలవాడా!, నిన్నై = నిన్ను, ఎన్ద = ఎల్లప్పుడు, ఎన్నుళ్ నీక్కల్ = నన్ను విడచి విశ్లేషింపజేయకూడదు.

లక్ష్మీదేవి అయిన సీత కుటిఞ్జి, గాంధారం, కామరం మొదలైన రాగాలు ప్రకాశించే తీయని వాక్కులను కల్గినది. ఖడ్గంవలె ఉండే, విశాలమైన నేత్రాలను కల్గినది. ఇటువంటి ఆమెకోసం లెక్కలేనంతమంది అసురులను బాణాగ్నితో నశింపజేసినవాడా ! నాకు నీవే దారి చూపు. నిన్ను తప్ప వేఱొకరిని నాకు శరణంగా కల్గినవాడను కాను. నా మనస్సుకు పొందిక అయిన సంబంధంకూడా ఇంకొకటి లేదు. అనంతమైన ఆశ్చర్యకరశక్తిని కలవాడా ! నిన్ను ఏ కాలంలో అయినా నానుండి నీవు దూరం చేయనేకూడదు.

అవతారిక : "ఆழ్వార్లూ! నిన్ను నానుండి దూరం చేయకుండా ఉండాలి" అని అంటున్నారు. నేను మిమ్ములను వీడకుండా ఉండడానికి నా విషయంలో మఱి మీరు ఏంచేశారు?" అని భగవానుని అభిప్రాయంగా తలచి, "సహజమైన ఉపాయంగా ఉండే నీ శ్రీచరణాలలో అనన్యశరణుడనై శరణు వేడిన నన్ను **"సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో**

మోక్షయిష్యామి మా శుచః" అనే రీతిలో "మిమ్ములను రక్షించడం నా బాధ్యత మీరు భయపడవలసిన అవసరం లేదు" అని నా భయం తీరేటట్లు అనుగ్రహించాలి- అని అంటున్నారు.

విడైక్కులజ్గళ్ ఏడడర్తు వెన్టివేల్కణ్ మాదరార్,
కడిక్కలన్ద తోళ్ పుణర్న్ద కాలియాయ ! వేలై నీర్,
పడైత్తడెత్తు అదిఱ్కిడన్దు మున్ కడైన్ద నిన్టనక్కు,
అడైక్కలమ్ పుగున్ద ఎన్నై యఞ్జలెన్న వేణ్డుమే. 92

పడైత్తు = మొట్టమొదటగా కడలిని సృష్టించి, అడైత్తు = (శ్రీరామావతార కాలంలో ఆ కడలికి), ఆనకట్ట కట్టి, అతిల్ = ఆ సముద్రంలో (తాము తమ ఆపదను గూర్చి మొఱపెట్టేవారివి ప్రత్యక్షం కావడం కోసం, కిడన్దు = పరుండి ఉండి, మున్ = పూర్వం ఒకానొక కాలంలో, కడైన్దు = (దేవతలకోసం దానిని) చిలికి (ఈవిధంగా అన్నీ చేసి) అంతేకాక, ఏழ్ విడై క్కులజ్గళ్ = వేఱ్వేరు రంగులను కల ఏడు పోటెద్దులను, అడర్త్తు = పొగరును అణచి, వెన్టి = జయశీలం అయిన, వేల్ = వేలాయుధంవంటి, కణ్ = కన్నులను కల్గిన, మాతరార్ = నప్పిన్నైప్పిరాట్టి యొక్క, కడి కలన్ద =పరిమళం అతిశయించిన, తోళ్ = బాహువులతో, పుణర్న్ద = సంశ్లేషించిన, కాలి ఆయ = గోపాలకృష్ణా!, నిన్ తనక్కు = నీపట్ల, అడైక్కలమ్ పుకున్ద = శరణం పొందిన, ఎన్నై = నన్ను చూచి, అఞ్జల్ ఎన్న వేణ్డుమ్ = "భయపడవద్దు" అని ఒకమాటను పలకాలి.

భగవానుడు ఆదికాలంలో మొట్టమొదటగా అర్ణవాన్ని సృష్టించాడు. శ్రీరామావతారంలో ఆ సముద్రంలో ఆనకట్టను కట్టాడు. తమ తమ ఆపదలను గూర్చి విన్నపించాలని ఆశపడేవారికోసం ఆ సముద్రంలో శయనించి ఉన్నాడు. దేవతలకోసం ఆ సముద్రాన్ని చిలికాడు. పలు జాతులకు చేరిన ఏడు ఎద్దులను మర్దించాడు. నప్పిన్నై ప్పిరాట్టి విజయాన్ని అందించే వేలాయుధంవంటి కన్నులను కల్గినది. ఆమెయొక్క పరిమళం నిండుగా కల బాహువులను సంశ్లేషించిన, పశువులను కాచే గోపాలా! నీవద్ద శరణు పొందిన నన్ను "భయపడవద్దు" అనే ఒకానొక మాటను అనుగ్రహించాలి.

శ్రీవిభీషణునకు అభయప్రదానాన్ని చేసినట్లే, అర్జునుని చూచి **"మా శుచః"** అని అన్నట్లే, దాసుడనైన నన్ను చూచి "భయపడకు" అని అనుగ్రహించాలి- అని అంటున్నారు ఆழ్వార్లు - అని వ్యాఖ్యాన శ్రీసూక్తి.

అవతారిక : "అడైక్కలమ్ పుకున్ద ఎన్నై అఞ్జలెన్న వేణ్డుమే" అని అంటూ నా భయం తీరేటట్లుగా నాకు అభయప్రదానాన్ని చేయాలి- అని గడచిన పాశురంలో అన్నారు. "అది చాలునా?" అని భగవానుని అభిప్రాయంగా తలచి, "అన్యోపాయాలలో నన్ను ప్రవేశించమని పల్కి నన్ను సిద్ధోపాయం అయిన నీవద్దనుండి తొలగదోయకుండా (దూరం చేయకుండా) ఉండాలి - అనే అభయప్రదానాన్ని వేడాను. అది చాలదు. నీయొక్క ఉత్కృష్టమైన మాధుర్యాన్ని చూచి అనుభవించాలని ఆశపడే నేను అన్యవిషయాలను విడచి నిన్నే అనుభవించేటట్లు నాపట్ల కరుణను చూపాలి" అని శ్రీరంగనాథుని శ్రీచరణాలలోని అనుభవాన్ని ప్రార్థిస్తున్నారు - ఇందులో.

శురుమ్బరఙ్గ తణ్డుళాయ్ తుదైన్దలర్న్ద పాదమే,
విరుమ్బి నిన్ఱైఇఞ్జువేఱ్కు ఇరఙ్గ రఙ్గవాణనే !,
కరుమ్బిరున్ద కట్టియే! కడఱ్కిడన్ద కణ్ణనే !,
ఇరుమ్బరఙ్గ వెఞ్చరన్దరన్ద విల్లిరామనే! **93**

కరుమ్బు ఇరున్ద కట్టియే = బెల్లపు ముక్కవలె పరమభోగ్యుడైనవాడా!, కడల్ = పాలకడలిలో, కిడన్ద = నిద్రించే, కణ్ణనే = సులభుడా!, ఇరుమ్బు = ఇనుమువలె కఠినమైన రాక్షసశరీరాలు, అరఙ్గ = నశించేటట్లు, వెమ్ = తీక్ష్ణమైన, శరమ్ = అంబులను, తురన్ద = ప్రయోగించిన, విల్లి = శార్ఙ్గాన్ని కల, ఇరామనే = శ్రీరామా!, అరఙ్గమ్ వాణనే = శ్రీరంగంలోని కోవెలలో నివసించేవాడా!, శురుమ్బు= తుమ్మెదలు, అరఙ్గ = వాలి ఉండే, తణ్ = చల్లని, తుళాయ్ = తులసి, తుదైన్దు= దట్టంగా ఉండి, అలర్న్ద = వికసించిన, పాతమే = నీ శ్రీచరణాలనే, విరుమ్బి నిన్ఱ = స్వయం ప్రయోజనంగా ఆశపడి, ఇఱైఇఞ్జువేఱ్కు = నమస్కరిస్తున్న దాసుడనైన నాపట్ల, ఇరఙ్గ = అనుగ్రహించు.

చెఱుకువలె, సహజంగానే మధురంగా ఉండే బెల్లపు గడ్డవలె ఉండేవాడా ! పాలకడలిలో శయనించి ఉండే కలభమా! ఇనుమువలె కఠినులైన రాక్షసుల శరీరాలు నశించేటట్లుగా క్రూరబాణాలను ప్రయోగించిన శార్ఙ్గాన్ని కలవాడా ! శ్రీరామా ! శ్రీరంగనాథా ! తుమ్మెదలు వాలే, చల్లని తులసిని తన స్పర్శతో వికసింపజేసే నీ శ్రీచరణాలను ఆశపడి, నిరంతరం స్తుతించే నాకు అనుగ్రహించాలి.

అవతారిక : "నిన్ను అనుభవించడానికి అడ్డుగా ఉన్నవానిని పోగొట్టడం దానికి సహాయపడే వానిని కల్పించడం, ఆ అనుభవాన్ని నిరంతరంగా కల్గించడం చేయాలి- అని ఇంతవరకూ ప్రార్థించవలసి ఉండగా **"ఇరఙ్గు"** అని మాత్రం అడిగితే చాలునా ! అని భగవానుని అభిప్రాయంగా భావించి, "నిన్ను ఏనాటికి విడచిపోకుండా ఉండే ప్రకారభూతుడనై ఉండడం తప్ప, స్వతంత్రంగా ఉండే ఏ వస్తువు లేనందువల్ల, నీవు అనుగ్రహిస్తే నాకు కావలసినవి, ముందు ప్రార్థించినవి అన్నీ సిద్ధిస్తాయి సుమా!- అని అంటున్నారు.

ఊనిన్మేయ ఆవి నీ ఉఱుక్కమోడుణర్చి నీ,
ఆనిన్మేయ ఐన్దు నీ అవఱ్ఱుళ్ నిన్ఱ తూయ్మై నీ,
వానినోడు మణ్ణుమ్ నీ వళఙ్గడ ఱ్చయనుమ్ నీ,
యాను నీ యదన్ఱి యెమ్బిరానుమ్ నీ యిరామనే ! **94**

ఇరామనే=శ్రీరామా!, ఊనిల్ మేయ = శరీరంలో పొందికగా ఉండే, ఆవి= ప్రాణం, నీ = నీ అధీనం, ఉఱుక్కమోడు = అజ్ఞానంతో, ఉణర్చ్చి =జ్ఞానం, నీ = నీ అధీనం, ఆనిల్ మేయ = పశువులలో ఉండే, ఐన్దుమ్ = పంచగవ్యం కూడా, నీ= నీవు, అవఱ్ఱుళ్ నిన్ఱ = ఆ పంచగవ్యాలకు, తూయ్మై = పరిశుద్ధి, నీ = నీవు సంకల్పించినది, వాని నోడు = నిత్యవిభూతి, మణ్ణుమ్ = లీలావిభూతి, నీ = నీ అధీనాలు, వళమ్ = అందమైన, కడల్ = సముద్రంలోని, పయనుమ్ = (అమృతం, రత్నాలు మొదలైన) ప్రయోజనాలుకూడా, నీ = నీవే (నీకు అధీనుడనే), అతు అన్ఱి = ఈవిధంగా ఒక్కొక్కటి విడదీసి చెప్పడం కాకుండా, ఎమ్బిరానుమ్ = సర్వేశ్వరుడవు, నీ = నీవేసుమా!

శ్రీరామచంద్రా! శరీరంలో పొందికగా ఉండే ప్రాణం నీ అధీనం. నిద్రతోపాటు మెలకువకూడా నీ అధీనం. గోవులవద్ద ఉండే పంచగవ్యం నీవే. ఆ పంచగవ్యంలో ఉండే పవిత్రతకూడా నీ సంకల్పాధీనమే. నిత్యవిభూతి, లీలావిభూతి నీ అధీనం. అందమైన సముద్రంలో ఉండే అమృతం, రత్నాలు మొదలైన ప్రయోజనాలుకూడా నీవే. సంసారంలో బంధింపబడ్డ నేను నీ అధీనుడను. ఈవిధంగా పలుమార్లు విడదీసి చెప్పడం ఎందుకు ? అకించనులమైన మాకు నాథుడవు నీవే.

అవతారిక : "ఎమ్బిరానుమ్ నీ ఇరామనే" అని అంటూ గడచిన పాశురంలో, వేడినవారికి వారు వేడినదానిని ఇవ్వగల శక్తిని కలవాడై, స్వతంత్రుడైన శ్రీరాముడే ఉపాయం'' - అని అన్నారు. ఈ పాశురంలో ఆ ఉపాయంలో తమకు ఉండే నిశ్చయాన్ని తెలుపుతున్నారు. ''బాహ్యవిషయాలలోని ఆసక్తిని తీర్చి నీపట్ల అభినివేశాన్ని కల్గించి, నీ శ్రీచరణాలలో కైంకర్యాన్ని ప్రార్థించే పర్యంతం నన్ను కొనివచ్చిన నీవు నన్ను గమనించకుండా, తిరిగి లౌకిక విషయాలలో ఆసక్తిని పొందేటట్లు నన్ను విడచిపెట్టినా, నీవు తప్ప నాకు వేఱొక గతి లేదు''- అని తమకు గల ఉపాయంలోని స్థిరమైన అధ్యవసాయాన్ని (నిశ్చయాన్ని) గూర్చి పల్కుతున్నారు.

అడక్కరుమ్ పులన్గళైన్దు అడక్కి యాశై యామనై,
తుడక్కఱుత్త వన్దునిన్ఱ్ఱిఱ్కుణ్ నిన్ఱ వెన్నై నీ,
విడక్కరుది మెయ్ శెయాదు మిక్కోరాశై యాక్కిలుమ్,
కడఱ్కిడన్ద నిన్నలాలోర్ కణ్ణిలే నెమ్మణ్ణలే! 95

ఎమ్ అణ్ణలే = మాస్వామీ!, అడక్క అరుమ్ = నిగ్రహించడంలో అరుదైన, ఐన్ద పులన్కళ్ = పంచేంద్రియాలను, అడక్కి= ఇష్టం వచ్చినట్లు సంచరించకుండా నియమించి, ఆశైయామనై = విషయాంతర సంబంధాలను, తుడక్కు అఱుత్త వన్ద = సవాసనగా నశింపజేసికొని వచ్చి, నిన్ తొఱ్ఱిల్ కణ్ = నీ కైంకర్యంలో, నిన్ఱ= నిలకడగా నిష్ఠను కలవాడనై ఉండే, ఎన్నై = నన్ను, నీ = ఇంతవరకు సత్తను కల్గించిన నీవు, విడక్కరుతి = ఉపేక్షించాలని భావించి, మెయ్ శెయాతు = నా ఉజ్జీవనార్థమైన కృషిని వాస్తవంగా నడపకుండా, ఓర్ ఆశై = విషయాంతరప్రావణ్యాన్ని, మిక్క ఆక్కిలుమ్ = మిక్కిలిగా పొందించినా, కడల్ కిడన్ద = క్షీరాబ్ధిలో శయనించిన, నిన్నలాల్ = నిన్ను తప్ప, ఓర్ కణ్ ఇలేన్ = వేఱొక స్వామిని కలవాడను కాను.

స్వామీ! నియంత్రించడానికి సాధ్యం కాని పంచేంద్రియాలను విషయాంతరాలలో ఆసక్తం కాకుండా, అన్యవిషయాలలోని ఆసక్తిని సవాసనగా పోగొట్టి, నీ కైంకర్యమనే కార్యంలోనే స్థిరంగా ఉన్నవాడను నేను. ఇటువంటి నన్ను సత్తను కలవానినిగా చేసిన నీవు ఆరంభించిన ఉజ్జీవనకార్యాన్ని చివరివరకు పూర్తిచేయ కుండా విషయాంతరాలలో ఒకవేళ మళ్ళీ నాకు రుచిని కల్గించినా, పాలకడలిలో నా హితంకోసం శయనించి ఉండే నిన్ను తప్ప ఇంకొకని స్వామిగా కలవాడనుకాను.

అవతారిక : గడచిన పాశురంలో తమ నిశ్చయాన్నిగూర్చి పలికారు. **"అఞ్జల్ ఎన్నవేణ్డుమే"** అని, **"ఇరఞ్ఞు అరఞ్ఞ వాణనే !"** అని పలు రీతులలో తమ మనోరథాన్ని తెలిపారు. ''మీరు పొందగోరినది ఏది ? అనే దానిని ముందు మీరు నిశ్చయించుకోండి'' - అని భగవానుని అభిప్రాయంగా భావించి,"ఈ సంసార సంబంధానువృత్తిని ఛేదించి, నీ శ్రీచరణాలవద్దకు వచ్చి చేరేటట్లుగా అనుగ్ర హించాలి" అని తాము పొందగోరిన ప్రాప్యాన్నిగూర్చి ప్రార్థిస్తున్నారు- ఈపాశురంలో.

వరమ్బిలాద మాయై మాయ! వైయు మేళ్ళుమ్ మెయ్మ్మైయే,
వరమ్బిలూళ్ళి యేత్తిలుమ్ వరమ్బిలాద కీర్తియాయ్,
వరమ్బిలాద పల్పిఱప్పు అఱుత్తు వన్దు నిన్ కళల్,
పొరున్దు మా దిరున్ద నీ వరమ్ శెయ్ పుణ్డరీకనే! 96

వరమ్బు ఇలాత = పరిమితికి మించిన స్వరూపాన్ని కల, మాయ = ప్రకృతి తత్వాన్ని స్వాధీనంగా కలవాడా !, మాయ = ఆశ్చర్యమైన శక్తిని కలవాడా !, వైయమ్ ఏళుమ్ = ఏడు లోకాలలోని జనులంతా కలిసి, మెయ్మ్మైయే = నిజంగానే, వరమ్బు ఇల్ ఊళ్ళి = పలు పలు కల్పాల తరబడి, ఏత్తిలుమ్ = స్తోత్రం చేసినా, వరమ్బు ఇలాత = ఎల్లను చూడలేని, కీర్త్తియాయ్ = కీర్తిని కలవాడా!, పుణ్డరీకనే= పుండరీకాక్షా!, (దాసుడనైన నేను), వరమ్బు ఇలాత = అంతం లేకుండా ఉండే, పల్ పిఱప్పు = పలు పలు జన్మలను, అఱుత్తు = ఖండించి, నిన్ కళల్ వన్దు = నీ శ్రీచరణాలను సమీపించి, పొరున్దుమా = వాటిలోనే ఆసక్తిని కల్గి ఉండేటట్లుగా, తిరున్ద = బాగా, నీ వరమ్ శెయ్ = నీవు అనుగ్రహించాలి.

అంతు లేని మూలప్రకృతిని స్వాధీనంగా కలవాడా ! ఆశ్చర్యకరమైన జ్ఞానం, శక్తి, మొదలైన గుణాలను కలవాడా ! పుండరీకాక్షా ! ఏడు లోకాలలో ఉన్నవారు నిజంగానే లెక్కలేనన్ని కల్పాలతరబడి స్తుతించినా అంతం చూడలేని కల్యాణగుణాలను కలవాడా ! పూర్తి అనేది లేకుండా సంభవించే నా జన్మలను ఈనాటితో ముగింపజేసి, నీ శ్రీచరణాలను చేరి, ఏనాటికీ విశ్లేషించని రీతిలో చక్కగా నన్ను అనుగ్రహించు.

అవతారిక : "వరశ్జెయ్ పుణ్డరీకనే !" అని నేను నిర్హేతుకంగా మీకు అనుగ్రహించాలని అంటున్నారే! మీరు ఉజ్జీవించడానికి తగిన విశేషకటాక్షాన్ని చేయడానికి మీవద్ద ఏదైనా ఉపాయానుష్ఠానం ఉండవద్దా!'' అని భగవానుని

అభిప్రాయం కాగా, "వక్షఃస్థలంలో లక్ష్మీదేవి వేంచేసి ఉండగా, నీ శ్రీహస్తాలలో దివ్యాయుధాలను ధరించి ఉండగా, నా విరోధులు తొలగి, నిన్ను పొందడానికి ఇక ఏ ఉపాయం కావాలి? ఆ విధంగా ఏదైనా ఒక నిర్బంధం కావాలని నీవు భావిస్తే, నా విరోధులను పోగొట్టి, నిన్ను చేరి, కైంకర్యాన్ని చేయడానికి హేతువై ఉండే ఒక ఉపాయాన్ని నీవే నాకు అనుగ్రహించాలి" అని ఈ పాశురంలో అంటున్నారు. నాదగ్గర ఏ సాధనానుష్ఠానం లేనివాడనై, నిన్నే ఎదురుచూచే నాకు ప్రాప్యమైన కైంకర్యాన్ని అనుగ్రహించేటట్లే, దానికి తగిన ఉపాయాన్ని నీవే అనుగ్రహించాలి తప్ప నాదగ్గర ఏమీ లేదు- అని అంటున్నారు.

వెయ్య వాళ్ళి శఙ్గు తణ్డు విల్లుమ్ వాళు మేన్దుశీర్
క్కైయ!, శెయ్య పోదిల్ మాదు శేరు మార్ప ! నాదనే !,
ఐయిలాయ వాక్కైనో యఱుత్త వన్దు నిన్నడైన్దు,
ఉయ్వతు ఓరుపాయమ్ నీ యెనక్కు నల్క వేణ్డుమే. **97**

వెయ్య = శత్రువులపై తీక్ష్ణమైన, ఆళ్ళి = శ్రీసుదర్శనమనే చక్రాన్ని, శఙ్గు = పాంజన్యమనే శంఖాన్ని, తణ్డు = కౌమోదకి అనే గదను, విల్లుమ్ = శ్రీశార్ఙ్గమనే విల్లును, వాళుమ్= నన్దకమనే ఖడ్గాన్ని, ఏన్దు = ధరించిన, శీర్ కైయ = అందమైన శ్రీహస్తాలను కలవాడా!, శెయ్య = ఎఱ్ఱని, పోతిల్ = తామరపుష్పంలో అవతరించిన, మాతు = లక్ష్మీదేవి, శేరుమ్ = నిత్యవాసం చేసే, మార్బ = వక్షఃస్థలాన్ని కలవాడా!, నాతనే = సర్వస్వామీ!, ఐయిలాయ = శేష్మాదులకు నిలయం అయిన, ఆక్కై = శరీరం అనే, నోయ్ =వ్యాధిని, అఱుత్త వన్దు = తొలగించుకొని వచ్చి, నిన్ అడైన్దు= నిన్ను చేరి ఆశ్రయించి, ఉయ్వతు = నేను ఉజ్జీవించేటట్లుగా, ఓర్ ఉపాయమ్ = అద్వితీయమైన ఒక ఉపాయాన్ని, ఎనక్కు = దాసునకు, నీ నల్క వేణ్డుమ్ = నీవు అనుగ్రహించాలి.

శత్రువులపట్ల క్రూరంగా ప్రవర్తించే శ్రీసుదర్శనం, శ్రీ పాంచజన్యం అనే శంఖచక్రాలను శ్రీకౌమోదకి అనే గదను, శ్రీశార్ఙ్గమనే వింటిని, శ్రీనందకమనే ఖడ్గాన్ని ధరించి ఉండే శ్రీహస్తాలను కలవాడా ! ఎఱ్ఱ తామరపూవులో అవతరించిన లక్ష్మీదేవి నిత్యవాసం చేసే వక్షఃస్థలాన్ని కలవాడా! సర్వస్వామీ! శ్లేష్మం మొదలైన దోషాలకు నిలయం అయిన శరీరమనే వ్యాధిని తీర్చుకొని నిన్ను పొంది నేను ఉజ్జీవించే ఒక ఉపాయాన్ని దాసుడనైన నాకు నీవు అనుగ్రహించాలి.

అవతారిక : "నేను మీరు ఉజ్జీవించేటట్లుగా నేను విశేషకటాక్షాన్ని చేయడానికి మీదగ్గర ఏదైనా ఒక ఉపాయం ఉండాలి. నీవే దానిని ఇవ్వాలి- అని నన్ను నిర్బంధించవచ్చునా ?" అని భగవదభిప్రాయంగా తలచి, "ఆ విధంగా నా దగ్గర ఏదైనా ఒకటి ఉండాలి అంటే, నీచే కల్గింపబడ్డ పరమపురుషార్థం అయిన కైంకర్యంలోని ఆశచేత, నేను దుర్గుణాలను, అన్యవిషయాలను విడచి, వాటికి దూరంగా ఉండడాన్ని, ఆ కైంకర్య రుచిని ఆలంబనంగా చేసికొని, నేను సంసారమనే మహాదుఃఖంనుండి బయటపడే టట్లు నీవే చేయాలి" అని అంటున్నారు.

మఱన్దుమఱన్దు వఞ్చమాళ్ళి ఐమ్బులన్కళాశైయుమ్
తుఱన్దు, నిన్గణాశైయే తొడర్న్దు నిన్ట నాయినేన్,
పిఱన్దిఱన్దు పేరిడర్ శుళ్ళిక్కణిన్ట నీఙ్గుమా,
మఱన్దిడాదు మళ్ళినక్కు మాయ! నల్క వేణ్డుమే. **98**

మాయ = ఆశ్చర్యమైన శక్తిని కల స్వామీ!, మఱమ్ = కోపాన్ని, తుఱన్దు = పోగొట్టుకొని, వఞ్చమ్ = వంచనలను, మాళ్ళి = మార్చుకొని (వదలిపెట్టి), ఐమ్బులన్కళ్ = పంచేంద్రియాల, ఆశైయుమ్ =విషయాంతర సంబంధాన్ని, తుఱన్దు = పోగొట్టుకొని, నిన్ కణ్ = నీపట్ల, ఆశైయే = ప్రేమ అనే భక్తియే, తొడర్న్దు నిన్ట = ఇంకా ఇంకా అధికంగా వృద్ధిపొందుతున్న, నాయినేన్ = దాసుణ్ణి అయిన నేను, పిఱన్దు = జన్మించడం, ఇఱన్దు = మరణించడం అనే, పేర్ ఇడర్ = మహా దుఃఖప్రచురమైన, శుళ్ళి క్కణ్ నిన్టుమ్ = సంసారచక్రంనుండి, నీఙ్గుమా = తొలగే రీతిని, ఎనక్కు = నాకు, మఱన్దిడాతు = మఱచిపోకుండా, నల్క వేణ్డుమ్= అనుగ్రహించాలి.

ఆశ్చర్యకరమైన శక్తిని కలవాడా! కోపాన్ని విడచి, వంచనను వీడి పంచేంద్రియాల విషయాంతరాసక్తిని పోగొట్టుకొని నీపట్ల భక్తినే నేనుకోరి ఉన్నాను. జన్మమరణాలరూపంలోని మహాదుఃఖచక్రంనుండి బయటపడే దారిని మఱచిపోకుండా నాకు అనుగ్రహించాలి.

అవతారిక : "పురుషార్థం అయిన కైంకర్యంలో రుచి కల్గిన తరువాత, దానివల్ల గతంలో ఉన్న విషయప్రావణ్యం మొదలైనవి. తొలగడాన్ని నీవద్ద ఉండే సాధనానుష్ఠంగా చెబుతున్నారే. అనాదికాలంగా నరకానుభవాన్ని కల్గించే లెక్కలేనన్ని పాపాలను మీరు చేశారు. వాటిని పోగొట్టే మార్గంగా మీరు దేనిని భావిస్తున్నారు?"

అని భగవానుని అభిప్రాయంకాగా, నప్పిన్నైప్పిరాట్టిని పురుషార్థంగా గ్రహించి, **"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః"** అనే రీతిలో నన్నే రక్షకంగా గ్రహించిన వారి పాపాన్ని అంతా పోగొడతాను - అన్న నీ శ్రీచరణాలను శరణు పొంది, నన్ను రక్షించే బాధ్యతను నీకు అప్పగించిన నాకు, పాపాలు పోవడానికి ఇది తప్ప వేరొక దారి ఉన్నదా? అందువల్ల పూర్వం పల్కిన కర్మమూలకంగా వచ్చే యమలోకప్రాప్తిని పోగొట్టి, నాకు నీ శ్రీచరణాలలో నిరంతరమైన భోగాన్ని అనుగ్రహించాలి" అని వేడుతున్నారు.

కాట్టి నాన్ శెయ్ వల్వినై ప్పయన్తనాల్ మనన్దనై,
నాట్టి వైత్తు నల్లవల్ల శెయ్య వెణ్ణినా రెన,
క్కేట్టదట్టి యెన్న దావి పిన్నై కేళ్వ! నిన్నొడుమ్,
పూట్టివైత్త ఎన్నై నిన్నుళ్ నీక్కల్ పూవైవణ్ణనే! 99

పిన్నై కేళ్వ = నప్పిన్నైప్పిరాట్టికి వల్లభుడా!, పూవై వణ్ణనే = అగిసెపూవు వంటి శరీరవర్ణాన్ని కలవాడా !, (యమకింకరులు), నాన్ శెయ్ = నేను చేసిన, వల్వినై = ప్రబల పాపాలను, కాట్టి = నాకు జ్ఞాపకం చేసి, పయన్తనిల్ = ఆ పాపఫలాలను అనుభవించడంలో, మనమ్ తనై = నా మనస్సును, నాట్టి వైత్తు = నిలుకడగా నాటి, నల్లవల్ల = అసహ్యమైన హింసలను, శెయ్య ఎణ్ణినార్ = చేయాలని భావించారు, కేట్టతు అట్టి = నేను వినిన రీతిలో కాకుండా ఉండడం కోసం, ఎన్నతు ఆవి = న్యస్తభరుడనై ఉండే, ఎన్నై = నిన్ను, నిన్నుళ్ నీక్కల్ = నీనుండి దూరం చేయవద్దు.

నప్పిన్నైప్పిరాట్టికి వల్లభుడవైన శ్రీకృష్ణా ! అతసీసుమంవంటి వర్ణాన్ని కలవాడా! నా ఆత్మను నీనుండి విశ్లేషింపజేయడానికి వీలు లేని రీతిలో కట్టివేసిన నన్ను నా చేయబడ్డ బలమైన పాపాలను నాకు జ్ఞాపకం చేసి, ఆ పాపఫలంతో నా మనస్సు క్లేశపడేటట్లుగా చేయించి, భరించలేని క్రూరకార్యాలను యమకింకరులు చేయగోరుతున్నారు- అని శాస్త్రాలవల్ల వినిన రీతిలో నాకు కాకుండా ఉండడం కోసం నా ఆత్మను నీవద్ద నా రక్షణభారాన్ని సమర్పించిన నన్ను నీనుండి దూరం చేయకు.

అవతారిక : "మీరు అభిలషించే నిరంతరమైన బ్రహ్మానుభవాన్ని పొందడానికి పరభక్తితో కూడినవారుగా మీరు కావద్దా!" అని భగవానుని అభిప్రాయంగా భావించి, "ఆ పరభక్తిని సైతం నీవే అనుగ్రహించాలి' అని ఇందులో అంటున్నారు.

పిఱప్పినోడు పేరిడర్ శుళ్ళిక్కణిన్ఱు నీఙ్గుమంతు,
ఇఱప్ప వైత్త ఞాననీశరై క్కరైక్కొడేర్ప్పుమా,
పెఱఱ్కరియ నిన్న పాద పత్తియాన పాశనమ్,
పెఱఱ్కరియ మాయనే! ఎనక్కు నల్క వేణ్డుమే! 100

పెఱఱ్కరియ = ఎవరికి అయినా స్వప్రయత్నంతో పొందడానికి సాధ్యం కాని, మాయనే = ఆశ్చర్యమైన శక్తిని కలవాడా!, పిఱప్పినోడు = జన్మమొదలైన, పేర్ ఇడర్ = చాలా గొప్ప దుఃఖాలను కల్గించే, శుళ్ళిక్కళ్ నిన్ఱుమ్ = సంసారచక్రం నుండి, నీఙ్గుమ.ఁతు = తొలగడానికి తగిన తత్త్వహితాలను, ఇఱప్పవైత్త= మఱచేటట్లు గానే చేసిన, ఞాననీశరై = సర్వజ్ఞులుగా తమను భావించిన నీచులను, కరై కొడు = తీరానికి తీసికొనిపోయి, ఏర్ప్పుమా = చేర్చే రీతిలో, పెఱఱ్కు అరియ = దుర్లభమైన, నిన్న పాతమ్ = నీ శ్రీచరణాలలో, పత్తియాన = భక్తి అనే, పాశనమ్= నావను, ఎనక్కు = దాసునకు, నల్కవేణ్డుమ్ = అనుగ్రహించాలి.

నీకృపవల్లతప్ప వేఱొకదానివల్ల పొందడానికి సాధ్యం కాని ఆశ్చర్యభూతుడవు నీవు! జన్మ మొదలైన గొప్ప గొప్ప దుఃఖాలను కల్గించే సంసారంలోనుండి విముక్తుడు కావడానికి తగిన తత్త్వహితాలను మఱచేటట్లుగా చేసినవారు, సర్వజ్ఞులుగా తమను భావించేవారైన నీచులను సంసారతీరానికి తీసుకొనివచ్చి చేర్చేటట్లుగా దుర్లభమైన శ్రీచరణాలలోని భక్తి అనే నావను నాకు అనుగ్రహించు.

అవతారిక : "మీరు నన్ను వేడే పరమభక్తి అనేది అన్యవిషయాలనుండి నివర్తించిన ఇంద్రియాలతో నన్ను నిరంతరం ధ్యానించడంవల్ల కలిగేదికదా" అని భగవానుని అభిప్రాయంగా తలచి, ఆవిధంగా అయితే ఇంద్రియాలను జయించి నిన్ను నేను నిరంతరంగా ధ్యానించేటట్లు నీవే అనుగ్రహించాలి" అని ఇందులో అంటున్నారు.

ఇరన్దురైప్పదుణ్డు వాళ్ది యేమనీర్ నిఱైత్తమా,
వరన్దరుమ్ తిరుక్కుఱిప్పిల్ వైత్తదాగిల్ మన్నుశీర్,

ప్పరన్ద శిన్నై యొట్టి నిన్ను నిన్న పాదపఙ్కయమ్,
నిరన్తరమ్ నినైప్పదాగ నీ నినైక్కవేణ్డుమే. 101

ఏమ నీర్ = మహాజలం అయిన సముద్రంవంటి, నిఱత్తు = వర్ణాన్ని కల, అమా = స్వామీ!, ఇరన్దు = నిన్ను యాచించి, ఉరైప్పతు ఉణ్డు = చెప్పే మాట ఒకటి ఉన్నది, వాழ్ది = మంగళం, మంగళం, మన్ను శీర్ = ఈ ఆత్మకు స్వరూపానురూపం అయిన కైంకర్యసామ్రాజ్యాన్ని, వరన్దరుమ్ = అపేక్షించినవారి అపేక్షితాలను అనుగ్రహిస్తే తప్ప నిలువలేని, తిరు క్కుఱిప్పిల్ = నీ మనస్సులో, వైత్తతాకిల్ = అనుగ్రహించాలనే అభిప్రాయం ఉంటే, పరన్ద = కనబడినచోట్ల అంతా పరిభ్రమించే, శిన్నై = నా మనస్సు, ఒన్ఱి నిన్ఱ = నీ విషయంలో స్థిరంగా ఉంటూ, నిన్న = నీయొక్క, పాత పఙ్కయమ్ = శ్రీచరణాలను, నిరన్తరమ్ = నిరంతరంగా, నినైప్పతాక = ధ్యానించేటట్లు, నీ = నీవు, నినైక్క వేణ్డుమ్ = మనస్సులో కృపజేయాలి.

గొప్ప సముద్రవర్ణంవంటి వర్ణాన్ని కలవాడా ! తల్లివలె బంధువై ఉన్నవాడా ! దాసుడు విన్నపించదలచినది ఒకటి ఉన్నది. నీకు మంగళం కలగాలి. ఈ ఆత్మకు గొప్ప వరాలను అనుగ్రహించడమే స్వభావంగా కల నీ మనస్సులో స్థిరమైన హితాన్ని నాకు అనుగ్రహించాలని నీవు భావిస్తే, కనబడిన చోట అంతా పరిభ్రమించే నా మనస్సు వేఱొక విషయంలో పోకుండేటట్లుగా స్థిరంగా నిలచి ఉండి, నీ శ్రీచరణ పద్మాన్ని విశ్లేషంలేని రీతిలో ధ్యానించేటట్లుగా నీవు దయచూపి అనుగ్రహించాలి.

అవతారిక : "విచ్ఛేదం కల్గడానికి అవకాశం లేని నిరంరతధ్యానానికి శరీరసంబంధం తొలగిపోవాలికదా' అని భగవానుని భావనగా తలచి, "నాకు కైంకర్యంలో అభినివేశం ఉండగా, నీవు సర్వసమర్థుడవై ఉండగా, అనువర్తించే ఈ దేహసంబంధాన్ని నీవే తొలగించేంతవరకు నేను ధరించి నిలచి ఉండేటట్లు "ఈ సమయంలో ఈ రీతిలో దీనిని చేయగలను"అని ఒక మాటను అయినా నీవు పలకాలి" అని అంటున్నారు.

విళ్విలాద కాదలాల్ విళఙ్గు పాదపోదిల్ వైత్తు,
ఉళ్ళువేవతూనినోయుழిక్కుమా తెழిక్కు నీర్,

ప్పళ్ళి మాయ! పట్టియాయ వెట్టివీర! కుట్టినాల్,
తుళ్ళునీర్ వరమ్బు శెయ్ద తోట్టల్! ఒన్ఱు శొల్లిడే. 102

తెழిక్కుమ్ = ఘోషించే, నీర్ = సముద్రంలో, పళ్ళి = పరుండి ఉండే, మాయ = సర్వేశ్వరా !, పట్టి ఆయ = మహావరాహంగా అవతరించిన, వెట్టి వీర = జయశీలుడవైన వీరా!, తుళ్ళుమ్ నీర్ = ఉళ్ళిపడే సముద్రంలో, కుట్టినాల్ = పర్వతాలతో, వరమ్బు శెయ్త = ఆనకట్టను కట్టిన, తోట్టల్ = స్వామీ!, విళ్వి లాత = విచ్ఛేదం లేని, కాతలాల్ = ప్రేమను, విళఙ్గు = ప్రకాశింపజేసే (కల్గించే), పాత పోతిల్ వైత్తు విళఙ్గు = నీ పాదారవిందాలలో కల్గి ఉండి, ఉళ్ళు వేవతు = శ్రీచరణాలనే రక్షకంగా అనుసంధించే నాయొక్క, ఊనమ్ నోయ్ = శరీరసంబంధమైన వ్యాధులను, ఒழిక్కుమాఱు = తొలగే దారులలో, ఒన్ఱు = ఒక మార్గాన్ని, శొల్లిడు = అనుగ్రహించు (చెప్పు).

నీ స్పర్శసుఖంవల్ల ధ్వనించే (ఘోషించే) సముద్రంలో శయనించి ఉన్న ఆశ్చర్యాన్ని కల్గించే గుణాలను కలవాడా! మహావరాహమై అవతరించిన జయ శీలుడవైన వీరా! తుళ్ళిపడే సముద్రంలో పర్వతాలతో వారధిని కట్టిన స్వామీ! విచ్ఛేదం లేని ప్రేమను ప్రకాశించే నీ పాదారవిందాలలో నిలిపి, ఆ శ్రీచరణాలనే రక్షకం అని భావించే నా నీచమైన శరీరానికి సంబంధించిన వ్యాధులను తీర్చే దారులలో ఒకదారిని నాకు అనుగ్రహించు.

అవతారిక : శరీరసంబంధాన్ని తొలగించాలని గడచిన పాశురంలో ఆழ్వార్లు తహతహలాడారు, ఆక్రందించారు. "ఆ శరీరసంబంధానువృత్తిని ప్రకృతదేహావసానంలో తీరుస్తాను. మీరెందుకు తహతహ లాడుతున్నారు ?" అని భగవానుని అభిప్రాయం కాగా, "ఆవిధంగా అయితే నీ పరత్వాన్ని, సౌలభ్యాన్ని, దివ్యమంగళ విగ్రహసౌందర్యాన్నిగూర్చి పలికే తిరునామాలను నేను విచ్ఛేదం లేకుండా భావించి పలుకడానికి ఒకదారిని అనుగ్రహించాలి" అని అంటున్నారు.

తిరుక్కలన్దు శేరు మార్ప ! దేవదేవ దేవనే!,
ఇరుక్కలన్ద వేదనీది యాగినిన్ట నిన్మలా !,
కరుక్కలన్ద కాళమేగ మేనియాయ! నిన్ పెయర్,
ఉరుక్కలన్దు ఒழివిలాదురైక్కుమాఱుై శెయే. 103

తిరు = లక్ష్మీదేవి, కలన్ద శేరుమ్ = నిత్యసంశ్లేషాన్ని కల్గి వేంచేసి ఉండే, మార్బ = వక్షఃస్థలాన్ని కలవాడా!, దేవదేవ = బ్రహ్మాదులకంటే ఉన్నతులైన నిత్యసూరులకు, దేవనే = దేవా!, ఇరుక్కు కలన్ద = పలు రీతులలోని ఋక్కులు కలిసిన, వేదమ్ = వేదంలో ప్రతిపాదింపబడ్డ రీతిలో, నీతి యాకి నిన్ఱ = స్వభావాన్ని కలవాడనైన, నిన్మలా = పరిశుద్ధుడా!, కరు క్కలన్ద = బంగారంతో చేరిన, కాళ మేక మేని = కాలమేఘంవంటి తిరుమేనిని కల, ఆయ = శ్రీకృష్ణా !, నిన్ పెయర్ = నీ తిరునామాలను, ఒழివు ఇలాతు = నిరంతరంగా, ఉరు క్కలన్ద = దివ్యమంగళవిగ్రహంతో చేర్చి, ఉరైక్కుమాఱు = అనుసంధించే రీతిని, ఉరై శెయ్= అనుగ్రహించాలి.

లక్ష్మీదేవి సంశ్లేషించి నిత్యవాసం చేసే వక్షఃస్థలాన్ని కలవాడా ! బ్రహ్మాది దేవతలకంటే గొప్పవారైన నిత్యసూరులకు నాథా! ఋక్కులతో కూడిన వేదాలచేత ప్రతిపాదింపబడడాన్ని స్వభావంగా కల్గిన విమలా ! బంగారంతో చేరిన నల్లని మేఘంవంటి తిరుమేనిని కల శ్రీకృష్ణా ! నీ తిరునామాలను నీ రూపసౌందర్యంతో పాటు విచ్ఛేదం లేకుండా అనుసంధించే మార్గాన్ని నాకు అనుగ్రహించాలి.

అవతారిక : నీ తిరునామాలను నిరంతరం అనుసంధించడానిక తగిన దారిని చూపించమని గత పాశురంలో ప్రార్థించారు - **"యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్, యత్ తపస్యసి కౌంతేయ! తత్ కురుష్వ మదర్పణమ్"** (కౌంతేయా! లౌకికమైన ఏ కార్యాన్ని నీవు చేస్తున్నావో, ఏ ఆహారాన్ని ప్రాణధారకై భుజిస్తున్నావో, వైదికమైన హోమ, దాన, తమస్సులనేవానిని వేనిని చేస్తున్నావో, వాటిని అన్నిటినీ నాకు సమర్పించు) అని, **"ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞాః యోగయజ్ఞా స్తథాఽపరే, స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః"** (ద్రవ్యాన్ని సంపాదించి దేవతార్చనం, దానం, యాగం, హోమం మొదలైన ద్రవ్యయజ్ఞాలను కొందరు చేస్తారు. కృచ్ఛ్రచాంద్రాయణాదులైన తపోయజ్ఞాన్ని కొందరు చేస్తారు. పుణ్యతీర్థదేశ వాసాదులలో మఱి కొందరు ఆసక్తిని కల్గి ఉంటారు, వేదాధ్యయనంలో అభినివేశాన్ని పొందడమనే స్వాధ్యాయజ్ఞానయజ్ఞాన్ని ఇంకా కొందరు చేస్తారు. వేదార్థవిచారంలో ఆసక్తిని పొందడం అనే జ్ఞానయజ్ఞలో ఆసక్తిని పొందుతారు మఱి కొందరు. పలు రీతులలో ఉండే కర్మయోగనిష్ఠులు ఎల్లప్పుడు ప్రయత్నించేవారుగా, స్థిరమైన నిశ్చయాన్ని కల్గినవారుగా ఉంటారు) అనే రీతిలో సాత్త్వికధ్యానంతో కర్మలను

అనుష్ఠిస్తే నన్ను అనుభవించడానికి అడ్డుగా ఉండే పాపాలు పోతాయి - అని, **"సతతం కీర్తయంతో మాం యతంత శ్చ దృఢవ్రతాః, నమస్యంతశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే"** (ఎల్లప్పుడు నా నామాలనే సంకీర్తనం చేసేవారు, నా కైంకర్యం లోనే స్థిరమైన ప్రయత్నాన్ని కలవారు, నన్ను భక్తితో నమస్కరించేవారు అయినవారు నాతో ఎల్లప్పుడు చేరి ఉండడాన్ని కోరి ఉపాసిస్తున్నారు) అనే రీతిలో ఆ విధంగా పాపం తొలగిన తరువాత నా నామాలను సంకీర్తనం చేయడం - నన్ను నమస్కరించడం, నాకు కైంకర్యాన్ని చేయడం - మొదలైన దారులలో కాలక్షేపం చేయవచ్చు- అని పూర్వమే గీతలో చెప్పానుకదా. ఆ రీతిలో చేయవచ్చునుకదా! అని భగవానుని అభిప్రాయం కాగా, "నా ఆటంకాలను పోగొట్టడానికి నీవు సమర్థుడవై ఉండగా, నేను కర్మయోగాన్ని అనుష్ఠించి, ఆటంకాలను (విరోధులను) తీర్చుకోవలసి ఉన్నదా? నీవే ఆ ఆటంకాలను తీర్చి, నీపట్ల నేను గొప్ప అభినివేశాన్ని పొంది, నిరంతరం సంకీర్తనాదులను చేసి అనుభవించేటట్లు చేయాలి"- అని అంటున్నారు.

కడుమ్ కవన్దన్ వక్కరన్ కరన్ మురన్ శిరమువై,
ఇడన్ద కూఱు శెయ్ద పల్ పడై త్తడక్కై మాయనే!,
కిడన్దిరున్ద నిన్ఱియఙ్గు పోదునిన్న పాఱ్కழల్,
తొడర్న్ద వీళ్విలాదదోర్ తొడర్చి నల్క వేణ్డుమే! **104**

కడు = క్రూరుడైన, కవన్దన్ = కబంధుడు, వక్కరన్ = దంతవక్త్రుడు, కరన్ = ఖరుడు, మురన్ =మురుడు అనే వీరి, శిరమువై = శిరస్సులను, ఇడన్ద = ఛేదించి, కూఱు శెయ్త = శరీరాలను ఛిన్నం భిన్నం చేసిన, పల్ పడై = అనేక దివ్యాయుధాలను ధరించిన, తడ క్కై = గొప్ప బాహువులను కల, మాయనే = సర్వస్వామీ !, కిడన్ద = పరుండడం, ఇరున్ద = కూర్చోవడం, నిన్ఱ = నిలుచుని ఉండడం, ఇయఙ్గుమ్ = సంచరించడం- అనే, పోదుమ్ = సమయాలలో, నిన్న = నీ, పాన్ = బంగారంవలె, ఆశపడదగిన, కழల్ = శ్రీచరణాలనే, తొడర్న్ద = వెంబడించి (అభిలషించి), వీళ్వు ఇలాతతు = విచ్ఛేదం లేనిదైన, ఓర్ తొడర్చ్చి= ఒక అనువృత్తిని, నల్కవేణ్డుమ్ = అనుగ్రహించాలి.

క్రూరుడైన కబంధుడు, దంతవక్త్రుడు, ఖరుడు, మురుడు మొదలైనవారి శిరస్సులను ఛేదించి, వారి శరీరాలను ఖండించినవాడా ! పలువిధాలైన ఆయుధాలను

గొప్ప శ్రీహస్తాలలో కలవాడా ! ఆశ్చర్యకరమైన లీలలను చేసేవాడా ! పరుండే, కూర్చుండే, నిలచే, సంచరించే కాలాలలో, బంగారంవలె ఆశపడదగిన నీ చరణాలను అభిలషించి, నిరంతరమైన రీతిలోని ఒక ధ్యానస్థితిని నాకు అనుగ్రహించాలి.

అవతారిక : "నేను పల్కిన భక్తి మొదలైన ఉపాయాలలో మీరు చేయి పెట్టకుండా ఉండడానికి (ప్రయత్నించకుండా ఉండడానికి), "భగవానుడు ఎపుడు ఫలాన్ని అనుగ్రహిస్తాడో అపుడు అనుగ్రహించనీ" అని సహించి వేచి ఉండకుండా, నా పరిపూర్ణానుభవాన్ని త్వరలో పొందాలని వేగాన్ని ప్రదర్శించడానికి గల కారణమేమి?" అని భగవానుని అభిప్రాయంగా తలచి, "లక్ష్మీదేవి పురుషకారంగా ఉండగా, కల్యాణగుణాలలో గొప్పవాడవైన నీ స్వీకారమే రక్షకం అని తలచి ఉన్నవాడను కనుక, నా ప్రయత్నం అనే ఏ ఉపాయానుష్ఠానంలోను నేను చేయిపెట్టలేదు. నీ తిరుమేని సౌందర్యం నన్ను చాలా అభినివిష్టుని చేసినందువల్ల సహించి వేచి ఉండలేక, నిన్ను అనుభవించడంలో తహతహను చూపుతున్నాను" అని ఇందులో అంటున్నారు.

మణ్ణై యుణ్డుమిழ్న్దు పిన్ ఇరన్దు కొణ్డళన్దు, మణ్
కణ్ణళ్ల దిల్లై యెన్ఱు వెన్ఱ కాల మాయినాయ్!,
పణ్ణై వెన్ఱ విన్ శొల్‌మజ్జై కొజ్జైతజ్గు పజ్గయ
క్కణ్ణ!, నిన్నవణ్ణ మల్ల దిల్లై యెణ్ణుమ్ వణ్ణమే. 105

మణ్ణై = భూమిని, ఉణ్డు = ప్రళయంలో తన ఉదరంలో పెట్టుకొని రక్షించి, పిన్ ఉమిழ్న్దు = ప్రళయం గడువగానే వ్యక్తం చేసి, ఇరన్దు కొణ్డు = (మహాబలి దగ్గర) భిక్షను పొంది, అళన్దు = కొలిచి, మణ్ = జగత్తు, కణ్ణళ్ అల్లతు =కటాక్షిస్తే తప్ప, ఇల్లై ఎన్ఱు = నిలచి ఉండదని భావించి, వెన్ఱ = ఈలోకం అంతా స్వాధీనం చేసికొన్న, కాలమాయినాయ్ = సర్వకాలనిర్వాహకా!, పణ్ణై వెన్ఱ = రాగాలను జయించిన, ఇన్ శొల్ మజ్జై = మధురాలైన వాక్కులను కల లక్ష్మీదేవియొక్క, కొజ్జై = స్తనతటంలో, తజ్గు = విశ్లేషించకుండా, నిత్యవాసం చేసే, పజ్గయ క్కణ్ణ = పుండరీకాక్షా!, నిన్న వణ్ణమ్ అల్లతు = నీ తిరుమేని సౌందర్యంతప్ప, ఎణ్ణుమ్ = ధ్యానించదగిన, వణ్ణమ్ ఇల్లై = వేఱొక రూపసౌందర్యం లేదు.

భూమిని ప్రళయకాలంలో ఆరగించి, సృష్టికాలంలో వ్యక్తం చేసి, తరువాత మహాబలివద్ద వామనమూర్తియై యాచించి పొంది, త్రివిక్రముడవై కొలిచి, "ఈ జగత్తు నా అనుగ్రహవీక్షణంచేత తప్ప ధరించలేదు" అని తలచి జగత్తును అంతటినీ స్వాధీనపఱచుకొన్న సర్వకాలనిర్వాహకా ! పాటను జయించిన (మించిన) మధురమైన వాక్కును కల లక్ష్మీదేవియొక్క స్తనతటాలలో విశ్లేషం లేకుండా నివసించే పుండరీకాక్షా ! నీ సౌందర్యం తప్ప ధ్యానించదగిన రూపం ఇంకొకటి నాకు లేదు.

అవతారిక : **"నిన్న వణ్ణ మల్లదిల్లై"** అని తాము భగవానుని తిరుమేని సౌందర్యంలో అభినివేశాన్ని పొందడాన్నిగూర్చి గడచిన పాశురంలో ఆழ్వార్లు పలికారు. ఇందులో "నేను వేఱు గుణాలలో అభినివేశాన్ని పొందినా నా మనస్సు నీ ఆపత్సఖత్వమనే గుణంలో తప్ప ఇక వేఱు దేనిలోను ఆసక్తిని పొందడం లేదు"- అని అంటున్నారు.

కఱుత్తెదిర్న్ద కాలనేమి కాలనోడు కూడ వన్ఱు,
అఱుత్త వాழి శజ్గు తణ్డు విల్లుమ్ వాళు మేన్దినాయ్!,
తొఱు క్కలన్ద పూనమదొழిక్క అన్ఱు కుత్తమున్,
పొఱుత్త నిన్ పుకழ్క్కులా లోర్ నేశ మిల్లై నెఞ్జమే! 106

అన్ఱు = పూర్వం ఒకానొక సమయంలో, కఱుత్తు = కోపించి, ఎతిర్న్ద = ఎదిరించిన, కాలనేమి = కాలనేమి, కాలనోడు కూడ = యమలోకానికి పోయి చేరేటట్లుగా, అఱుత్త = అతని శిరస్సును ఖండించిన, ఆழి = శ్రీసుదర్శనం అనే చక్రం, శజ్గు = పాంచజన్యం అనే శంఖం, తణ్డు = కౌమోదకి అనే గద, విల్లుమ్ = శ్రీశార్జ్గమనే విల్లు, వాళుమ్ = నందకమనే ఖడ్గం - అనే దివ్యాయుధాలను, ఏన్దినాయ్ = శ్రీహస్తంలో ధరించిన స్వామీ!, తొఱు = పశువులకు, కలన్ద = సంభవించిన, అతు = అటువంటి, ఊనమ్ = అపదను, అన్ఱు =అపుడే, ఒழిక్క= పోగొట్టడంకోసం, మున్ = అందరి కన్నుల ముందు, కుత్తమ్ = గోవర్ధనపర్వతాన్ని, పొఱుత్త = గొడుగుగా ధరించి, నిన్ = నీ, పుకழ్క్కు అలాల్ = కల్యాణగుణాలకు తప్ప (మిగిలిన దేనిలోను), నెఞ్జమ్ = నా మనస్సుకు, ఓర్ నేశ మిల్లై = కొంచెంకూడా ప్రీతి లేదు.

పూర్వం ఒకానొక సమయంలో కోపించి ఎదిరించిన కాలనేమి అనేవాడు యమలోకానికిపోయి చేరే రీతిలో అతని శిరస్సును ఖండించి, పంచాయుధాలను పూవును ధరించినట్లుగా శ్రీహస్తంలో ధరించి ఉండే స్వామీ ! పశువులకు ఏర్పడిన ఆ ఆపదను పోగొట్టడంకోసం పూర్వం ఒకానొక సమయంలో గోవర్ధనమనే పర్వతాన్ని గొడుగుగా ఎత్తి ధరించిన నీయొక్క ఆపత్సఖత్వమనే గుణానికి తప్ప నా మనస్సు వేఱు విషయంలో అసక్తం కాదు.

అవతారిక : గడచిన రెండు పాశురాలతో తమకు, తమ మనస్సుకు, కల్గిన భగవద్భక్తికి కారణమైన దివ్యమంగళవిగ్రహ సౌందర్యాన్నిగూర్చి, ఆపదలో సహాయపడే స్వభావం అయిన ఆపత్సఖత్వాన్నిగూర్చి పలికారు. ఇందులో "ఆ భక్తికి విరోధి అయిన ప్రబల కర్మలను, అసురులనువలె నశింపజేసే, నీ శ్రీచరణాలలో తప్ప వేఱు ఏ విషయం లోను నేను భక్తిని నిలుపలేను"- అని అంటున్నారు.

కాయ్ శినత్త కాశిమన్నన్ వక్కరన్ పవుణ్డిరన్,
మాశినత్త మాలిమాన్ శుమాలి కేశి తేనుకన్,
నాశముఱ్ఱు వీళ నాళ్ కవర్న్ద నిన్కళల్గళ్,
నేశ పాశ మెత్తిఱత్తుమ్ వైత్తిడే నెమ్మినే! 107

ఎమ్ ఈశ = మాస్వామీ!, కాయ్ శినత్త = చాలా కోపిష్ఠివాడైన, కాశి మన్నన్= కాశీరాజు, వక్కరన్ = (రుక్మిణీదేవి వివాహసమయంలో ఎదిరించి యుద్ధం చేసి) దంతవక్త్రుడు, పువుణ్డిరన్ = పౌండ్రకవాసుదేవుడు, మా శినత్త = అతికోపిష్ఠి వాడైన, మాలి = మాలి, మా శుమాలి = మహాబలిష్ఠుడైన సుమాలి, కేశి = అశ్వరూపాన్ని ధరించివచ్చిన కేశి అనే అసురుడు, తేనుకన్ = ధేనుకాసురుడు, నాశమ్ ఉఱ్ఱు = దుఃఖాన్ని అనుభవించి, వీళ = నశించిపడేటట్లు, నాళ్ = వారి ఆయుర్దినాలను, కవర్న్ద = అపహరించిన (ముగించిన), నిన్ = నీ, కళల్గళ్= శ్రీచరణాలకు తప్ప, ఎత్తిఱత్తుమ్= (వేఱు) ఏవిషయంలోను, నేశ పాశమ్ = ఆశాపాశాన్ని, వైత్తిడేన్= కల్గిఉండను.

నా స్వామీ ! మహాకోపిష్ఠివాడైన కాశీరాజు, దంతవక్త్రుడు, పౌండ్రక వాసుదేవుడు, గొప్ప కోపాన్ని కల్గిన మాలి, పెద్ద రూపాన్ని కల్గిన సుమాలి, అశ్వరూపాన్ని ధరించి వధించాలని వచ్చిన కేశి, ధేనుకుడు- అనే వీరు దుఃఖాన్ని పొంది నశించే

రీతిలో వారి ఆయుస్సును గ్రహించిన నీ శ్రీచరణాలలో తప్ప ఏ విషయంలోను నా భక్తి (ఆశ) అనే పాశాన్ని నిలుపను.

అవతారిక : "నిన్ పుకళ్ క్కలాలోర్ నేశ మిల్లై నెఞ్చమే !" అని భగవానుని ఆపత్సఖత్వం, **"నిన్ కళల్ కళాల్ నేశపాశమ్ ఎత్తిఱత్తుమ్ వైత్తిడేన్"** అని భక్తుల విరోధులను పోగొట్టే అతని శ్రీచరణాలు తమకు రక్షకం అని అన్నారు. దీనిని విన్న భగవానునకు "వీటిద్వారా నన్ను పరమపదంలో చేరి అనుభవించవచ్చునుకదా!" అనే అభిప్రాయం కాగా, "ఈ లౌకికభోగాలను, మోక్షానందాన్ని చేర్చి అనుభవించ గల్గినా నిన్ను పొందాలి- అనే పరమభక్తిని తప్ప వేఱు దేనిని ప్రయోజనంగా కోరను" అని అంటున్నారు. **"ఉలకమ్ మూన్ఱినొడు నల్ వీడు పెఱినుమ్ నేరియ కాతల్ అన్బిల్ ఇన్బిన్ తేఱల్ అముద వెళ్ళత్తానామ్ శిఱుప్పు విట్టు కొళ్వదెణ్ణుమో తెళ్ళియీర్ కుఱిప్పే"** అనే నమ్మాళ్వార్ల (తిరువాశిరియమ్-2)వలె "నాకు మోక్షంకూడా అక్కఱలేదు. నీ పట్ల పరమభక్తియే చాలు" అని అంటున్నారు.

కేడిల్ శీర్ వరత్తనాయ్ క్కెడుమ్ వర త్తయనరన్,
నాడినోడు నాట్ట మాయిరత్తనాడు నణ్ణినుమ్,
వీడదాన పోగమెయ్ది వీఱ్ఱిరున్ద పోదిలుమ్,
కూడు మాశై యల్లదొన్ఱు కొళ్వనో కుఱిప్పిలే. 108

కేడు ఇల్ శీర్ = నాశం లేని సంపదను కలిగినవాడుగా, వరత్తనాయ్ = వరాన్ని పొందినవాడైన, ఆయన్ = బ్రహ్మ, కెడుమ్ వరత్తు = అన్నిటిని లయం చేసే వరాన్ని పొందిన, అరన్ = హరుడు (అనే వీరి), నాడినోడు = లోకాలతోపాటు, నాట్టమ్ ఆయిరత్తన్ = వేయి కన్నులను కల ఇంద్రుని, నాడు = లోకాన్ని, నణ్ణినుమ్= పొందాలని అన్నా, వీడు ఆన = మోక్షం అనే, అతు పోకమ్ = ఆ అనుభవాన్ని, ఎయ్తి = పొంది, వీఱ్ఱిరున్ద పోతిలుమ్ = ఆనందమయమై, వేంచేసి ఉన్నవాడైనా, కూడుమ్ ఆశై అల్లతు = భగవానునితో చేరాలి, చేరాలి- అనే ఆశను కల్గి ఉండడం తప్ప, ఒన్ఱు = ఇంకొకటిని, కుఱిప్పిల్ కొళ్వనో = మనస్సులో భావిస్తానా!

నాశం లేని సంపదను వరంగా పొందిన బ్రహ్మయొక్క, సంహారాన్ని వరంగా పొందిన శివునియొక్క, లోకాలతో పాటు వేయి నేత్రాలను కల ఇంద్రుని యొక్క

రాజ్యాన్ని నేను పొందినా, అటువంటి మోక్షరూపమైన భోగాన్ని పొంది, ఏ కొఱత లేకుండా ఉన్నా, మనస్సుతో నిన్ను కలవాలి అనే ఆశను తప్ప వేఱొకదానిని నేను ఆశిస్తానా !

అవతారిక : గడచిన పాశురంలో నాపట్ల మీకు ఉన్నదని చెప్పిన భక్తి- **"సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః, నమస్యంతశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే"** (నన్ను భక్తితో ఎల్లప్పుడు సంకీర్తనం చేసేవారై, స్థిరమైన సంకల్పాన్ని కలవారై, నా అర్చనమొదలైన క్రియలలో ప్రయత్నించేవారై (చేసేవారై), నన్ను నమస్కరించేవారై, నాతో ఎల్లప్పుడు కలసి ఉండే స్థితిని అభిలషించేవారై నన్ను ఉపాసిస్తున్నారు) అనే రీతిలో తమ ప్రయత్నంతో నన్ను ఎల్లప్పుడు భావించి, నిరంతరం సంకీర్తనం చేసి పొందాలని భావించే ఉపాసకుల భక్తివలె ఉన్నదే! **"నిరన్తరమ్ నినైప్పతాక నీ నినైక్కవేణ్డుమ్"** అని అనవరతభావనను ఆళ్వార్లు ఆశపడుతున్నారు. **"తిరుక్కలన్దు శేరు మార్బ! దేవదేవ దేవనే!"** అని ప్రారంభమైన పాశురంలో **"నిన్ పెయర్ ఉరుక్కలన్దొళివిలాతురైక్కుమాఱు ఉరై శెయ్"** అని నిరంతరం చేసే తిరునామ సంకీర్తనాన్ని భక్తిని ఆశపడుతున్నారు. మోక్షసాధనం అయిన భక్తిని పొందాలని అనుకుంటున్నారా? ఏమి!" అని భగవానుని అభిప్రాయం కాగా, "ఆ విధంగా కాదు స్వామీ! నీ అద్భుతాలైన గుణాలు, లీలలు నన్ను ప్రేరేపించినందు వల్ల స్వయంప్రయోజనంగా కాలక్షేపార్థమై పలికాను. దానినికూడా వేదాలు, వైదిక పురుషులు పల్కడాన్ని చూచి పలికానే తప్ప, ఉపాసకులవలె సాధనబుద్ధితో పలుకలేదుసుమా!" అని అంటున్నారు ఈ పాశురంలో.

శురుక్కువారై యిన్నియే శురుఙ్గినాయ్ శురుఙ్గియుమ్,
పెరుక్కువారై యిన్నియే పెరుక్క మెయ్దు పెఱ్ఱిమాయ్!,
శెరుక్కువార్కళ్ తిక్కుణఙ్గళ్ తీర్ త్తదేవదేవన్ ఎన్ఱు,
ఇరుక్కువాయ్ మునిక్కణఙ్గళేత్త యాను మేత్తినేన్. **109**

శురుక్కు వారై ఇన్నియే = సంకోచించడానికి కారణాలైన కర్మ మొదలైనవి ఏమీ లేకుండానే, శురుఙ్గినాయ్ = (ఆశ్రితానుగ్రహంచేత) శ్రీవామనుడవై నీరూపంలో సంకోచాన్ని పొందావు, శురుఙ్గియుమ్ = ఆ విధంగా రూపంలో సంకోచాన్ని పొందినా, పెరుక్కు వారై ఇన్నియే = వృద్ధి పొందడానికి హేతువులైన కర్మమొదలైనవి లేకుండానే,

పెరుక్కుమ్ ఎయ్తు = త్రివిక్రముడవై వృద్ధిని పొందిన, పెఱ్ఱిమాయ్ = స్వభావాన్ని కలవాడా!, శెరుక్కువార్కళ్ = అహంకారులై సంచరించే మహాబలి మొదలైనవారి, తీ క్కుణఙ్గళ్ = అహంకార మమకారాలు అనే దుర్గుణాలను, తీర్త్త = తొలగించిన, తేవతేవన్ = దేవాధిదేవా!, ఎన్ఱు = అని ఈ రీతిలో పలు సంబోధనలను ప్రయోగించి, ఇరుక్కు వాయ్ = వేదాన్ని (ఋక్కులను) అధ్యయనం చేసే జిహ్వాను కలవారైన, మునిక్కణఙ్గళ్ = ఋషిసమూహాలు, ఏత్త = స్తుతించగా, (దానినిచూచి), యానుమ్= నేనుకూడా, ఏత్తినేన్ = స్తుతించాను, అంతే.

సంకోచాన్ని పొందించే (కర్మరూపమైన) కారణం ఏమీ లేకుండానే వామనరూపాన్ని పొందినవాడా ! ఆవిధంగా సంకోచాన్ని పొందినా (వృద్ధిని) పొందే కారణం లేకుండానే వృద్ధిని పొందిన స్వభావాన్ని కలవాడా ! ఇంద్రుడు మొదలైన వారిని బాధించే మహాబలివంటివారి చెడ్డగుణాలను పోగొట్టిన దేవాధిదేవా ! అని ఈ విధంగా వేదభాగాలు, మునులు స్తుతించగా నేను కూడా స్తుతించాను.

అవతారిక : యోగ్యత లేని తాను విలక్షణవిషయం అయిన భగవానుని స్తుతించడాన్ని మన్నించమని ఇందులో వేడుతున్నారు. **"తద్విప్రాసో విపన్యవో జాగృవాంసః సమింధతే"** అనే రీతిలో సంసారసంబంధం లేశంకూడా లేనివారైన నిత్యసూరులు, దేవతలు, మునులు స్తుతించే భగవద్విషయాన్ని అనాదికాలంగా సంసారియై ఉండే నేను స్తుతించడం తగదు. అయినా ''స్తుతిస్తే తప్ప నిలువలేనందువల్ల నన్ను పొగడారు'' అని భావించి నన్ను సహించాలి- అని గడచిన పాశురంలో **"ఏత్తినేన్"** అని అన్నందుకు మన్నించమని వేడుతున్నారు.

తూయనాయు మన్టియుమ్ శురుమ్బులావు తణ్డుళాయ్,
మాయ! నిన్నై నాయినేన్ వణఙ్గి వాళ్త్తు మీదెలామ్,
నీయుమ్ నిన్ కుఱిప్పినిల్ పొఱుత్తు నల్కు వేలైనీర్,
ప్పాయలోడు పత్తర్ శిత్తమ్ మేయ వేలై వణ్ణనే. **110**

శురుమ్బు ఉలావు = తుమ్మెదలు సంచరించే, తణ్ = చల్లని, తుళాయ్ = తులసీమాలను కల్గిన, మాయ = ఆశ్చర్యకరమైన శక్తిని కల స్వామీ ! , వేలై నీర్ = క్షీరాబ్ధి అనే, పాయలోడు = పడుకతో పాటుగా, పత్తర్ = భక్తుల, శిత్తమ్ = హృదయంలో, మేయ = పొందికగా ఉండే, వేలై వణ్ణనే = సముద్రవర్ణా !, నాయినేన్=

నీచుడవైన నేను, తూయనాయుమ్= స్వరూపజ్ఞానంచేత పరిశుద్ధుడనుగానో, అన్టియుమ్ = స్వరూపజ్ఞానానికి అహంకారమమకారాలచేత కల్గిన అశుద్ధిని కలవాడనుగానో, నిన్నై = నిన్ను, వణఙ్గి = సేవించి, వాళ్త్తుమ్ = స్తుతించడం అనే, ఈతు ఎల్లామ్ = దీనిని అంతా, నీయుమ్ = సర్వసహిష్ణువైన నీవుకూడా, నిన్ కుఱిప్పిల్ = నీ మనస్సులో, పొఱుత్తు = క్షమించి అనుగ్రహించి, నల్కు = అనుగ్రహించు.

తుమ్మెదలు సంచరించే చల్లని తులసిని కల ఆశ్చర్యభూతుడా ! పాల సముద్రం అనే పర్యకంతోపాటుగా భక్తుల మనస్సులలో నివాసాన్ని పొందిన సముద్రవర్ణా ! నీచుడను అయిన నేను పరమోత్కృష్టుడవైన నిన్ను స్వరూపజ్ఞానంతో పరిశుద్ధుడనుగానో, స్వరూపజ్ఞానానికి అహంకార- మమకారాలవల్ల కల్గిన అపవిత్రతను కల్గినవానినిగానో, నిన్ను సేవించి స్తుతించడం. అనేదీనిని అంతా క్షమాసముద్రుడవైన నీవు నీ మనస్సులో క్షమించి అనుగ్రహించాలి.

అవతారిక : తమ నైచ్యాన్ని తలచి క్షమించమని గడచిన పాశురంలో వేడారు. ఈ పాశురంలో దోషాలను గుణాలుగా గ్రహించే భగవానుని వాత్సల్యగుణాన్నితలచి, కాలక్షేపార్థంగా చేసిన స్తుతి మొదలైన అనుకూల ప్రయత్నాలవల్ల ఏర్పడిన దోషాలను, గమనిక లేకుండా చేసిన దోషాలను గుణాలుగా గ్రహించాలి- అని వేడుతున్నారు.

వైదు నిన్నై వల్లవా పళ్ళిత్తవర్క్కు మాటిల్ పోర్,
శెయ్దు నిన్న శెఱ్ఱత్తీయిన్ వెన్దవర్ క్కుమ్ వన్దునై,
ఎయ్దలాగు మెన్బర్ ఆదలా లెమ్మాయ! నాయినేన్,
శెయ్ద కుఱ్ఱమ్ నఱ్ఱమాగవే కొళ్ ళాలనాదనే! 111

నిన్నై = నిన్ను, వైతు = నిందించి, వల్లవా = ఉన్నంతవరకు, పళ్ళిత్తవర్ క్కుమ్ = దూషించిన శిశుపాలాదులకుకూడా, మాఱు ఇల్ = సాటి లేని, పోర్ శెయ్తు = యుద్ధాన్ని చేసి, నిన్న = నీయొక్క, శెఱ్ఱమ్ = కోపమనే, తీయిల్ = నిప్పులో, వెన్దవర్క్కుమ్ = భస్మమైన వాలి మొదలైనవారికికూడా, ఉనై వన్దు = నిన్ను సమీపించి, ఎయ్తల్ ఆకుమ్ = ఉజ్జీవించడం సంభవిస్తుంది, ఎన్బర్ = అని మహర్షులు పల్కుతున్నారు, ఆతలాల్ = అందువల్ల, ఎమ్మాయ = మా స్వామీ!, ళాలనాతనే = సర్వలోకరక్షకా!, నాయినేన్ = నీచుడనైన నేను, శెయ్త = చేసిన, కుఱ్ఱమ్ = అపచారాలను, నఱ్ఱమాకవే = గుణాలుగానే, కొళ్ = గ్రహించాలి.

స్తుతించదగిన నిన్ను చివరివరకు నిందించి దూషించినవారు శిశుపాలుడు మొదలైనవారు. సాటి లేని యుద్ధాన్ని చేసి నీ కోపమనే అగ్నిలో నశించిపోయారు వాలి మొదలైనవారు. వారు సైతం నిన్ను. ఆశ్రయించి ఉండవచ్చునే- అని మహర్షులు పలికారు. అందువల్ల, ఆశ్చర్యకరాలైన గుణాలను కల స్వామీ! సర్వలోకనాథా ! దాసుడు చేసిన అపరాధాలను గుణాలుగానే స్వీకరించాలి.

అవతారిక : గడచిన రెండు పాశురాలతో క్రమంగా తమవద్ద ఉండే దోషాలను సహించ మని, ఈ దోషాలను గుణాలుగా గ్రహించమని ప్రార్థించారు. ఈ పాశురంలో తమ మనస్సును ఉద్దేశించి పల్కుతూ "మనసా! మన ఆయుస్సు ఎపుడు ముగిసిపోతుందో తెలియదు. అంతవరకు అతని శ్రీపాదాలలో నమస్కరించి, మంగళాశాసనం చేసి, ఉజ్జీవించాలని చూడు" అని అంటున్నారు.

వాళ్గళాగి నాళ్గళ్ శెల్ల నోయ్మై కున్ది మూప్పెయ్ది,
మాళునాళతు ఆదలాల్ వణఙ్గి వాళ్ త్తెన్నెఞ్ఞమే!,
ఆళదాగు నన్మై యెన్ఱు నన్గుణర్న్దు అదన్టియుమ్,
మీళ్విలాద పోగమ్ నల్క వేణ్డుమ్ మాల పాదమే. 112

నాళ్కళ్ = దినాలు, వాళ్కళ్ ఆకి = (మన ఆయుస్సును ఖండించే) ఖడ్గాలవలె, శెల్ల = గడుపగా, నోయ్మై = పలు వ్యాధులతో, కున్ది =బలహానిని పొంది, మూప్పు= ముసలితనం, ఎయ్తి=వచ్చి చేరి, మాళుమ్ నాళ్ అతు = మరణాన్ని పొందే ఒక దినం (సమీపించింది), ఆతలాల్ = మృత్యుసమయం సమీపించినందువల్ల, ఎన్ నెఞ్ఞమే = నా మనసా!, ఆళ్ ఆకుమ్ అతు = భగవానునకు శేషం కావడమే, నన్మై ఎన్ఱు = ఉత్తమపురుషార్థం అని, నన్గు ఉణర్న్దు = దృఢమైన అధ్యవసాయాన్ని కల్గి ఉండి, వణఙ్గి = ఆ భగవానుని నమస్కరించి, వాళ్త్తు = మంగళాశాసనాన్ని చేయి, అతు అన్టియుమ్ = దానికి మించి, మాల = ఆ భగవానునియొక్క, పాతమే= శ్రీచరణాలే, మీళ్వు ఇలాత = పునరావృత్తిలేని, పోకమ్ = నిత్యానుభవాన్ని, నల్క వేణ్డుమ్ = అనుగ్రహించాలి.

ఓ నా మనసా ! ఆయుస్సును తఱిగే అంపంవలె తఱిగి దినాలు గతించగా, లోకంలో బలాన్ని కోల్పోయి ముసలితనాన్ని పొంది నశించిపోయే కాలం సమీపించింది. అందువల్ల భగవానుని శ్రీచరణాలను నమస్కరించి సేవించి స్తుతించు. అంతమాత్రమే కాకుండా ఆ కైంకర్యాన్ని చేయడం మహాపురుషార్థమని

చక్కగా తలచి నమస్కరించి స్తుతించు. పునరావృత్తి లేని కైంకర్యభోగాన్ని ఆ భగవానుని శ్రీచరణాలే అనుగ్రహిస్తాయి.

అవతారిక : గడచిన పాశురంలో **"మిళ్విలాత పోకమ్ నల్క వేణ్డుమ్"** అని కైంకర్యభోగాన్ని పొందేంతవరకు భగవానుని శ్రీచరణాలను నమస్కరించి మంగళాశాసనం చేయమని ఆళ్వార్లు తమ మనస్సుకు ఉద్బోధించారు. దానిని విన్న మనస్సు "ఈ భోగం పారతంత్ర్య పరమావధిలో ఉండేవారు పొందదగినదై ఉండగా, దానికి విరుద్ధమైన, చెడ్డవైన అహంకారం, మమకారం మొదలైనవాటితో పాడయిపోయాము. మనకు ఈ ఫలం ఏవిధంగా లభిస్తుంది?" అని అనగా, ఆ మనస్సును ఉద్దేశించి "అహం కారంతో తండ్రి అయిన బ్రహ్మయొక్క తలను ఖండించిన రుద్రుని బ్రహ్మహత్యా పాతకాన్ని పోగొట్టినవాడే మనకు పారతంత్ర్యానికి విరుద్ధాలైన అహంకార మమకారాలను పోగొట్టి ఈ ఫలాన్ని మనకు అనుగ్రహిస్తాడు. నీవు అతడే ఉపాయం అని నిశ్చయించుకొని ఉండు" అని ఈ పాశురంలో అంటున్నారు.

శలఙ్గలన్ద శెఞ్జడై క్కఱుత్త కణ్డన్ వెణ్డలై,
పులన్ కలఙ్గ ఉణ్ణ పాదకత్తన్ వన్ తుయర్ కెడ,
అలఙ్గల్మార్పిల్ వాశనీర్ కొడుత్తవ నడుత్తశీర్,
నలఙ్గొళ్ మాలై నణ్ణుమ్ వణ్ణ మెణ్ణు వాళ్ది నెఞ్జమే. **113**

నెఞ్జమే = నాకు భవ్యమైన మనస్సా!, వాళ్ది = నీకు మంగళం. (నేను చెప్పే దానిని గుర్తుపెట్టుకో), శలమ్ కలన్ద = గంగాజలంతో కూడిన, శెమ్ శడై = ఎఱ్ఱని జటలను కలవాడు, కఱుత్త = నల్లని, కణ్డన్ = కంఠాన్ని కలవాడు, పులన్ = సర్వేంద్రియాలు, కలఙ్గ = కలత చెందే రీతిలో, వెణ్ = తెల్లని, తలై = కపాలంలో, ఉణ్ణ = భిక్షను పొంది, ఉజ్జీవించి, పాతకత్తన్ = బ్రహ్మశిరస్సును ఖండించినందువల్ల ఏర్పడిన పాతకాన్ని కలవాడు అయిన రుద్రుని, వన్ = బలిష్ఠమైన, తుయర్ = బిచ్చమెత్తడం మొదలైన దుఃఖాలు, కెడ = తీరేటట్లు, అలఙ్గల్ = తులసీమాలచే అలంకృతమైన, మార్బిల్ = వక్షఃస్థలంనుండి, వాశమ్ = దివ్యపరిమళం కల, నీర్ = తీర్థాన్ని, కొడుత్తవన్ = అతనికి ప్రసాదించిన, అడుత్త శీర్ = నిత్యసమృద్ధమైన కల్యాణగుణాలవల్ల ఏర్పడిన, నలమ్ కొళ్ = వైలక్షణ్యాన్ని కల్గిన, మాలై = భగవానుని, నణ్ణుమ్ వణ్ణమ్ = దరి చేరేదారి, (అతని వరుణే అని), ఎణ్ణు = అనుసంధించు.

నా మనసా ! నీకు శుభం కలగాలి. నేను చెప్పే విషయాన్ని బాగా గుర్తుంచుకో. గంగాజలంతో కూడిన ఎఱ్ఱని జటలను కలవాడు, విషంవల్ల నల్లని కంఠాన్ని కలవాడు, అన్ని ఇంద్రియాలు కలత చెందేటట్లు తెల్లబడిన కపాలంలో భిక్షను యాచించి తిని జీవించే ఘోరపాతకాన్ని చేసిన శివునియొక్క ప్రబలమైన దుఃఖం తీరేటట్లుగా తులసీమాలను అలంకరించుకొన్న వక్షఃస్థలంనుండి దివ్యపరిమళాన్ని కల్గిన తీర్థాన్ని భగవానుడు అతనికి ప్రసాదించాడు. స్వరూపానికి తగిన కల్యాణగుణాలతో కల్గిన గొప్పతనాన్ని కల భగవానుని దరి చేరే దారి అతని కృపయే అని భావించు.

అవతారిక : "ఈవిధంగా అతడే ఉపాయం అయినపుడు మనం చేయవలసినది ఏది?" అని మనస్సు ప్రశ్నించగా, "మనకు జ్ఞానాన్ని కల్గించడం దగ్గరనుండి పరమపదాన్ని పొందడంవరకు మన ఫలానికి ఉపాయాన్ని సముద్రంలోనుండి భూమిని ఎత్తి ఉద్ధరించిన శ్రీవరాహస్వామియొక్క శ్రీచరణాలే -అని భావించి, ఈ శరీరం ఉన్నంతవరకు కాలక్షేపంకోసం అతనిని మంగళాశాసనం చేస్తూ ఉండు" అని అంటున్నారు.

ఈనమాయ వెట్టు నీక్కి యేద మిన్ఱి మీదు పోయ్,
వాన మాళవల్లయేల్ వణఙ్గి వాళ్త్తెన్ నెఞ్జమే!,
ఞానమాగి వాయిఱాగి ఞాలముణ్ర మోరెయిణ్ర,
ఏనమా యిడన్ద మూర్తి యెన్దై పాద మెణ్ణియే. **114**

ఎన్ నెఞ్జమే = నా మనసా!, ఈన మాయ = స్వరూపజ్ఞానానికి కొఱతను (లోపాన్ని) కల్గించగల, ఎట్టుమ్ = అవిద్యా, కర్మ, వాసన, రుచి, ప్రకృతిసంబంధం, ఆధ్యాత్మికాదితాపత్రయం అనే ఎనిమిదిని, నీక్కి = పోగొట్టి, ఏతమ్ ఇన్ఱి = సాంసారిక సకలదుఃఖాలు పోయి, మీతు = వీటికి అన్నిటికి చోటు అయిన లీలావిభూతికి సైన, పోయ్ = అర్చిరాది మార్గంలో పోయి, వానమ్ = పరమపదాన్ని, అళ వల్లయేల్ = అనుభవించాలని కోరితే, ఞానమాకి = ఆత్మజ్ఞానాన్ని కల్గించేవాడు గాను, ఞాయిఱాకి = సూర్యునివలె ఇంద్రియజ్ఞానాన్ని కల్గించే వాడుగాను, మూర్త్తి= షాడ్గుణ్యవిగ్రహంతో కూడినవాడైన, ఏనమాయ్ = మహావరాహమై, ఞాల ముణ్ర్ముమ్= భూమి అంతటిని, ఓర్ ఎయిణ్ర్ = ఒక దంతంలో, ఇడన్ద = అండభిత్తినుండి విడదీసి రక్షించిన, ఎన్దై = భగవానుని, పాతమ్ = శ్రీచరణాలను, ఎణ్ణి = చింతించ, వణఙ్గి = నమస్కరించి, వాళ్త్తు = స్తుతించు.

నా మనసా! జ్ఞానసంకోచాన్ని కల్గించగల్గిన అవిద్య, కర్మ, వాసనా, రుచి, ప్రకృతిసంబంధం, తాపత్రయాలు- అనే ఎనిమిదిని పోగొట్టుకొని, సాంసారిక సకల దుఃఖాలు పోయి, వీటికి అన్నిటికీ నివాసభూమి అయిన ఈ సంసారాన్ని దాటి అర్చిరాది మార్గంలో పయనించి, పరమపదాన్ని చేరి అనుభవించాలంటే- ఆత్మజ్ఞానాన్ని అనుగ్రహించేవాడు, సూర్యునివలె ఇంద్రియజ్ఞానాన్ని అనుగ్రహించేవాడు, షాడ్గుణ్యవిగ్రహయుక్తుడైన మహావరాహరూపుడై భూమిని అంతటిని ఒక దంతంతో అడభిత్తినుండి విడదీసి రక్షించిన భగవానుని శ్రీచరణాలను చింతించి, నమస్కరించి, స్తుతించు.

అవతారిక : భగవానుని శ్రీచరణాలే ఉపాయం అని భావించాలి- అని తమ మనస్సుకు ఆళ్వార్లు గత పాశురంలో ఉపదేశించారు. దానికి బదులుగా వారి మనస్సు **"అవాకీ అనాదరః"** (ఎవరితోను మాటలాడనివానివలె, ఎవరినీ ఆదరించనివానివలె ఉంటాడు) అనే రీతిలో భగవానుడు ఎవరికోసం ఎదురు చూడనివాడు. మనం పలు జన్మలను ఎత్తడానికి కారణమైన పలు కర్మలను చేశాము. అతని శ్రీపాదాలే ఉపాయం అని తలచినంతమాత్రంలోనే మనలను అతడు కాపాడడానికి వస్తాడా?'' అని బాధపడింది. దానిని చూచి ''అన్ని విధాలైన సంబంధాలను కలవాడై, తత్కారణంగానే మన అన్ని ఆటంకాలను పోగొట్టి తనను అనుగ్రహించడం తన కార్యంగా పరిగ్రహించాడు'' అని బదులు ఇచ్చారు. **"సర్వధర్మాన్ పరిత్యజ్య ..... అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః"** అనే ప్రమాణంలో భగవానుడు మనకు అభయప్రదానాన్ని చేసినట్లే ఆళ్వార్లు ఇక్కడ తమ మనస్సుకు అభయప్రదానాన్ని చేస్తున్నారు.

అత్తనాగి యన్నై యాగి యాళు మెమ్బిరానుమాయ్,
ఒత్తొవ్వాద పల్పిఱప్పొళిత్తు నమ్మై యాట్కొళ్వాన్,
ముత్తనార్ ముకున్దనార్ పుగున్దు నమ్ముళ్ మేవినార్,
ఎత్తినాల్ ఇడర్కడల్ కిడత్తి యేళై నెఞ్జమే ! 115

ముత్తనార్ = సంసార సంబంధం లేనివారు, ముకున్దనార్ = మోక్షభూమిని అనుగ్రహించేవాడు అయిన సర్వేశ్వరుడు, ఒత్తు = జ్ఞానైకాకారత్వంవల్ల పోలికను కల్గిన, ఒవ్వాత = దేవాదిశరీరభేదంతో పోలిక లేని, పల్ పిఱప్పు = పలువిధాలైన జన్మలను, ఒళిత్తు = పోగొట్టి, నమ్మై = నిత్యసంసారులై సంచరించిన మనలను, ఆళ్ కొళ్వాన్ = నిత్యసూరులనుండి స్వీకరించే కైంకర్యాన్ని స్వీకరించడంకోసం, అత్తన్ ఆకి = తండ్రియై, అన్నై ఆకి = తల్లియై, ఆళుమ్ = కైంకర్యాన్ని స్వీకరించే, ఎమ్బిరానుమాయ్ = మా స్వామియై, నమ్ముళ్ = మన లోపల, పుకున్దు = ప్రవేశించి, మేవినార్ = ఒకే నీరుగా కలసిపోయారు (అందువల్ల), ఏళై నెఞ్జమే = చపలమైన ఓ మనసా!, ఎత్తినాల్ = ఎందుకోసం, ఇడర్ క్కడల్ = దుఃఖసాగరంలో, కిడత్తి = మునిగి ఉన్నావు?

సంసారసంబంధాన్ని లేనివాడు,మోక్షభూమిని అనుగ్రహించేవాడైన భగవానుడు, జ్ఞానైకాకారంవల్ల పోలికను కల్గి ఉన్నది, దేవాదిశరీరభేదంవల్ల వైషమ్యాన్ని కల్గి ఉన్నది అయిన ఆత్మయొక్క పలువిధాలైన జన్మలను పోగొట్టి నిత్యసంసారులమై సంచరించే మనలనుండి నిత్యసూరుల చేసే కైంకర్యాన్ని స్వీకరించే స్వామి మనవద్దకు వచ్చి, ఒకే నీరువలె కలసి పోయాడు ఇక, చపలమైన ఓ మనసా! ఎందుకు దుఃఖసాగరంలో మునిగి ఉంటావు ?

అవతారిక : గడచిన పాశురంలో "ఇకపై పలు విధాలైన జన్మలను ఎత్తడానికి కారణమైన కర్మలను పోగొట్టి భగవానుడు మననుండి కైంకర్యాన్ని స్వీకరించాలని అనుగ్ర హించాడు- అని అన్నారు. ఈ పాశురంలో "నరకానికి కారణం అయిన పాపాన్ని చేసి ఈ జన్మ ముగియగానే మనం యముని దండనకు గురి కాబోతున్నాముకదా'' అని పల్కిన తమ మనస్సును ఉద్దేశించి, "మనకు రక్షకం అయిన శ్రీరాముడు తనకు చెందినవారుగా మనలను స్వీకరించిన తరువాత యముడు మనం చేసిన పాపాలను విచారించగలడా !'' అని అంటున్నారు.

మాఱు శెయ్ద వాళరక్కన్ నాళులప్ప, అన్టిలఙ్జై
నీఱు శెయ్దు శెన్ఱుకొన్ఱు వెన్ఱికొణ్ డ వీరనార్,
వేఱు శెయ్దు తమ్ముళెన్నై వైత్తిడామైయాల్, నమన్
కూఱు శెయ్దుకొణ్డు ఇఱన్ద కుఱ్ఱ మెణ్ణవల్లనే. 116

మాఱు శెయ్త = ఎదిరించిన, వాళ్ అరక్కన్ = ఆయుధపాణి అయిన రావణుని, నాళ్ = ఆయుర్దినాలు, ఉలప్ప = ముగిసేటట్లుగా, అన్టు = ఆనాడు (పూర్వకాలంలో), ఇలఙ్జై = లంకాపురిని, శెన్టు = చేరి, నీఱు శెయ్తు = భస్మం చేసి, కొన్టు = అతనిని వధించి, వెన్టికొణ్డ = జయాన్ని పొందిన, వీరనార్ = మహావీరుడైన శ్రీరాముడు, ఎన్నై = దాసుడనైన నన్ను, తమ్ముళ్ = తమలో, వేఱు

శెయ్‌తు = వేఱుచేసి, వైత్తిడామైయాల్ = పెట్టనందువల్ల, (నన్ను అంతరంగ సేవకునిగా చేసికొన్నందువల్ల) ఇక, నమన్ = యముడు, కూఱు శెయ్‌తు కొణ్డు= నన్ను ఆ భగవానునివద్దనుండి విడదీసి, ఇఱన్ద కుఱ్ఱమ్ = నేను చేసి, నశించిన పాపాలను, ఎణ్ణవల్లనే = మనస్సుతో అయినా భావించగలనా!

ఎదిరించిన ఆయుధధారి అయిన రావణుని ఆయుర్దినాలు ముగిసి పోయేటట్లుగా చేసి, సీతాదేవిని విశ్లేషించిన ఆ సమయంలో లంకను భస్మీపటలం చేసి, వానరసైన్యంతో వెళ్ళి, సబాంధవంగా అతనిని సంహరించి విజయాన్ని పొందిన మహావీరుడైన భగవానుడు దాసుడనైన నన్ను తనకు దూరం చేయనందువల్ల (నన్ను అంతరంగభక్తునిగా అనుగ్రహించినందువల్ల) ఇకపై యముడు ఆ స్వామి దగ్గరనుండి నన్ను విడదీసి, నేను చేసే పాపాలను మనస్సుతో అయినా తలవగలడా!

అవతారిక : "యదమదండనకు తగిన కర్మలు భగవద్భక్తులను ఏమీ చేయలేవు" అని గడచిన పాశురంలో అన్నారు. అవి తొలగినా పలు జన్మలకు కారణమైన ప్రారబ్ధకర్మలు (ఫలాన్ని ఇవ్వడం ఆరంభించిన కర్మలు) ఉంటాయికదా! అందువల్ల పలు దుఃఖాలు కల్గుతాయే ! అనే ప్రశ్నరాగా, ఆ కర్మలను, వాటిని అనుభవించడానికి తగిన దేహాలను పోగొట్టి పరమపదానికి మనలను పిలుచుకొని పోవడానికి భగ వానుడు ముందుకు వచ్చినపుడు మనం ప్రాప్యాన్ని పొందడంలో ఏ కొఱత లేదు- అని ఇందులో అంటున్నారు. పూర్వం చేసిన పాపాలైన పూర్వాఘాలు - 1. లెక్కలేనన్ని దేహాలను ధరించడానికి కారణమైన సంచితాలు అని, 2. నరక లోకప్రాప్తిని కల్గించడానికి కారణమైనవి అని 3. ప్రారబ్ధమై, అనుభవిస్తే కాని తీరని పాపాలు అని- మూడు రీతులలో ఉంటాయి. ఈ మూడిటిలో, భక్తిని మోక్షసాధనంగా అనుష్ఠించే ఉపాసకునకు ప్రారబ్ధకర్మలు తప్ప మిగిలినవి నశిస్తాయి. ఈ ప్రారబ్ధకర్మలనుమాత్రం అవి ముగిసేంతవరకు జన్మలు ఎత్తి అనుభవించి తీర్చుకోవాలి. ప్రపన్నునకు భగవానుని అనుగ్రహంవల్ల ప్రారబ్ధకర్మలలోకూడా ఈ శరీరంద్వారా అనుభవించవలసినవి తప్పమిగిలినవి నశిస్తాయి.

అచ్చమ్ నోయొడల్లల్ పల్‌పిఱప్పు అవాయ మూప్పివై,
వైత్త శివై వైత్త వాక్కై మాఱ్ఱిప్ వానిలేఱ్ఱువాన్,
అచ్చుద ననన్దకీర్తి యాదియన్ద మిల్లవన్,
నచ్చు నాగణైక్కిడన్ద నాదన్ వేదకీదనే. **117**

అచ్చమ్ = భయం, నోయొడు = వ్యాధితో కూడిన, అల్లల్ = మనోవ్యాధి, అవాయమ్ = అపాయాలకు స్థానం అయిన, మూప్పు = వార్ధక్య, పల్ పిఱప్పు = పలువిధాలైన జన్మలు, ఇవై = అనే వీటిని, వైత్త = వీటిని అనుభవించాలని చూచిన, శివై = మనస్సు, వైత్త = పూర్వం తెల్పినవారికి ఆశ్రయంగా చూచే, ఆక్కై = శరీరాన్ని, మాఱ్ఱి = పోగొట్టి, వానిల్ = పరమపదంలోకి, ఏఱ్ఱువాన్ = మనలను తీసికొనిపోయి చేరుస్తాడు (ఎవరు ? అంటే,), అచ్చుతన్ = అచ్యుతుడు, (భక్తులను ఏనాడూ విడువనివాడు, అనన్ద కీర్త్తి = అంతు లేని కీర్తిని కలవాడు, ఆది = మొదలు, అన్దమ్ = చివర, ఇల్లవన్ = లేనివాడు, నఞ్జు = విరోధులపై విషాన్ని ఉమిసే, నాకణై = ఆదిశేషుడనే పర్యంకంపై, కిడన్ద = పరుండి ఉండేవాడు, వేత కీతన్ = వేదాలతో స్తుతింపబడేవాడు అయిన, నాతన్ = సర్వస్వామియే.

భయం, శారీరకవ్యాధితో కూడిన మనోవ్యాధి, అపాయాలకు స్థానం అయిన వార్ధక్యం, పలు విధాలైన జన్మలు- అనే వీటిని అనుభవించడంకోసం ఉండే మనస్సు, అనే వీనికి ఆశ్రయంగా కన్పించే శరీరాన్ని పోగొట్టి, పరమపదానికి మనలను తీసికొని పోయి చేరుస్తాడు. ఎవరు ? అంటే, భక్తులను ఏనాడూ చేయి విడువనివాడు, అంతు లేని కీర్తిని కలవాడు, మొదలు, చివర (ఆద్యంతాలు) లేనివాడు, విరోధులపై విషాన్ని ఉమిసే ఆదిశేషుడనే పర్యంకంపై పరుండి ఉండేవాడు, వేదాలచే స్తుతింపబడేవాడైన సర్వస్వామియే.

అవతారిక : **"వైత్త శివై వైత్త వాక్కై మాఱ్ఱిప్"** అని ప్రారబ్ధకర్మల పర్యంతం ఉండే మన విరోధులు తీరడాన్ని, **"మీళ్విలాత పోకమ్ నల్‌కవేణ్డుమ్"** అని, **"నమ్మై ఆట్కొళ్వాన్"** అని, **"వానిల్ ఏఱ్ఱువాన్"** అని పల్కిన రీతిలో మనం పరమపదంలో బ్రహ్మానుభవ, కైంకర్యాలు చేయడాన్ని భగవానుడే తన కార్యంగా స్వీకరించాడు- అని తమ మనస్సు ఉద్దేశించి గడచిన పాశురంలో ఆళ్వార్లు పలికారు. వీరి చేతిలో ఉపాయం ఏమీ లేకపోయినా ప్రాప్యం అయిన భగవత్ప్రాప్తిని పొందడంలో రుచి ఉండాలికదా ! తమ మనస్సుకు కల ప్రాప్యరుచిని గూర్చి భగవత్సన్నిధిలో ఆళ్వార్లు విన్నపిస్తున్నారు- ఈ పాశురంలో.

శొల్లినుమ్ తొళిల్‌కణుమ్ తొడక్కుమాద అన్బినుమ్,
అల్లుమ్ నన్బగలినోడాన మాలై కాలైయుమ్,

వల్లినాణ్ మలర్క్ఘత్తి నాద పాద పోదినై,
పుల్లి యుళ్ళమ్ వీఘ్విలాదు పూణ్డు మీణ్డదిల్లైయే. 118

వల్లి = సుకుమారమైన తీగవలె ఉన్నది, నాణ్ మలర్ = ఎట్టని తామరపూవులో అవతరించినది, కిఘత్తి = స్త్రీలలో ఉత్తమ అయిన లక్ష్మీదేవికి, నాత = స్వామీ!, ఉళ్ళమ్ = నా మనస్సు, శొల్లినుమ్ = వాక్కులోను, తొఘిఱ్కుణుమ్ = ప్రణామాది కాయికవ్యాపారాలలోను, తొడక్కఱాత = విచ్ఛేదం లేని, అన్బినుమ్ = మానవ వ్యాపారమైన భక్తిలోను, (ఒకేవిధంగా ఉండి), అల్లినోడు ఆన = రాత్రితో కూడిన, మాలైయుమ్ = సాయం సంధ్య, నల్ పకలినోడాన = మంచి పగటి భాగంతో కూడిన, కాలైయుమ్ =ప్రాతఃసంధ్యలోను (ఈవిధంగా అన్ని కాలాలలోను), పాతమ్ పోతినై = నీ శ్రీచరణపద్మాన్ని, పుల్లి = ఆలింగనం చేసికొని, వీఘ్వ్ఞిలాతు = ఒక్కక్షణం కూడా విచ్ఛేదం లేకుండా, పూణ్డు =ఆ శ్రీచరణాలనే ధరించి, మీణ్డతు ఇల్లై = స్థిరంగా ఉన్నది.

తీగవలె సుకుమారంగా ఉన్నది, ఎట్టని తామరపూవులో జన్మించినది, స్త్రీలో ఉత్తమస్త్రీ అయిన లక్ష్మీదేవికి స్వామీ! నా మనస్సు వాక్కులోను, ప్రణామాది కాయికవ్యాపారాలలోను, విచ్ఛేదం లేని మానసవ్యాపారరూపమైన భక్తిలోను ఒకేవిధంగా రాత్రితో కూడిన సాయంసంధ్యలో, పగటితో కూడిన ప్రాతఃసంధ్యలో- అన్నికాలాలలో నీ శ్రీచరణాన్ని సంశ్లేషించి, ఒక్కక్షణం కూడా విచ్ఛేదం లేకుండా, ఆ నీ శ్రీచరణాలనే భావిస్తూ, దానినుండి నివర్తించడం లేదు.

అవతారిక : అచేతనమై, ఆత్మకు సాధనంగా ఉన్న మనస్సుకూడా కర్తవలె భక్తిని కలిగి ఉండే రీతిలో మీకు నాపట్ల కల్గిన గొప్ప భక్తి ఈ సంసారమండలంలో ఇక ఎవరి వద్ద కూడలేదు. ఈ గొప్ప భక్తి మీకు దేనివల్ల కలిగింది ?- అని శ్రీరంగనాథుడు అడుగగా, "నీ దివ్యరూపసౌందర్యాన్ని, సౌలభ్యగుణాన్ని చూపి, నీవే నా విషయంగా చేసిన ప్రయత్నం ఫలించిన ఫలంకదా ఇది !" అని అంటున్నారు.

పొన్నిశూఘ్ అరఙ్గమేయ పూవై వణ్ణ! మాయ! కేళ్,
ఎన్నదావి యెన్నుమ్ వల్వినైయినుళ్ కొఘున్దైఘున్ద,
ఉన్న పాద మెన్న నిట్ట వెణ్ శుడఱ్ఱ్కొఘుమలర్,
మన్న వన్ద పూణ్డు వాట్టమిన్ఱి యెఙ్గుమ్ నిన్దదే. 119

పొన్ని శూఘ్ = కావేరీనది పరివేష్టించి ఉండే, అరఙ్గమ్ = శ్రీరంగంలో, మేయ = నిత్యవాసం చేసే, పూవై వణ్ణ = అగిసిపూవు వంటి తిరుమేనిని కల, మాయ = ఆశ్చర్యభూతుడవైన స్వామీ !, కేళ్ =దాసుని విన్నపాన్ని ఆలకించు, ఎన్నతు = నాయొక్క, ఆవి యెన్నుమ్ = ఆత్మ అనే, నల్ వినైయినుళ్ = బలమైన పాపరాశిలో, కొఘున్ద = నీ విషయమైన అనురాగం అనే చిగురు, ఎఘున్ద = ఉద్భవించి, ఉన్న = నీ, పాతమ్ ఎన్న నిన్ట = శ్రీచరణం అనే, ఒణ్ = అందమైన, శుడర్ = గొప్ప తేజస్సును కల, కొఘు మలర్ = సుకుమారమైన పుష్పంలో, మన్న వన్ద = స్థిరంగా వచ్చి నిలచి, పూణ్డు = ధరించి, ఎఙ్గుమ్ = నీ స్వరూపరూపగుణ విభూతులు అన్నిటిలో, వాట్టమ్ ఇన్ట = లోటులేకుండా, నిన్తతు = వ్యాపిస్తున్నది.

కావేరీనది చుట్టి ఉండే శ్రీరంగంలో నిత్యవాసాన్ని చేసే, అతసీ సుమవర్ణాన్ని కల తిరుమేనిని కల్గిన ఆశ్చర్యభూతుడవైన శ్రీరంగనాథా ! దాసుని విన్నపాన్ని విని కృపజేయి. నా ఆత్మ అనే చిగురు బలమైన పాపరాశిలో పుట్టి, నీ శ్రీచరణాలనే అందమైన, ప్రకాశించే గొప్ప పుష్పంలో స్థిరంగా నిలచి, నీ స్వరూపరూపగుణ విభూతులు అన్నిటిలోను ఏకొఱత లేకుండా వ్యాపిస్తున్నది.

అవతారిక : "ఉన్న పాద మెన్న నిట్ట ఒణ్ శుడర్ క్కొఘుమలర్ మన్న వన్ద పూణ్డు" అని అంటూ గడచిన పాశురంలో రూపసౌందర్యంలో కల్గిన ప్రేమకు ఆ రూపమే లక్ష్యమైన రీతినిగూర్చి పలికారు. ఇందులో- ఏనుగు పరుండి ఉండడాన్ని చూచి, దానిపైకి అధిరోహించినట్లు, తానే ఏ కారణం లేకుండానే శ్రీరంగనాథుడు నా హృదయంలో తన తిరుమేనిని ఇక విశ్లేషం కలగని రీతిలో నిలుపడంవల్ల, అంతరాయాలను అన్నిటినీ పోగొట్టుకొని పునరావృత్తి లేని, సాటి లేని బ్రహ్మానందంతో కూడిన స్వామి కైంకర్యాన్ని పొందాను" అని పల్కి, **"ఎన్ అవా వఱు చ్చుఘ్ఘ్న్దాయే"** (తిరువాయ్-10-10-10) అని పల్కిన నమ్మాఘ్వార్లవలె భగవానుడు చేసిన ఉపకృతికి కృతజ్ఞతను వ్యక్తం చేసి, ఆఘ్వార్లు దివ్యప్రబంధ నిగమనాన్ని చేస్తున్నారు. పరుండి ఉండే ఏనుగును చూచి దానిపైకి ఎక్కినట్లు, చేతనుడు తానే స్వయంగా భగవానుని ఆశ్రయించే స్వగతస్వీకారం అపాయ భూయిష్ఠం అని, ఆఘ్వార్లు అతడు దర్శింపజేయగా దర్శించినవారు కనుక పరగతస్వీకారనిష్ఠులు అని దీనివల్ల వ్యక్తం అవుతున్నది. ఇదే ఈ ప్రబంధపరమార్థం.

ఇయక్కఱాద పల్పిఱప్పిలెన్నై మాఱ్ఱి యిన్ఱు వన్దు,
ఉయక్కొళ్ మేగవణ్ణ నణ్ణి యెన్నిలాయ తన్నుళె,
మయక్కినాన్ తన్ మన్ను శోది యాదలాల్ ఎన్నావిదాన్,
ఇయక్కెలా మఱుత్తఱాద ఇన్బవీడు పెఱ్ఱదే. 120

ఉయక్కొళ్ = మనవంటివారిని ఉజ్జీవింపజేసేవాడైన, మేక వణ్ణన్ = కాలమేఘంవలె నల్లని వర్ణాన్ని కల శ్రీరంగనాథుడు, ఇన్ఱు = ఇపుడు (నిర్హేతుకంగా), ఇయక్కు అఱాత = అనువృత్తి మాఱకుండా దీర్ఘంగా సాగేటట్లుగా, పల్ పిఱప్పిల్= పలు విధాలైన జన్మలలోను, ఎన్నై = నన్ను, మాఱ్ఱి = మార్చడానికి నిశ్చయించుకొని, వన్దు = ఇక్కడ వేంచేసి ఉండి, నణ్ణి = దగ్గరగా ఉండి, తన్నుళ్ ఆయ = తనతో అవినాభూతం అయిన, ఎన్నుళ్ = నాలో, తన్=తనయొక్క, మన్ను శోతి = నిత్యజ్యోతిర్మయమైన దివ్యమంగళవిగ్రహాన్ని, మయక్కినాన్ = సంశ్లేషింపజేశాడు, ఆతలాల్ = అందువల్ల, (ఈవిధంగా ఏ భేదం లేకుండా నాతో కలిసినందువల్ల) ఎన్ = నా, ఆవితాన్ = ఆత్మ, ఇయక్కు ఎలామ్ = ఒకదానితో ఇంకొకటి పెనవేసికొని ఉండే అవిద్యాదులన్నిటిని, అఱుత్తు = సమూలంగా ఛేదించుకొని, అఱాత = ఏనాడూ నశించని, ఇన్బమ్ వీడు = ఆనందం అనే మోక్షసుఖాన్ని, పెఱ్ఱతు = పొందింది.

మనవంటివారిని ఉజ్జీవింపజేసే కాలమేఘనిభవర్ణుడైన శ్రీరంగనాథుడు ఇపుడు నిర్హేతుకంగా, ఏ విచ్ఛేదం లేకుండా సతతం అనువర్తించే పలు జన్మల పరంపరనుండి నన్ను బయటపడేటట్లు చేసి రక్షించడంకోసం నిశ్చయించుకొని ఇక్కడకు వచ్చి సమీపించి, తనతో వేఱుకాని నాలో తన నిత్యజ్యోతిర్మయమైన దివ్యమంగళవిగ్రహాన్ని సంశ్లేషింపజేశాడు. ఏ విధమైన ఏ పొర-సంకోచం- లేని కలయికవల్ల నాఆత్మ ఒకదానితో ఇంకొకటి పెనవేసికొని ఉండే అవిద్యాదులన్నిటినీ సమూలంగా ఛేదించుకొని, ఏనాడూ అంతం కాని బ్రహ్మానందమనే మోక్షసుఖాన్ని పొందింది.

(ఇయక్కఱాత పల్ పిఱప్పిల్ ఎన్నై మాఱ్ఱి) -"మాఱి మాఱి ప్పలపిఱప్పుమ్ పిఱన్దు" (మాఱి మాఱి పలు జన్మలలో జన్మించి) అనే రీతిలో దేవ తిర్యక్ మనుష్య స్థావరాలనే నాల్గు విధాలైన యోనులులోను నిరంతరంగా సంభవించే పలు విధాలైన లెక్కలేనన్ని జన్మలవల్ల జ్ఞానశూన్యుడనై, అనాదికాలంగా సంసారియై పడి ఉన్న

నన్ను మార్చాలని తలచి - అని భావం. జన్మలు అంతు లేకుండా నిరంతరంగా ఏర్పడినవి - అని అన్నందున ఒక దేహానికి చెందిన కర్మను అనుభవించడం ఆరంభిస్తే, ఇంకా పలు దేహాలు ఏర్పడడానికి కారణమైన కర్మలను చేయవలసి రావడంవల్ల, నిరంతరంగా వచ్చే దేహాలను అంతం అనేది లేదు - అని సూచింప బడింది. **"ఇయఙ్గల్"** అనే పదం నడకను - నిరంతర ప్రవృత్తిని తెలుపుతుంది. అందులోని ఙకారం కకారంగా మాఱింది.

(ఇన్ఱు వన్దు ఉయక్కొళ్ మేకవణ్ణన్ నణ్ణి) - అన్యవిషయాలలో అభినివేశాన్ని పోగొట్టి, తనపట్ల భక్తిరూపంగా వృద్ధి చెందిన జ్ఞానాన్ని ఇచ్చే నీలమేఘవర్ణుడు. దాసుడనైన నేను తలవక ముందే ఇపుడు తన నిర్హేతుకకృపతో నేనున్న చోటికిచ్చి చేరి - అని అర్థం. **"నణ్ణుతల్"** - అంటే సమీపించడం.

"నచ్చు నాకణై క్కిడన్ద నాతన్" అని, **"పొన్ని శూழ్ అరఙ్గ మేయ పూవైవణ్ణ"** అని శ్రీరంగనాథుని గూర్చియే వీరు గడచిన పాశురాలలో పలికారు. కనుక ఇక్కడ కూడా **"ఉయక్కొళ్ మేకవణ్ణన్"** అని శ్రీరంగనాథుని తిరుమేనినే తమకు ఉజ్జీవనో పాయంగా పల్కుతున్నారని గ్రహించాలి.

(ఎన్నిలాయ తన్నుళే) - నేనై ఉండే తనలో - అని అర్థం. నేను అనే పదం, దానివల్ల వ్యక్తమయే జ్ఞానం మాత్రంతో నిలువకుండా, నాకు అంతర్యామి అయిన భగవానునివరకు అర్థం వచ్చేటట్లు తనను విడచి విశ్లేషించని పరికరం అయిన నా మనస్సులో - అని తాత్పర్యం. వేదవాక్యాలు **"తత్త్వమసి"** (ఛాందో-6-8-7) (శ్వేతకేతూ! నీ ఆ బ్రహ్మగా (బ్రహ్మాత్మకుడవుగా) ఉన్నావు) అనే ఆచార్యవాక్యంతో ఉపదేశించి, **"అహం బ్రహ్మాస్మి"** (నేను బ్రహ్మగా (బ్రహ్మాత్మకునిగా) ఉన్నాను) అనే ముక్త చాక్యంద్వారా అనుసంధించిన అర్థాన్నే కదా వీరిక్కడ పల్కుతున్నారు. తాను శరీరంగాను, భగవానుడు ఆత్మగాను ఉంటే ఈ సంబంధాన్నిగూర్చి ఇక్కడ పల్కడంలోగల ఉద్దేశ్యం ఏమంటే - తన శరీరం అయిన నా కార్యాన్ని భగవానుడు తన కార్యంగా తలచి, సహాయపడుతున్నాడు - అని సూచించడంకోసం.

(మయక్కినాన్ తన్ మన్ను శోది) - నాకు భోగ్యమైనదై, నా స్వరూపానికి తగినదై, జ్యోతిర్మయమైన తిరుమేనిని విడదీయడానికి వీలులేనట్లు నాతో కలిశాడు. **"మయక్కుమ్"** అనే పదం గాఢమైన కలయికను తెలుపుతుంది. అంటే, తనను విడచి ఒకక్షణం అయినా కాలక్షేపం చేయలేని రీతిలో చేశాడు - అని భావం.

(ఆదలాల్) - ఈ విధంగా తానే స్వయంగా అభినివిష్టుడై ఇంతటి ఫలాన్ని నాకు అనుగ్రహించినందువల్ల.

(ఎన్ ఆదితాన్) - తనకే శేషమై, శ్రీకౌస్తుభంవలె, తనకు భోగ్యమైన నా ఆత్మ.

(ఇయక్కెలామ్ అఱుత్తు) - ఒకదానితో ఇంకొకటి కార్యకారణరూపంగా పెనవేసికొని నిరంతరంగా అనువర్తించే అవిద్య అనే అజ్ఞానం, పుణ్యపాపరూప కర్మలు, విషయవాసన, విషయాలలోని రుచి, ప్రకృతివికారమైన దేహంయొక్క అనువృత్తి - అనే అన్నిటిని ఛేదించి, **"ఇయక్కఱాత పల్ పిఱప్పిల్"** అని అంటూ మొదటి పాదంలో అన్నిటికీ కారణం అయిన దేహసంబంధాన్ని ఛేదించడాన్నిగూర్చి తెలిపారు. ఇక్కడ ఆ దేహసంబంధంవల్ల కలిగే అజ్ఞానకర్మలు, ఆ దేహాన్ని ఆశ్రయించి ఉండే వాసనా, రుచులు మొదలైనవానిని కలిపి **"ఎలామ్ మఱుత్తు"** అని అంటున్నారు.

(అఱాత ఇన్ప వీడు పెఱ్ఱతే) - ఆత్మ ఉన్నంతవరకు విచ్ఛేదం లేని, (యావదాత్మభావి) సాటి లేని బ్రహ్మానందంతోకూడిన కైంకర్యరూపమైన మోక్షాన్ని పొందింది.

తిరుచ్చందవిరుత్తాఖ్యం శ్రుత్యంతార్థప్రకాశకమ్ ।
భక్తిసారమునీంద్రోక్తం మధురం భవిభేషజమ్ ॥
విశిష్టవృత్తసుభగైః వింశోత్తరశతాత్మకైః ।
రుచిరైః ద్రావిడైః పద్యైః పరత్వస్థాపకైః హరేః
గోపాలకృష్ణమూర్త్యాఖ్యమిత్రవర్యవచోఽనుగః
ఏనం ప్రబంధ మతులం వ్యవృణోత్ భక్తిపూర్వకమ్ ।
చరమావధిదాసోఽయం శింగరార్యో యథామతి ॥
క్షమంతాం సాధవో దోషాన్ మదీయాజ్ఞానహేతుకాన్

పాశురాల అకారాది సూచిక

పాశురం		సంఖ్య	పాశురం		సంఖ్య
అజ్గమాఱు	-	15	కడుజ్కవన్ద	-	38
అడక్కరుమ్	-	95	కడైన్ద పాల్	-	81
అత్తనాకి	-	115	కరణ్డమాడు	-	62
అమ్బులావు	-	35	కరుత్తెఱిన్ద	-	106
అఱిన్దఱిన్దు	-	74	కరుమ్బరజ్గు	-	93
అరజ్గనే	-	21	కాట్టినాన్	-	99
ఆడకత్త	-	36	కాణిలుమ్	-	69
ఆణినోడు	-	26	కాయ్త్త నీళ్	-	107
ఆతియాకి	-	34	కారొడుత్త	-	47
ఆతియాన	-	8	కాలనేమి	-	31
ఆనై కాత్తు	-	40	కున్ద మోడు	-	70
ఆయనాకి	-	41	కుట్టి నిట్టు	-	48
ఆఱు మాఱు	-	2	కులజ్గళాయ	-	90
ఇట్టు శాతల్	-	66	కురక్కిన	-	32
ఇన్నై యెట్టు	-	13	కూశమొట్టు	-	20
ఇయక్కఱాత	-	120	కేడిల్ శీర్	-	10
ఇరన్దురైప్ప	-	101	కొణ్డ కొణ్డ	-	49
ఇలజ్గెమన్న	-	56	తన్నుళే	-	10
ఇళైత్తలై	-	54	తలైక్కణ	-	16
ఈనమాయ	-	114	తాతులావు	-	9
ఉలకుతన్నై	-	12	తిరుక్కలన్దు	-	103
ఊనిల్ మేయ	-	94	తూయ్మైయోక	-	14
ఎట్టుమెట్టు	-	77	తూయనాయు	-	110
ఎత్తిఉత్తు	-	82	తోడు పెఱ్ఱ	-	46
ఏకమూర్త్తి	-	17	నచ్చరావణై	-	85
ఐన్దు మైన్దు	-	3	నడన్ద కాల్కళ్	-	61
ఒట్టినిట్టు	-	75	నట్టిరున్దు	-	63
ఒట్టిరణ్డు	-	7	నాక మేన్దు	-	6
కజ్జైనీర్	-	24			

పాశురం		సంఖ్య	పాశురం		సంఖ్య
నిన్నతెన్నై	-	64	వణ్డులావు	-	71
నిన్నియఙ్కు	-	5	వరత్తినిల్	-	25
నిఱ్పతుమ్	-	65	వరమ్బిలాత	-	96
నెన్నిని పెన్నిన	-	87	వానకముమ్	-	30
పడైత్త పా	-	28	వానిఱత్తోర్	-	23
పణ్డుమిణ్డు	-	22	వాశియాకి	-	80
పణ్ణులావు	-	91	వాళ్కళాకి	-	112
పత్తినోడు	-	79	విడత్తవా	-	18
పరత్తిలుమ్	-	29	విడైక్కులఙ్గ	-	92
పార్ మికుత్త	-	89	విణ్ కడన్ద	-	27
పాలిన్ నిర్మై	-	44	వెఞ్జినత్త	-	43
పిన్బిఱక్క	-	84	వెణ్డిలై	-	50
పిఱప్పినోడు	-	100	వీళ్విలాత	-	102
పున్బుల	-	76	వెయ్య వాళి	-	97
పుళ్ళతాకి	-	19	వెళ్ళివేలై	-	88
పొన్ని శూళ్	-	119	వెట్పెడుత్తు	-	39
పొన్నిని యున్నిన	-	52	వేటిశైన్ద	-	42
పోదిల్ మఙ్గై	-	72	వైతు నిన్మై	-	111
మట్టులావు	-	83	శఙ్కు తఙ్కు	-	57
మణ్ణుళాయ్కొల్	-	45	శణ్డమణ్డ	-	67
మణ్ణై యుణ్డు	-	105	శరఙ్గళై	-	51
మన్ను మా	-	55	శలమ్ కలన్ద	-	123
మరఙ్కొడ	-	58	శాడుశాడు	-	86
మఱన్దరన్దు	-	98	శాలి వేలి	-	59
మరమ్ పాద	-	73	శురుక్కువారై	-	109
మాఱు శెయ్దు	-	116	శెఙ్గుమ్ కొఙ్గుమ్	-	60
మిన్నిఱత్తు	-	33	శొల్లినాల్	-	11
ముత్తిఱత్తు	-	68	శొల్లిలుమ్	-	118
మూన్ఱు ముప్పతు	-	4	శోర్విలాత	-	78
మోడియోడు	-	53			